

గ్లేసియర్
-N.S. నాగిరెడ్డి

# గ్లేసియర్

ఆకాశం నిర్మలంగా వుంది! సూర్యుడు కనబడటం లేదు. కాని తెల్లటి కాంతిమాత్రం ఆ మంచుఖండమంతా పరుచుకుని వుంది! గాలిలో మంచుపొగ కలిసిపోయి దట్టంగా అలుముకుని వుంది. ఎక్కడో ఒక ధృవపు చిరుత అరుపు వినబడుతోంది! ఐస్‌లో క్రెల్ చేపలను వేటాడుతున్న పెంగ్విన్ పక్షులు ఆ అరుపుకి వేట తాత్కాలికంగా నిలిపి ఆ చిరుత అరుపు ఎటునుండి వినబడిందో అంచనావేస్తున్నాయ్!

అది అంటార్కిటికాలో శీతాకాలం!

దూరంగా ట్రాన్స్ అంటార్కిటికా మంచు పర్వతాలు సగర్వంగా తలలెత్తి ఆకాశంలోకి దృష్టి సారిస్తున్నాయ్. శీతాకాలంలో ధృవంలో పొగ మంచు అలుముకోవటం మామూలేకానీ, యింత దట్టంగా ఎన్నడూ పొగ మంచు అలుముకోలేదు.

ఒకప్పుడు అంటార్కిటికా ఒక మృతఖండంగా - నిరుపయోగమైన హిమ స్మశానంలా ప్రపంచం భావించేది? కానీ 1995 లో రష్యన్ సైంటిస్ట్‌ల బృందం పరిశోధనలతో ఆ ఖండపు మంచుపొరలలో అమూల్యమైన

హైడ్రోకార్బన్ నిక్షేపాలు వున్నాయని.... వాటిని వెలికితీయగలిగితే ప్రపంచానికి వెయ్యి సంవత్సరాలవరకూ పెట్రోలియం కొరత వుండదని రుజువుచేసిన దగ్గరనుండి.... అంటార్కిటికాకు విలువ పెరిగిపోయింది !

అగ్రరాజ్యాలు ఆ ఖండంలో ఆధిపత్యంకోసం పోటీలుపడ్డారు. కానీ... అప్పటికే రెండు ఆటమిక్ వార్‌లలో ఫలితాలను చవిచూసిన ప్రపంచప్రజలు ఆ పోటీ యుద్ధంవరకూ రానివ్వలేదు ! అంటార్కిటికామీద ప్రపంచ దేశాలన్నింటికీ హక్కు వుందని.... ఆ యా దేశాల జనాభా ప్రాతిపదికమీద ఆ ఖండాన్ని వివిధ దేశాలు పంచుకోవాలని నిర్ణయించబడి ఒక పెద్ద యుద్ధం నివారించబడింది !

ఆ క్షణంనుండి అంటార్కిటికాలోని పెట్రోలియం నిలువలు వెలికి తీసే కార్యక్రమాలకి ప్రపంచదేశాలు తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభిం చాయి !

ఇపుడు ఆ మంచు ఖండంలో ఎవరికి కేటాయించబడిన ప్రదేశాలలో ఆ దేశస్తులు తమ ప్రయోగాలకి అనువుగా సాంకేతిక బృందాల్ని పంపి ప్రయోగాలు కొనసాగిస్తున్నారు.

ఆ రకంగా ఆ హిమఖండం కూడా యిప్పుడు వివిధదేశాలకి నిలయ మయింది !

యాభై అయిదు లక్షల చదరపుమైళ్ళ ఆ అద్భుత ఖండంలో కనిపించే అద్భుతాలు ఎన్నో.... ఎన్నెన్నో !

వాటిలో ఒకటి... రెండు లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణం వున్న రాస్ ఐస్ షెల్ఫ్, అంటార్కిటికాలో వున్న అతి పెద్ద గ్లేసియర్!

అది ఒక మంచు పలక... ధృవపు శాశ్వత మంచు మైదానాన్ని ఆనుకుని... సగం గుర్రపు నాడా ఆకారంలో వున్న మంచు సముద్రం రాస్



సీలో తేలుతున్న ఆ పలక మంచుఖండాన్ని అంటిపెట్టుకు వుండటానికి కారణం దాని బేక్‌పర్డ్ ప్రెషర్! ఆ పలక మూడువంతులు మంచు సముద్రంలో తేలుతూ వుంటుంది... ఒక వంతు మాత్రమే అంటార్కిటికా భూభాగాన్ని ఆనుకుని వుంది ! సంవత్సరాలుగా ఏర్పడిన ఐస్‌క్రెస్ట్‌లు ఆ మంచుపలకను ఖండానికి అతికించివేసినట్లు శాశ్వతంగా బంధించివుంటాయ్!

రాస్ మంచుసముద్రం పసిఫిక్ మహాసముద్రాన్ని కలుస్తుంది ! రాస్ గ్లేసియర్‌లో ఘనీభవించి వున్న నీరు కరిగి ప్రవహిస్తే ప్రపంచంలో సముద్రాల నీటి మట్టాలు సుమారు 20 అడుగులు పెరుగుతాయని ఒక అంచనా !

ఆ అద్భుతమైన గ్లేసియర్ అడుగున ఎక్కడో.... నెల రోజుల క్రితం మొదలయింది చిన్న కదలిక !

మిలియన్‌ల సంవత్సరాలనుండి నిస్తేజంగా పడివున్న ధృవప్రాంతం లోని భూగర్భం ప్రాణంవున్న జీవిలా తనలో పెరిగిపోతున్న పీడనాన్ని తట్టుకోలేకపోతున్నట్లు కళవళపడిపోయింది!

ఆ గ్లేసియర్‌మీదే పుట్టి పెరిగి తిరుగుతున్న ధృవజీవులు పెంగ్విన్స్, లిపార్డ్‌లు, స్కు-వాగల్స్‌కి కూడా అనుమానం కలుగకుండా భూగర్భంలో రోజురోజుకి మార్పు జరిగిపోతోంది !

నెలరోజుల తరవాత మొదటిసారి మంచు పలకమీద వాతావరణపు మార్పును పెంగ్విన్ పక్షులు గ్రహించేయ్. అత్యంత శీతలంగా వుండ వలసిన వాతావరణం వేడిగా మారుతున్నట్లు అనిపిస్తోంది!

శీతాకాలంలో రాకూడని ఆ చిన్న మార్పును కూడా ఆ జీవులు పసిగట్టేయ్!

అయితే... ఆ పలక క్రింద ఏం జరుగుతుందో వాటికి గ్రహించే శక్తి లేదు...!

కానీ....ఏదో ప్రమాదం తమ చుట్టూ మెల్లగా ముసురుకుంటోందని మాత్రం ఆ మూగజీవులు గ్రహించేయ్!

ఆ రోజు డిసెంబర్ 31, 1999వ సంవత్సరం !!

* * * * *

చేతిలో ఆపిల్‌జ్యూస్ వున్న గ్లాస్ వుంది...చూపులు కిటికీలోనుండి అంధకారంలోకి చొచ్చుకుపోతున్నాయ్... మనసు మాత్రం అక్కడలేదు!

క్యాబిన్ లోపల సందడికూడా వినబడడటంలేదామెకి... నవ్వులు, కేరింతలు, జోక్‌లు... ఏవీ ఆమె చెవులకి తాకటంలేదు. ఎక్కడో.... సుదూర తీరాలకేసి సాగిపోయిందామె మనోనేత్రం!

యంత్రంలా మారిపోయిన మెదడులో జ్ఞాపకాల పొరలో అస్పష్టంగా కనబడుతున్న ఆకారాలు! మొద్దుబారిపోయిన మనసులో ఉవ్వెత్తున లేచిన ఒక్క బాధా తరంగం ఆమె గుండెలలోనుండి బయటపడలేక అక్కడే కొట్టుకుంటుంది!

"అరే— మిసెస్ నిగమ— మీరిక్కడున్నారేమిటి—?!"

ఆమె ఉలిక్కిపడి వూహలలోనుండి తేరుకుంది!

ఈ లోకంలోకి వచ్చిన ఆమెకి నవ్వు మొహంతో కనిపించేడు సీనియర్ జియాలజిస్ట్ దత్తా !

"ఏమీలేదు దత్తా! ఏమీ తోచక—" తడబడింది నిగమ.

దత్తా ఒక క్షణం మాట్లాడకుండా పరీక్షగా ఆమె కళ్ళలోకి చూసి "పిల్లలు గుర్తుకువచ్చారు కదూ?" చిన్నగా అడిగాడు.



నిగమ మాట్లాడలేదు. తల దించుకుంది. ఆమె వ్యక్తిగత విషయాలు పూర్తిగా తెలిసినవాడు, ఆమెతో ఆ విషయాలు మాట్లాడగలిగినవాడు ఆ టీమ్‌లో కేవలం దత్తా ఒకడే!

"నిగమ— ఒక్కమాట చెవుతాను వింటారా?" మృదువుగా తూలింది దత్తా కంఠం.

నిగమ ఏమిటని అడగలేదు. ఆమెకి తెలుసు అతనేం చెవుతాడో— చాలాసార్లు చెప్పాడు. కానీ— అతని సలహా ఆచరణలో పెట్టే అవకాశం ఎప్పుడో చేజారిపోయిందని మాత్రం అతనికి తెలియదు.

మీ నాన్న అంగీకారం తీసుకొని, "పది సంవత్సరాలనుండి మీరిక్కడే వుండిపోయేరు—ఎప్పుడయినా వెళ్ళినా ఒక నెల— పదిహేను రోజులు మాత్రమే పిల్లలతో గడిపి తిరిగి వచ్చేస్తున్నారు— ఎదుగుతున్న పిల్లలకి తల్లి తమ దగ్గరే వుండాలని— తమ మంచి చెడులు స్వయంగా చూసుకోవాలనే ఆశ వుండటం చాలా సహజం—మీరు వాళ్ళకి ఒకరకంగా అన్యాయం చేస్తున్నారు నిగమ— యిప్పటివరకూ మీరు సాధించిన విజయాలు తక్కువేమీ కాదు— యికనైనా మీరు మీ యింటికి వెళ్ళిపోతే కోల్పోయిన ఆనందాన్ని తిరిగి పొందగలరు—!"

"దత్తా—!" అస్పష్టంగా అంది నిగమ.

"అవును నిగమ— నేను కేవలం పిల్లలకోసమే చెప్పటంలేదు— లలిత్ గురించికూడా ఆలోచించు—!" అభిమానంగాచూస్తూ అన్నాడు దత్తా.

అప్రయత్నంగా నిగమ బుగ్గలమీదుగా జలజలా రాలాయి కన్నీళ్ళు.

కంగారుపడ్డాడు దత్తా! "నిగమా! అయాం సారీ—నేను అనవసరంగా అధిక ప్రసంగం చేసివుంటే నన్ను క్షమించు — నువ్వు నీ కుటుంబంతో

నవ్వుతూ వుండాలన్న ఆకాంక్షతోనే నేను చొరవ తీసుకున్నాను—సారీ—!"

చప్పున కన్నీళ్ళు తుడుచుకుంది నిగమ. "లేదు దత్తా— నువ్వు చెప్పినందుకు నేను బాధపడటంలేదు. నీ సలహా ఆచరణలో పెట్టే అవకాశం లేనందుకే బాధపడుతున్నాను—" గొణిగిందామె.

"అంటే....?" అర్థంకానట్లు చూచాడు దత్తా.

"నాకు లలిత్‌కి మధ్యన కొద్దికాలం క్రితం ఎడబాటు మాత్రమే వుండేది దత్తా. అది క్రమంగా పెద్దది అయ్యి... యిప్పుడు ఎవరూ పూడ్చలేని ఒక పెద్ద అగాధంలా మారిపోయింది... మేం తిరిగి కలిసి జీవితం గడపగలవేమో కానీ.... మానసికంగా మేమిద్దరం ఎప్పటికీ కలవలేం.... అలా అని కేవలం నా స్వార్థంకోసం దేశానికి వుపయోగపడే నా విజ్ఞానాన్ని యింటిలో బంధించి వుండలేను. ఈ మంచుఖండంమీద ప్రేమను జయించలేను....!" బలహీనంగా మారిపోయిన కంఠంతో అంది నిగమ.

దత్తా తను వూహించనిది విన్నట్లు క్షణం అలాగే ఉండిపోయాడు. లలిత్‌తో అతనికి పరిచయంవుంది. లలిత్ ఉత్తముడు, మంచివాడు... అన్నింటినీ మించి భావుకుడు... బహుశా అతనిలోని భావుకత్వమే వారిద్దరి మధ్య ఒక యినుప తెర దించిందేమో... నిగమ తెలివైంది... అందమైనది... కాని భావుకతతోను ఒక బలహీనతగా భావించే ప్రాక్టికల్ మనిషి.... అన్నింటిని మించి... పసితనం నుండి అంటార్కిటికా మీద ప్రేమను పెంచుకున్న మనిషి... అందుకే ప్రేమించి పెళ్ళి చేసుకుంది కూడా... లలిత్‌కి దూరంగా బ్రతుకుతోంది నిగమ!

వాతావరణం చాలా భారంగా మారటం గ్రహించాడు దత్తా! "టేకిట్ ఈజీ నిగమ... ఎప్పుడూ రోజులు ఒకలా ఉండవు.... లలిత్



నిన్ను అర్థంచేసుకుంటాడు— నీ ఆశయంలోని ఔన్నత్యాన్ని గుర్తిస్తాడు— తనే పశ్చాత్తాపపడి అతను మనసు మార్చుకుని నీకు సహకరిస్తాడు— ఐ హేడ్ దట్ బిలీఫ్— చూడు— మరో గంటలో జీరో అవర్ రాబోతుంది. అంటే ఏమిటో తెలుసా— ఇరవైవ శతాబ్దం ముగిసి ఇరవై ఒకటవ శతాబ్దంలోకి మనం అడుగు పెట్టబోతున్నాం— రాబోయే క్రొత్త శతాబ్దానికి స్వాగతం చెప్పే ఏర్పాట్లలో మనవాళ్ళందరూ మునిగిపోయి ఉన్నారు— కమాన్, లెట్స్ వెల్‌కం దిస్ న్యూ డికేడ్— ఎన్నో అద్భుతాలను తనలో యిముడ్చుకొని వాటిని మనముందు ఆవిష్కరించటానికి వస్తోన్న క్రొత్తయుగాన్ని ఆహ్వానిద్దాం— పద— ఛీర్అప్—!" ఉత్సాహంగా అన్నాడు దత్తా!

నిగమ మెల్లగా నార్మల్ అయిపోయింది. నిజమే— క్రొత్త సంవత్సరాన్ని— క్రొత్త శతాబ్దాన్ని ఆహ్వానించటానికే ఈ పార్టీ అర్ధరాత్రి ఏర్పాటుచేయబడింది. ఇండో-రష్యన్ టీమ్‌లో సభ్యులందరూ అప్పుడే పార్టీ కండక్ట్ కాబడుతున్న మెయిన్ క్యాబిన్‌లోకి చేరిపోయారు. దూరం నుండి నవ్వులు, ఉత్సాహమైన మాటలు వినబడుతున్నాయి.

పెదాల మీదకి చిరునవ్వు తెచ్చుకుని, పద దత్తా— వాళ్ళు కూడా మనకోసం ఎదురు చూస్తూవుంటారు— పద—!" ఉత్సాహం తెచ్చుకొని అడుగులు వేసిందామె !

గ్లేసియర్ తీరానికి అయిదుమైళ్ళ దూరంలో—ఉన్న ఆ పరిశోధనా బృందపు క్యాంప్‌లో క్రొత్త సంవత్సరపు వేడుకలకి గుమికూడిన వారందరూ భారత, రష్యా దేశాలకి చెందిన శాస్త్రజ్ఞులు— కానీ వారిలో ఎవరికీ— క్రొత్త సంవత్సరం మరో గంటలో మోసుకువస్తున్న భయంకర ప్రమాదం గురించి తెలియదు.

* * * *

సోవియెట్ రష్యాలోని మిర్ కేంద్రంలో ఒక అబ్జర్వేటరీ రూమ్‌లో నిశ్శబ్దంగా కూర్చునివున్నారు యిద్దరు సైంటిస్ట్‌లు! ఆ గదిలో రకరకాల కంప్యూటర్ స్క్రీన్‌లు, కన్‌సోల్స్ ఉన్నాయి. డాటా రిసీవింగ్ మాడ్యూల్స్, టెలిస్కోప్ సిగ్నల్స్ రిసీవర్‌లు వున్నాయి— !

ఆ యిద్దరూ మిర్‌లో సీనియర్ స్పేస్ సైంటిస్ట్‌లు!

నెలరోజుల క్రితం తాయ్‌రతమ్ అంతరిక్ష కేంద్రంనుండి రోదసీలోకి ఒక అబ్జర్వేషన్ శాటిలైట్‌ను ప్రయోగించింది రష్యా. భూమికి వంద మైళ్ళ ఎత్తులో ఒక నిర్దిష్టమైన కక్ష్యలో భూమిచుట్టూ పరిభ్రమిస్తూ భూ ఉపరితలాన్ని రకరకాలుగా పరీక్షలుచేసి డాటా పంపటమే ఆ శాటిలైట్ ప్రయోగ ఉద్దేశ్యం.

ప్రపంచంలో ఇంధన నిలవలు తగ్గిపోతూ వుండటంతో ప్రత్యామ్నాయ యింధనకోసం పరిశోధనలు విరివిగా చేస్తున్న రష్యా ఆ శాటిలైట్ పంపే డాటాలో భూ పొరలలో ఏయే ప్రదేశాలలో యింధన నిలవలు అధికంగా వున్నాయో తెలుసుకోవాలని ఉపగ్రహాన్ని ప్రయోగించింది. కానీ— యిప్పుడు ఆ ఇద్దరు రష్యన్ శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నదీ ఆ వివరాల కోసంకాదు.

నాలుగుగంటల క్రితమే భూ ప్రదక్షిణం చేస్తున్న రష్యన్ శాటిలైట్ ఒక విచిత్రాన్ని మిర్‌లోని అబ్జర్వేటర్‌కి పంపింది! అది అంటార్కిటికా.

అంటార్కిటికా మీదుగా శాటిలైట్ వెడుతుండగా శాటిలైట్ టెలిస్కోపు కొన్ని చిత్రాలను పంపింది. వాటిలో రాస్ గ్లేసియర్ మీది పొగమంచు ఆ ఇద్దరు సైంటిస్టులను ఆకర్షించింది.

శీతాకాలంలో సహజంగా ఏర్పడే పొగమంచు కాదది అని ఆ మేధావులిద్దరూ వెంటనే గ్రహించారు ! ఆ పొగమంచు రానురాను దట్టం



కావటంతో పాటు, దాని విస్తీర్ణంకూడా శాటిలైట్ పరిభ్రమణంతోనే వేగంగా పెరుగుతుండటం కూడా గమనించారు.

'గ్లేసియర్‌లో ఏదో జరుగుతోంది!' అని గ్రహించేరు వారు!

"శాటిలైట్ అంటార్కిటికాను సమీపిస్తోంది—!" టెలిస్కోప్ రిసీవింగ్ స్క్రీన్‌కేసి చూస్తూ అన్నాడు యిద్దరిలో ఒక సైంటిస్ట్ వ్లాదిమిర్ పావెల్—!

తల పూపాడు రెండవ వ్యక్తి యూరీ రిజ్‌కోవ్.

తెరమీద ముందుగా తెల్లటి ట్రాన్స్ అంటార్కిటిక్ పర్వతాలు కనిపించేయి— ఆ తరువాత పసిఫిక్‌ను అనుకుని వున్న రాస్ మంచు సముద్రం— అర్థ చంద్రుడిలా వున్న దాని తీరంమీద తేలుతూ గ్లేసియర్!

తీరం దాటి శాటిలైట్ ముందుకు కదులుతున్నట్లు తెరమీద దృశ్యం అడ్వాన్స్ అవుతోంది!

క్రమంగా తెరమీద కనబడింది మంచుపొగ ఈసారి మరింత దట్టంగా— బాగా ఎక్కువ పరిమాణంతో చిక్కగా అలుముకుపోయి వుంది అది!

"మెజర్ మెంట్స్—!"

పావెల్ కంప్యూటర్ కీ బోర్డును చకచకా ఆపరేట్ చేశాడు.

ఆ మంచుపొగ ఎంతమేరకు ఆక్రమించుకు వుందో శాటిలైట్ సెన్సర్స్ ద్వారా కంప్యూటర్ లెక్కలుగట్టి తెరమీద ప్రింట్ చేసింది!

ఉలిక్కిపడ్డాడు రిజ్‌కోవ్. "మైగాడ్! లాస్ట్ రౌండ్‌కంటే నాలుగు రెట్లు అధికంగా వ్యాపించింది పొగమంచు—!" గొణిగాడతను.

పావెల్ తలపూపుతూ తెరను పరీక్షగా చూశాడు. ఆ మంచుపొగ పల్చగావున్న చోట్లనుండి గ్లేసియర్‌మీద అక్కడక్కడ నల్లని మచ్చల్లా కనిపించేయి!

రిమోట్ ఆర్డర్‌లో శాటిలైట్ టెలిస్కోప్ మాగ్నిఫయింగ్ కెపాసిటి 1000కి పెంచేడతను!

నల్లని మచ్చలు తెరమీద స్పష్టత సంతరించుకోసాగాయి. అవి మచ్చలు కావు— పెంగ్విన్ పక్షుల సమూహాలు—!" గుంపులు గుంపులుగా నిలబడి నిశ్చలంగా వున్నాయవి.

"యూరీ! పెంగ్విన్స్‌కూడా కదలకుండా అలాగే వున్నాయ్—!" పావెల్.

అవును ఫ్రెండ్— అవి అలా వుండిపోయాయంటే— వాటిని అలా నిస్తేజపరిచే ఏదో చర్య గ్లేసియర్‌మీద జరుగుతూ వుందని నా అనుమానం అన్నాడు— ఏమయివుంటుందది— ?"

"అదే నాకూ అర్థంకావటంలేదు— యింత దారుణమైన పొగమంచు గ్లేసియర్ మీద ఎలా అలుముకుంది ఈ పొగమంచు ఎక్కడినుండి పుట్టింది— అందుకు కారణం ఏమయి ఉంటుంది ?"

నవ్వేడు యూరీ "ఆ సంగతి మనకంటే పెంగ్విన్స్‌కే బాగా తెలిసి వుండాలి. ఎందుకంటే అవి సాక్షాత్తు గ్లేసియర్ మీదే ఉన్నాయిగా...!" అన్నాడు.

"కావచ్చు— !" గుంపులు గుంపులుగా వున్న పెంగ్విన్ సమూహాలను తెరమీద చూస్తూ అన్నాడు సాలోచనగా పావెల్.

* * * *

అసాధారణమైన, భయంకరమైన ధృవ వాతావరణంలో.... గడ్డ కట్టుకు పోయిన మంచుమీద బ్రతికే ధృవ ప్రాణులలో పెంగ్విన్‌లు ముఖ్యమైనవి.

పెంగ్విన్ పక్షులు చాలా తెలివైనవి. వాటి జీవనవిధానం చాలా వింతగా వుంటుంది.

అవి సంఘజీవులు.... గుంపులుగా కలిసి జీవిస్తాయి... పుట్టి పెరిగి మరణించేది ఆ మంచులోనే కావటంతో వాటికి ఆ మంచుఖండంలో ప్రతి చిన్న మార్పు స్పష్టంగా తెలుస్తుంది.

సాధారణంగా ధృవంలో వసంతకాలం చాలా తక్కువ. అప్పుడే కొంత వేడిమి వుంటుంది. ఆ తరవాత అతిపెద్ద శీతాకాలంలో చలి, మంచు తప్ప మరేంవుండదు.



కానీ – ఈ శీతాకాలంలో హఠాత్తుగా వసంతకాలం వచ్చినట్లు సముద్రతీరంనుండి వెచ్చటి గాలి వీస్తోంది. సుమారు మూడు వారాల క్రితం నుండి ఆ మార్పు ప్రారంభమయింది.

తీరానికి చాలా లోపల సముద్రగర్భపు నేలలో ఒక అగ్నిపర్వతం బద్దలయింది. సముద్రగర్భంలోని లావా నీటిలో క్రిల్ చేపలవేటకి బయలు దేరిన పెంగ్విన్స్‌కి ఒక భయంకరమైన అగ్నిపర్వతంలా నీటిని చీల్చుకుంటూ సముద్రంకేసి విస్తరించుకుపోవటం కనబడింది.

సముద్రగర్భంలోని పగులు ఒక అగ్నిపర్వత ముఖద్వారం. అది భూమిమధ్య భాగంనుండి ధృవసముద్రం గుండా బయటికివచ్చే లావా పైప్ లైన్. ఆ పగులుగుండా వాయువులు పైకి లేస్తున్నాయి. సముద్రగర్భంలో లావా క్రమంగా విస్తరించుకుపోతోంది. రోజులు గడిచేకొద్దీ అది ఒక శిఖరంలా పైకి లేవసాగింది. ఆ పగులులోనుండి అగ్నిపర్వత శకలాలు బయటికి వస్తుంటే గ్లేసియర్ అడుగుభాగం వేడెక్కుతోంది. ఆ వేడినీరు ఆవిరి క్రమంగా తీరంలోనుండి మంచుపొగలాగా గాలిలోకి లేస్తోంది. అయితే ఆ పొగ ఒకచోట కాన్సంట్రేట్ కాకుండా గ్లేసియర్ మీదినుండి వస్తున్న మంచుగాలులు తోసేస్తున్నాయి.

సముద్రపు నీరు మరుగుతున్నట్లు కుతకుతలాడుతోంది.

ఆ గ్లేసియర్‌మీద నివసించే పెంగ్విన్ పక్షుల సమూహానికి నాయకత్వం వహిస్తోంది బలమైన ఒక మగ పెంగ్విన్. పొట్టికాళ్ళతో గునగునా నడిచే ఆ పెంగ్విన్ శరీరంమీది తెల్లటి ఈకలు అక్కడక్కడా రాలిపోయి వున్నాయ్ దాని ఛాతీ ప్రాంతంలో ఒక నల్లనిమచ్చ స్పష్టంగా కనబడుతోంది రెండు శీతాకాలాలక్రితం ఒక మంచు చిరుత కోరలకి చిక్కి కేవలం గాయాలతో తప్పించుకున్న గుర్తుంది. అదికాక యింకా శరీరం మీద అక్కడక్కడ గాయపు మచ్చలు వున్నాయి. ఆ గుంపుమీద తన నాయకత్వాన్ని సవాలుచేసిన ఇతర మగ పెంగ్విన్‌లతో జరిపిన పోరాటాల చిహ్నాలు అవి. పది సంవత్సరాలక్రితం ఒక నార్వేజియన్ బయాలజిస్టు ఆ ప్రాంతంలోని పెంగ్విన్‌ల జీవిత విధానాలపై పరిశోధనకి వచ్చినపుడు ఆ

పెంగ్విన్‌ను గమనించి... దాన్ని ఆ పెంగ్విన్ గుంపులలోనే అత్యుత్తమమైన పెంగ్విన్‌గా నిర్ధారించి దానికి రారాజు అని పేరుకూడా పెట్టాడు.

రారాజు అని పేరుపెట్టబడిన పెంగ్విన్ తన ఎనిమిదవ సంవత్సరంలోనే గ్లేసియర్ మీది గుంపుమీద ఆధిపత్యం సంపాదించింది. ఆ తరువాత పదహారేళ్ళనుండి నిరాటంకంగా తను నాయకుడిగా చలామణీ అవుతుంది.

పెంగ్విన్‌ల వేటలకి నాయకత్వం వహించటం, నల్లనిస్కూతాగల్స్ అనబడే ధృవ పక్షులు దాడిచేసినపుడు వాటిని తిప్పికొట్టడం, మంచు చిరుతల బారి పడకుండా గుంపును రక్షిత ప్రదేశాలలో ఉంచటం .. యివి రారాజు ఆజ్ఞలమీదే జరుగుతాయి.

రారాజు చాలా వయసున్న పెంగ్విన్ అయినా బలం, తెలివి అమితంగా ఉన్నాయి దానికి.

అత్యాధునికమైన పరికరాలతో ధృవాన్ని పరిశీలించే ప్రపంచ దేశాల శాస్త్రజ్ఞులందరికంటే ముందే రారాజు ఆ గ్లేసియర్ అడుగున లావా విస్తరించుకు పోవటాన్ని గుర్తించింది.

రోజు రోజుకి గ్లేసియర్ తీరంలో వేడినీరు ఆవిర్లు ఎక్కువ కావటంతో ఆ వేడికి తమజాతి తట్టుకొని బ్రతకలేదన్న భయంతో గత పది రోజులుగా వేటకి తమ గుంపులో ఏ ఒక్క పెంగ్విన్ వెళ్ళకుండా కట్టడి చేసింది రారాజు! అన్ని పెంగ్విన్‌లు గులకరాళ్ళతో కట్టబడిన తమ గూళ్ళను వదిలి గ్లేసియర్ తీరం దగ్గర వేడినీటి ఆవిరిని గమనిస్తూ వుండిపోయాయి.

వాటికి ముందు రారాజు నిలబడి వుంది. దాని చిన్ని కళ్లు గ్లేసియర్ తీరంలోనుండి పైకి లేస్తున్న వెచ్చటి ఆవిర్లమీద కేంద్రీకరించబడి వుంది. ఆ ఆవిర్లు ఏమిటో తెలియకపోయినా అవి తమ ప్రాణాలు తీస్తాయని రారాజు గ్రహించింది. అందుకే నీటిలో చేపల వేటకి పెంగ్విన్స్‌కి అనుమతి యివ్వటంలేదు.

కొన్ని ఆడ పెంగ్విన్స్ తమ గూళ్ళలో గుడ్లను పొదిగి ఆ పిల్లలకి ఆహారం తెచ్చిపెట్టడానికి ఆరాటపడుతూ రారాజు చుట్టూ తిరుగుతున్నాయి వేటకి అనుమతి యిమ్మని. కానీ రారాజు తన పొట్టి రెక్కలతో



అనంగీకారాన్ని తెలియచేస్తూనే వుంది. గుడ్లలోనుండి వచ్చిన పసి పెంగ్విన్స్‌కి ఆహారం లేక మలమల మాడిపోతున్నాయి. తమ బిడ్డల్ని ఆకలినుండి రక్షించుకోవటానికి కొన్ని ఆడ పెంగ్విన్‌లు రారాజు ఏర్పాటు చేసిన కాపలా పెంగ్విన్‌ల కళ్ళుగప్పి నీటిలో వేటకి వెళ్ళాయి. కానీ నీటిలో బుడగల రూపంలో పైకి వస్తున్న హైడ్రోజన్ సల్ఫైడ్ గేస్ వాటిని చంపేసింది.

పైకి కేవలం ఆవిరిలా కనబడుతున్నా... ఆ అగ్నిపర్వతపు గేస్ గ్లేసియర్ అడుగు మెల్లమెల్లగా వ్యాపించుకుంటూ పోతోంది. గ్లేసియర్ అడుగున మంచు సముద్రంలో ఆ మంచు పలక స్థిరంగా వుండటానికి కారణభూతమైన ఐస్ లంగర్‌లు క్రమంగా కరిగిపోయినాయి. పదహారవ రోజున కేవలం ఆ మంచుపలక ఖండంలోని తీరానికి వున్న పై భాగపు బ్రిడ్జి మాత్రమే ఆధారంగా మిగిలిపోతోంది.

సముద్రగర్భంలో నిరంతరం విడుదల అవుతున్న గేస్‌లోపల వత్తిడి పెరిగేకొద్దీ బయటికివచ్చే తేలిక దారులు వెదుకుతూ వ్యాపించిపోతోంది. ఆ గ్లేసియర్ అడుగున యిరుక్కున్న సముద్రపునీరు గేస్ వత్తిడికి వేడికి ఆవిర్లు కక్కుతూ మరుగుతోంది. గేస్ దారి వెతుక్కుంటూ గ్లేసియర్ ఖండానికి అతుక్కునివున్న మంచు వంతెనవంటి ఐస్ క్రెస్ట్‌ను చేరుకుంది. ఆ ఐస్ బ్లాక్‌లో అతి బలహీనమైన ప్రదేశం అదే అవటంతో అక్కడ వత్తిడి పెరగటం ప్రారంభమయింది

గేస్ ప్రెషర్ పెరిగేకొద్దీ ఆ ప్రదేశంలో ఐస్ రబ్బర్ బెలూన్‌లోకి గాలి వూదుతున్నట్లు పైకి ఉబికి రాసాగింది.

ఆ మార్పును పెంగ్విన్ రారాజు గమనించగానే పొట్టమీదనుండి పాకుతూ రెక్కలతో తన సహచరులకి సైగ చేసింది హడావుడిగా... ఆ సైగలు అర్థంచేసుకున్న పెంగ్విన్‌లు మంచుపలకమీదనుండి రక్షిత ప్రదేశమయిన ఖండపు నేలమీదకి వెళ్ళటానికి పొట్టమీదుగా ప్రాకుతున్నట్లు పరుగు ప్రారంభించేయి.

సరిగ్గా అప్పుడు ఏర్పడింది ఆ విస్ఫోటనం !!

అంటార్కిటికాతో అతకబడి వున్న గ్లేసియర్ మొదలులో

ఒక్కసారి భయంకరమైన ప్రేలుడు శబ్దంతో అడుగునవున్న గేస్ పైకి తన్నుకు వచ్చేసింది.

ఆ ప్రేలుడులో తునాతునకలై పోయిన ఐస్ చిందరవందరగా నాలుగు వైపులకి విరజిమ్మబడింది.

పదునుగా, అంచులు సూదిగావున్న ఐస్ శకలాలు కత్తుల్లా దూసుకు వచ్చి కొన్ని పెంగ్విన్ పక్షులను తాకాయి. వాటి కాళ్ళు, రెక్కలు, తలలు తెగి నిశ్శబ్దంగా మంచులో కూలిపోయాయి అవి. కేరు కేరుమన్న కేకలతో మిగిలిన పెంగ్విన్స్ భీతావహంగా మంచు నేలమీద పరుగులు తీశాయి.

తీరంలో ఏర్పడిన పగులు కరకర శబ్దంచేస్తూ గ్లేసియర్ పొడవునా పెద్ద పగులును ఏర్పరుస్తూ పోసాగింది. హఠాత్తుగా గ్లేసియర్‌కి ఖండానికి మధ్య బంధం తెగిపోయింది. ఆ పగులు వెడల్పుకాగానే అందులోనుండి సముద్రజలం పొంగుతూ పైకి తన్నుకు వచ్చింది.

ఆ అనంతమైన మంచుపలక ఒకక్షణం నిశ్చలంగా వుండిపోయింది. తీరపు నేలనుండి తను విడిపోవటం తనే నమ్మలేనట్లు.... తరువాత ఆ మంచుపలక కదలటం ప్రారంభించింది.

నేలనుండి దూరం అవుతున్న ఆ మంచుపలక నీటిపైన తేలుతున్న ఒక మహా సామ్రాజ్యంలా వుంది.

గాలి బలంగా ఉత్తరదిశగా వీస్తోంది.

ఆస్ట్రేలియా ఖండానికి రెండింతలు విస్తీర్ణం వున్న ఆ గ్లేసియర్ కూడా ఆ దిశగానే నీటిలో తేలుతూ జారటం ప్రారంభించింది.

మెల్లగా వేగం పుంజుకుంటూ... అంటార్కిటికాకి దూరం అయిపోతూ... వుత్తరంలో వున్న వెచ్చని పసిఫిక్ మహాసముద్రంకేసి జారుతూ పోతోంది ఆ గ్లేసియర్.

సరిగ్గా అప్పుడే....ఇరవైవ శతాబ్దం ముగిసి ఇరవై ఒకటవ శతాబ్దం ప్రవేశించింది.

అప్పుడే ప్రపంచం అడుగున....ఎవరూ వూహించని భయోత్పాతం ప్రారంభమయింది.

* * * * *



కాబిన్ వాల్‌కి వున్న డిజిటల్ క్లాక్ అర్ధరాత్రి పన్నెండుగంటలు దాటి పదినిమిషాలు టైం చూపిస్తోంది. కాబిన్‌లో లైట్‌ల వెలుగులో బొమ్మల్లా కూర్చునివున్నారు వారు!

హార్డ్ ప్లాస్టిక్‌తో మూడు పొరలతో కట్టిన ఆ కాబిన్ వెచ్చగావుంది.

వారిలో ముందుగా తెప్పరిల్లింది ఇండో-రష్యన్ టీమ్ కాప్టెన్ ఆంద్రోపోవ్.

అతను అందరికేసి చూశాడు. అందరూ నిశ్శబ్దంగా వున్నారు. పది నిమిషాల క్రితమే వారికా శబ్దం వినబడింది. ఒక ఆటంబాంబ్ అతి దగ్గరగా ప్రేలినంత భయంకరంగా వినబడిందా శబ్దం. అదేమిటో ఎవరికీ అర్థం కావటంలేదు. నిగమ, దత్తా ఒక ప్రక్కన పేపర్ సాసర్‌లు చేతితో పట్టుకొని నిలబడివున్నారు. మరో ప్రక్కన రష్యన్ జియాలజిస్ట్‌లు, సైంటిస్ట్‌లు నివ్వెరపోయినట్లు వున్నారు!

ఆంద్రోపోవ్ దృష్టి నిగమమీద పడింది. "మిసెస్ నిగమా....వాట్ హేపెనింగ్...?" అడిగాడతను.

"అదే ఆలోచిస్తున్నాను మిస్టర్ ఆంద్రోపోవ్...ఆ శబ్దం సుమారు అయిదుమైళ్ళ దూరంనుండి ఏదో అగ్నిపర్వతం ప్రేలితే వినబడే శబ్దంలా వుంది.... మన ఫ్రెండ్ రెండు వారాల క్రితం గ్లేసియర్ అడుగు భాగంలో సబ్‌మెరీన్ ఓల్కానిజర్ ఏక్టివేట్ అవుతుందని గమనించాడు....హి విల్ గివ్ కరెక్ట్ అన్సర్....!" నిగమ తనకి దూరంగా నిలబడివున్న కొలీగ్ సైంటిస్ట్ మిత్రాకేసి చూసింది.

మిత్రా జియాలజిస్ట్ మాత్రమేకాదు... గ్లేసియాలజీలో కూడా అనుభవమున్న సైంటిస్ట్.

అందరిదృష్టి తనకేసి తిరగగానే అతను గొంతు సవరించుకున్నాడు. "అవును ఫ్రెండ్స్... నిగమ చెప్పింది నిజమే.... నేను పదిరోజుల క్రితమే గ్లేసియర్ అడుగున సముద్ర గర్భంలో ఒక అగ్నిపర్వతం ప్రేలినట్లు గమనించేను.... కానీ అది విడుదలచేసిన లావా సముద్ర జలాలలోకి వెళ్ళిపోయి వుంటుందనుకున్నాను.... ఆ లావా ఎంత పరిమాణంలో వుంటుందో నేను లెక్కగట్టి చెప్పలేను... కానీ.... అది గ్లేసియర్

అడుగున కేంద్రీకృతమై ఏదో ఒక చోట ఐస్ బలహీనంగావున్న ప్రదేశంలో చీల్చుకుని పైకి వచ్చి వుండాలి అనుకుంటున్నాను...!" వివరించాడు.

"అయితే ఆ లావా మన క్యాంపుకి ఎంతదూరంలో ఐస్‌ను పగలగొట్టి బయటికి వచ్చి వుండవచ్చు" ఒక రష్యన్ గ్లేసియాలజిస్ట్ ఆసక్తిగా అడిగాడు.

"ఆ వివరాలు ప్రోబ్ చేస్తేగాని క్లియర్‌గా చెప్పలేను... కానీ... ఈ మంచుపలకమీద ఎక్కడో లావా ఒక పెద్ద పగులు ఏర్పరచి ఉంటుందని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను—లావా డిశ్చార్జ్ ఎంత ఉందో శాటిలైట్ ప్రోబ్‌వల్ల మాత్రమే తెలుసుకోగలం—!"

నిగమ అసహనంగా కదిలింది. ఆండ్రోపోవ్ అది గమనించి "వాట్స్ యువర్ ఐడియా నిగమా—!" ఆసక్తిగా అడిగాడు.

"ఐ డోంట్ నో ఎగ్జాక్ట్‌లీ కాప్టెన్— కానీ—నాకెందుకో అనీజీగా అనిపిస్తోంది... ఒక్కక్షణం అందరూ శ్రద్ధగా గమనించండి. .. మనం నించున్న ఈ క్యాబిన్‌లో మన కాళ్ళక్రింద ఏదో కదులుతున్న ఫీలింగ్ అనిపించటంలేదూ. అఫ్‌కోర్స్ ..అది నా అనుమానమో ..లేక సందేహమో... కానీ మన కాళ్ళక్రింద ఐస్‌బ్లాక్‌కి ఏదో జరుగుతోంది "

నిగమ మాటలు అక్కడ వారిలో ఒక్కసారిగా నిశ్శబ్దాన్ని సృష్టించాయి.. అందరూ జాగ్రత్తగా అబ్జర్వ్ చేశారు. నిజమే.. తాము నిలబడి ఉన్న ప్రదేశంలో ఏదో జరుగుతున్న ఫీలింగ్.. కేవలం భావనగా అనిపిస్తోంది.

ఏదో కదలిక.. ఏదో కదులుతోంది.. ఏమిటది ?

"నాన్సెన్స్.. బయట గ్లేసియర్ మీద ఏం జరుగుతుందో మనకి తెలియటానికి ఎంత టైం పడుతుంది?" అసహనంగా అన్నాడు ఒక జియాలజిస్ట్.

"ఆ విషయాలు తెలుసుకోవాలంటే మనం షిప్‌ని కాంటాక్ట్ చేయవలసిందే.. శాటిలైట్‌తో కాదు. ఈ ఐస్‌బర్గును ప్రోబ్‌చేస్తే ఏం జరుగుతుందీ మనకి చెప్పగలదు..!



"బట్.. అందుకు ఎంత సమయం పడుతుంది?" అడిగాడు ఆండ్రోపోవ్.

"సుమారు రెండుగంటలు .!" చెప్పాడు దత్తా.

"గాడ్.... అంతకంటే ముందుగా ఈ గ్లేసియర్‌కి జరిగిన హాని ఏమిటో మనం తెలుసుకోవటం కుదరదా...." అన్నారొక ఇండియన్ సైంటిస్ట్.

"కుదురుతుంది.... బట్ అందుకు మరికోవ్ ఒప్పుకోవాలి!" అంది నిగమ.

ఇండో రష్యన్ టీమ్ ప్రయోగాలకి అక్కడ క్యాంప్ ఏర్పాటు చేయగానే వారికి ఉపయోగపడేందుకు ఒక అత్యాధునికమైన హెలికాప్టర్‌ను కూడా యిచ్చారు. దాని పైలెట్ మరికోవ్.

సిగరెట్ కాల్చుకుంటున్న మరికోవ్ నిగమ మాటలకి అర్థంకానట్లు చూస్తూ "నేను ఒప్పుకోవటం దేనికి నిగమా...?" అడిగాడు.

"ఈ వాతావరణంలో నువ్వు హెలికాప్టర్‌లో నన్ను గ్లేసియర్ యిన్‌లాండ్ వరకూ తీసుకువెళ్ళగలిగితే... జరుగుతున్నదేమిటో నేను తెలుసుకుంటాను మరికోవ్...!"

అందరూ ఒక్కక్షణం మాట్లాడకుండా వుండిపోయారు.

ట్రిపిన్‌యిన్స్‌లేటర్ విండోలో నుండి బయటి మంచు దుమారపు శబ్దం వికృతంగా వినబడుతోంది. ఆ దుమారంలో హెలికాప్టరుమీద వెళ్ళటం ప్రమాదకరమే... కానీ... నిగమ ఎంత ధైర్యవంతురాలో ఆ టీమ్‌లో సభ్యులందరికీ తెలుసు... ఎటువంటి సాహసం చేయటానికయినా ఆమె వెనుకాడదు.

మరికోవ్ తల విడిలించి విండోలోనుండి బయటికి చూచాడు. మంచు తెర దుమారం గ్లాస్‌లోనికి స్పష్టంగా కనబడుతోంది. నిర్లక్ష్యంగా సిగరెట్ పొగ వదిలి, "ఈ వెదర్‌లో హెలికాప్టరు నడపటం పెద్ద కష్టం అనుకోను... కానీ.... మన ఛీఫ్ అంగీకరించాలిగా....! ఓరగా ఆండ్రోపోవ్ కేసి చూశాడు.

ఆంద్రోపోవ్ క్షణం ఆలోచించి "మన హెలికాప్టరు ఈ వెదర్‌లో ఎగరగలదా ?" అడిగాడు.

"నేను పైలెట్‌లో వున్నంతవరకూ నో డౌట్."

"ఆల్‌రైట్— నేను అంగీకరిస్తున్నాను—కాని— మీరు ఎక్కువ ఎత్తుకు వెళ్ళకుండా— ఎక్కువ దూరం వెళ్ళకుండా ఒక అరగంటలో తిరిగి వచ్చేయాలి—!" అన్నాడు ఆంద్రోపోవ్.

"దట్ విల్ డూ—నేను అయిదారు మైళ్ళ కంటే ఎక్కువదూరం వెళ్ళనవసరంలేదనే అనుకుంటున్నాను. ఎరప్ట్ అయిన అగ్నిపర్వతం ఐస్ షెల్ఫ్‌కి ఎంత రంధ్రం చేసిందో, అక్కడి పరిస్థితి ఏమిటో కన్‌ఫర్మ్ చేసుకున్న వెంటనే తిరిగి వచ్చేస్తాను—!" ఉత్సాహంగా చెప్పింది నిగమ

కేంప్‌లో వున్న ఒకే ఒక హెలికాప్టర్ మిల్—8 మోడల్ హిప్ హెలికాప్టర్ ఎటువంటి వాతావరణంలోనయినా ఎగరగల రష్యన్ చోపర్ అది.

మరికోవ్ నిగమ బయలుదేరారు. ఇద్దరూ ఏంటీఫ్రాస్ట్ దుస్తులు ధరించారు. కేంప్‌లో నిర్మించిన పాడ్‌మీద ఉన్న హెలికాప్టర్‌ను చేరుకున్న తరువాత ఆక్సిలరీస్ ఆన్‌చేసి ఒకసారి హెలికాప్టర్ కంట్రోల్స్ అన్నీ చెక్ చేసి చూసుకున్నాడు మరికోవ్. నిగమ క్రూసీట్‌లలో ఒకదానిలో కూర్చుంది! ఆ హెలికాప్టర్ ముగ్గురు క్రూ మెంబర్స్ కాక 28 మంది పాసింజర్స్‌ను తేలిగ్గా తీసుకు వెళ్ల గలదు.

ఇంజన్స్ వార్మ్ అప్ అయిన తర్వాత రేడియోలో ఆంద్రోపోవ్‌ను కాంటాక్ట్‌చేసి బయలుదేరుతున్నట్లు చెప్పాడు మరికోవ్. నిగమ తలకి హెడ్‌సెట్ తగిలించుకుని తన బ్యాగ్‌లోవున్న బైనాక్యులర్స్ తీసుకుంది చేతిలోకి

హెలికాప్టర్ శబ్దం చేస్తూ గాలిలోకి ఎగిరింది.

"ఎటుకేసి వెడదాం నిగమా!" అడిగాడు మరికోవ్.

"షెల్ఫ్ మెయిన్‌లాండ్‌కేసి వెడదాం.. అటునుండేగా మనకాశబ్దం వినబడింది." అంది నిగమ.

హెలికాప్టరును రాస్ గ్లేసియర్ మెయిన్‌లాండ్‌కి అతుక్కొనివున్న దిశగా తిప్పాడు మరికోవ్.



మంచుతెరలు ఎక్కువగా లేకపోయినా, గాలి వేగం ఎక్కువగా ఉంది. ఒక రకమైన వికృత ధ్వనులతో శబ్దం చేస్తోంది అది.

నిగమ బైనాకులర్స్ కళ్ల ముందుంచుకొని లెన్స్‌ను ఎడ్జస్టు చేసుకోసాగింది.

తెల్లటి విశాలమైన మంచుపలక నిశ్చలంగా కనబడుతోంది లెన్స్‌లో ఆమెకి.

మరికోవ్ ఎక్కువ ఎత్తుకి వెళ్ళకుండా వేగం మితంగా మెయిన్ టెయిన్ చేస్తూ పోనిస్తున్నాడు.

నిగమ మనసులో ఆలోచనలు ఆ మంచు దుమారంలాగే తీవ్రంగా వున్నాయి. ఆ రోజు ఎందుకనో ఆమెకి లలిత్, పింకీ, టిన్నూ గుర్తుకు వస్తున్నారు. లలిత్‌తో తన పరిచయం, తమమధ్య ఏర్పడిన ఆకర్షణ పదే పదే ఆమె మనసులో కదులుతుంది. తమ పరిచయమయిన తొలి రోజుల్లో తామనుభవించిన సంతోషకరమైన ఘడియలు ఆమె కనులముందు కదలాడుతున్నాయి.

పింకీ పుట్టినప్పుడు లలిత్ మొహంలో ఆనందం, తండ్రినయానన్న గర్వం మరచిపోలేక పోతోంది. పింకీ పుట్టిన రెండు సంవత్సరాల తర్వాత టిన్నూ పుట్టాడు.

అప్పటికే నిగమ గ్లేసియాలజీలో డాక్టరేట్ సాధించింది.

ఇండియన్ అంటార్కిటిక్ రీసెర్చ్ టీమ్‌లో స్థానం సంపాదించుకుంది. తాను పసితనం నుండి కన్న కలలు నిజం చేసుకోవటానికి రిసెర్చ్ టీమ్‌తో కలసి అంటార్కిటికాలో పాదం మోపింది.

ఆమెను ఆ మంచుఖండం ఎంత అమితంగా ఆకర్షించిందంటే.... ఆమెకి ఆ ఖండంలోని రహస్యాలను వెలికి తీయటంలో ఉన్న ఆనందం.. భర్తకి బిడ్డలకి దూరంగా వున్నానన్న బాధనుకూడా డామినేట్ చేసేయగలిగింది

మొదటి రోజుల్లో ఆరు నెలలకి ఒకసారి అక్కడినుండి ఇండియా వెళ్ళి కొద్దిరోజులు పిల్లలతో గడిపి తిరిగి వచ్చేసేది. తన రిసెర్చ్ తన ప్రాణంగా భావించే ఆమెకి మిగిలిన విషయాలమీద ఆసక్తికూడా క్రమంగా

సన్నగిలింది. అంటార్కిటిక్ ఎక్స్‌పెడిషన్‌లో వున్న ఎడ్వెంచరస్ థ్రిల్ మామూలు జీవితంలో ఆమెకి కనబడేదికాదు. అందుకే రీసెర్చ్‌ని మానేయమని లలిత్ చేసిన అభ్యర్థనలు పట్టించుకోలేదు.... యింకొక సంవత్సరం, ఈ ఒక్క సంవత్సరం అంటూ యిన్ని సంవత్సరాలు గడిపి వేసింది ఇక్కడ

మొదటిలో తన మనస్సు మార్చటానికి ప్రయత్నించిన లలిత్.... తరువాత తనకు అడ్డు చెప్పటం మానేశాడు. తను రావటం పోవటం నిర్లిప్తతతో గమనించేవాడు తప్ప, ఉత్సాహం చూపించేవాడు కాదు.

అతని మేల్ డామినేషన్‌ను ప్రతిఘటిస్తున్నానన్న భ్రమలో నిగమ కూడా పెంకిగా ప్రవర్తించేది తప్ప అది తమను ఎంత త్వరగా విడదీస్తుందో... ఆమెకి తెలిసేటప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది.

లలిత్ మనసులో తన బొమ్మ మెల్లగా చెరిగిపోయిందని... తనను ఒక అపరిచితురాలిగా మాత్రమే అతను చూస్తున్నాడని క్రితం సంవత్సరమే గ్రహించిందామె!

అంతేకాదు... లలిత్ జీవితంలో మరో స్త్రీ కూడా ప్రవేశించిందని తెలిసినపుడు మొదటిసారి తెలిసిందామెకి లలిత్ విలువ! కానీ అప్పటికే అతన్ని ఆమె కోల్పోయింది. చట్టప్రకారం భార్యాభర్తలన్న బంధం మిగిలివున్నా... వారు ఎవరికీ ఏమీ కారు ఇప్పుడు.

నిగమ ఆలోచనలు తక్కున ఆగాయ్. అప్రయత్నంగా ఉలిక్కిపడిందామె!

బైనాకులర్స్‌లో నుండి దూరంగా తెల్లటి మంచుమీద చారలా నల్లగా కదులుతోంది పొడుగాటి గీత. నిగమ చకచకా మాగ్ని ఫెయింగ్ కేపాసిటిని పెంచింది.

లెన్స్‌లో ఇప్పుడు చార కాస్త స్పష్టంగా కనబడుతోంది! నిగమ మనస్సులో సన్నని అనుమానం తటుక్కున మెరిసింది. "మరికోవ్....ఈస్ట్ కేసి పోనివ్— కాస్త వేగం పెంచు—!" కంఠంలో ఆందోళన కనబడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తూ అందామె.



ఆమె చెప్పినదారికి హెలికాప్టర్‌ను మరలిస్తూ "ఏం జరిగింది నిగమ—!" అడిగాడు అతను!

"మైగాడ్—!" అప్రయత్నంగా అంది నిగమ "ఇదెలా సంభవం—!" గొణిగిందామె.

"ఏది—?" అయోమయంగా అన్నాడు కళ్ళు చికిలించిచూస్తూ మరికోవ్.

తన చేతిలోని బైనాక్యులర్స్ అతనికి అందించిందామె. "నువ్వు చూడు...!"

మరికోవ్ ఆమె చూపిన దిశగా బైనాక్యులర్స్‌లో దృష్టి సారించాడు.

స్వచ్ఛమయిన తెల్లటి మంచు ఫలకంమీద నల్లని పొడుగాటి గీత వెడల్పుగా కనబడుతోంది. ఆ గీత నిలకడగా లేదు. కదులుతోంది.

"ఏమిటది నిగమా...?"

"సముద్రపు నీరు...!!"

"వాట్ ద హెల్.. ఈ మంచుపలక మధ్యనుండి సముద్రపునీరు పైకి ఎలా వస్తుంది..?"

"మంచు పలక మధ్యనుండి కాదు మరికోవ్.... మనం గ్లేసియర్ అంటార్కిటికాతో కలిసివున్న ప్రదేశానికి వచ్చేశాం...ఆ పగులు గ్లేసియర్ ...వ తీరంలో వుంది....!"

"అంటే... గ్లేసియర్ తీరంలో ఆ పగులు ఏర్పడిందా?"

"అలా అనే అనుకుంటున్నాను...తీరంలో గ్లేసియర్‌కి వున్న ఐస్ ...డ్జ్ దగ్గర బ్రేక్ ఏర్పడింది....?"

మరికోవ్ స్తబ్దుడైనట్లు బైనాక్యులర్స్‌లో కనబడుతున్న సముద్రపు ...టి ప్రవాహాన్ని చూస్తుండిపోయాడు. క్షణం తర్వాత "నిగమ....ఆ పగులు ...ంత మేరకి ఏర్పడిందంటావ్?" కామ్‌గా అడిగాడు.

"అదే తెలుసుకోవాలి... మనం ఆ పగులు ఏర్పడిన ప్రాంతానికి ...రుకోగానే దాని వెంబడే షెల్ఫ్ చివరికంటా వెళ్ళి చూడాలి...!" అతని ...తిలో బైనాక్యులర్స్ అందుకుంది నిగమ.

హెలికాప్టర్ పగులుకి మరింత దగ్గరకాసాగింది. మరికోవ్

హెలికాప్టర్‌ను మరికాస్త క్రిందకి దించాడు. తీరంలోని సముద్రపునీరు యిప్పుడు మరింత స్పష్టంగా కనబడుతోంది... పరవళ్ళు తొక్కుతూ మెలికలు తిరుగుతున్నాయి నీళ్ళు!

దీక్షగా చూస్తున్న నిగమకి....ఆ పగులు వెడల్పు స్థిరంగా వుండటం లేదని... కాస్త కాస్త ఎక్కువ అవుతుందని అనిపించింది. సుమారు రెండువందలఅడుగుల వెడల్పు వుందని ఆమె భావించిన ఆ పగులు. దానికి చేరి హెలికాప్టర్ దగ్గరయ్యేకొద్దీ మూడువందం అడుగులకి విస్తరించు కుందని అనిపించింది.

క్రమ క్రమంగా పగులు వెడల్పు పెరుగుతుందంటే అర్థం...?

నిగమ దడదడలాడుతున్న గుండెలతో "మరికోవ్... ఆ పగులు వెంబడే తీరంకేసి పోనివ్...!" అంది. వెడల్పాటి ఆ పగులు కనబడినంత మేరా సముద్రపునీటి పరవళ్ళు కనబడుతూనే వున్నాయి.

గ్లేసియర్‌కి తీరంలోవున్న జాయింట్‌లో ఏర్పడిన పగులు ఎంత దూరం వరకూ వ్యాపించిందో తెలియటంలేదు.

హెలికాప్టర్ పగులు పైనుండి తీరంకేసి సాగిపోసాగింది. ఆ పగులు ఎక్కడా అంతం లేకుండా మెలికలతో చివరివరకూ విస్తరించుకుపోయినట్లు కనబడుతోంది!

నిగమ మనసు కంప్యూటర్‌లా లెక్కలుకట్టింది. తాము తీరానికి 80 ఏయిర్ మైల్స్ దూరంలో వున్నారు. సముద్రపు నీరు ఆ మంచుపలక క్రిందుగా సుమారు నాలుగువందల మైళ్ళవరకూ విస్తరించుకొని వుంది. అంటార్కిటికా తీరానికి అతుక్కునివున్న ఆ ఐస్ షెల్ఫ్ తీరం దగ్గర సుమారు 1800 అడుగుల మందం వుంటుంది. అంత మందంగావున్న ఐస్ చెర్లను పగులగొట్టుకొని సముద్రపునీరు పైకి రావటానికి నిశ్చయంగా అగ్నిపర్వతపు ప్రేలుడే కారణమయి వుంటుంది.

"మరికోవ్....మన హెలికాప్టర్ పొజిషన్ చెప్పు...!" గంభీరంగా అంది నిగమ.

మరికోవ్ నావిగేషనల్ బోర్డుకేసిచూసి "160 డిగ్రీల పది నిమిషాలు



తూర్పు అక్షాంశం, 75 డిగ్రీల 40 నిమిషాలు దక్షిణ రేఖాంశం మీద వున్నాం....!" చెప్పాడు.

"రైట్.... యిప్పుడు దక్షిణదిశగా కనీసం ముప్పయ్‌మైళ్ళ వరకూ మనం వెళ్ళాలి...!"

"ఎందుకు నిగమ....?"

"చెపుతాను ... ముందు హెలికాప్టర్‌ను అటు తిప్పు...."

మరికోవ్ ఆమె ఆజ్ఞలను పాటించాడు.

నిశ్చేష్టితురాలుగా నిగమ క్రమ క్రమంగా పెడల్పు అవుతున్న ఆ పగులును చూస్తోంది. ఆ పగులుకు యిరుప్రక్కలా తెల్లటి మంచు గుట్టలు ఆ నీటి పరవళ్ళకి విరిగి పగులులోకి జారిపోతున్నాయి...." హెలికాప్టర్ ప్రయాణిస్తున్నంత మేరా ఆపగులు విస్తరించుకుపోయి వుంది. పావుగంటలో వారు షెల్ఫ్ రెండవ తీరానికి చేరుకున్నారు.

నిగమ మొహం పాలిపోయింది! తన అనుమానం నిజమే...!

ఆమె చప్పున రేడియో ఆన్‌చేసింది. ఆమె కాంటాక్ట్‌కోసమే ఎదురు చూస్తున్నాడు ఆంద్రోపోవ్. అది టువే రేడియో కావటంవల్ల రెండువైపుల నుండీ ఒకేసారి సంభాషణలు జరపగల సౌలభ్యం ఉంది.

ఆంద్రోపోవ్‌కి తాను చూసిన దృశ్యాలను వివరించింది నిగమ చకచకా.

అంతా విని అదిరిపోయినట్లు "వాట్ యువార్ టెల్లింగ్ నిగమా!" అడిగాడు ఆంద్రోపోవ్.

"నేను కళ్ళారా చూసిన నిజం చెపుతున్నాను చీఫ్.... మనం వున్న రాస్ గ్లేసియర్ తీరంలో లింక్ బ్రేక్ అయిపోయింది.... అది తీరంనుండి విడిపోయింది....!"

"దట్స్ .. రియల్లీ అన్ బిలీవబుల్....?"

"కానీ... యిది నిజం చీఫ్... ఈ భయంకరమైన మంచుపలక తీరం నుండి బ్రేక్ అవటమేకాదు... మెల్లగా నీటిమీద తేలుతూ.... జారుతోంది....!"

"అంటే... అంటే....!"

"మీ అనుమానం నిజమే చీఫ్...న్యూజిలాండ్‌కి రెట్టింపు పరిమాణం వున్న ఈ మంచుపలక పసిఫిక్ మహాసముద్రంకేసి కదులుతోంది. గాలులు దీన్ని ఉత్తరదిశగా తోస్తున్నాయని అనుమానిస్తున్నాను.. నా వూహ నిజమయితే.... యిది భూమధ్యరేఖకేసి ప్రయాణిస్తుంటే.... అతి త్వరలో మనం వూహించని వినాశనం చూడబోతున్నాం...!"

"హిమ ప్రళయం...!!" అప్రయత్నంగా అన్నాడు ఆంద్రోపోవ్.

"అవును... పసిఫిక్‌కి ఈ మంచుఫలకం చేరుకుని కరిగిపోతే... ప్రపంచంలో సగం వరకూ మునిగిపోతుంది చీఫ్... యిది నిజంగా హిమ ప్రళయమే....!" గంభీరంగా అందీ నిగమ!

వారిక్రింద 200000 చదరపుమైళ్ళ విస్తీర్ణంలో 1800 అడుగుల మందంవున్న గ్లేసియర్ నిశ్శబ్దంగా కదిలి జారిపోతోంది... వెచ్చని పసిఫిక్ మహాసముద్రం దిశగా !!

* * * *

న్యూఢిల్లీలో డిఫెన్స్‌కాలనీకి ఎడంగావుందా చిన్నభవనం. 1997లో కనిపెట్టబడిన విప్లవాత్మకమయిన కాంపౌండ్ యిళ్ళ నిర్మాణానికి వాడటం ప్రారంభించబడటంతో యిళ్ళ నిర్మాణం చాలా తేలిక అయింది. సిమెంట్‌కి ప్రత్యామ్నాయంగా ఆ కెమికల్‌వాడి నిర్మించిన ఆ చిన్న బంగ్లా సూర్య కాంతిలో తళతళా మెరుస్తుంది!

ఆ భవనంలోని తన రీడింగ్‌రూమ్‌లో కూర్చుని ఆ రోజు వీడియో న్యూస్ చూస్తున్నారు రిటైర్డ్ అడ్మిరల్ జ్ఞానమూర్తి! ఆయనకి 57 సంవత్సరాల వయసు వుంటుంది. మిగలముగ్గిన దోసపండు రంగులో వున్నారాయన. తెల్లటి వెండి తీగెల్లా వున్న తల వెంట్రుకలు, విజ్ఞానం వెదజల్లుతున్న కనులు, దయాపూరితమైన వదనంతో తపస్సు సిద్ధించిన దేవర్షిలా వున్నారాయన.

జ్ఞానమూర్తిచేతిలో కాఫీ మగ్ వుంది. చూపులు టి.వి. స్క్రీన్‌మీద వున్నాయి.



ఆయన ప్రస్తుతం ఒంటరిగానే వుంటున్నారు. భార్య మరణించి నాలుగు సంవత్సరాలయింది ఒక్కగానొక్క కుమార్తె ఆయనలాగే గ్లేసియాలజీలో డాక్టరేట్ సంపాదించి అంటార్కిటికాలో ఇండో-రష్యన్ టీమ్‌లో రిసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తోంది. అల్లుడు పేరుప్రఖ్యాతులున్న ఒక న్యూస్ రిపోర్టర్... ఒక మనవరాలు, మనుమడు.. ఇద్దరూ తండ్రి దగ్గరే వుంటున్నారు.

మూర్తికి బాధ్యతలంటూ ఏమీలేవు. రెండు సంవత్సరాల క్రితం వరకూ ఇండియన్ అంటార్కిటికా మిషన్‌కి డైరెక్టర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాడాయన. పదవీ విరమణ చేసినా ప్రభుత్వంతో మూర్తికి వున్న పట్టు యింకా అలాగేవుంది! పరిపూర్ణమైన విజ్ఞానవంతుడిగా ప్రపంచంలో పేరు పొందిన ప్రముఖుడు ఆయన.

ఆ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ ముందు కూర్చుని కాఫీ త్రాగుతుండగా నిగమ గుర్తు వచ్చిందాయనకి.

నిగమ ఆయన కుమార్తె. తెలివి తేటలు, పట్టుదలలలో ఆయన వారసురాలు!

మూర్తి భార్య భారతీయురాలు కాదు— గ్లేసియాలజీలో రిసెర్చ్ కోసమని వాషింగ్‌టన్‌లో రెండు సంవత్సరాలు వున్న రోజుల్లో పరిచయమైన ఒక ఇటలీ వనిత! ఆమె ఒక డాక్టర్. తనలాగే ఆమెకికూడా మంచుఖండం అంటే విపరీతమైన మోహం. అదే వారిద్దరినీ కలిపింది. అమెరికాలోనే వివాహం చేసుకున్నారు వారు.

మూర్తి డాక్టరేట్ చేశాక అంటార్కిటాకి ప్రయోగాలకోసం వెళ్ళినపుడు అతనితో అతని భార్యకూడా వెళ్ళింది. ఆమె మామూలు డాక్టర్ కాదు.... మంచు ప్రదేశాలలో అతి ఎక్కువకాలం గడపటం వల్ల వచ్చాక అనేక వ్యాధులకి చికిత్స చేయటంలో ప్రత్యేక శిక్షణ పొందిన స్పెషలిస్ట్. ముఖ్యంగా అంటార్కిటికాలో ఎక్కువకాలం ఉండే వారికి వచ్చే ఫ్రాస్ట్ బైట్ అనబడే వ్యాధి చికిత్సలో ఆమె ఎక్స్‌పెర్ట్.

ఇద్దరి అభిరుచులు, మార్గాలు ఒకటే కావటంవల్ల ఆనందంగా అంటార్కిటికాలో సెటిల్ అయ్యారు వారు. అక్కడే వారికి నిగమ పుట్టింది.

నిగమ... అంటార్కిటికాలో జన్మించిన మొదటి శిశువుగా గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది.

పసితనం నుండి నిగమ అంటార్కిటికాలోనే ఎక్కువకాలం గడిపింది. అయిదేళ్ళ వయసులోనే తెల్లటి హిమఖండం నిగమను అంతగా ఆకర్షించిందంటే చదువుకోసం ఆమె అక్కడినుండి వెళ్ళవలసి వచ్చినపుడు పేచీ పెట్టి చాలా గొడవచేసింది.

తల్లిదండ్రులు అంటార్కిటికాలో ఉన్నా.... నిగమ మాత్రం చదువుకోసం ఇండియాలోనే ఉండిపోయింది. సెలవులు దొరికినపుడల్లా అంటార్కిటికా వెళ్లివుండేది నిగమ.

తమలాగే తమబిడ్డకి కూడా హిమఖండం అంటే ఉన్న ఆసక్తికి చాలా సంతోషించేవాడు మూర్తి.

అందుకే ఆమె గ్లేసియాలజీలో చేరేందుకు ఎటువంటి అభ్యంతరమూ చెప్పలేదు.

చదువు కొనసాగిస్తూ ఉండగానే ఆమెకి లలిత్ పరిచయమవటం, ఇద్దరి మనసులు కలవటం... ఆ జంట తమకి నచ్చటంతో వారికి వివాహం చేసేరు మూర్తి దంపతులు.

లలిత్ ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టు. జర్నలిజంలో మాస్టర్ డిగ్రీతో పాటు సాహసం, తెలివితేటలు ఉన్న వ్యక్తి. అందుకే 1991 లో అమెరికా ఇరాక్‌ల యుద్ధంలో ఎన్నో దారుణాలు తను స్వయంగా యుద్ధరంగంలో ఉండి ప్రపంచానికి వెల్లడించేడు. 1996 లో అమెరికా కూటమి—రష్యా కూటముల మధ్య జరిగిన మూడవ ప్రపంచ యుద్ధంలో కూడా అటువంటి సాహసంచేసి విలువైన వార్తలను సేకరించి ప్రపంచ ప్రజల ముందు ఉంచాడతను.

అన్నింటికంటే ముఖ్యంగా 1998 లో అంటార్కిటికాలో నిక్షిప్తమైవున్న అనేక భూగర్భ సంపదలను... అగ్రరాజ్యాలు అధికారం



ప్రాతిపదికగా విభజించుకోవాలన్న రహస్య ప్రయత్నాలు చేసినపుడు... లలిత్ ఒంటరిగా ఆ రహస్య సమావేశాల వివరాలు సేకరించి వాటిని ప్రపంచం ముందుంచినపుడు... అగ్రరాజ్యాల ప్రతిపాదనలు ప్రపంచ ప్రజలు తిరస్కరించి అంటార్కిటికా ప్రపంచానికి న్యాయబద్ధ భాగాలు చేయబడాలన్న వాదానికి ప్రాణంపోసి... ఒక వుద్యమాన్ని లేపి, అది నడిపించి.... అగ్రరాజ్యాల మెడలువంచి అంటార్కిటికాలో అన్ని బడుగు రాజ్యాలకి భాగాలు చెందేలా చేసిన వ్యక్తి.

అప్పట్లోనే అతని చొరవకి, కృషికి, వార్తలు సేకరించి ప్రజల మనసుల్లో హత్తుకునేలా ప్రచారం చేయగలిగిన నేర్పుకి ప్రపంచంలో అత్యున్నతమైన పులిట్జర్ బహుమతిని పొందాడతను.

అతి చిన్న వయసులో ఎవరూ ఎక్కలేనన్ని అందలాలు ఎక్కి కీర్తి శిఖరాలు అధిరోహించిన లలిత్ జర్నలిస్ట్‌గా దేశపు ఎల్లలు ఎప్పుడో దాటేశాడు. పేపర్ చదివే ప్రతి దేశస్థుడికి లలిత్ పేరు సుపరిచితం. అతని ద్వారా వచ్చే ఏ వార్తయినా నిస్సంకోచంగా ప్రపంచంలో ప్రతి ఒక్కరూ నమ్ముతారు. జర్నలిస్ట్‌గా ప్రజలలో అంత నమ్మకం సంపాదించుకున్నాడు లలిత్! అతను తమ అల్లుడయినందుకు ఎంతగానో గర్వించేవాడు జ్ఞానమూర్తి.

పింకీ, టిన్నూలు పుట్టిన తరువాత నిగమ తన రిసెర్చ్‌ను కాన్సంట్రేట్ చేయటానికి తనలాగే అంటార్కిటికాలో శాశ్వతంగా మకాం పెట్టేసరికి కించిత్ ఆందోళన కలిగింది ఆయనకి.

ఆ వయసులో నిగమ తన భర్తను వదిలి ఆ మంచు దిబ్బల మధ్య జీవితాన్ని గడిపేయటం ఆయనకి నచ్చలేదు. అది లలిత్‌కి కూడా యిష్టం లేదని గ్రహించాడు. తమలా నిగమ లలిత్‌లు ఒకేచోట వుండలేరు.

నిగమకి అంటార్కిటికా అంటే ఎంత ప్రాణమో— లలిత్‌కి అంత అలెర్జీ.

ఆమెతో కలిసి అంటార్కిటికాలో కాపురంపెట్టడం లలిత్ వూహకి అందని విషయం,

అందుకే జ్ఞానమూర్తి భయపడ్డాడు తన కూతురికి తన మూలంగా సంక్రమించిన అంటార్కిటికా మోజు ఆమె జీవితాన్ని కూడా మంచులా ఘనీభవింప చేస్తుందని భయపడ్డాడు. అతిత్వరలో ఆయన భయాలే నిజమయ్యాయి. ఆ భార్యాభర్తలు దైహికంగానే కాదు మానసికంగా కూడా దూరం కాసాగారని అర్థమయిందా వృద్ధుడికి.

కానీ— తనేం చేయలేని నిస్సహాయత.

నిగమ వాదన నిగమది, తను అంటార్కిటికా రహస్యాల శోధించటమనే అపూర్వ కార్యంలో అక్కడే ఉండాలని భావించటంలో ఏమాత్రం తప్పులేదని ఆమె వాదన.

తను నిగమను ప్రేమించగలడు గాని— ఆమె మోజు పెంచుకున్న అంటార్కిటికాను సహించలేనని—అది తన కంటికి ఒక హిమస్మశానంలా కనబడుతుందని లలిత్ అంటాడు.

రెండు విభిన్న అభిరుచులు, ఆశయాలు ఉన్న ఆ ఇద్దరూ తాత్కాలిక ఆకర్షణలో ఒకటయినా— వారి ఆశయాలు వారిని విడదీశాయి.

భార్యాభర్తలుగా చట్టప్రకారంగా యిద్దరూ చలామణీ అవుతున్నా వారిమధ్య ఉండవలసిన సున్నితమైన బంధం ఏనాడో విచ్ఛిన్నం అయింది.

నిగమమీది అపురూపమైన ప్రేమ అమె తప్పును ఖండించి ఆమెను మందలించేలా చేయలేకపోతోంది జ్ఞానమూర్తిని. నిగమ మనసు మారి అంటార్కిటికాను వదిలి తన భర్తను చేరుకోవాలని భగవంతుడ్ని ఎప్పుడూ ప్రార్థిస్తూనే వుంటాడాయన.

ఆ ఉదయం నిగమ వూహలలో మనసు వ్యాకుల మవగా వార్తలు కూడా సరిగా చూడలేకపోయాడు జ్ఞానమూర్తి. నిగమను ఒకసారి చూడాలని పించి టేబుల్‌మీది విడియో ఫోన్‌కేసి చెయ్యి చాచేడు.

కానీ— అప్పుడే ఆ వీడియోఫోన్ మృదువుగా మ్రోగింది.

టక్కున ఫోన్‌ముందు భాగంలో బటన్ నొక్కాడు జ్ఞానమూర్తి.

“విడియోఫోన్ తెరమీద కనిపించాడు ఇండియన్ స్పేస్ సెంటర్‌లో సైంటిస్టు లోక్‌నాథ్!



“గుడ్ మార్నింగ్ అడ్మిరల్—!” విష్ చేశాడు స్క్రీన్ మీద లోక్‌నాథ్.

“వెల్ గుడ్ మార్నింగ్ నాథ్.. ఏమిటి విశేషాలు – ఇంత ఉదయాన్నే నన్ను గుర్తు చేసుకున్నావంటే ఏదో, జరిగి ఉండాలి— వాట్సదట్?” కాఫీమగ్ ప్రక్కన పెట్టి పైప్ అందుకున్నాడు జ్ఞానమూర్తి

“మిమ్మల్ని డిస్టర్బ్‌చేసి ఉంటే క్షమించండి అడ్మిరల్— కానీ ఒక ముఖ్యమైన విషయం మీతో చెప్పి మీ సలహా తీసుకునేందుకే సాహసం చేయక తప్పలేదు—!”

జ్ఞానమూర్తిలో కుతూహలం రేగింది “ఏమిటది నాథ్ ?” ఆసక్తిగా అడిగాడు

“అశ్వని రెండుగంటల క్రితం డాటాను సెంటర్‌కి పంపింది అడ్మిరల్— ఆ డాటా చాలా విచిత్రంగా వుంది—!” అన్నాడు నాథ్.

అశ్వని ఒక ఉపగ్రహం, సంవత్సరం క్రితం భారతదేశం దాన్ని భౌగోళిక పరిస్థితులు అధ్యయనం చేయటంకోసం విశ్వంలోకి పంపింది. రోజూ ఇరవై నాలుగుసార్లు భూమిచుట్టూ ప్రదక్షిణం చేసే ఆ ఉపగ్రహం భూమియొక్క ఆకర్షణ శక్తి వివరాలను— అందులో మార్పులను ప్రతి గంటకి రికార్డ్ చేసి భూమిమీది కేంద్రానికి పంపుతుంది.

సాధారణంగా భూమి యొక్క ఆకర్షణ శక్తి 1000 మిల్లిగాల్స్ వుంటుంది అయితే భూమిలో కలిగే మార్పులనుబట్టి ఆ విలువ మారుతూ వుంటుంది! అది ముఖ్యంగా భూమిలోపలి అగ్నిపర్వతాలు విడుదలచేసే లావాను, భూమిలో నిక్షిప్తమయివున్న లావాపొరల్ని గ్రహించి అందులో మార్పులనుబట్టి డాటా పంపుతుంది. వాటి ఆధారంగా భూమిలో ఎప్పుడు ఎక్కడ ఏ అగ్నిపర్వతం ప్రేలేందుకు అవకాశంవుందో ముందుగా తెలుసుకునేందుకు అవకాశం వుంటుంది.

“ఏమిటా డాటా?” పైప్ వెలిగించి పొగ వదులుతూ అడిగారు జ్ఞానమూర్తి !

“అశ్వని ఒక ప్రదక్షిణలో గ్రావిటీ కేవలం 935 మిల్లిగాల్స్ మాత్రమే రికార్డ్ చేసింది అడ్మిరల్!”

"మైగాడ్...!" వులిక్కిపడ్డాడు జ్ఞానమూర్తి. భూమి ఏవరేజ్ ఆకర్షణ శక్తికంటే 65 మిల్లీగాల్స్ తక్కువ రికార్డ్ అయిందంటే దాని అర్థం భూమిలో విపరీతమైన వేగంతో మాగ్మా (లావా) విడుదలవుతుందన్నమాట.. ఒకేసారి గ్రావిటి అంత సడెన్‌గా పడిపోయిందంటే విడుదలవుతున్న మాగ్మా ఎంత మొత్తంలో వుంటుందో వూహించుకోవచ్చు!

"నాథ్.. శాటిలైట్ ఏ ఏరియాలో ఆ డాటా రికార్డుచేసింది... స్పెసిఫిక్‌గా ఏ ప్రదేశంలో అంత తక్కువ గ్రావిటిని అది సెన్స్ చేసింది....?" ఆందోళన అణచుకుంటూ అడిగాడు జ్ఞానమూర్తి!"

క్షణం తటపటాయించి "మన శాట్‌లైట్ అంటార్కిటికామీదుగా వెడుతుండగా ఆ గ్రావిటి రికార్డ్ చేయబడింది అడ్మిరల్.. అంటార్కిటికాలో.. రాస్ గ్లేసియర్‌లో ఆ గ్రావిటి వాల్యూ డ్రాప్ అయిందని మనకంప్యూటర్‌లు చెపుతున్నాయి...!"

"దాస్ ఐస్ షెల్ఫ్..!" ఒక క్షణం జ్ఞానమూర్తి మాట్లాడలేకపోయాడు. "నిజమే....గతంలో నేను జరిపిన పరిశోధనలలో ఆ గ్లేసియర్ అడుగు భాగంలో భూమి అట్టడుగు పొరల్లో అగ్నిపర్వతాలు వున్నాయని గుర్తించాను... కానీ... ఏ విధమైన సూచనా ముందుగా యివ్వకుండా...ఆ అగ్నిపర్వతాలు ఎరప్ట్ అయివుంటాయంటే నమ్మలేకపోతున్నాను నాథ్..!" అస్పష్టంగా అన్నాడు జ్ఞానమూర్తి.

"మేమూ నమ్మలేకపోతున్నాం సార్. అందుకే మిమ్మల్ని కన్సల్ట్ చేశాను....!"

"నాథ్.. మన శాటిలైట్ రాంగ్ డాటాను కలెక్ట్ చేసి వుంటుందనుకోను... రాస్ గ్లేసియర్‌లో ఏదో అగ్నిపర్వతం బద్దలయివుంటుంది.... నో డౌట్.... కానీ.. 65 మిల్లీగాల్స్‌లో రీడింగ్ చూపిస్తుందంటేనే నమ్మబుద్ధి కావటంలేదు.. యిట్స్ వెరీ డేంజరస్ హైలీ మాగ్మా రిలీజ్ యిండికేషన్!"

"అవును అడ్మిరల్.. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియచేసే ముందు మీకు చెప్పటం నా బాధ్యత అనిపించింది... వుంటాను సర్....!"

"గుడ్‌లక్ సన్....!"

తెరమీది లోక్‌నాథ్ రూపం ఫేడ్ అయిపోయింది.



జ్ఞానమూర్తి పైప్ రెండుగుక్కలు పీల్చి అరచేత్తో నుదురు రాసుకున్నాడు. నాథ్ యిచ్చిన యిన్ఫర్మేషన్ వింటుంటే గ్లేసియర్‌లో జరగరాని ఘోరమేదో జరిగి వుంటుందని మాత్రం గ్రహించగలిగాడాయన! అదేమిటో వెంటనే తెలుసుకోవటానికి ఒకే ఒక మార్గం వుంది. ఈ క్షణంలో అంటార్కిటికాలో రాస్ గ్లేసియర్‌మీద వున్న రిసెర్చ్ టీమ్‌లోని నిగమను కాంటాక్ట్ చేయటం.

ఒక నిర్ణయానికివచ్చి వీడియోఫోన్ కీ బోర్డ్‌మీది నంబర్‌లు పంచ్ చేశాడు.

రెండు నిమిషాల తర్వాత కాల్ త్రూ అయింది. వీడియో స్క్రీన్ మీద కనబడింది రిసెర్చ్ టీమ్ సెంటర్. కమ్యూనికేషన్ సూపర్వైజర్ ఆకారం కనబడింది!

"గుడ్మార్నింగ్ అడ్మిరల్ జ్ఞానమూర్తి!" విష్‌చేశాడు కమ్యూనికేషన్ సూపర్వైజర్.

"గుడ్మార్నింగ్.... రిసెర్చ్ లాబ్‌కి కనెక్షన్ యివ్వు.. అర్జెంట్ .!" అన్నాడు అడ్మిరల్!

"ఒన్ మినిట్ ఎడ్మిరల్....!" తెరమీది అతని రూపం మాయమయింది. నిమిషం తరువాత అంటార్కిటికాలోని రిసెర్చ్ లాబ్‌లో ఆంద్రోపోవ్ రూపం తెరమీద ప్రత్యక్షమయింది!

"గుడ్మార్నింగ్ యంగ్‌మాన్....!" అన్నాడు జ్ఞానమూర్తి!

"గుడ్మార్నింగ్ అడ్మిరల్... నేనే మీకు కాల్ చేద్దామనుకున్నాను.... మీరే కాంటాక్ట్ చేశారు అయాం హేపీ...!"

"ఇట్స్ ఓ కె. యంగ్‌మాన్.. వాట్స్ హేపెనింగ్ దేర్...?"

"అడ్మిరల్ సుమారు మూడుగంటల క్రితం రాస్ గ్లేసియర్‌లో భూగర్భ అగ్నిపర్వతం ఒకటి ప్రేలిపోయింది. మిసెస్ నిగమ గంటక్రితమే పరిస్థితి పరిశీలించటానికి మన హెలికాప్టర్‌లో బయటికి వెళ్ళింది.. మన ఊహకి అందని దారుణం ఒకటి జరిగిపోయిందని ఆమె యిచ్చిన యిన్ఫర్మేషన్ ప్రకారం అనుమానిస్తున్నాము...!"

"ఏమిటది?" గంభీరంగా అడిగేడు జ్ఞానమూర్తి!

రాస్ గ్లేసియర్ అడుగున అగ్నిపర్వతపు గేస్ గ్లేసియర్‌ని నేలకి అతికించి వుంచిన ఐస్ ఏంకర్స్‌ని కరిగించివేసింది అడ్మిరల్.. నేలమీద గ్లేసియర్‌కి ఎటువంటి పట్టు లేకుండా పోయింది.. అడుగునవున్న ఖాళీలోని గేస్ తీరంవరకూ విస్తరించి అక్కడ బయటికి ప్రేలుడు ద్వారా విడుదల అయింది. గ్లేసియర్‌కి తీరానికివున్న ఐస్ బ్రిడ్జి తునాతునకలై పోయింది.... ఈ గ్లేసియర్ యిప్పుడు అంటార్కిటికా లింక్ బ్రేక్ చేసుకొని రాస్ మంచు సముద్రంలో తేలుతోంది!"

"డియర్ గాడ్....!" గొణిగాడు జ్ఞానమూర్తి.

"అంతేకాదు ప్రొఫెసర్.. యిది నిలకడగా లేదు.. ముందుకు నీటిమీద తేలుతూ ప్రయాణిస్తోంది అదీ.. వుత్తర దిశగా.. అంటార్కిటికా వాతావరణందాటి పసిఫిక్‌లో యిది ప్రవేశించిందంటే....!"

"ఏం జరుగుతుందో నాకు తెలుసు యంగ్‌మాన్.. నిగమ ఎక్కడుంది?" ఆలోచనలో మునిగి అడిగాడు జ్ఞానమూర్తి!

"తీరంనుండి వెనక్కి తిరిగానని యింతక్రితమే మెసేజ్ పంపింది ఎడ్మిరల్.. ఏ క్షణంలోనయినా తను లాబ్‌ని చేరవచ్చు!" చెప్పాడు ఆంద్రోపోవ్.

జ్ఞానమూర్తి మెదడులో ఆలోచనలు సముద్ర కెరటాల్లా వువ్వెత్తున ఎగిసిపడుతున్నాయి! అంటార్కిటికాకే అద్భుతంగా పేరుపొందిన అతిపెద్ద గ్లేసియర్.. రాస్ ఐస్ షెల్ఫ్. అంటార్కిటికా ఖండంలో లింక్ తెంచుకొని నులివెచ్చని భూమధ్యరేఖకేసి ప్రయాణిస్తుందంటే.. అది అతి త్వరలో సృష్టించబోయే మారణహోమం ఎలా వుంటుందో ఆయన మనోనేత్రం ముందు కదలాడుతోంది! అది తలచుకుంటే భీతితో శరీరం కంపనకి గురి అవుతుంది!

గ్లేసియర్ ఖండంనుండి విడిపోతే అది వెస్ట్ అంటార్కిటికాలోని మేరీబిర్డ్‌లాండ్ బెడ్‌రాక్ మీదనుండి జారిపోయి సముద్రంలో పడిపోతుంది! ఒకసారి ఆ గ్లేసియర్ వెచ్చని నీటిలోకి ప్రవేశించిన వెంటనే అది కరగటం ప్రారంభిస్తుంది.. అలా అది కరుగుతుంటే ప్రపంచంలోని సముద్ర నీటి మట్టాలు పెరుగుతాయి! ఎంత పెరుగుతాయనేది ఖచ్చితంగా చెప్పలేక



పోయినా జ్ఞానమూర్తి అంచనా ప్రకారం 18 లేక 20 అడుగుల ఎత్తు పెరగవచ్చు!

సముద్ర మట్టాలు అంత ఎత్తు పెరిగితే ఎన్ని తీర ప్రాంతాలు మునిగిపోతాయో... ఎన్ని దీవులు నీటిలో కనబడకుండా పోతాయో.!

ముఖ్యమైన యూరోపియన్ ఓడరేవులు, ఆసియా పట్టణాలు... సింగపూర్, హాంగ్‌కాంగ్, టోక్యో వంటి గొప్ప పట్టణాలు, బోస్టన్, న్యూయార్క్, వాషింగ్‌టన్, న్యూ ఆర్లీన్స్, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్‌సిస్కో, లండన్ ఇవన్నీ జల ప్రళయంలో మునిగిపోతాయి!

భారతదేశపు ప్రముఖ రేవు పట్టణాలు కంటికి కనబడవ్ శ్రీలంక, మాల్దీవులవంటి ద్వీపాలు చరిత్ర పటంలో మిగలవ్!

ఓడరేవులు మునిగిపోతే షిప్పింగ్ స్తంభించిపోతుంది! రవాణాలో కనీసం 50 శాతం కూడా విమానాల ద్వారా సాధ్యంకాదు. ప్రపంచ వ్యాపారం అస్తవ్యస్తమవుతుంది. పెద్దపెద్ద దేశాలలోని ఆహార పదార్థాలు బడుగుదేశాలకి అందించే అవకాశంలేక థర్డ్ వరల్డ్ కంట్రీస్ భయంకరమైన ఆహార సమస్యను ఎదుర్కొంటాయి.. ముఖ్యమైన ఆహారం, పాలపొడి, ఆయిల్ వీటికోసం పోటీ యుద్ధాలు, దాడులు, అశాంతి, అల్లకల్లోలం మొదలవుతాయి..!"

జ్ఞానమూర్తి మెదడు ఆలోచనలతో కుతకుత వుడుకుతున్న అగ్ని పర్వతంలా వుడుకుతుంది! మూడవ ప్రపంచయుద్ధం సృష్టించిన అణు విధ్వంసంనుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచం ఈ హిమ ప్రళయంతో పూర్తిగా నాశనమవుతుంది!

దీన్ని ఎవరూ ఆపలేరు.. ఎవరితరం కాదు...!!

ఆలోచనలను అతి కష్టంమీద అణచుకున్నాడు జ్ఞానమూర్తి. తనలాంటి సీనియర్ గ్లేషియాలజిస్ట్ నిజంగా ఆలోచించవలసిన సమయం యిదే ఆందోళన కాదు యిప్పుడు కావలసింది, ఆలోచన !!

"వెల్ ఆంద్రీ.. నిగమ రాగానే నాకు రింగ్ చేయమని చెప్పు... ఇంటర్నేషనల్ సైంటిఫిక్ రిసెర్చ్ ఛానల్‌లో కాంటాక్ట్ చేయమని చెప్పు..

నేను వెంటనే చేయవలసిన ముఖ్యమైనపనులు వున్నాయి!" ఆండ్రోపోవ్‌తో అంటుండగా సన్నని హెలికాప్టర్ శబ్దాన్ని అతని ట్రాన్స్‌రిసీవర్ కేచ్ చేసింది!

"వెయిట్ అడ్మిరల్.. నిగమ వచ్చినట్లుంది.. ఆమెతో మీరే మాట్లాడండి. తను స్వయంగా చూసిన విషయాలు చెపుతుంది!" అన్నాడు ఆండ్రోపోవ్!

అసహనంగా వెయిట్ చేశాడు జ్ఞానమూర్తి!

అయిదు నిమిషాలలో నిగమ ఆ రూమ్‌లోకి వచ్చింది! ఆండ్రోపోవ్ వీడియో ఫోన్‌ముందు వుండటం స్క్రీన్‌మీద తన తండ్రి కనబడగానే ఆమెకి విషయం అర్థమయింది!

"హలో బేబీ....!" ఆమెను రూమ్‌లో చూస్తూనే పలకరించాడు జ్ఞానమూర్తి.

"హాయ్ డాడ్... గుడ్మార్నింగ్....!" అంది నిగమ!

"వెరీ బాడ్ మార్నింగ్ బేబి...చెప్పు... నీ ఫైండింగ్స్ ఏమిటి?"

నిగమ ఒకసారి ఆండ్రోపోవ్‌కేసి చూసింది. అతను తన తండ్రికి అన్ని వివరాలు చెప్పాడని గ్రహించింది! గొంతు సవరించుకొని, "నేను హెలికాప్టర్‌నుండి సర్వే చేశాను డాడీ....గ్లేసియర్ ఖండ తీరంలో పూర్తిగా కనెక్షన్ త్రెంచుకొంది.. నేను చూస్తుండగానే ఖండ తీరంలోని పగులు పెద్దది అవుతూ సుమారు ఇరవైమైళ్ళ వెడల్పు అయిపోయింది. కంప్యూటర్‌ల కాలుక్యులేషన్ ప్రకారం ఈ గ్లేసియర్ ప్రస్తుతం గంటకి 6.9 నాటికల్ మైళ్ళ వేగంతో ప్రయాణిస్తోంది అదీ ఉత్తరదిశగా...!"

జ్ఞానమూర్తి భావరహితంగా ఆమె మాటలు విన్నాడు. గ్లేసియర్ మొత్తం కరిగితే ఎంత నీరు విడుదల అవుతుందో.... అది కరగటానికి ఎంత సమయం.... ఎన్ని రోజులు పడుతుందో అడగబోతుండగా తనే చెప్పింది నిగమ!

"గ్లేసియర్‌లో వున్న నీరు ఎంత వుంటుందో లెక్కలు కట్టాను డాడీ... మొత్తం ఐస్ పలక కరిగిపోతే మహా సముద్రాల నీటి మట్టం 20 అడుగులు పెరుగుతుంది.. అలా పెరగటంవల్ల ఏయే తీర దేశాలు,



ప్రాంతాలు వరుసగా మునిగిపోతాయో కంప్యూటర్ వుపయోగించి మాప్ తయారుచేయించమని దత్తాకి చెప్పాను... !"

జ్ఞానమూర్తి నిట్టూర్చాడు. తలతిప్పి ఆండ్రోపోవ్‌కేసితిరిగి మెయిన్ లాండ్ మీద అమెరికన్ మిషన్ ఒక ఐస్‌లో డ్రిల్లింగ్‌చేసే రిసెర్చ్ ప్రోగ్రాం ఒకటి గతవారం ప్రారంభించివుండాలి. వాళ్ళు ఆ పని స్టార్ట్ చేశారా ఆండ్రీ ?" అడిగాడు!

"స్టార్ట్ చేశారు అడ్మిరల్..!"

"వెల్. వాళ్ళదగ్గర ఆల్విన్ సబ్ వుండాలి. దాన్ని తాత్కాలికంగా మనం వుపయోగించుకోవటానికి అనుమతి అడిగి అది రెడీచేసి వుంచు.... నేను అక్కడికి రాగానే దానితో పని వుంటుంది!" చెప్పాడు జ్ఞానమూర్తి.

అమెరికన్ పోలార్‌ఎక్స్‌ప్లోరేషన్ వింగ్ వుపయోగించే ఆల్విన్ సబ్‌మెరైన్ చాలా అధునాతనమైన చిన్న సబ్‌మెరైన్. దానికి ప్రెషర్‌హాల్ లైఫ్ సపోర్టింగ్ సిస్టమ్, లైట్స్, కెమెరాలతోపాటు ఐస్‌లో అడుగున శాంపిల్స్ కలెక్ట్ చేసేందుకు రిమోట్ రాబోటిక్ హేండ్స్‌కూడా వున్నాయి.

దానితో జ్ఞానమూర్తి ఏం చేయాలనుకుంటున్నాడో తెలియకపోయినా "అలాగే అడ్మిరల్...!" జవాబిచ్చాడు ఆండ్రోపోవ్!

"ఆండ్రీ నేను నిగమతో కొంచెం మాట్లాడాలి....!"

"ఆండ్రోపోవ్ జ్ఞానమూర్తి అభిమతం అర్థం చేసుకున్నట్లు లేచి నిలబడి "ఓ కె. అడ్మిరల్.. మిమ్మల్ని కలుసుకోవటం కోసం ఎదురు చూస్తుంటాను...!" చెప్పి పెద్ద పెద్ద అంగలతో అక్కడినుండి వెళ్ళిపోయాడు!

"నిగమ...!" మృదువుగా పిలిచాడు జ్ఞానమూర్తి.

"ఏమిటి డాడి...?"

"నేను లలిత్‌ను అక్కడికి పంపుదామనుకుంటున్నాను...!" శాంతంగా ధ్వనించింది అతని కంఠం.

"డాడీ.... లలిత్. యిక్కడికి.. ఎందుకు డాడీ !" కంఠంలో స్వల్పంగా ఏర్పడిన కంపన నివారించుకోవటానికి వ్యర్థ ప్రయత్నం చేసిందామె,

"ఈ పరిస్థితిలో లలిత్ అవసరం ప్రపంచానికి చాలా వుంది బేబీ.. అతను నువ్వు కలిసి పని చేయాలి.. గ్లేసియర్ సముద్రంలోకి రాగానే ఏ రేట్‌లో కరగటం ప్రారంభిస్తుందో.. అలా విడుదలయ్యే నీరు ఎంత వేగంగా ఏయే సముద్రాల మట్టాలు ఎంతకి పెంచుతుందో మనం ప్రపంచానికి చాలా వేగంగా తెలియచేయాలి బేబీ... ముందుగా మునిగే ప్రాంతాల ప్రజలని సురక్షిత ప్రదేశాలకి తరలించాలంటే, తాము వున్న ప్రదేశం నిజంగానే నీటి ముంపుకి గురవుతుందని ప్రజలు నమ్మే విధంగా వార్తలు అందించే జర్నలిస్ట్ కావాలి మనకిప్పుడు... అది కేవలం లలిత్‌కి మాత్రమే సాధ్యం! ఒక ప్లాన్ ప్రకారం ప్రజల్ని తరలించకపోతే చాలా ప్రాణనష్టం జరుగుతుంది బేబీ...!"

"లలిత్.. యిక్కడికి రావటానికి అంగీకరించడు డాడీ..!" మెల్లగా అంది నిగమ.

"ఈ పరిస్థితులలో అతను తప్పక ఒప్పుకుంటాడు బేబీ .!" స్థిరంగా అన్నాడు జ్ఞానమూర్తి.

"కానీ.. లలిత్ యిక్కడ ....!"

"బేబీ.. నువ్వేం చెప్పాలనుకుంటున్నావో నాకు తెలుసు.. బట్— మీ యిద్దరిమధ్యా వున్న అంతరంగిక సమస్యలతో అతి ముఖ్యమైన బాధ్యతను లలిత్ త్రోసిపుచ్చడు— లలిత్ తప్పకుండా గ్లేసియర్‌లో నీ దగ్గరికి వస్తాడు— గుడ్‌లక్—!"

వీడియోఫోన్ ఆఫ్ అయిపోయి జ్ఞానమూర్తి తెరమీద ఫేడ్ అయిపోయాడు.

ఉబికి రాబోతున్న కన్నీటిని అతి కష్టంమీద కను కొలకులలోనే నొక్కిపెట్టింది నిగమ!"

తనకు లలిత్‌కి మధ్య కేవలం వృత్తిపరమైన అయిష్టతలు మాత్రమే వున్నాయని తన తండ్రితో సహా అందరూ భావిస్తున్నారు. కానీ అసలు నిజం తనకి లలిత్‌కి తప్ప మరెవరికీ తెలియదు.

రెండు నెలల క్రితమే లలిత్ తనకి ఫోన్‌చేశాడు. ఎనిమిది నెలల తరవాత మొదటిసారి అతనినుండివచ్చిన ఫోన్ అది! తనకి చాలా ఆనంద



మేసింది. సైంటిఫిక్ రిసెర్చ్ అనబడే యజ్ఞంలో రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న తను లలిత్ గొంతు వినగానే ఎంతో హాయిని ఫీలయింది. కానీ లలిత్ చెప్పిన విషయం సూటిగా తన గుండెల్ని తాకింది! అప్పటి సంభాషణ యింకా ఆమెకి గుర్తువుంది.

"నీతో ఈ విషయం ప్రస్తావించకూడదనే అనుకున్నాను నిగమ— కానీ తప్పటంలేదు— మనం— మనం విడిపోవటం మంచిదని అనుకుంటున్నాను—!" మృదువుగా వున్నా గంభీరంగా వుంది లలిత్ కంఠం.

"లలిత్—!?" ఒక్కక్షణం తనేం వింటుందో నిగమకే అర్థం కాలేదు.

"అవును నిగమ— మన యిద్దరికీ తెలుసు. మన మధ్య ఎంతటి అగాధం వున్నదీ.. మనం యిలా బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగా నటిస్తూ విడి విడిగా బ్రతికేకంటే చట్టబద్ధంగా విడిపోవటం మేలను కుంటున్నాను— నీ దగ్గర నేనెప్పుడూ ఏదీ దాచలేదు నిగమ— నేను జహీరాను పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను— నా బిడ్డలకి పరిపూర్ణ స్త్రీత్వం వున్న ఒక తల్లి కోసం— వారి పెంపకంలో ఎటువంటి లోపం లేకుండా వుండటంకోసం—!"

"లలిత్—!!" గొణిగింది నిగమ.

"అవును నిగమ. నీకు నీ రిసెర్చ్‌మీద నీ వృత్తిమీద అపారమైన ప్రేమ వుందని తెలుసు. సంసారంకోసం— నువ్వు నీ ఆశయాలు బలి చేసుకోలేవ్.. అదీ తెలుసు.. ఎగతాళికి అనటంలేదు నిగమ.. నీ ఆశయాల్ని గౌరవిస్తూ అంటున్నాను—కానీ.. నిజజీవితంలో నాకు ఒక తోడు— నా బిడ్డలకి ఒక అండ కావాలి— అవి జహీరా అందించగలదన్న నమ్మకంతో నేను ఈ ప్రపోజల్ నీ ముందుంచుతున్నాను— పిల్లలు నీకు భారం కానీయను— వాళ్ళ బాధ్యత నేనే తీసుకుంటాను— నీకు ఈ ప్రతిపాదన నచ్చుతుందని నాకు తెలుసు—?"

నిగమ మాట్లాడలేకపోయింది. ఏం వింటోందితను. ఒకప్పుడు తనే తన జీవన సర్వస్వం అని అలవోకగా తన ఒడిలో పడుకుని కళ్ళలోకి చూస్తూ ప్రేమగా అన్న లలిత్.... తనేనా ఈ మాటలంటుంది.

"నువ్వు నవంబర్‌లో ఇక్కడికి వస్తావని తెలుసు నిగమ... అప్పటికి లీగల్ మాటర్స్ రెడీచేసి వుంచుతాను...నువ్వు వచ్చి సంతకం పెడితే మనం విముక్తులం అయిపోతాం.... ఐ విష్‌యు ఆల్ సక్సెస్ యిన్ యువర్ కెరీర్ నిగమ... గుడ్‌లక్....!" లలిత్ ఫోన్ కట్ చేశాడు.

సరిగ్గా అప్పటినుండి మొదలయింది నిగమ మనస్సులో సంఘర్షణ.

లలిత్ తనూ దూరం దూరంగా వున్నా... గత నాలుగేళ్ళుగా తమ మధ్య శారీరక, మానసిక సంబంధాలు మాత్రం లేకపోయినా.... అలసి సొలసి విశ్రాంతిగా తన కాబిన్ కూర్చుని టేబుల్‌మీది ఫోటో కాబినెట్‌లోకి చూసినపుడు పెళ్ళయిన కొత్తలో తామిద్దరు తీయించుకున్న ఫోటోలో లలిత్ మొహం నవ్వుతూ తనను చూస్తున్నట్లుగా అనిపిస్తుంటే గమ్మత్తుగా తన అలసట మాయమయ్యేది

అతనికి తనేం ఇవ్వలేకపోతుండవచ్చు... కానీ తనకి అతనున్నాడన్న భావన ఎంత తృప్తినిచ్చేదనీ!

కానీ యిప్పుడు... అతను తననుండి విడిపోవాలని కోరుకుంటున్నాడు....!

తనను ఒంటరిగాచేసి... తను, తన పిల్లలతో ఎక్కడికి వెళ్ళిపోవా అనుకుంటున్నాడు....?

ఇదేనా.... ఇదేనా తను కోరుకున్నది...?

అంతులేని విజ్ఞానరంగంలో అమితంగా కృషిచేసి ఎంతో మంది పెద్దల మన్ననలు పొంది చివరికి తను మిగుల్చుకుంటోంది... ఒంటరితనమా...?

నిగమ ఆ విడియోఫోన్ ముందు ఎంత సేపు బాహ్య స్ఫురణ విస్తరించి కూర్చుందో ఆమెకే తెలియదు.

ప్రళయం ప్రపంచంలోనే కాదు.... ఆమె జీవితంలో కూడా మొదలయింది !!

* * * *

విశాఖపట్నంలో సముద్ర తీరానికి దగ్గరగా ఉంది తెల్లటి అందమైన



బంగ్లా! అప్పుడే తెలతెలవారుతోంది. సూర్యుడి కాంతులు సముద్రంలో నుండి పైకి చొచ్చుకురావటానికి ప్రయత్నిస్తున్నాయి. వీధుల్లో జనసంచారం గంట క్రితమే మొదలయింది. శీతాకాలం కావటంతో చలి, మంచు సముద్ర తీరమంతా కమ్ముకుని ఉన్నాయి.

వెచ్చటి రగ్గు క్రింద ముడుచుకునివున్న లలిత్‌కి చటుక్కున మెలకువ వచ్చింది.

చప్పున బెడ్‌మీద లేచి కూర్చున్నాడతను. గుండె వేగంగా కొట్టుకుంటున్న చప్పుడు అతనికే స్పష్టంగా వినబడుతుంది. తలవిదిలించాడు లలిత్!

చాలా భయంకరమైన కల... అదీ తెల్లవారుఝామున వచ్చింది.

లలిత్ తలతిప్పి బెడ్ ప్రక్కన టీపాయ్‌మీద ఉన్న ఎలక్ట్రానిక్ క్లాక్‌కేసి చూశాడు. ఉదయం ఆరుగంటలయింది! సిల్లో పైకిలాగి దానికి ఆనుకుని కూర్చుంటూ క్లాక్ ప్రక్కనున్న సిగరెట్ బాక్స్‌లోనుండి సిగరెట్ తీసుకున్నాడతను.

లైటర్‌తో సిగరెట్ వెలిగించుకొని పొగలోపలికి పీల్చుకుని కనులు మూసుకున్నాడు.

అయిదు నిమిషాలు క్రితం కలలో కనబడిన భయంకర దృశ్యమే అతని కనులముందు కదలాడింది.

ఎందుకో తెలియదు ... భయంతో వళ్ళు జలదరించినట్లయింది లలిత్‌కి.

ఆ కలను మననం చేసుకోసాగాడు లలిత్.

తను, నిగమ యిద్దరు ఏదో గుర్తు తెలియని మంచు పర్వతాల మధ్యన వున్నారు. నిగమ దూరంగా కనబడుతున్న మంచు లోయకేసి వెడదామని బలవంతం చేస్తోంది. తను రానని నిరాకరిస్తున్నాడు ఆమె కోపగించి ఒంటరిగానే అటు బయలుదేరింది. తను వద్దని వారిస్తున్నాడు. అయినా వినిపించుకోకుండా నిగమ మంచు లోయకేసి వెళ్ళిపోతూనేవుంది.

తను ఆపాలని ముందుకు పరిగెత్తబోతుండగా ఎవరిదో చెయ్యి బలంగా తనను పట్టుకుంది. తల తిప్పిచూస్తే జహీరా! తనను వెళ్ళవద్దని

ఆపేస్తుంది. తను ఆగిపోయాడు. కానీ నిగమను కేకేయటం మానేయలేదు తన పిలుపులు పట్టించుకోకుండా నిగమ వడివడిగా వెళ్ళిపోతూనే ఉంది.

అంతలోనే నిగమ ఎదురుగా ఉన్న మంచుపర్వతం ఒక్కసారిగా కరిగిపోయింది! నీరు... ఒక్కసారిగా నీరు వెల్లువలా నిగమకేసి దూకి రాసాగింది.

"నిగమా వచ్చేయ్....!" అని తాను అరుస్తూనే వున్నాడు.

నిగమ భయంగా ఆ నీరు తనను చేరేలోగా వెనక్కి వచ్చేయాలని ప్రయత్నిస్తుండగానే ఆ నీటి ప్రవాహం ఒక్కుమ్మడిగా వచ్చి ఆమెను ముంచేసింది.

"లలిత్.... లలిత్....?" అన్న ఆమె ఆర్తనాదాలు వినబడుతూనే వున్నాయి.

ఆమె నీటిలో మునిగిపోయి పైకి తేలుతూ కాళ్ళూ చేతులు కొట్టుకుంటోంది.

రక్షించటానికి తను ముందుకు దూకబోతుండే జహీరా తన చెయ్యి పట్టుకొని ప్రక్కనేవున్న కొండమీదికి లాక్కెళ్ళిపోయింది. ఆ కొండ ప్రక్కనుండి నీటి ప్రవాహములో కొట్టుకుంటూ రక్షించమని అరుస్తూ... క్షణాలలోనే కనుమరుగయిపోయింది నిగమ

ఆ కల రావటం అతనికి మొదటిసారి కాదు. సరిగ్గా పదిరోజుల నుండి చిన్నచిన్న తేడాలతో అటువంటి కలలే వస్తున్నాయి.

లలిత్ నోరంతా చేదుగా తయారయింది! సిగరెట్ యాష్ట్రేలో కుక్కి తల వెనక్కి వాల్చాడు. అతని జీవితంలో మరిచిపోలేని ఎన్నో సంఘటనలు వున్నాయి. వాటిలో ఒకటి నిగమతో పరిచయం, ప్రణయం, పెళ్ళి!

జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించిన తొలిరోజుల్లో పరిచయంఅయింది నిగమ.

మొదటి పరిచయంలోనే ఒకరి నొకరు బాగా ఆకర్షితులయ్యారు. అమెరికాకి ఆమె కొత్త కావటంతో లలిత్ సాయం చాలా విషయాల్లో అవసరమయింది ఆమెకి. వయస్సులో వున్న స్త్రీ పురుషల మధ్య



అవసరాన్ని మించి ఏకాంతం ఏర్పడితే అది తప్పకుండా ప్రణయానికి దారి తీస్తుందన్న ఫ్రాయిడ్ పండితుడి సిద్ధాంతాన్ని రుజువుచేస్తూ వారు ప్రేమలో పడ్డారు!

ఆరోజుల్లో నిగమ చదువు గురించి, ఆశయాల గురించి లలిత్‌గాని లలిత్ వృత్తి గురించి, అతని భావుకత గురించి నిగమ గాని ఎప్పుడూ పెద్దగా పట్టించుకోలేదు.

ఆమెకి అతను... అతనికి ఆమె మాత్రమే కనబడతారు.

ఒకరిని విడిచి మరొకరు ఉండలేనిస్థితి వచ్చిన తరవాత యిద్దరూ పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అలా నిర్ణయించుకోవటం లలిత్ తన తండ్రికి, నిగమ తన తండ్రికి ఆ విషయం నివేదించటం... పెళ్ళి చేసుకోవటం కేవలం రెండు రోజుల్లో జరిగిపోయాయి.

యూనివర్శిటి హాస్టల్ నుండి నిగమ లలిత్ అపార్ట్‌మెంట్‌లోకి మకాం మార్చింది.

తొలి దినాల్లో రోజులు ఎంత వేగంగా పరుగులు తీశాయో ఇద్దరికీ తెలిసేదికాదు.

జీవితమంతా పూలతేరులా సాగిపోతుందని నమ్మేవారు యిద్దరూ.

పెళ్ళయిన సంవత్సరం తన రిసెర్చ్‌ని నిగమ నిర్లక్ష్యంచేస్తే చాలా ఎస్సైన్‌మెంట్‌లు ఆమెకోసమే వదిలేసుకున్నాడు లలిత్!

రెండవ సంవత్సరం పింకీ పుట్టింది ఎర్రగా దొండపండులా వుండే పింకీ అచ్చంగా లలిత్ పోలికే! లలిత్ రూపురేఖలే కాదు... మన స్తత్వం కూడా అతనిదే పుణికి పుచ్చుకుంది అనిపించేది! పింకీ మంచిచెడులు చూడటానికి ఒక ఆయాను నియమించినా... ఆ పసిదానికి అన్ని సంరక్షణలూ తనే చేసేవాడు లలిత్.

పింకీ పుట్టిన తరువాత తిరిగి రిసెర్చ్‌మీద శ్రద్ధ వచ్చింది నిగమకి! దానితో అందులో మునిగిపోయింది.

అప్పట్లోనే టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక ఛాలెంజింగ్ ఆఫర్‌ను లలిత్ ముందు వుంచింది. ఆఫ్గన్‌ను ఆక్రమించుకున్న సోవియట్

యూనియన్‌మీద తిరుగుబాటు చేస్తున్న గెరిల్లాదళం గురించి వివరమైన సమాచారం అందించటానికి అతను ఆఫ్ఘనిస్తాన్‌కి వెళ్ళేడు! అక్కడ ఒక గెరిల్లా దళంతో కలిసి సుమారు నెలరోజులు గడిపాడు.

వారు సోవియట్ సైనికులమీద చేసిన దాడిని కూడా ప్రత్యక్షంగా పాల్గొని గెరిల్లాల తెగువ ప్రత్యక్షంగా చూశాడతను. అప్పుడే సోవియట్ సైనికుల కాల్పులతో తనతోపాటు వున్న యిద్దరు గెరిల్లాలు మరణించగా, సైనికులకి అందకుండా హిందూకుష్ పర్వతాలలోకి మిగిలిన యిద్దరు గెరిల్లాలతో పారిపోయాడు.

అక్కడే ఒక చీకటి గుహలో తల దాచుకున్నారా ముగ్గురూ. చీకటి పడిన తరువాత ఆ గుహకి ఒక తోడేళ్ళమంద వచ్చింది! లోపల కట్టెలతో మంట వేసుకొనివున్న మనుషుల్ని చూడగానే అవి కమ్ముకున్నాయి!

గెరిల్లాల దగ్గర కేవలం రెండే తుపాకులు వున్నాయి... అరడజను గుళ్ళు మాత్రమే వున్నాయి.

యుద్ధం కారణంతో దొరికే శవాలను తినటానికి అలవాటు పడిన ఆ తోడేళ్ళు లోపలవున్న మనుషులమీదకి దాడి చేశాయి. తుపాకి పేల్చి వాటిని చెదరగొట్టారు గెరిల్లాలు!

అవి బయటికి పోలేదు... వారికి ఆరడుగుల దూరంలోనే కూర్చుని వారినే చూడసాగాయి.

కేవలం మూడే బుల్లెట్‌లువున్న తుపాకీలతో ఆ తోడేళ్ళు ముందుకు రాకుండా నిరోధించటానికి వారికి ఎంతో విల్ పవర్ కావలసి వచ్చింది!

అప్పటికే ఆ తోడేళ్ళు గంటకి ఒకసారి ముందుకు కదిలేవి. వాటిని బెదిరించటానికి తుపాకీ ఫైర్ చేసేవారు.. అవి ఆగేవి. మరో రెండు గంటల తరువాత మళ్ళీ ముందుకు రావటానికి ప్రయత్నించేవి....!"

వాటి వాసనతో నిండిపోయిన గుహ... పచ్చటి తోడేళ్ళ కళ్ళు.... వాటి కోరలు....!

తమ దగ్గర వాటిని చంపటానికి ఎటువంటి సాధనమూ లేదని గ్రహిస్తే అవి దాడిచేసి చీల్చి చెండాడతాయన్న భయం..అలా ఆ గుహలో.. భయం పైకి కనబడకుండా గడపటం.. లలిత్ ఎప్పటికీ మరిచిపోలేదు...



తెల్లవారేసరికి కేవలం ఒకే ఒక బుల్లెట్ మిగిలివుంది వారి దగ్గర... తోడేళ్ళకి వారికి మధ్య నాలుగడుగుల దూరమే మిగిలివుంది.. తెల్లవారిన తరువాత అవి నిరాశగా గుహలోనుండి వెళ్ళిపోయాయి!

చావును కాపలాకాస్తూ తను గడిపిన ఆ రాత్రి యిప్పటివరకూ లలిత్ మరిచిపోలేదు !!

ఆ తరువాత అతను ఆఫ్ఘన్ గెరిల్లాల గురించి రాసిన వ్యాసాలు ప్రపంచంలోనే సంచలనం కలిగించాయి. లలిత్‌ను ఒక సాహసవంతుడైన డైనమిక్ జర్నలిస్ట్‌గా గుర్తించాయి.

ఆ గుర్తింపు లలిత్‌కి ఎంత స్ఫూర్తినిచ్చిందంటే.. ఆ తరువాత అతను ఎటువంటి భయంకరమైన పరిస్థితిలోనయినా నిజాలు సేకరించటానికి చొచ్చుకుపోవటానికి ఎప్పుడూ సంశయించలేదు... సందేహించలేదు!

1992లో అంటార్కిటికా వివాదం గురించి అతను పరిశోధించి అగ్రరాజ్యాలు అంటార్కిటికాలో యింధన నిలవలు అధికంగావున్న ప్రాంతాలను తాము కైవసం చేసుకోవాలని ప్రయత్నించినపుడు అతను ఆ నిజాన్ని బైటపెడుతూ నిర్భయంగా వార్తావ్యాసాలు ప్రచురించాడు! అప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చిన్నదేశాల ప్రజలు జరిపిన ఆందోళనలవల్ల యునైటెడ్ పీస్ కమిటి (యునైటెడ్ నేషన్స్ 1991లో ఇరాన్ యుద్ధానంతరం రద్దు చేయబడి యునైటెడ్ పీస్ కమిటీ ఏర్పడింది. దీనికి యు.ఎన్. కంటే అధికమైన అధికారాలు, శాసించేహక్కు కల్పించబడింది) జోక్యం చేసుకొని అంటార్కిటికాలో మినరల్స్ వున్న ప్రాంతాల్ని న్యాయబద్ధమైన నిష్పత్తిలో ప్రపంచ దేశాలకి పంచియిచ్చాయి!

ఈ అపూర్వ విజయం అతనికి పులిట్జర్ బహుమతి తెచ్చిపెట్టింది!

1994లో శుక్రగ్రహం మీదకి మనుషుల్ని పంపటంమీద వ్యాసాలు రాశాడు లలిత్. ఆ మరుసటి సంవత్సరమే మనిషి వయసును ఎక్కువచేసి వార్ధక్యం ఆలస్యంగా వచ్చేందుకు దోహదపడే జెనెటిక్ రిసెర్చ్ గురించి సుదీర్ఘమయిన వార్తలు వెలువరించాడు. మొదటిసారి ప్రయోగశాలలో భూనవ సజీవకణం సృష్టించబడిన తరువాత ఏజింగ్‌ను కంట్రోల్

చేయటంలో మనిషి కృతకృత్యుడయ్యాడు! ఫలితంగా మనిషి సగటు జీవన కాలం పెరిగింది!

ఆ విజయాలతో అతను కేవలం భారతదేశానికే కాక... అనేక విదేశీ పత్రికల తరపున కూడా పనిచేశాడు. లలిత్‌కి పేరు, డబ్బు పుష్కలంగా రాసాగాయి! ఆ సంవత్సరమే టిన్నూ పుట్టాడు.

కానీ.... అప్పటికే లలిత్, నిగమల మధ్య చిన్న చిన్న సమస్యలు ప్రారంభమయ్యాయి.

ఆమె రిసెర్చ్ పేరుతో నెలలు నెలలు మంచుఖండంలో గడిపి వేయటం ... పిల్లల్ని ఆయాలకి వదిలేయటం లలిత్ తీవ్రంగా ప్రతిఘటించే వాడు. కానీ నిగమ తన రిసెర్చ్ తరువాతే పిల్లలు, సంసారం అని ఒక సందర్భంలో స్పష్టంగా చెప్పటంతో లలిత్‌కి విరక్తి పుట్టింది!

అతి క్లిష్టమైన ఎస్సైన్‌మెంట్ నిర్వహించి యింటికి తిరిగి వస్తే అభినందించేవారే లేనట్లుగా అనిపించేది. నిగమ తనను నిర్లక్ష్యం చేస్తుందనిపించేది!

అతనికి పిల్లలంటే ఎంతో ప్రేమ! తల్లి ఎప్పుడో ఒకసారి వచ్చి వెళ్ళిపోయే అతిథిలా వుండేది వాళ్ళకి. అందుకే తండ్రితోనే చనువు పెరిగింది పిల్లలకి.

శారీరకంగా నిగమ దూరం కావటం, ఒంటరితనం.. లలిత్‌లో పూర్తిగా నిగమమీద ఏహ్య భావాన్ని పెంపొందించాయి.

అయినా ఓర్పుగా మరికొన్ని సంవత్సరాలు ఆగాడతను. ఆమె సమ్మర్‌లో యింటికి వచ్చినపుడల్లా రిసెర్చ్ విరమించుకొని అక్కడే మరేదయినా వ్యాపకంలో నిమగ్నమవమని కోరేవాడతను.

నిగమకి ఆ సలహా వినగానే విపరీతంగా కోపం వచ్చేది.

భార్యాభర్తలిద్దరు గంటలతరబడి వాదించుకుంటూ వుండేవారు.

విషయం ఎటూ తేలేదికాదు.... నెలరోజులు వుండాలని వచ్చే నిగమ పదిరోజులు కాకుండానే తిరిగి అంటార్కిటికా వెళ్ళిపోయేది.

ఆరోజులలోనే ప్రపంచ వార్తాసంస్థ అతన్ని ఆసియా బ్యూరోకి ఛీఫ్‌గా ఎంపిక చేసింది.



చాలా పెద్ద ఉద్యోగం... బాధ్యతలు చాలా ఎక్కువగా వుండేవి. దానితో అతనూ కేవలం యింటిపట్టునే వుండటం సాధ్యమయ్యేది కాదు. అయినా నెలలో కనీసం నాలుగయిదు రోజులు యింటిదగ్గర పిల్లలతో కాలక్షేపం చేసేవాడు లలిత్. పిల్లల మంచిచెడులు చూడటానికి యాభై సంవత్సరాల ఒక దూరపు బంధువును ఏర్పాటు చేసుకున్నాడతను.

ఆ దూరపు బంధువుపేరు శాంత. జీవితంలో చాలా దెబ్బలు తిన్న ఆమె మారిపోయిన కాలంతో యింకా మారని పందొమ్మిదో శతాబ్దపు మనిషి! ప్రేమ, ఆప్యాయతలు సమయంతోపాటు వేగంగా కరిగిపోతున్నాయంటే నమ్మని మనిషి. అందుకే తల్లి పాలన లేని పిల్లలకి తనే తల్లి అయింది. లలిత్ కొంచెం కుదుటపడ్డాడు.

ఒకసారి బ్యూరో తరపున పాకిస్తాన్‌కి వెళ్ళాడతను. అప్పుడు ఒక హోటల్‌లో యాదృచ్ఛికంగా కనిపించింది జహీరా!

జహీరా ఎవరోకాదు. అమెరికాలో నిగమతోపాటు గ్లేసియాలజీలో రిసెర్చ్‌చేసి డాక్టరేట్ తెచ్చుకున్న ఆమె స్నేహితురాలే! ముందుగా అతన్ని ఆమె గుర్తుపట్టి పలకరించింది మర్యాదకోసం పలకరించాడు లలిత్.

అతన్ని తన యింటికి టీకి ఆహ్వానించిందామె. కాదనలేకపోయాడు లలిత్.

జహీరా కూడా ఒంటరిదే. పెళ్ళి చేసుకోలేదు. ఆమెకి కూడా అంటార్కిటికా అంటే విపరీతమైన ఆసక్తి వుంది. కానీ— ఆమె కేవలం ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే ఆ మంచుఖండంలో పరిశోధనలు చేసి తిరిగి స్వదేశం వచ్చేసింది. ప్రస్తుతం ఆమె పాకిస్తాన్ అంటార్కిటికా ఎక్స్‌పెడిషన్ సంస్థ తరపున అంటార్కిటికాలో పరిశోధనలు చేసేందుకు ముందుకువచ్చిన యువ యింజనీర్లకి, సైంటిస్ట్‌లకి శిక్షకురాలిగా పని చేస్తుంది.

ఇస్లామాబాద్‌లో నెలరోజులు వున్నాడు లలిత్. ప్రతిరోజూ అతన్ని జహీరా కలుసుకునేది. వారి మధ్య సాన్నిహిత్యం, చనువు ఏర్పడసాగింది. తను ఏ లక్షణాలను నిగమలో ఆశించేదో అవన్నీ పరిపూర్ణంగా జహీరాలో వున్నాయి. అంతేకాదు... ఆమె తను నిగమను వివాహం చేసుకోకముందు

నుండే తనను ప్రేమించిందన్న సంగతి అనుకోకుండా తెలిసి అతని
ఆర్ద్రత కలిగింది.

ఆమెను ఒక మంచి స్నేహితురాలిగా భావించి తనకి నిగమ మధ్యన ఏర్పడిన అంతరం గురించి ఆమెతో చెప్పాడు లలిత్. జహీ నిజంగానే బాధపడింది.... నిగమ త్వరలోనే అతనితో కలిసి వుండేందు అంటార్కిటికానుండి తిరిగి వచ్చేస్తుందని ఓదార్చింది.

అలా ఇస్లామాబాద్ వెళ్ళినపుడల్లా ఆమెని కలుసుకుం వుండేవాడు అతను! అతనికి తెలీకుండానే జాలిలా ఆమెమీద అత ఏర్పడిన భావం ప్రేమరూపం దాల్చింది.

క్రితం సంవత్సరం నిగమ వెకేషన్‌కి పై జాగ్ వచ్చినపుడు జరి గొడవలో లలిత్‌కి పూర్తిగా నిగమపట్ల విరక్తి ఏర్పడింది. తను మరణిం దాకా మంచుఖండంలో పరిశోధనలు విడిచి రానని తెగేసి చెప్పేసింది నిగమ.

అప్పుడు వచ్చింది వూహ! కలవని జీవితాలతో కలకాలం బందీ కాపురాలు చేయటంకంటే విడిపోయి ఎవరి బ్రతుకు వారు బ్రతకాల నిర్ణయానికి వచ్చాడతను.

వెంటనే పాకిస్తాన్ వెళ్ళి జహీరాతో తన మనసులోని వుద్దేశ్య చెప్పాడు లలిత్.

జహీరా వెంటనే అంగీకరించలేదు. నిగమకి అన్యాయంచేసి బలవం తంగా అతని జీవితంలోకి రానని అంది. కానీ విడిపోవటంవల్ల కా నిగమకి అన్యాయం చేయటంలేదని.. అతనెంతో నచ్చచెప్పిన తరువా అంగీకరించింది. అప్పుడే శారీరకంగా కూడా వారు ఒకటయ్యారు.

వెంటనే తిరిగివచ్చి తన నిర్ణయం గురించి నిగమకి చెప్పేశాడు.

ఆ తరువాత అనుకోని ప్రమాదంలో జహీరా, లలిత్ యిరుకు బోయారు!

అందులోనుండి తప్పించుకోవటానికి బ్యూరోనుండి తప్పుకోవ వచ్చింది లలిత్‌కి. అంతేకాదు.... భవిష్యత్తులో పాకిస్తాన్ తిరిగి వెళ్ళగలి అవకాశం, జహీరాను కలుసుకునే ఛాన్స్ చెయ్యిదాటి పోయాయి



దానితో పూర్తిగా కృంగిపోయాడు లలిత్.

ఆ రహస్యం ఎవరికీ చెప్పుకోలేక... తన జీవితంలోకి అడుగు పెట్టవలసిన జహీరాను వదులుకోలేక నరకమే అనుభవించాడు లలిత్.

అతని ఎడారివంటి జీవితంలో జహీరా ఒక పిల్ల తెమ్మెరలా ...ంచి మాయమైపోయింది.

లలిత్ ఆ షాక్‌నుండి తేరుకోవటానికి మరే యితర సంస్థలలోనూ రకుండా యింటిలోనే వుండిపోయాడు.

"డాడీ...!!" బెరుకు బెరుకుగా వినబడిన ఒక మృదువయిన కంఠం తని ఆలోచనలను చెదరగొట్టగా తలెత్తి చూశాడు లలిత్!!

* * * * *

ఇండియన్ క్రిల్ ఫిషింగ్‌ఫ్లేట్ మంచు సముద్రంలో తూర్పు దిశగా న్నెండు నాట్స్ వేగంతో మెల్లగా కదులుతుంది. మేరీ బర్డ్‌లాండ్‌కి 55 ళ్ళ దూరంలో వున్న నీటిలో తేలుతున్న మంచు గడ్డల్ని ఆ ఫ్లేట్‌లోని లుగు షిప్స్‌కి వున్న రీయిన్‌ఫోర్స్‌డ్ స్టీల్‌బేస్ సునాయాసంగా చీల్చుకుని ందుకు సాగుతున్నాయి.

వాటిలో ముందుగా వెడుతున్న 18,000 టన్నుల బరువున్న అతి ద్ద ఓడలో రెయిలింగ్‌ని ఆనుకుని బైనాక్యులర్స్‌తో చూస్తున్న ఆ ఫ్లేట్ న్ అవినాష్ నుదురు ముడతలు పడింది.

ఆ నాలుగు ఓడలు ఒక క్రమ పద్ధతిలో ముందుకు వెడుతున్నాయి. కా భాషలో అలా ఓడల బృందం ప్రయాణించే విధానాన్ని డైమండ్ ్మేషన్ అంటారు. ముందుగా ఆ బృందంలో పెద్దదయిన షిప్ ర్జున వెడుతోంది. దానికి కొంచెం వెనుకగా ఆ షిప్‌కి ఎడం మెయిన్ న్ చేస్తూ రెండు ఓడలు INS ఉత్కళ, INS కళింగ వస్తున్నాయి. రెండింటికి INS నాగార్జున ఎంత దూరంలో వుందో అంతే దూరంలో వెనుకగా రావలసిన INS విదర్భ మాత్రం బాగా వెనకబడింది!

ఫ్లేట్ కాప్టెన్ అవినాష్ చెయ్యి ఎత్తి షిప్ బ్రిడ్జిమీది మెసెంజర్‌కి చేశాడు.

క్షణాలలో మెసెంజర్ వచ్చి వినయంగా శాల్యూట్ చేసి స్టిఫ్
నిలబడ్డాడు ఆయనముందు.

"INS విదర్భలోని సెకండ్ మేట్‌ను స్పీడ్ పికప్ చేసి ఫార్మేష
లోకి రమ్మని మెసేజ్ పంపండి... అది బాగా వెనకబడి వుంది
ఆజ్ఞాపించాడు అవినాష్!

"ఎస్ కాప్టెన్...!" మెసెంజర్ వడివడిగా రేడియో రూమ్‌
పోయాడు!

అవినాష్ బైనాక్యులర్స్ మెడలో వదిలి అరచేతులు రుద్దుకున్నా
బయట విపరీతమైన చలిగా వుంది! అతను ధరించిన యున్నీలే
యూనిఫాం శరీరాన్ని వెచ్చగా దాచినా... అరచేతులు మొహం చలిను
రక్షణలేకపోవటంతో మొద్దుబారుతున్నట్లు అనిపిస్తున్నాయి.

1992లో ఇండియన్ నావీ మొదటిసారి వ్యాపార పద్ధతి
అంటార్కిటికాలో క్రెల్ చేపలవేట మొదలెట్టింది! ఈ సీజన్‌లో క్రె
చేపలు కుప్పలు తెప్పలుగా ఆ ప్రదేశంలో దొరుకుతాయి అది మం
ప్రోటీన్‌లు కలిగివుండే ఆహారం. పైగా రకరకాల ప్రోసెస్‌లతో దీర్ఘకా
నిలువ వుంచినా వాటిలో ప్రోటీన్ డిటిరియొరేషన్ వుండదు. అందుకే
చేపలను భారతదేశ ఆహారంగా మాత్రమే కాక చిన్న చిన్న దేశా
రవాణా చేయటంకూడా వాణిజ్య పరంగా నావీ ప్రారంభించింది!

ప్రతి సీజన్‌లో ఈ ఫ్లీట్ చేపల వేటను నిర్వహించటం, ఆ ఫ్లీ
అవినాష్ నాయకత్వం వహించటం మామూలే! ఆ ఓడలు సగం మం
గడ్డలు, సగం శీతల జలం నిండివుండే రాస్ మంచుసముద్రంలో ప్రయా
చేందుకు అనువుగా నిర్మించబడినవే!

అవినాష్‌కి నలభై రెండు సంవత్సరాల వయసు వుంటుంది.
సంవత్సరాల వయసులో నావీలో చేరిన తరువాత రెండు భయంకర
యుద్ధాలలో పాల్గొన్నాడతను. నేలకంటే సముద్రం అంటేనే ఎక్కు
యిష్టపడే అవినాష్ క్రెల్ వేటలో బాగా ఆరితేరిన కాప్టెన్. ఏ సమయం
ఏ ప్రదేశంలో క్రెల్ చేపల గుంపులు ఎక్కువగా వుంటాయో కంప్యూటర్



చెప్పగలడు. అందుకనే గత నాలుగు సంవత్సరాలుగా ఆ షిప్ ఫ్లీట్‌కి అతనే దిగ్విజయంగా నాయకత్వం వహిస్తున్నాడు.

ఫ్లీట్ కాప్టెన్‌గా ఆ ఒక్క షిప్ మాత్రమే కాదు.. దాని సహచరులుగా వస్తున్న మిగిలిన మూడు షిప్‌లలో వున్న కాప్టెన్‌లు కూడా అవినాష్ సబార్డినేట్‌లే. అతనికి అంటార్కిటికాలో వున్న అపార అనుభవమే కాక, సాహసోపేతమైన మానసిక స్థయిర్యం పాలు ఎక్కువ. అందుకే యంగ్ ఆఫీసర్‌లు కూడా అవినాష్‌తో కొన్ని కొన్ని సాహసకృత్యాలలో పోటీ పడటానికి బయపడతారు!

అవినాష్ చేతికివున్న వాచ్‌లోకి చూసుకున్నాడు తాను విశ్రాంతి తీసుకునే టైం అయింది బ్రిడ్జ్‌మీద పర్యవేక్షణకి తన అసిస్టెంట్ రాగానే తను క్యాబిన్‌లోకివెళ్ళి విశ్రాంతి తీసుకోవచ్చును.

అతను అనుకుంటుండగానే బ్రిడ్జ్‌మీదకి వచ్చాడు అతని ఫస్ట్ అసిస్టెంట్ వరుణ్!

వస్తూనే అతను చేసిన శాల్యూట్‌కి ప్రతిగా తలాడిస్తూ "వెదర్ రిపోర్ట్ ఎలావుంది?" అడిగాడు అవినాష్.

వరుణ్ చేతిలోని క్లిప్ బోర్డ్‌లోకి చూసి "సముద్రం ప్రశాంతంగా వుంది సర్.. ఒకటి ఒకటిన్నర మీటర్‌ల కుదుపుతప్ప నార్మల్‌గానే వుంది. నీరు మైనస్ రెండు డిగ్రీల సెల్సియస్ వుంది, గాలి ఉష్ణోగ్రత మైనస్ 27 డిగ్రీల సెల్సియస్ వుంది... !" గడగడా చదివాడు!

అవినాష్ తల వూపాడు. తన అనుమానం నిజమే... గాలిలో చల్లదనం ఎప్పటికన్నా చాలా ఎక్కువగా వుంది.. అయినా పెద్దగా అనుమానించవలసిన పరిస్థితికాదు.

"సర్. !" తటపటాయించాడు వరుణ్.

"ఎస్.. ఏమిటి...?" కనుబొమలు ముడిచి అడిగాడు అవినాష్.

"మన షిప్‌లో క్రొత్తగా శాటిలైట్‌తో సింక్రనైజ్ చేసిన రాడార్‌లో ఒక వింత దృశ్యం కనబడుతోంది సర్.. అది మీరుకూడా చూసి ఏమిటో నిర్ణయిస్తే...!" ఆగాడతను.

అవినాష్ తల విదిలించాడు ఈ సీజన్‌లో తమ షిప్‌లకి క్రొత్తగా రాడార్ సిస్టంను అమర్చారు. చాలా డీసెంట్‌గా డెవలప్ చేయబడిన స్కానర్‌ల సాయంతో పనిచేసే ఈ రాడార్‌లంటే అవినాష్‌కి అంతగా నమ్మకంలేదు. ఆ మంచుసముద్రంలో అంగుళమంగుళం తనకి తెలిసినంతగా ఈ రాడార్ స్కేనర్‌లు తెలుసుకోలేవని అతని నమ్మకం.. నాలుగుకోట్లను ఖర్చుపెట్టి ఏర్పాటుచేయించిన ఆ రాడార్ వ్యవస్థ అంటే అతనికి కాస్త చిన్నచూపు వుంది.

"పద!" అన్నాడు ముందుకు అడుగువేస్తూ అవినాష్.

బ్రిడ్జ్ చివర్నవుంది రాడార్ రూమ్. వారు లోనికి వెళ్ళేసరికి రాడార్ ఆపరేటర్ లేచి వినయంగా శాల్యూట్ చేశాడు. తల వూపుతూ రాడార్ తెరకేసి చూశాడు అవినాష్.

లేత నీలం కాంతిలోవున్న రాడార్ తెరమీద తెల్లటి గీత ఒకటి గడియారంలో చిన్నముల్లులా కదులుతుంది! ఆపరేటర్ చేతిలో స్కానింగ్ కంట్రోల్ వుంది. ఆ గీత స్క్రీన్‌మీద గుండ్రంగా మెల్లగా తిరుగుతుంది.

గడియారపు ముల్లులా వున్న గీత తొమ్మిదిగంటల ఏంగిల్‌లోకి రాగానే తెరమీద తెల్లతెల్లటి మచ్చల వంటివి కనిపించాయి. అవినాష్ తల వూపాడు. ఆ మంచు సముద్రంలో తేలుతూవుండే ఐస్ ముక్కలవి....! గీత మెల్లగా కదిలి పదిగంటల ఏంగిల్‌లోకి వచ్చింది. ఈసారి చుక్కలు మరింత ఎక్కువ కనిపించాయి. ఆ గీత పన్నెండు గంటల ఏంగిల్‌లోకి వచ్చేసరికి గీత వెనుక తెరమీద తెల్లటి వస్తువు తెరంతా నిండిపోయి కనబడింది! చూడటానికి ఏదో ఘనపదార్థంలా... చాలా విశాలంగా సముద్రంలో పరచుకు వున్న మంచు ఖండంలా వుందది.

"ఇది సరిగ్గా యిరవై నిమిషాల క్రితం కనబడింది కాప్టెన్...!" వినయంగా అన్నాడు రాడార్ టెక్నీషియన్.

"స్కానింగ్ దూరం ఎంత...?" గంభీరంగా అడిగాడు అవినాష్!

"షార్ట్ రేంజ్ కాప్టెన్...!"

"లాంగ్ రేంజ్‌కి సెట్ చెయ్యి....!"

తల వూపి టెక్నీషియన్ చేతిలోని కంట్రోలర్‌లో కొన్నిబటన్స్



నొక్కాడు. రాడార్ తెర ఒక క్షణం ఆగి మళ్ళీ వెలిగింది. ఈసారి గుండ్రంగా తిరుగుతున్న ముల్లు వెనుక అంతా తెల్లని పదార్థం వ్యాపించి వున్నట్లు తెరంతా కనబడసాగింది!

అవినాష్ దాన్ని నిశితంగా చూసి "పొగ మంచు..!" అన్నాడు మెల్లగా.

"కానీ కాప్టెన్.. దాన్ని చూస్తుంటే అలా అనిపించటంలేదు....ఏదో ఘనపదార్ధంలా వుంది. దాని సాంద్రతను గమనించండి. బహుశా ఏదైనా పెద్ద ఐస్‌బెర్గ్ నీటిలో తేలుతూ మనముందు వుందేమో...!"

"ఐస్‌బెర్గ్...?!" నవ్వాడు అవినాష్. "అంత పెద్ద ఐస్‌బెర్గ్ ఈ ప్రదేశంలోనా.. ఇంపాజిబుల్ వరుణ్. అది కేవలం పొగమంచు మాత్రమే. బాగా దట్టంగా అలుముకుని వుండటంవల్ల మనకి చిక్కగా కనబడుతోంది దట్సాల్...!" తేలిగ్గా అన్నాడతను.

వరుణ్ తల విదిలించాడు. అవినాష్‌కి అంటార్కిటికాలో వున్న ఎక్స్‌పీరియన్స్ తెలుసు. అతని మాటను ఖండించే ధైర్యంలేదు తనకి. కానీ ఎందుకో తమ ఓడలముందు కనబడుతున్నది పట్టి పొగమంచు అంటే నమ్మబుద్ధికావటంలేదు!

అవినాష్ సిగరెట్ వెలిగించుకొని "ఈ రాడార్ స్కానర్ యూనిట్‌లు సరిగా పనిచేస్తున్నాయా.?" టెక్నీషియన్‌ని అడిగాడు.

"పనిచేస్తున్నాయి సర్.. యింతక్రితమే అన్ని సర్క్యూట్స్ ఫాల్స్ సిగ్నల్ కోసం చెక్‌చేసి చూశాను....?"

తల అడ్డంగా వూపాడు అవినాష్. "దీని స్కానర్‌లు ఫుల్ ఫంక్షన్ చేస్తుండి వుంటాయనుకుంటున్నాను. మనం రాస్ గ్లేసియర్‌కి సుమారు 90 కిలోమీటర్‌ల దూరంలో, తీరానికి సమాంతరంగా వెడుతున్నాం. మన సమీపంలో ఎటువంటి మంచుపలకలు లేవు. శాటిలైట్‌కి వున్న స్కానర్‌లు రాంగ్‌విజన్‌ను పంపుతున్నాయనుకుంటున్నాను...!"

"లేదు సర్...అవి పొరబాటుగా కూడా రాంగ్ విజన్‌ను ట్రాన్స్‌మిట్ చేయవ్.. మీరు స్వయంగా ఒకసారి చూసి నిర్ణయించుకుంటే...!"

"ఫూల్... నీ స్కానర్‌ల వయసు నెలలు మాత్రమే.. నేను పాతిక

సంవత్సరాలనుండి ఈ మంచు సముద్రంలో షిప్‌లను నడుపుతున్నాను... నాకంటే బాగా నీ స్కానర్‌లకి ఈ ప్రాంతంలో ఎక్కడెక్కడ ఏవేం వున్నాయో తెలుసా? ఒకసారి బయటికిరా.. కమాన్...!" అవినాష్ కోపంగా బ్రిడ్జ్‌మీదకి వెళ్ళాడు

రాడార్ టెక్నీషియన్, వరుణ్ మొహమొహాలు చూసుకుని నిశ్శబ్దంగా అవినాష్‌వెంట బ్రిడ్జ్‌మీదకి వెళ్ళారు. బైనాక్యులర్స్ తీసి వారి చేతికి యిచ్చాడు అవినాష్ "చూడండి. మీరే చూడండి....!" అన్నాడు!

ఇద్దరూ బైనాక్యులర్స్‌లో చూచారు. దూరంగా హారిజెన్ మీద తెల్లగా దట్టంగా అలుముకుపోయిన ఆకారం కనబడుతోంది. అది అటూ యిటూ ఎంతవరకు విస్తరించివుందో చూపులకి అందటంలేదు..!

"అది పొగమంచు తప్ప మరేంకాదు. మీ రాడార్ దాన్ని ఐస్ బెర్గ్ అని చూపిస్తుందంటేనే అదెలా పనిచేస్తుందో అర్థమవుతుంది..వరుణ్ మన నేవిగేషన్ ఆఫీసర్‌కి కాల్‌చేసి పొజిషన్ అడుగు ..!"

వరుణ్ తన చేతిలోవున్న మల్టీ ఛానల్ రేడియోలో నేవిగేషన్ ఆఫీసర్‌ని కాంటాక్ట్ చేశాడు.

ఆ ఫిగర్స్‌ను రాడార్ టెక్నీషియన్ నోట్ చేసుకున్నాడు అందరూ రూంలోకి వచ్చారు. వరుణ్ నేవిగేషన్ ఆఫీసర్ యిచ్చిన అంకెలను నేవిగేషన్ చార్ట్‌లో ప్లాట్ చేయసాగాడు.

రెండు నిమిషాలు తరువాత వారి ఓడ ఏ ప్రదేశంలో వుందో కరెక్ట్‌గా తెలిపే వివరాలు చార్ట్‌మీద వచ్చాయి. వరుణ్ గొంతు సవరించు కున్నాడు.. "సర్.... మనం రాస్ గ్లేసియర్‌కి సరిగ్గా 90 కిలోమీటర్‌ల దూరంలో వున్నాం లాటిట్యూడ్...!"

వద్దన్నట్లు చెయ్యివూపాడు అవినాష్. "నావిగేషన్ డిగ్రీస్ చూడ కుండానే రాస్ గ్లేసియర్‌కి ఎంత దూరంలో వున్నామో చెప్పాను...మిగిలిన వివరాలు కూడా కంటిచూపుతో చెప్పగలను...సీ.. నేను అంటార్కిటికాలో అడుగుపెట్టేటప్పటికి యింత అధునాతనమైనా రాడార్‌లు లేవు.. నా కళ్ళను, మెదడునే నేను నమ్ముకున్నాను యంగ్‌మాన్.. యింతవరకూ నేనెప్పుడూ పొరపాటు పడలేదు నీ రాడార్ మనముందు 60 కిలోమీటర్‌ల ఐస్ బెర్గ్



వుందని యిన్‌ఫాం చేస్తుంది. అవునా.. ఆ సైజులో ఐస్‌బెర్గ్ ఏదీ ఈ మంచు సముద్రంలో లేదు, యు నో దట్...!"

"సారీసర్"! తల వంచుకున్నాడు రాడార్ టెక్నీషియన్.

అవినాష్ పెదాలపై చిర్నవ్వు ప్రత్యక్షమయింది. "ఇట్సాల్ రైట్ ... గో టు యువర్ డ్యూటీ....!"

టెక్నీషియన్ నిశ్శబ్దంగా రాడార్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

వరుణ్ కేసి తిరిగాడు అవినాష్. వరుణ్ వాచింగ్ డ్యూటీ యిప్పటి నుండి నీది ... బ్రిడ్జమీదే ఉండు... మన షిప్ పొగమంచుకి రెండు కిలో మీటర్‌ల దూరంలో ఉండగానే ఫాగ్ హారన్ ప్రయోగించటం మొదలు పెట్ట మని చెప్పు... మిగిలిన షిప్‌లతో కొలిషన్ జరగటం నా కిష్టంలేదు.... బి కేర్‌ఫుల్... నేను నా కాబిన్‌లోకి వెడుతున్నాను... ఏదైనా ప్రాబ్లెం వుంటే కాంటాక్ట్ చెయ్యి...!" అన్నాడు వెళ్ళటానికి వుద్యుక్తుడవుతూ.

అటెన్షన్‌లో అలాగే అన్నట్లు తల వూపాడు వరుణ్! అవినాష్ వెళ్ళిపోయాడు.

వెడుతూ అతను తన చేతికి యిచ్చిన బైనాకులర్స్‌తో దూరంగా తెల్లటి దట్టమైన పొగమంచును పరిశీలనగా చూశాడు వరుణ్! అతను నాలుగు సీజన్‌లనుండి అంటార్కిటికాలో క్రిల్ చేపల వేటకి వస్తున్నాడు. యింతకంటే వరస్ట్ సీజన్‌లోకూడా అంతపెద్ద పొగమంచు ఈ ప్రాంతం లోనే కాదు... ఏ ప్రాంతంలోను అలుముకొగా చూడలేదు! అంతులేనట్లు కనపడుతున్న ఆ తెల్లటి పొగమంచు అంత చిక్కగా వుందంటే.... అందులో ప్రవేశించిన తరువాత తమ కళ్ళకి ఏదీ కనబడకపోవచ్చు!

టు వే రేడియో ఆన్‌చేసి యింజెన్ రూం క్రూని కాంటాక్ట్‌చేసి ఆ పొగమంచుకి రెండు కిలోమీటర్‌ల దూరంలోకి రాగానే ఫాగ్‌హారన్ ఆన్ చేయమని ఆర్డర్ చేశాడతను.

శీతల సముద్రాలలో అప్పుడప్పుడు మేఘాల్లా అలుముకునే పొగ మంచులోకి ఓడలు ప్రవేశించేటపుడు హెచ్చరికగా ఒక సైరన్ ప్రయోగిస్తారు ఆ సైరన్ శబ్దాన్ని ఆధారం చేసుకొని ఒకవేళ ఎదురుగా మరేదయినా ఓడ

వస్తుంటే తమ డైరెక్షన్‌ను మార్చుకుంటుంది... పొగమంచును దాటేవరకూ ఆ సైరన్ మ్రోగుతూనే వుంటుంది.

నిజానికి యిటువంటి ఫాగ్‌బాంక్‌లోకి ఫ్లీట్ ప్రవేశిస్తున్నప్పుడు ఫ్లీట్ కాప్టెన్ స్పార్ బోర్డ్‌మీద వుండి జాగ్రత్తగా ఓడ గమనాన్ని గమనిస్తూ క్రూకి ఆజ్ఞలను జారీచేయాలి. కానీ అవినాష్ ఆ సమయంలో తన కాబిన్‌లోకి వెళ్ళిపోవటానికి కారణం ఉంది. అవినాష్ వచ్చేనెల రిటైర్ అవ్వ తున్నాడు. అంటే నెక్స్‌ట్ సీజన్‌కి అతను క్రిల్ యూనిట్‌కి నాయకత్వం వహించడు. అతని తర్వాత ఫ్లీట్ నాయకత్వం వరుణ్‌కి అప్పగించబడు తుంది అందుకే ఈ సీజన్‌లో వరుణ్‌కి ప్రత్యేకమయిన ట్రయినింగ్‌లతో పాటు ఫ్లీట్‌కి సంబంధించిన చాలా ముఖ్యమైన బాధ్యతల్ని కూడా యిస్తు న్నాడు అవినాష్. అందుకే పొగమంచులోకి ఫ్లీట్ ప్రవేశించబోతున్న ఫ్లీట్ సురక్షితంగా పొగమంచు దాటే బాధ్యతను అతనికే వదలి తను రెస్టుకోసం కాబిన్‌కి వెళ్ళిపోయాడు.

వరుణ్ ఆజ్ఞప్రకారం పొగమంచు రెండు కిలో మీటర్‌ల దూరంలో రాగానే బొయ్యోమని ఫాగ్ హారన్ మ్రోగటం ప్రారంభమయింది

ఆ సమయంలోనే వాతావరణంలో గాలి టెంపరేచర్ మరీ తగ్గి పోయిన ఫీలింగ్‌తో వరుణ్ శరీరం జలదరించింది.

దూరంగా వున్న తెల్లటి పొగమంచు సముద్రంలో అలుముకున్న గోడలా కనబడుతోంది

ఎంత ఎత్తు ఉందో... ఎంత వరకూ అలుముకుందో కంటి ఆనటంలేదు!

వరుణ్ చూస్తుండగానే షిప్ వేగంగా పొగమంచును సమీపించేసింది తలకి హెల్మెట్ తగిలించుకుని గ్లాస్‌లాగి తలెత్తి చూసిన వరుణ్ వున్న ట్లుండి అదిరిపడ్డాడు!

వేగంగా దూసుకువెడుతున్న INS నాగార్జున పొగమంచును అప్పుడే తాకింది

"అది పొగమంచు కాదు...!"



షిప్ తాకగానే చెవులు దిబ్బెళ్లుపడే శబ్దంతో ఒక మంచు పర్వతాన్ని ఢీ కొట్టిన ఎఫెక్ట్‌తో నిట్టనిలువుగా పైకి లేచింది INS నాగార్జున!

కీచుగా అరిచాడు వరుణ్! ఆ తాకిడికి షిప్ ముందుభాగం తునా తునకలైన శబ్దం.... స్టీల్ అంచులు గట్టిగా రాసుకొని మెలికలు తిరిగి పోతుండగా ఏటవాలుగా పైకిలేచింది ఓడ!

బ్రిడ్జ్‌మీద నుండి జారి క్రిందకి దొర్లిపోతూ వెర్రిగా చేతులు చాచాడు వరుణ్. రెయిలింగ్‌స్టాండ్ పైప్ అందింది చేతికి! ఉడుం పట్టుతో దాన్ని బిగించి వేశాడతను.

షిప్ పొగమంచు అని వారు భ్రమించిన గ్లేసియర్ మంచు ఫలకాన్ని తాకగానే ఐస్, ముద్దలు ముద్దలుగా వచ్చి స్టార్‌బోర్డ్ మీద పడటం... ఒక్కసారిగా గాలిలో చల్లదనం పదిరెట్లు పెరిగిపోవటం వరుణ్ ఆ స్థితిలో కూడా గుర్తించాడు. పొగమంచును ఓడ గుద్దుకున్న క్షణంతోనే తమ క్రూ ఆర్తనాదాలు కూడా వినబడసాగాయి.

ఏటవాలుగా వున్న బ్రిడ్జ్‌మీద అతి కష్టంమీద లేచి నిలబడ్డాడు.

కళ్ళకి తెల్లటి చిక్కని మంచు తప్ప మరేం కనబడటంలేదు. ఫాగ్ హారన్ యింకా చెవులు హోరెత్తేలా వినబడుతూనే వుంది. యిన్సులేటెడ్ యూనిఫాంకూడా వణికించేటంత చలి కమ్ముకుపోతోంది. టెంపరేచర్ మైనస్ యిరవైకంటే ఎక్కువే వుండవచ్చు!

తమ అంచనా తప్పు. అది పొగమంచు కాదు ఐస్‌బెర్గ్... 650 కిలోమీటర్‌ల వరకూ విస్తరించుకుపోయి వున్న అతి పెద్ద మంచుపలకను తమ షిప్ ఢీ కొట్టింది

మైగాడ్.. ఈ ప్రదేశంలో, యింత పెద్ద మంచుపలక ఎక్కడినుండి వచ్చింది! అసలు ఈ మంచు సముద్రంలో యింత పెద్ద ఐస్ బెర్గ్ ఎక్కడా లేదు. తమకి తెలిసిన అతిపెద్ద ఐస్‌బెర్గ్ దీనిలో పదోవంతుకంటే కూడా తక్కువ వుంటుంది. ఒకవేళ తమ అంచనాలు పొరబాటుగా వేసుకొని రాస్ గ్లేసియర్‌ను ఢీ కొట్టిందా....? అసంభవం.. రాస్ గ్లేసియర్ తమకి 90 కిలోమీటర్‌ల దూరంలో వుందని ఖచ్చితంగా నావిగేషన్ రాడార్ తెలియచేస్తోంది!

మరి.. యిదేమిటి. ఈ మంచు రాక్షసి హఠాత్తుగా ఈ ప్రదేశంలో ఎలా ప్రత్యక్షమయింది!

అరచేతికివున్న గ్లవ్స్‌లోనుండి కోసుకుపోయిన స్టీల్ రేకు చర్మాన్ని కూడా తాకి అంగుళంవరకు తెగ్గోసింది. చల్లటి ఆ వాతావరణంలో గాయ బాధ నషాళానికి అంటుతోంది.

తడబడుతున్న అడుగులతో కళ్ళు చిట్లించి చూశాడు వరుణ్!

అతని గుండె గుభేలుమంది.

ఎదురుగా యింజన్ రూం ఛిద్రాభిన్నమై కనబడుతోంది. కాబిన్‌ల వెచ్చబరిచే స్టీమ్ పైప్‌లు మెలికలు తిరిగి ఎక్కడివక్కడ పడి వున్నాయి. షిప్‌కి కరెంటు సప్లయ్‌చేసే కేబిల్స్ తెగిపోయి నీలంరంగు మెరుపు సృష్టిస్తున్నాయి, బోర్డ్‌మీది స్తంభం ఒరిగిపోయింది.. భారతదేశపు జెం బలహీనంగా రెపరెపలాడుతోంది!

తమ షిప్‌తోపాటు మిగిలిన మూడు షిప్‌లుకూడా ఈ రాక్ష ఐస్ బెర్గ్‌కి ఢీకొట్టి వుంటాయి. అవి కూడా తమ షిప్‌లాగానే....!

తల విదిలించాడు వరుణ్! తమ షిప్‌లాగే ఆ ఐస్‌బెర్గ్‌ను ఢీకొట్టి మిగిలిన షిప్‌లలోనుండి కూడా ఆర్తనాదాలు వినబడుతున్నాయి! స్టార్ బోర్డ్‌మీది బ్రిడ్జ్ సగం వరకూ స్మాష్ అయిపోయింది. పైప్‌లు ఆనారం లేకుండా వ్రేలాడుతున్నాయి.

తడబడుతూ క్రింద కాబిన్‌లకేసి అడుగులు వేయబోయాడు వరుణ్.

ఆ మంచులో బ్రిడ్జ్‌మీద ప్రత్యక్షమయింది ఒక ఆకారం, వరుణ్ కనులు చిట్లించాడు.

"వరుణ్....!" ఆ ఆకారం పెద్దగా పిలిచింది.

కాప్టెన్ అవినాష్ అతను. "కాప్టెన్...!" అరుస్తూ అతనికే కుంటుతూ గబగబా నడిచాడు వరుణ్. అవినాష్ నుదుటిమీదినుండి రక్తం చెంపలమీదుగా స్రవిస్తోంది! శరీరం మీది దుస్తులు యినుపరేకులకి తగి చినిగిపోయినట్లు పీలికలయి వున్నాయి.

"సర్.... మన షిప్....!" కంఠం గద్గదం కాగా వాక్యం పూ చేయలేక పోయాడు వరుణ్!



"వరుణ్... యిందుకు... యిందుకు నేనే కారణం.. రాడార్ సిగ్నల్స్ కరెక్ట్.. యిది మంచుపొగ కాదు.. ఐస్ బెర్గ్.. నా మూర్ఖత్వంవల్ల జరిగిపోయిందీఅనర్థం...!" అవినాష్ గొంతులో ఆవేదన..బాధ స్పష్టంగా వినిపించాయి.

"తప్పు నాదీ వుంది సర్. ఐస్ బెర్గ్ దగ్గరికి వచ్చే వరకూ అది పొగమంచే అని భ్రమపడ్డామతప్ప అనుమానించలేదు. !" కాతర స్వరంతో గిల్టీగా అన్నాడు వరుణ్.

"ఇది సమయంకాదు..!" గంభీరంగా అన్నాడు అవినాష్. "చింతించటానికి, క్షమాపణలు చెప్పుకోవటానికి మనకి టైంలేదు. మన షిప్ ఏ క్షణంలోనయినా నీటిలో మునిగిపోవచ్చు.. గో.. మన క్రూలో ఎంతమంది ప్రాణాలతో వున్నారో చూడు... లైఫ్ బోట్‌లలో ఈ సింకింగ్ షిప్‌లో నుండి తప్పించుకోవాలి.. క్విక్...!" కమాండింగ్ టోన్‌తో అన్నాడతను.

"యస్ సర్....!" మెలికలు తిరిగిన పైపులను ఆధారం చేసుకొని క్రిందకి దిగిపోయాడతను.

అవినాష్ చల్లగా చెంపను తడుపుతున్న రక్తాన్ని అరచేత్తో విదిలించుకున్నాడు. వేగంగావచ్చి మంచు ఖండికను గుద్దుకోవటంతో షిప్ కంప్రెస్డ్ ఎఫెక్ట్‌కి గురవటంతో ఎక్కడి కక్కడ స్టీల్ రేకులు ఒంపులు తిరిగి పోయాయి.. బ్రిడ్జ్ సగం కూలిపోయింది. రాడార్‌రూమ్ ఒక గుట్టలా కనబడుతోంది.. అందులోని టెక్నిషియన్ స్టీల్ రేకుల మధ్యన ముద్దయిపోయి వుంటాడు!

అవినాష్ దవడ బిగుసుకుంది.

ఈ మంచు సముద్రంలో యింత భయంకర పరిమాణం కల ఐస్ బెర్గ్ ఎక్కడినుండి వచ్చింది? ఎలా వచ్చింది?

మెదడును బల్లేలతో పొడుస్తున్నట్లు ప్రశ్నలు.

ఈ వార్తను శాటిలైట్ ద్వారా తమ కమాండ్ సెంటర్‌కి పంపాలి.. కానీ.. అందుకు కావలసిన కమ్యూనికేషన్ రూం ఛిన్నాభిన్నమై వుంది... అక్కడివరకూ వెళ్ళేందుకే దారిలేదు.

అవినాష్ పైప్‌లు పట్టుకొని మెల్లగా దిగాడు లోపలికి.

అప్పటికే వరుణ్ లైఫ్ బోట్స్ వుండే రియర్ స్టేషన్‌లోకి వచ్చాడు. ఆ తాకిడిలో చావకుండా బ్రతికివున్న క్రూ మెంబర్స్ అప్పటికే రియర్ లైఫ్ బోట్స్ స్టేషన్‌లోకి వచ్చేశారు.. ముందు భాగంలో వుండే లైఫ్ బోట్‌లు షిప్ నోస్‌తోపాటే ముక్కముక్కలయి వుంటాయని వారు గ్రహించారు!

స్టేషన్‌లో ఎమర్జెన్సీ బ్యాటరీ ఆపరేటెడ్ లైట్ వెలుగుతోంది. ఆ వెలుగులో వరుణ్ కనబడగానే క్రూ మెంబర్స్‌లో ధైర్యం ఒక్కసారిగా వచ్చింది.

"సమయం లేదు.. లైఫ్ బోట్‌లు అన్నీ రెడీచేయండి.. వెంట్‌లో నుండి మనం వెంటనే సముద్రంలోకి వెళ్ళిపోవాలి.. షిప్ మునిగిపోతోందీ.. క్విక్...!" అరిచాడు వరుణ్!

క్రూ పానిక్‌గా బోట్ లాక్‌లను వూడదీసి బోట్‌లు లాగుతున్నారు.

వరుణ్ క్రూలో మిగిలినవారిని చూశాడు. కేవలం పన్నెండుమంది వున్నారు. బోట్‌లు మూడే వున్నాయి. షిప్ ముందుభాగంలో ఆరు బోట్లు వుండాలి.. కానీ ముందు భాగం అంతా తుక్కుతుక్కు అయిపోయింది. వాటిని వుపయోగించుకునే అవకాశం లేదు.. లైఫ్ బోట్‌లలో నలుగురికంటే ఎక్కువ ఎక్కితే అవి మునిగిపోతాయి.

అప్పుడే వచ్చాడక్కడికి కాప్టెన్ అవినాష్.

షిప్ వూగుతోంది. పరిస్థితి అందరికీ అర్థమయింది.

కొండలాంటి గ్లేసియర్‌ను ఢీకొట్టిన తరువాత ఆ ఎఫెక్ట్ కంట్రోల్ కాగానే షిప్ మెల్లగా క్రిందకి జారిపోతోంది. క్రమంగా అది మంచు సముద్రంలో మునిగిపోతుంది!

"ఇంకా చూస్తున్నారేం.. ఓపెన్‌ద వెంట్.. బోట్‌లు నీటిలోకితోసి వరుసగా అందరూ ఎక్కండి!" ఖంగుమన్న కంఠంతో కమాండ్ చేశాడు అవినాష్.

కంగారుగా షిప్‌కి వున్న అత్యవసర ద్వారం తెరిచి బోట్‌లను నీటిలోకి దింపేయసాగారు నావిగేటర్స్.



"వరుణ్.. బోట్‌లన్నింటికి లింక్స్ వేయి.. అన్ని బోట్లు సాధ్యమైనంత దగ్గరగా వచ్చి ప్రయాణించేలా చూడు. ముఖ్యంగా వాతావరణంలో చలినుండి క్రూ తట్టుకోవాలి.. దట్స్ యింపార్టెంట్!" అవినాష్ వరుణ్‌కి చెపుతున్నాడు. మూడు బోట్స్ హుక్‌ల సాయంతో నీటిలోకి జార్చేయబడ్డాయి. క్రూ సుశిక్షితులైన సైనికుల్లా రోప్ సాయంతో దిగిపోతున్నారు.

వరుణ్ మనసులో ఆలోచనలు ఈదురుగాలుల్లా వీస్తున్నాయి.

లైఫ్ బోట్‌లు పన్నెండు మందిని మాత్రమే కేరీ చేయగలవ్. కానీ అవినాష్‌తో కలిసి మొత్తం పదముగ్గురు వున్నారు.. ఏ ఒక్క బోట్ ఈ సమయంలో ఓవర్‌లోడ్ చేసినా.. అది మునిగిపోవచ్చు. అందుకే వున్న వారిలో ఒకతను షిప్‌లోనే వుండిపోయి మరో లైఫ్ బోట్‌కోసం వెదుక్కోవాలి. కానీ.. అంత సమయం వుందా....!"

ఆఖరి నావికుడు కూడా అత్యవసర ద్వారంలోనుండి క్రిందకి జారిపోయాక, "సర్.... మీరు ముందుగా లైఫ్ బోట్‌లోకి వెళ్ళిపోండి. నేను వెనుక వస్తాను....!" ఒక నిర్ణయానికి వచ్చిన వరుణ్ అన్నాడు.

అవినాష్ వరుణ్ కళ్ళలోకి చూసి పల్చగా నవ్వాడు. "నో మై బోయ్.. నేనీ ఫ్లీట్ కాప్టెన్‌ని.. ప్రమాదకర పరిస్థితిలో అందరినీ సురక్షిత ప్రదేశాలకి చేర్చిన తరువాత ఆఖర్న నేను బయటపడాలి. దటీజ్ ప్రోటోకాల్.. గో.. నువ్వు లైఫ్ బోట్‌లోకి వెళ్ళిపో.. చూడు.. డ్రాప్ కాగానే క్షణంకూడా ఆలస్యం చేయకుండా షిప్‌కి దూరంగా బోట్‌లను తీసుకుపో.. ఎంత త్వరగా ఎంత దూరం బోట్‌లను తీసుకువెడితే అంత మంచిది."

"సర్. మీరు షిప్‌లో వుండటానికి నేను అంగీకరించను సర్.... నేను వుంటాను.. మీరు వెళ్ళండి ప్లీజ్....!" వరుణ్ వేడుకున్నాడు

"వరుణ్.... ఐ డోంట్ లైక్ యిన్ సబార్డినేషన్.. కాప్టెన్‌గా ఆదేశిస్తున్నాను. గెటవుట్ ఫ్రంది షిప్ యిమ్మీడియెట్‌లీ.. దీసీజ్ మై ఆర్డర్...!"

"సర్....!"

"కమాన్ వరుణ్.. లేట్ చేయకు.. గెట్ లాస్ట్.. వెళ్ళిపో....!"

వరుణ్ అప్రయత్నంగా ఎటెన్షన్‌లోకి వచ్చి అవినాష్‌కి శాల్యూట్ చేశాడు.

"క్రూ మెంబర్స్‌ను జాగ్రత్తగా కాపాడే బాధ్యత నీది..!" అస్పష్టంగా అన్నాడు అవినాష్.

తల వూపాడు వరుణ్. అతను ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లోనుండి రూప్ సాయంతో డ్రాప్ అయిపోయేవరకూ చూసి భారంగా నిట్టూర్చాడు అవినాష్.

షిప్‌లో కదలిక ఎక్కువ అవుతోంది. వంగిపోయిన పైప్‌లు పట్టుకొని అతికష్టంమీద సగం విరిగిన బ్రిడ్జ్‌మీదకి వచ్చేడు అవినాష్!

తన అహంకారం, అవివేకం, సుపిరియారిటీ కాంప్లెక్స్‌కి ఫలితంగా నాలుగు విలువైన షిప్‌లు.. విలువ కట్టలేని కొన్ని ప్రాణాలు తన కళ్ళ ముందే పోయాయి.. షిప్ నీటిలో మునిగిపోతూ వుందని తెలుస్తోంది. నీరు బాటమ్ కాబిన్‌లలో తెల్లగా మెరుస్తూ కనబడుతోంది!

అవినాష్ కనులు మూసుకున్నాడు. చావుకి అతను భయపడటంలేదు. ఈ మంచుపలక యిక్కడ ఎలా ప్రత్యక్షమయిందో.. దీని పర్యవసానం ఏమిటో మాత్రం అతని మేథస్‌కి అందటంలేదు.

ఓడ పూర్తిగా మునిగేలోపు వరుణ్ లైఫ్ బోట్‌లతో సాధ్యమైనంత దూరం వెళ్ళిపోవాలని కోరుకుంటున్నాడతను షిప్ మునిగిపోయినపుడు ఆ ప్రదేశంలో ఏర్పడే శూన్యత చుట్టుప్రక్కల వున్న చిన్న చిన్న పడవల్ని లాగి ముంచేస్తుంది!

వంగిన రెయిలింగ్ పైప్‌ను బలంగా పట్టుకొని తెల్లటి గోడలా కంటికి ఆననంత ఎత్తు కనబడుతున్న గ్లేసియర్‌ను దిగ్భ్రాంతిగా చూస్తూ సాగాడు అవినాష్!

INS నాగార్జున ఆ గ్లేసియర్‌తోపాటు ముందుకు తోసుకుపోబడుతూ నీటిలో అడుగు అడుగు చొప్పున మునగసాగింది! పావు గంటలో ఆ షిప్ బ్రిడ్జ్‌కూడా నీటిలో మునిగి మాయమయిపోయింది!

* * * * *

"ఎవర్రా అది—!" వెనక్కి తిరిగి తెర వెనుక వున్నది ఎవరో చూడటానికి ప్రయత్నిస్తూ అన్నాడు లలిత్!



తెర ప్రక్కకి తొలిగింది! "నేను డాడీ— పింకీ—!" బొమ్మలా ముద్దుగా వున్న ఏడేళ్ళ పింకీ అంది!

లలిత్ పెదాలమీద అప్రయత్నంగా చిరునవ్వు మెరిసింది. "ఏరా— యింకా కాన్వెంట్‌కి వెళ్ళాలేదూ—?" ఆప్యాయంగా దగ్గరికి రమ్మని తల వూపుతూ అడిగాడు లలిత్!

పింకీ గబగబా లోపలికి వచ్చింది. లలిత్ రెండు చేతులు కూతుర్ని అందుకున్నాయి.

"మర్చిపోయావా డాడీ.. మాకు రెండురోజులు సెలవులు యిచ్చారు. నువ్వు మమ్మల్ని పిక్‌నిక్‌కి తీసికెళతానని ప్రామిస్ చేశావ్‌కూడా—!" ముద్దుగా అడిగింది పింకీ.

చప్పున గుర్తుకువచ్చింది లలిత్‌కి. నిజమే రెండురోజుల క్రితమ్ పింకీ, టిన్నూల కాన్వెంట్‌కి రెండు రోజులు సెలవు యిస్తున్నారని తమను ఎలాగయినా ఆ రెండురోజులు పిక్నిక్‌కి తీసుకువెళ్ళమని ఇద్దరూ మారాం చేశారు. తనకి కూడా ముఖ్యమైన పనులేమీ లేకపోవటంతో లలిత్ వారి ప్రపోజల్‌ను ఓ.కె. చేశాడు.

లెక్క ప్రకారం ఆరోజు పిల్లలతో కలిసి వైజాగ్ చుట్టుప్రక్క ఉన్న ప్రదేశాలన్నీ తిరిగిరావాలి!

"సారీ బేబీ .. నేను మరచిపోయాను... డోంట్ వర్రీ... అర గంట టైమ్‌యివ్వు... నేను రెడీ అయిపోతాను.... బైదబై.... ఆంటీ మీకు బ్రేక్‌ఫాస్ట్ పెట్టిందా...!"

"లేదు డాడీ... ఆంటీ నిన్న కిచెన్‌లో జారిపడింది.... కాలు బాగా బెణికింది పాపం లేవ లేకపోయింది.... అందుకే బ్రేక్‌ఫాస్ట్ చెయ్యవదని చెప్పాను... నువ్వు రెడీ అయితే బయట హోటల్‌లో బ్రేక్‌ఫాస్టు చేద్దాం ...!" పింకీ జవాబు చెప్పేలోపే ద్వారంలో అడుగుపెట్టిన టిన్నూ గబగబా అన్నాడు! అక్క తండ్రి ఒడిలో చేరటం చూసి తనూవచ్చి కూర్చున్నాడు.

ఇద్దర్ని మురిపెంగా చూశాడు లలిత్. మనసులో ఎంత బాధ ఉన్న అమాయకంగా, ముద్దుగావున్న బిడ్డల మొహాలు చూస్తే ఎంతో హాయిని పొందుతుంది అతని హృదయం.

"ఆల్ రైట్— మీరు రెడీ అయ్యారా?" టిన్నూ తల నిమురుతూ అడిగాడు లలిత్.

"నేనెప్పుడో రెడీ అయిపోయాను డాడీ— నా బ్రీఫ్ కేస్ సర్దుకున్నాను— బట్టలన్నీ నేనే ఐరెన్ చేసుకున్నాను నా పెట్ డాగ్ ని కూడా రెడీ చేశాను—!" ఉత్సాహంగా చెప్పాడు!

"తమ్ముడికంటే ముందే నేనూ రెడీ అయిపోయాను డాడీ— మన కారుకి గేస్ కూడా ఫిట్ చేసి సిద్ధంగా వుంచమని డ్రయివర్ జానీకి చెప్పాను—!" తొందర తొందరగా చెప్పింది పింకీ!

"వెరీగుడ్— అయితే మీరు జానీని పిలిచి మీ సూట్ కేస్ కారులో పెట్టించుకోండి— నేను ఈలోగా రెడీ అవుతాను— ఓ కె —!"

"ఓ.కె. డాడీ—!" ఇద్దరూ అతని చెరో బుగ్గ ముద్దు పెట్టుకుని దిగి గదిలోనుండి వెళ్ళిపోయారు.

లలిత్ లేచి బాత్ రూం కేసి రెండు అడుగులు వేస్తుండగా బెడ్ ప్రక్కనే ఉన్న వీడియోఫోన్ శబ్దాలు చేసింది! ఆగి ఆశ్చర్యంగా దానికేసి చూశాడు లలిత్!

అతను సెలవులో వున్నాడు, మరో వారం రోజులవరకూ తనను డిస్టర్బ్ చేయవద్దని ఎడిటోరియల్ స్టాఫ్ కి మరీమరీ చెప్పాడు, వాళ్ళుగాక తనతో యింత ఎర్లీ మార్నింగ్ మాట్లాడేవాళ్ల ఎవరూ ఉండరు! గబగబా ఫోన్ ముందుకు వెళ్ళి బటన్ నొక్కాడు.

వీడియోతెర ప్రకాశవంతంకాగా ప్రత్యక్షమయింది జ్ఞానమూర్తి ఆకారం!

ఉలికిపాటును కప్పెట్టుకుంటూ "మీరా అంకుల్—!!" ఆశ్చర్యంగా అన్నాడు లలిత్!

"హలో లలిత్ — బావున్నావా — పిల్లలు బావున్నారా—?" ఆప్యాయంగా అడిగాడు జ్ఞానమూర్తి!

లలిత్ తల వూపాడు. ఈమధ్య కాలంలో తమ యిద్దరిమధ్యా అంతగా పలకరింపులు కూడాలేవు. జ్ఞానమూర్తికి లలిత్ బాధ తెలుసు. కూతుర్ని మందలించగలిగే శక్తిలేని తను అతనితో మాట్లాడేందుకు



కొంచెం ఫీలయ్యేవాడు. నిగమకి డైవోర్స్ యివ్వాలన్న నిర్ణయం తీసుకున్న తరువాత జ్ఞానమూర్తితో మాట్లాడటానికి లలిత్ గిల్టీ ఫీలయ్యేవాడు.

"బాగానే వున్నాను అంకుల్— మీరు—! !"

"అయాం ఆల్సో ఆల్ రైట్... బట్... ప్రపంచానికే అంత బాగున్నట్లులేదు ..!"

లలిత్ కి ఆకామెంట్ అర్థంకాలేదు. "ఏం జరిగిదంకుల్ ...?" జ్ఞానమూర్తి కళ్ళలో భావాన్ని గుర్తించటానికన్నట్లు వీడియో స్క్రీన్ మీది ఆకారాన్ని సూటిగాచూస్తూ అడిగేడు.

జ్ఞానమూర్తి చెప్పటం ప్రారంభించాడు. చాలా మెల్లగా ఒక్కొ వాక్యం లలిత్ మెదడులో యింకేటట్లు, అతను చెప్పటం పూర్తి కాగానే నమ్మలేనట్లు బెడ్ మీద చతికిల పడ్డాడు లలిత్.

"అంకుల్.. ఈజిట్... ఈజిట్ ట్రూ..!" గొణిగినట్లుగా అన్నాడు అతను!

అన్ ఫార్చునేట్లీ ట్రూ మైబాయ్... రాస్ గ్లేసియర్ ప్రస్తుతం అంటార్కిటికా ఖండంనుండి విడివిడి ఉత్తరదిశగా సీటిలో కదులుంది. అది ధృవప్రాంతం దాటి వెచ్చటి వాతావరణం వున్న పసిఫిక్ లోకి ప్రవేశించగానే కదలటం ప్రారంభిస్తుంది. అది వాయువేగంతో కదులుతుందో షెల్ఫ్ మీదవున్న ఇండో రష్యన్ బృందం మానిటర్ చేస్తుంది.. వెచ్చటి వాతావరణంలోకి ఐస్ షెల్ఫ్ ప్రవేశించగానే అది ఎంతవేగంగా కరిగే అవకాశం వుందో.. అందులోనుండి విడుదల అయ్యేనీరు ఎంతవేగంగా సముద్రాల మట్టాల్ని పెంచుతూ పోతుందో ఇండియన్ అంటార్కిటిక్ మిషన్ హెడ్ క్వార్టర్సులో మన కంప్యూటరులు డాటా తయారు చేస్తున్నాయ్ ఈ పరిస్థితులలో దేశానికి నీ సాయంకావాలి..!"

"షూర్ అంకుల్... చెప్పండి... ఏం చేయమంటారు .?"

అతి త్వరలో ప్రపంచాన్ని సగంవరకూ ముంచేయబోతున్న ప్రళయం వివరాలు... వార్తలు నువ్వు స్వయంగా దేశ ప్రజలకి, ప్రపంచానికి అందించాలి .

నువ్వు అంటార్కిటికా బయలుదేరి వెళ్ళాలి లలిత్..! !"

"నేనా... ?" ఉలిక్కిపడ్డాడు లలిత్!

"అవును నువ్వే లలిత్... అక్కడే నిగమ గ్లేసియర్ గమనాన్ని సూపర్‌వైజు చేస్తోంది ఆమె నీకు గ్లేసియర్ వివరాలు కరెక్ట్‌గా చెపుతుంది. వాటి సాయంతో నువ్వు వార్తలు తయారుచేసి మన ఇండియన్ న్యూస్‌నెట్ వర్క్ ద్వారా వీటిని ప్రపంచ ప్రజలలో భీతావహం ఏర్పడకుండా ఈ ప్రమాదంనుండి తప్పించుకునే ధైర్యం కలిగేలా వార్తలు రిలీజ్ చేయాలి. ఇంటర్నేషనల్ న్యూస్‌నెట్ వర్క్ తరఫున ప్రపంచ ప్రజల మానసిక స్థయిర్యం ఏ మాత్రం దెబ్బతినకుండా జల ప్రళయపు వార్తలు ప్రచురించే శక్తి నీకే ఉంది . కాదనకు లలిత్..!"

"అంకుల్.. ఇంటర్నేషనల్ న్యూస్‌నెట్ వర్క్‌లో (INN) నాకంటే సీనియర్‌లు ప్రపంచంలో బాగా పేరున్న జర్నలిస్ట్‌లు వున్నారు. ఈ బాధ్యత వారిలో ఎవరిమీదయినా పెట్టడం మంచిది. ఈ పరిస్థితులలో నేను అంటార్కిటికా వెళ్ళలేను...!" మెల్లగా అన్నాడు లలిత్!

"నో లలిత్.. నిన్ను తప్ప యింకెవర్ని నేను రికమండ్ చేయలేను. మిగిలిన వారి గురించి నాకు బాగా తెలుసు లలిత్.. ఈ హిమ ప్రళయం గురించి వాళ్ళు వార్తలు పంపితే అవి ఎంతో ఎక్సైటింగ్‌గా ప్రజలను భయకంపితుల్ని చేసేవిగా ఉంటాయి తప్ప. ఈ ప్రమాద సమయంలో వారిలో ధైర్యాన్ని, ఈ ప్రమాదంనుండి తప్పించుకోవటం సాధ్యమే అన్న నమ్మకాన్ని కలిగించవు.. ప్రపంచ వార్తావేదికను ఒక బలిపీఠంలా వాడుకుని ప్రజల మానసిక దౌర్బల్యాలతో ఆడుకోవటం మాత్రమే మిగిలినవారికి తెలుసు.. లలిత్ .. గ్లేసియర్ కరిగితే విడుదలయ్యే నీరు ప్రపంచంలో సగం భూభాగాన్ని ముంచి వేస్తుంది.. ఏయే భాగాలు ముందుగా జల ప్రళయంలో వరద ముంపుకి గురి అవుతాయో.. అక్కడి ప్రజలను సురక్షితంగా ఏయే ప్రదేశాలకి చేర్చి పునర్నివాసం ఏర్పరచాలో మెథాడికల్‌గా వివరించే జర్నలిస్ట్ ఈ సమయంలో తన బాధ్యత విస్మరించి కూర్చుంటే.. అకారణంగా కొన్ని లక్షలమంది సరయిన గైడెన్స్ లేక . వరదకి లోనయ్యే ప్రదేశాల నుండి ఎంత వేగంగా ఎలా ఎక్కడికి వెళ్ళాలో తెలియక, భయంతో



కంగారులో నీటివాత పడతారో ఆలోచించు.. మానవతా దృక్పథంతో నువ్వీ పని కాదనకుండా అంగీకరించాలి లలిత్.. ఇది నీ నైతిక బాధ్యత!"

"అంకుల్.... నా పరిస్థితి అర్థంచేసుకోవటంలేదు మీరు...!"

"డాడీ....!" అతని వెనుకే పింకీ, టిన్నూలు ఒకేసారి పిలిచారు!

చప్పున వెనక్కితిరిగేడు లలిత్. ఇద్దరూ అతని వెనుకే నిశ్శబ్దంగా నిలబడి వున్నారు ముందుగా పింకీ మాట్లాడింది!

"గ్రాండ్‌పాతో నువ్వు మాట్లాడుతుంటే ఎక్స్‌టెన్షన్‌లో చూశాం డాడీ... గ్రాండ్‌పాని పలకరించాలని వచ్చాం.... తాతగారు చెప్పింది నిజమేనా.. సముద్రాలు పొంగి ఈ భూమి మునిగిపోతుందా?" అమాయకంగా పెద్ద పెద్ద కళ్ళనిండా భయం నింపుకుని అడిగింది పింకీ!

"తాతగారు అబద్ధాలు చెప్పరు అక్కా... నిజంగానే సముద్రాలు పొంగి నేల మునిగిపోతుంది!" ఆరిందలా చెప్పాడు టిన్నూ!

"అయితే చాలామంది నీళ్ళలోపడి మునిగిపోతారుకదూ డాడీ... వాళ్ళందరికీ ఈ విషయాలు చెప్పకపోతే, పాపం చచ్చిపోతారు కదూ....!"

వీడియో స్క్రీన్‌మీద జ్ఞానమూర్తి ఆర్ద్రంగా పిల్లల్ని చూశాడు. వారి ఉద్దేశ్యం అతనికి అర్థమయింది.

లలిత్ వాళ్ళ ప్రశ్నలకి జవాబు చెప్పలేకపోయాడు.

"డాడీ మీరు వెళ్ళండి అక్కడికి.. మీరు వార్తలు పంపకపోతే చాలామంది చచ్చిపోతారు పాపం...! మాకేం భయంలేదు డాడీ ..శాంతమ్మ ఆంటీ వుండిగా...!"

"పింకీ . అదికాదు బేబీ...!"

"మన యింటిముందున్న సముద్రంకూడా పొంగితే.. మేము పై అంతస్థులోకివెళ్ళి వుంటాం డాడీ..మీరు వచ్చేవరకూ అక్కడే వుంటాం ." టిన్నూ అన్నాడు.

"పింకీ, టిన్నూ...!" మృదువుగా పిలిచాడు జ్ఞానమూర్తి.

"గుడ్మార్నింగ్ గ్రాండ్‌పా.. మీరేం దిగులుపడకండి . డాడీని షేం

ఒప్పించి పంపిస్తాం..!" జంటకవుల్లా ఒకేసారి హామీ యిచ్చారు ఆ యిద్దరు !

"లలిత్.. పిల్లల్ని అక్కడే వదిలి నువ్వు ఒక్కడివే రానవసరం లేదు..నీతోపాటు వారినికూడా వెంటపెట్టుకుని రా.. వాళ్ళను న్యూజిలాండ్‌లో మన అంటార్కిటికా మిషన్ గెస్ట్‌హౌస్‌లో వుంచవచ్చు....!"

"నిజంగానా తాతగారూ.. మేమూ రావచ్చా .మమ్మీని చూడవచ్చా!" ఆశగా, ఆనందంగా అంది పింకీ.

"ష్యూర్ మై చైల్డ్.. మీరు డాడీ వెంట వస్తే మమ్మీని నేను న్యూజిలాండ్ పంపుతాను.... మీరందరూ కలసి తిరిగి రావచ్చు...?" మృదువుగా అన్నాడు జ్ఞానమూర్తి!

"హౌ నైస్.. వు యార్ హేపీ....!" మతాబుల్లా వెలిగాయి వారి కనులు.

లలిత్ వాళ్ళ మొహాలలోని ఆనందం చూసిన తరువాత. యింకా తన నెగిటివ్ ఆన్సర్ కంటిన్యూ చేయలేకపోయాడు "ఓ.కె. అంకుల్....నేను బయలుదేరతాను. INN కి యిన్‌ఫాంచేసి వాళ్ళ అనుమతికూడా పొందిన తరువాత !"

"రైట్... ఈ వార్త నువ్వే INN కి చెపుతావన్న వుద్దేశ్యంతో నేను యింకా వాళ్ళకి ఈ విషయం చెప్పలేదు. నేను మరో గంటలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని కలుసుకొని ఈ వార్త చెప్పబోతున్నాను— మన దేశ తీరాలలో ముంపునుండి ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకి తరలించటానికి చాలా వేగంగా చర్యలు తీసుకోవాలి—!"

"అలాగే అంకుల్.. గుడ్‌బై—"

"గుడ్‌బై లలిత్—!"

వీడియో ఆఫ్ అయిపోయింది.

చిర్నవ్వుతో పిల్లలకేసి తిరిగాడు లలిత్. "ఇంకా ఆలస్యం చేయటం దేనికి పిక్నిక్ కాన్సిల్. చాలా రోజులు మనం న్యూజిలాండ్‌లో వుండవలసి వస్తుంది. మీ బట్టలన్నీ సర్దేసుకోండి . సరేనా..!"

"అలాగే డాడీ..!" గదిలోనుండి క్షణంలో మాయమయ్యారా పిల్లలు.



లలిత్ సిగరెట్ కేస్ అందుకొని సిగరెట్ వెలిగించుకున్నాడు. INN ఆసియా రీజియన్ చీఫ్‌ని వెంటనే కాంటాక్ట్‌చేసి వివరాలు చెప్పాలి. వాచ్‌లోకి చూసుకున్నాడు అతను. ఆసియన్ రీజియన్ చీఫ్ యింకా ఆఫీస్‌కి బయలుదేరడు. యిది అతని బ్రేక్‌ఫాస్ట్ సమయం. యింటిలోనే వుండి వుంటాడు!

వీడియోఫోన్ టెర్మినల్‌లో కొన్ని నెంబర్లు పంచ్ చేశాడు లలిత్.

లైన్ ఏక్టివేట్ అయిన గుర్తుగా స్క్రీన్ ప్రక్కన ఎర్రని LIED వెలిగి ఆరసాగింది.

నిమిషం తరువాత తెరమీద ప్రత్యక్షమయ్యాడు భరద్వాజ! అతని చేతిలో ఎగ్‌ఫ్రై వున్న ప్లేట్ వుంది. స్టడీరూమ్‌లో టేబిల్‌ముందు కూర్చుని వున్న అతని ఎదురుగా రకరకాల పేపర్లు పరచబడి వున్నాయి.

"హాయ్ లలిత్.. వాట్ ఎ సర్‌ప్రయిజ్—నీలీవ్ యింకా ఎక్స్‌పైర్ కాకుండానే కాంటాక్ట్ చేస్తున్నావ్. ఏమిటి విశేషం—!" తెరమీది భరద్వాజ కుతూహలంగా అడిగాడు!

"విశేషమే భరద్వాజా.. నాకూ పదినిమిషాల క్రితమే తెలిసింది..!" అంటూ జ్ఞానమూర్తి చెప్పిన వివరాలు చెప్పాడతనితో లలిత్!

"వాట్ ద హెల్—యింత ప్రొద్దున్నే నువ్వు జోక్‌గాని చేయటం లేదుకదా—!" గొంతులోని ఎగ్ ఫ్రై కారబోయినట్లు వుక్కిరి బిక్కిరి అయ్యాడు భరద్వాజ!

"అయాం డేమ్ సీరియస్ భరద్వాజ— అడ్మిరల్ జ్ఞానమూర్తినుండి వచ్చిన సమాచారం యిది.

"డియర్ గాడ్.. యిది నిజమా !?"

"నిజమే. అతి త్వరలో సముద్ర మట్టానికి ఇరవై అడుగులకంటే ఎత్తులేని ప్రాంతాలు, సముద్ర మట్టానికంటే తక్కువ ఎత్తులోవున్న ప్రాంతాలు జలమయం కాబోతున్నాయి— !"

"గ్లేసియర్.." గొణిగాడు భరద్వాజ "ఆ ఐస్ డెవిల్‌ను పసిఫిక్‌లోకి రాకుండా నిరోధించే మార్గమే లేదా.. అంటార్కిటికాలోనే దాన్ని నిలిపివుంచే అవకాశమే లేదా—?"

"అది చిన్న మంచుపలక కాదు భరద్వాజ.. నీకు రాస్ గ్లేసియర్ పరిమాణం బాగా తెలుసనే అనుకుంటున్నాను. 200000 చదరపు మైళ్ళ వైశాల్యం వున్న మంచు ఖండిక అది. దాన్ని ఆపటం ఎవరితరమూ కాదు— అది పసిఫిక్‌లోకి చేరకుండా ఎవరూ నిరోధించలేరు—!"

"ఎక్కడో చదివాను—!" గొణిగాడు భరద్వాజ.

లలిత్‌కి అర్ధంకాలేదు ఆ అసందర్భపు వాక్యం. "ఏమిటి?"

"2001 సంవత్సరంలో ప్రపంచం జల ప్రళయానికి లోనవుతుంది. భూమిని సముద్రాలు పొంగి ముంచేస్తాయనీ ఎక్కడో చదివాను.. అప్పుడు అది బుల్‌షిట్ అనుకున్నాను బట్.. ఈ వార్త వింటుంటే..!"

"డోన్ట్ బి సారీ. నౌ భరద్వాజ. INN తరపున మనం యిప్పుడు చేయవలసింది ఆలోచించు— యిది ఒక ప్రాంతం, లేదా దేశం సమస్య కాదు. ప్రపంచ సమస్య. ఈ ప్రళయంలోనుండి ప్రపంచ ప్రజల్ని రక్షించు కోవాలంటే మునిగిపోబోయే భూభాగాలమీది ప్రజలను అప్రమత్తం చేసి అక్కడినుండి వరదకి గురికాని ప్రదేశాలకి వారిని తరలించే ఏర్పాట్లు చేయించాలి. ప్రజలలో భయం, భీతావహం ఏర్పడకుండా ఈ వార్తను మెల్లగా యింజెక్ట్ చేయాలి— నేను అంటార్కిటికా బయలుదేరి వెడదామను కుంటున్నాను—!"

"రైట్— లలిత్. నేనే నీకు చెప్పాలనుకుంటున్న మాట యిది... వెంటనే నువ్వు అంటార్కిటికా బయలుదేరు.. నీకోసం INN కి చెందిన కమ్యూనికేషన్స్ ప్లేన్స్ రెడీ చేయమని హెడ్ క్వార్టర్స్‌కి నేనే మెసేజ్ యిస్తాను మద్రాస్ ఎయిర్‌పోర్ట్‌లో నువ్వాప్లేన్ ఎక్కేసి అంటార్కిటికా బయలుదేరు నేనీ విషయం వరల్డ్ హెడ్ క్వార్టర్స్‌కి తెలియచేయాలి. ఆసియాలోనే కాకుండా మిగిలిన ఖండాలలోని దేశాలు.. ముఖ్యంగా అమెరికాకి కూడా గ్లేసియర్ ఖండంనుండి విడిపోయి ప్రయాణించటం గురించి ముందుగానే తెలిసి వుంటుంది. వారు కూడా INN ని కాంటాక్ట్ చేయటానికి ప్రయత్నిస్తూ వుండవచ్చు. ఎనీహౌ గెట్ ఫాస్ట్ టు అంటార్కిటికా.. ప్రజలను హెచ్చరించే మన మొదటి వార్త చాలా త్వరగా బ్రాడ్ కాస్ట్ చేయాలి— !"



"ఓ.కె. భరద్వాజ...!" వీడియో ఆఫ్ అయిపోయింది.

సిగరెట్ పొగను బలంగా పీల్చుకుని క్షణంలో బిగింపాడు లలిత్.

గ్లేసియర్ గురించి ఇండో రష్యన్ టీమ్ తెలుసుకున్నట్లే అంటార్కిటికాలో పరిశోధనలు జరుపుతున్న మిగిలిన దళాల వివరాలుకూడా తెలుసుకుని వుంటాయి. ఆదేశ శాస్త్రవేత్తలు కూడా రాబోయే జల ప్రళయంలో తమ దేశంలో ఏయే భాగాలు మునిగిపోతాయో లెక్కలు కట్టడంలో నిమగ్నమయి ఉంటారు భూమిచుట్టూ తిరుగుతున్న వందల శాటిలైట్స్ బిజీగా అంటార్కిటికాలో గ్లేసియర్‌ని స్కాన్‌చేస్తూ ఉండి వుంటాయి.

అయితే వార్తా సంస్థలు భయం కలిగించే పతాక శీర్షికలతో ఈ వార్తను ప్రపంచంలో విడుదల చేసేలోపే తను INN ద్వారా నిజాలను ప్రచారం చేయాలి.

అప్పుడు తట్టిందతనికి ఒక విషయం!

ఇండో రష్యన్ టీమ్‌లాగే పాక్ అమెరికా టీమ్ ఒకటి అంటార్కిటికాలో మినరల్స్ కోసం పనిచేస్తూ ఉంది. వారుకూడా తమ టీమ్‌తో పాటే గ్లేసియర్ పతనం గురించి తెలుసుకొని వుంటారు ఈ వార్త పాకిస్తాన్‌కి కూడా చేరిపోయి వుంటుంది. తమ దేశంలో ముంపునుండి తేరుకోవలసిన రక్షణ పథకాలను గురించి పాకిస్తాన్ యంత్రాంగం కూడా యాక్టివేట్ అయి వుంటుంది.

అంటార్కిటికాలోని గ్లేసియర్ వివరాలను పరిశీలించటానికి తమ దేశనుండి ఒక స్పెషలిస్ట్‌ల బృందాన్ని కూడా పాకిస్తాన్ తప్పకుండా అంటార్కిటికాకి పంపుతుంది.

అలా ఒక బృందాన్ని పంపటమంటూ జరిగితే, గ్లేసియాలజీలో పాకిస్తాన్‌లోనే టాప్ సైంటిస్టు అయిన జహీరాను కూడా అంటార్కిటికా పంపవచ్చు... తను జహీరా తిరిగి అంటార్కిటికాలో కలుసుకునే అవకాశం ఉండవచ్చు! !

ఆ వూహ రాగానే అతనికి తెలీకుండానే ఒక నూతన ఉత్సాహంతో అతని మనసు ఉద్వేగానికి లోనయింది. ఆశ అతని నరనరాలలోనూ క్రొత్త శక్తి నింపేసింది! ఆ క్షణంలోనే తను అంటార్కిటికాలో పాదం మోపితే

బావుంటుందన్న కోరికతో గబగబా బాత్‌రూం కేసి అడుగులు వేసా
లలిత్! !

* * * *

సరిగ్గా అదే సమయంలో పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో అంటా
ర్కిటిక్ రిసెర్చ్ సెంటర్ హెడ్ క్వార్టర్స్‌లో కలవరంగావుంది. గంట
క్రితమే అంటార్కిటికా పరిశీలనార్థం గతంలో పాకిస్తాన్ ప్రయోగించి
ఉపగ్రహంనుండి వచ్చిన సమాచారం అందుకు కారణం.

రిసెర్చ్ సెంటర్ డైరెక్టర్ అక్బర్, ఆయన డెప్యూటీలు, సెంటర్‌
వున్న ప్రముఖ సైంటిస్టులు వెంటనే సమావేశమయ్యారు. శాటిలైట్
పంపిన సమాచారాన్ని నిర్ధారించేందుకు తమ పాక్—అమెరికన్ టీమ్‌
కూడా కాంటాక్ట్‌చేసి పాజిటివ్ సమాధానం రాగానే ఏర్పాటుచేసిన సమా
వేశమది!

అంటార్కిటికాలో రాస్ గ్లేసియర్ ఖండంనుండి విడిపోయి శీత
ప్రాంతంనుండి పసిఫిక్ సముద్రం దిశగా ప్రయాణిస్తుందన్న వార్త నమ్మ
లేనంత దిగ్భ్రాంతిని కలిగించగా విశాలమైన కాన్ఫరెన్స్ హాలులో ఒక ర
మైన భయంకర నిశ్శబ్దం గూడుకట్టుకుంది!

ఆవార్త తెలియగానే సెంటర్‌లో ప్రతి సైంటిస్టు గ్లేసియర్ ప
ఫిక్‌లోకి చేరుకుంటే సంభవించే పరిణామాల గురించి లెక్కలు కట్టేరు
అతి శీతలమైన మంచుఖండం నుండి వెచ్చని పసిఫిక్‌లోకి రాగానే
మంచుపలక కరగటం ప్రారంభిస్తుంది. అలా కరుగుతూ అది పూర్తి
నీరుగా మారిపోవటానికి కొన్ని రోజులు పట్టవచ్చు... కానీ అందులో
మంచు కరిగి నీరుగా మారటం ప్రారంభించిన క్షణంనుండి మహాసముద్ర
వాటితోలింకులు వున్న దేశీయ సముద్రాల మట్టాలు పెరగటం ప్రారంభ
లోతట్టు ప్రాంతాల్ని మెల్లగా ముంచేయటం ప్రారంభిస్తాయి. ఆ మంచుప
మొత్తం కరిగిపోతే మొత్తంమీద నీటిమట్టం ఎన్నిమీటర్లు పెరుగుతుం
ఎవరూ కరెక్ట్‌గా లెక్క కట్టలేకపోయినా.... ఆ పెరుగుదల ప్రపంచం
చాలా దేశాల్ని మేప్‌లోనుండి తొలగించేటంత వుంటుందని మాత్రం అ
చేసుకున్నారు!



ఒక రకంగా ఆ జల ప్రళయంవల్ల పాకిస్తాన్‌కి జరిగే నష్టం పెద్దగా ఉండదు. మిగిలిన దేశాలతో ముఖ్యంగా ఇండియాతో పోల్చుకుంటే!

కానీ అదికాదు ఆక్షణంలో వారు ఆలోచిస్తుంది! తమకి ఎన్నో రకాలుగా ఆర్థిక, ఆహార విషయాలలో సాయం చేస్తున్న తమ గాడ్‌ఫాదర్ అమెరికా ది గ్రేట్ రేవు పట్టణాలు మునిగిపోతే... అమెరికా శక్తివంతమైన ఓడరేవులు జలమయం అయిపోతే, వాటి ఓడలు నిర్వీర్యం, నిస్సారం అయిపోతే రవాణా సౌకర్యాలు దెబ్బతింటాయి. ఆ పరిస్థితిలో ఆ దేశం తమ దేశానికి అందిస్తున్న సహాయం కొనసాగిస్తుందా? తమ ఆర్థికవ్యవస్థ ఈ పరిస్థితిలో ఎంతగా ఎఫెక్ట్ అవుతుందో అక్కడున్న వారందరికి తెలుసు!

జల ప్రళయంవల్ల అరేబియా తీరంలోవున్న తమ ముఖ్యమైన కరాచీ రేవు ముంపుకి గురవుతుంది! దానితోపాటు తీర ప్రాంతాలలోకి సముద్రపు నీరు చొచ్చుకు వచ్చేస్తుంది! అయితే తమకి సమయం వుంది. ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవటానికి చాలా సమయముంది!

అక్బర్ తనకందిన వివరాలు గంభీరమైనకంఠంతో వివరిస్తున్నాడు. సైంటిస్టులు నిశ్శబ్దంగా వింటూ పాడ్‌లమీద ముఖ్యమైన పాయింట్స్ నోట్ చేసుకుంటున్నారు!

నాలుగవ వరసలో కూర్చునివుంది జహీరా! అక్బర్ చెపుతున్న వివరాలు వింటున్నా ఆమె మనసు మాత్రం అక్కడలేదు. ఆ క్షణంలో ప్రపంచంలో మంచు ప్రళయాన్ని సృష్టించటానికి కదిలి వస్తున్న రాస్ గ్లేసియర్ చుట్టూ పరిభ్రమిస్తుంది!

ఆ వార్త కలిగించిన షాక్‌నుండి యింకా తేరుకోలేదామె మస్తిష్కం. ఏ గ్లేసియాలజిస్టు వూహించని పరిణామం అది! ఆమె రాస్ ఐస్ షెల్ఫ్‌మీద కొంతకాలం తమ బృందంతో కలిసి రకరకాల పరిశోధనలలో పాల్గొంది! ప్రపంచ అద్భుతాలలో అది ఒకటిగా ఆమె భావించేది!

అది కదిలి ముందుకు సాగుతుందంటే అర్థం ఒకటే.. ప్రపంచం ఆ నీటి వెల్లువనుండి తప్పించుకోలేదు.

ఈ వార్త ప్రపంచదేశాలకి తెలిసిపోయే వుంటుంది—అగ్రరాజ్యాలు

ఈ విపత్కర పరిస్థితిని ఎలా ఎదుర్కోవటానికి సన్నాహాలు చేస్తున్నాయో.. భారతదేశం ప్రభుత్వం తమ తీర ప్రాంతాల్ని ఎలా రక్షించుకోవాలని ప్రయత్నిస్తుందో—!"

అక్కడే ఆమె ఆలోచన ఆగిపోయింది! భారతదేశం. తమకంటే ఎక్కువ తీర ప్రాంతాలను, ఓడరేవుల్ని కలిగివున్న దేశం. హిందూమహా సముద్రంతోపాటు అరేబియా సముద్రం, బంగాళాఖాతం రెండూ పొంగుతాయి. ప్రపంచ రేవుపట్టణాలలో గొప్పగా పేరుపొందిన బొంబాయి, కలకత్తా, కొచ్చిన్, మద్రాస్, కటక్ యివన్నీ నీటిలో మునిగిపోతాయి! యివికాక పందల సంఖ్యలోవున్న అతి చిన్న తీరప్రాంతాలు కళ్ళకి కనబ కుండా పోతాయి. లక్షదీవులు, అండమాన్ మాప్‌లోనుండి తొలగించి వేయ వలసి ఉంటుంది.

భారతదేశపు అంటార్కిటికాల బృందం ప్రస్తుతం కదులుతున్న గ్లేసియర్ పరిశోధనలు సాగిస్తుంది. ముఖ్యంగా ఆ బృందంలో నిగమ కూడా ఉంది.

నిగమను తలచుకోక ముందే లలిత్ రూపం ఆమె కనులముందు ప్రత్యక్షమయింది!

ఏదో వూహ తళుక్కున ఆమె మనసులో మెరిసింది! మరుక్షణం ఆమెగుండె వేగంగా కొట్టుకోసాగింది

ఆలోచించేకొద్దీ అలా జరిగేందుకు అవకాశముందన్న ఆశ ఆమెలో బలపడసాగింది! లలిత్ ప్రపంచ వార్తాసంస్థ తరఫున పనిచేస్తున్నాడు. ఆ ప్రళయానికి సంబంధించిన న్యూస్ కవర్ చేయటానికి అతను బహుశా అంటార్కిటికా బయలు దేరవచ్చు... తనుకూడా ఏదో ఒక విధంగా అంటార్కిటికా చేరుకుంటే... లలిత్‌ను కలుసుకోవచ్చు! !

ఆ వూహకే జహీరా మనసు వెర్రి ఆనందంతో ఎగిరి గంతు వేసింది!

సంవత్సరం క్రితం తాము విడిపోవటానికి కారణమైన పా యింటెలిజెన్స్ ఆమెకి గుర్తు వచ్చింది!



ఒకవేళ తను అంటార్కిటికా వెళ్లేందుకు అనుమతి సంపాదించినా యింటెలిజెన్స్ ఏజెన్సీ క్లియరెన్స్ యిస్తుందా...? అందులోను అక్కడికి లలిత్ కూడా వస్తాడని తెలిస్తే అంగీకరిస్తుందా ?

ఆమెకి అప్రయత్నంగా గతం కనులముందు మెదిలింది!

గ్లేసియాలజీ స్టూడెంట్‌గా అమెరికాలో విద్యాభ్యాసంకోసం వెళ్ళినపుడు తన స్నేహితురాలు నిగమ ద్వారా మొదటిసారిగా లలిత్‌తో పరిచయమయింది! మొదటి పరిచయంలోనే లలిత్ ఆమె మనసు దోచుకున్నాడు!

అందంగా, హుందాగా, పెదాలమీద ఎప్పుడూ వెలిగే చిరునవ్వుతో అయస్కాంతంలా ఆకర్షించే అతని రూపం ఆమె మనసులో అప్పుడే ముద్రించుకుపోయింది!

ఆలస్యంగా ఆమెకి తెలిసింది అతనూ నిగమా వివాహం చేసుకోబోతున్నారని!

ఆరోజు ఆమె నిజంగా పిచ్చిదే అయింది. తొలిసారిగా తన కన్నె మనసును దోచుకున్న అతను మరొకరిసొత్తు కాబోతున్నాడన్న భావనే ఆమె భరించలేకపోయింది! అతికష్టంమీద మనసును నిగ్రహ పరచుకొని వాళ్ళను ఆశీర్వదించిందామె. ఆక్షణంలోనే ఆమె మనసులో ఒక నిర్ణయం ఏర్పడిపోయింది. జీవితంలో తను మరే మగవాడికీ దగ్గర కాకూడదని... తన జీవితాన్ని అవివాహితగానే సైన్స్‌కే అంకితం చేయాలని!

అందుకే తిరిగివచ్చిన తరవాత తన ఆలోచనలన్నీ తన పరిశోధనల మీదే కేంద్రీకరించింది. ఆమె తల్లిదండ్రులు చాలాకాలం పెళ్ళిచేసుకొమ్మని పోరారు. కానీ జహీరా మొండిపట్టు పట్టింది! ఒకసారి అనుకోకుండా యాక్సిడెంట్‌లో వారిద్దరూ మరణించటంతో పెళ్ళి గురించి ఆమెను పదే పదే వత్తిడి చేసేవారుకూడా లేకుండా పోయారు!

అమెరికా సారథ్యంలో అంటార్కిటికాలో పరిశోధనలకి బయలుదేరి అక్కడ ఒక సంవత్సరం ఉందామె. అప్పుడే మళ్ళీ నిగమ కనబడింది.

లలిత్ ఆమె ఎంతో ఆనందంగా దాంపత్య జీవితం గడుపుతున్నారని వి
మనస్ఫూర్తిగా ఆనందించింది. కానీ.... నిగమను అక్కడ చూస్తున్న ప్రతి
సారీ తనలో కలుగుతున్న ఈర్ష్యను అణచుకోలేక ఆ భారాన్ని తట్టుకోలేక
రిసెర్చ్ టీమ్‌నుండి తిరిగి వచ్చేసి యిక్కడే అంటార్కిటిక్ స్పెషలిస్ట్‌గా
గ్రౌండ్‌వర్క్ ఎంచుకుంది! ఆ తరవాత లలిత్‌ను మరచిపోవటాని
ప్రయత్నిస్తుండగా .... ఒకసారి హఠాత్తుగా అతను యిక్కడే కని
పించేడు!

ముందు తను తన కళ్ళను నమ్మలేకపోయింది. ఆ హోటల్‌లో
ఒక మూలన ఒంటరిగా చూర్చునివున్న ఆ వ్యక్తి లలితే కానీ... అతనిలో
కొత్తమార్పు కనపడుతోంది! ఎప్పుడూ ఉత్సాహంగా, వుల్లాసంగా కనబడే
అతని మొహంలో ఏదో వుదాసీనత... అతని కళ్ళలో అసంతృప్తి...
తనచుట్టూ వున్నవారిని కూడా పట్టించుకోని నిర్లిప్తత చూసి జహీరా మనసు
విలవిల్లాడింది!

దూరంనుండి వెళ్ళిపోవాలనుకున్న వూహను మార్చుకొని వె
పలుకరించింది.

లలిత్ ముందామెను గుర్తు పట్టలేదు... గుర్తించిన తరవాత
వంతపు చిరునవ్వుతో పలుకరించేడు!

ఆ పలకరింపులో కూడా ఏదో వెలితి వున్నట్లు అనిపించిందామె
అతని మనసులో ఏదో బాధ గూడుకట్టుకుని వుందని అతను నవ్వుతున్నా
అది ఆనందం వల్ల కాదని ఆమె తేలిగ్గా గ్రహించింది!

తను ప్రాణంలా భావించే అతన్ని ఆ స్థితిలో చూసి ఆమె గుం
చెరువై పోయింది! అతని బాధ ఏమిటో తెలుసుకుని అతన్ని వూరడిం
లన్న కోరికకు పగ్గం వేయలేకపోయింది జహీరా! అతన్ని తన అపా
మెంట్‌కి ఆహ్వానించింది.

మాటలలో అతను ఇస్లామాబాద్‌లో నెలరోజులు వుంటున్నా
తెలిసింది! సంతోషంతో పొంగి పోయిందామె. అప్పటినుండి ఏదో వంక
ప్రతిరోజూ అతన్ని కలుసుకొని కబుర్లు చెపుతూ అతని సాన్నిధ్య
గడిపేది ఆమె!



మొదట ఆమె రాకతో యిబ్బందికరం అన్నట్లుగా ప్రదర్శించినా...
ఆమె ఆప్యాయంగా మాట్లాడే మాటలతో లలిత్‌లో మెల్లిగా మార్పు
వచ్చింది. ఒంటరితనం అనే రాక్షసినుండి ఆదుకునే ఒక మంచి స్నేహిత
రాలిలా ఆమెను ఆదరించేడతను!

దానికే ఆనంద పడిపోయిందామె ప్రతి సాయంత్రం వర్కింగ్
అవర్స్ అయిపోయిన తరవాత ఎక్కడైనా షికారుకి వెళ్ళిరావటం, ఒక్కో
సారి ఆమె అపార్ట్‌మెంట్‌లోనే భోజనం చేయటం, అప్పుడప్పుడు బయట
హోటల్స్‌లో కలసి భోజనం చేయటం చేస్తుండేవారు వారిమధ్య స్నేహం
బాగా బలపడింది.

తను ఎస్సయిన్‌మెంట్ అయిపోయిన తరవాత ఇస్లామాబాద్‌నుండి
వెళ్ళటానికి లలిత్ బాధపడటం చూసి అతనికి తనమీద ఏర్పడిన అభి
మానానికి సంతోషించింది జహీరా!

రెండునెలల తరవాత మళ్ళీ ఇస్లామాబాద్ వచ్చినపుడు స్వయంగా
లలిత్ తనే ఆమెకి ఫోన్‌చేశాడు మరో నెలరోజులు అతను అక్కడే
ఉన్నాడు. ఒక సాయంత్రం ఆమెకోసం అతను ఆమె అపార్ట్‌మెంట్‌కి
వచ్చాడు జహీరా అప్పుడు బాత్‌రూంలో వుంది. పది నిమిషాలలో వచ్చేస్తు
న్నాను, కూర్చోమని చెప్పి హడావుడిగా స్నానం ముగించి బయటికి వచ్చే
సరికి లలిత్ కిటికీలోనుండి వీధిలోకి చూస్తూ కనిపించేడు!

తలకి చుట్టుకున్న టర్కిష్‌టవల్ ముడివేసుకుంటూ "అరే! నిలబడే
వున్నావేం లలిత్.... కూర్చో!" అంది జహీరా! లలిత్ మెల్లగా ఆమెకేసి
తిరిగాడు. అతని కళ్ళలో ఆర్ద్రత!

"జహీరా... యిది... నిజమేనా...?!" మెల్లగా అడిగాడు లలిత్!

"ఏదీ?" అర్థం కానట్లు చూసిందామె.

"నిగమకి నాకూ పెళ్ళికాక ముందే నన్ను ప్రేమించటం....?"

ఉలిక్కిపడి కంగారుగా చూసింది జహీరా, "అది... ఆ విషయం
నీకెలా తెలుసు...?" తడబాటుగా అంది అతని కనులలోకి చూడలేక!

"చదువు, సంస్కారంవున్న వాడిగా యితరుల వ్యక్తి గత జీవితాల
గురించి రహస్యంగా తెలుసుకోవటం తప్పే... కానీ... తెరిచివున్న నీ

డైరీలో నాపేరు కనబడే సరికి కుతూహలం అపుకోలేక చదివేను....!" ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ చెప్పాడు లలిత్!

జహీరా నాలిక తడారిపోయినట్లు ఫీలయింది! నిజమే... తను బాత్ రూమ్‌లోకి వెళ్ళేముందు ఒక షెల్ఫ్ సర్దుకుంటే కనబడిన పాత డైరీ చదువుతూ మధ్యలో దాన్ని టేబుల్ మీదే వదిలి స్నానానికి వెళ్ళింది. ఆ డైరీ లలిత్ చదివి వుంటాడు. జహీరా మొహంలో రక్తం జివ్వున ఎగజిమ్మినట్లు ఎర్రబారిందామె మొహం! తప్పు చేసిన దానిలా తల దించుకుంది ఆమె!

"నాకోసం నువ్వు జీవితాంతం వివాహం మానివేయటం దారుణం జహీరా... నామాట విని పెళ్ళిచేసుకో ..!"

జహీరా తలెత్తి చూసింది లలిత్ మొహంలో బాధ స్పష్టంగా కనబడుతోంది. బలవంతాన చిర్నవ్వు నవ్వింది ఆమె. "నన్ను క్షమించు లలిత్ ... తెలిసో తెలియకో నీమీద మనసుపడ్డాను...కానీ అప్పటికే నీమనసులో మరొకరు నిండిపున్నారని తెలిసి నా మనసులోని ఆశల్ని సమాధి చేసుకోగలిగేను తప్ప అందులో నీ రూపం తుడిచిపెట్టేయ లేకపోయాను... ఈ పరిస్థితులలో ఆత్మవంచనతో మరొక పురుషుడిని నా జీవితంలోకి ఆహ్వానించలేను.... మరొకర్ని భర్తగా ప్రియుడిగా భావించలేను...శారీరకంగా తప్ప మానసికంగా మేం ఏకంకాలేం... ఆ నరకం కంటే ఒంటరితనమే హాయిగావుంది. నీతో యిప్పుడు స్నేహం చేయటంలో నాకే విధమయిన స్వార్థంలేదు.... కేవలం నీ స్నేహమయినా దొరికితే అంతే చాలన్న ఆశ తప్ప!"

"జహీరా...!" ఆమె కంఠంలో పట్టుదలను, నిజాయితీని గుర్తించి ఖిన్నుడైపోయాడు లలిత్!

అతను యికపై తనను కలుసుకోడని భావించింది జహీరా. కానీ లలిత్ ఆ సంఘటనతో స్నేహితుడిగా మరింత దగ్గరయ్యాడు. తన వ్యక్తిగత జీవితం గురించి నిగమలోని మార్పుల గురించి కూడా నిస్సంకోచంగా చెప్తుండేవాడు. అప్పుడే తెలిసింది నిగమ అతన్ని ఎంత నిర్లక్ష్యంచేసి



అంటార్కిటికాలో పరిశోధనలలో మునిగిపోయిందో! అతని ఆవేదనకి ఆమె ఎడబాటే కారణం అనికూడా అర్థమయింది!

అతనికి ఎన్నో విధాల ధైర్యాన్ని చెప్పేదీ ఆమె. నిగమ మనసు మార్చుకుని అంటార్కిటికానుండి తిరిగి వచ్చేస్తుందని, వారి సంసారం తిరిగి సంతోషానందాలతో నిండిపోతుందని. నిరాశగా నవ్వేవాడు లలిత్!

ఆ మరుసటి నెలలోనే నిగమతో పెద్ద గొడవపడ్డాడు లలిత్ ప్రపంచంలో తనకి తన ప్రయోగాలను మించి మరో ప్రియమైన వస్తువు లేదని.. తను మరణించేవరకూ అంటార్కిటికా విడిచి రానని ఖండితంగా నిగమ చెప్పేసిందని ఒక సాయంత్రం ఆమె అపార్ట్‌మెంట్‌లో కలుసుకొని చెప్పాడు లలిత్.

కాఫీ కలిపి అతనికి ఒక కప్పు యిచ్చి తను మరోకప్పు తీసుకొని అతని ఎదురుగా కూర్చుంది జహీరా. "పోనీ—నిగమనినేను కలుసుకొని మాట్లాడనా—?" అడిగింది.

తల అడ్డంగా వూపాడు లలిత్ "నిగమ మొండితనం నీకు తెలియదు.. తను ఎవరిమాటా వినిపించుకోదు !" అన్నాడు.

జహీరా ఏంచెప్పి అతన్ని ఓదార్చాలో అర్థంకాక మౌనంగా వుండిపోయింది.

సిగరెట్ వెలిగించుకొని చీకటి కమ్ముకుంటున్న కిటికీలోనుండి బయటికి చూస్తూ "నా గురించి మాత్రమేకాదు. ఎదుగుతున్న పిల్లల మంచి చెడులు చూడటానికి తల్లిగా తను నెరవేర్చవలసిన బాధ్యతలను పట్టించుకోకుండా ఆ మంచు దిబ్బల మధ్యన ప్రయోగాల పేరుతో ఏం సాధించాలని తను అనుకుంటుందో తెలియటంలేదు. వాళ్ళకి అమ్మ అన్నీ చూడవలసిన సమయంలో. ఎవరో ఆయా వాళ్ల మంచి చెడ్డలు చూస్తుంది. ఏ రాత్రిపూటో ఏడుస్తూ లేచి కూర్చొని 'మమ్మీ కావాలి' అని టిన్నూ వెక్కిళ్ళుపెడుతూ వుంటే వాడిని సముదాయిస్తున్నప్పుడు నా గుండె ఎన్ని కోతలకి గురవుతుందో. నిగమ తెలియదు.. ప్చ్.. నిగమ మొండితనంతో అలసిపోయి ఈ ఒంటరితనంతో విసిగిపోయాను —!"

చీకటి గదిలో బాగా అలుముకోవడం చూసి లైట్‌స్విచ్ వేయటాని లేచింది జహీరా.

"లైట్ వెయ్యొవద్దు జహీరా .. ఈ చీకటే హాయిగా వుంది...." వారించాడు లలిత్.

జహీరా తటపటాయించి అతనికి దగ్గరగా నడిచివచ్చి "లలిత్ ప్ర సమస్యకి ఏదో ఒక పరిష్కారం వుంటుంది. నిగమని మార్చటానికి ఏ ఒక మార్గం నీకు తప్పకుండా లభిస్తుంది. దిగులుపడకు..!" ఓదార్పు అంది.

"మార్గం.. అవును... ప్రతి సమస్యనుండి బయటపడటా తప్పకుండా ఏదో ఒక మార్గం వుంటుంది. నిగమకి సంసారం అక్క లేదు. నేను అక్కరలేదు.. కానీ నాకు నా బిడ్డల్ని నన్నూ ఆదరించే మూర్తి కావాలి.. నా అవసరం లేని నిగమకి ఈ సంసార బంధను ఎందుకు విముక్తను చేయకూడదు.... తను కోరుకుంటున్న ఒంటరి స్వేచ్ఛ తనకి ఎందుకు యివ్వకూడదు...!"

"లలిత్.. నువ్వేం అంటున్నావో నీకు తెలుసా ... నిగమని వ పెట్టేస్తావా....?" నిర్ఘాంతపోయినట్లు అంది జహీరా!

"ఇప్పుడు మాత్రం పట్టుకొని ఆపగలిగానా జహీరా.. ఆమే న విడిచిపెట్టేసి పోయింది. చట్టబద్ధంగా మా యిద్దరిమధ్యా బంధాన్ని తెంచే అది ఆమెకి ఆనందదాయకమే గాని ఏమాత్రం బాధపడదు..! యస్. అ తాత్కాలికమైన ఆకర్షణతో నన్ను ప్రేమించానని అనుకుంది. కానీ నిజా ఆమె నన్ను ప్రేమించలేదు తన ఎక్స్‌పెరిమెంట్‌లను ప్రేమించింది. గ్లేసియాలజీని ప్రేమించింది.. అంటార్కిటికా ప్రేమలో పడింది....!"

"లేదు లలిత్.. నేను ఒప్పుకోను. నిగమ డైవోర్స్‌కి అం రించదు....!"

"అంగీకరిస్తుంది జహీరా. పైగా డైవోర్స్ తీసుకుంటే సంవత్సరా ఒకసారి యిక్కడికి రావలసిన అవసరం వుండదని ఆనందిస్తుంది కూ

"నిజమా !?"

"నిజం జహీరా.. తను అంతగా మారిపోయింది!"



"ఆమెకి డైవోర్స్‌యిచ్చి అ తరువాత ...!"

"జహీరా...!" అప్రయత్నంగాలేచి ఆమెకి అభిముఖంగా నిలబడ్డాడు లలిత్!

అతని కంఠంలో వచ్చిన మార్పుకి వులిక్కిపడింది జహీరా. "లలిత్..!!"

"నా జీవితమంతా నిస్సారంగా గడిపివేయక తప్పదని నేను అనుకుంటూ వుండగా అనుకోని అదృష్టంలా నాకు కనిపించావు.. మోడు బారుతున్న జీవితానికి తొలకరి చినుకుగా నాకు దగ్గరయ్యావు.. నాకు నీ బ్రతుకులో భాగం యిస్తావా జహీరా.. నా తోడుగా నీడగా నిలబడతావా.?!"

"లలిత్....!" కంగారుగా అంది జహీరా. "నిగమకి అన్యాయం చేసి...!"

"లేదు . నిగమకి అన్యాయం చేయటంలేదు నేను. తన దారికి అడ్డం తొలగుతున్నాను రెండు భిన్న దృక్పథాల మధ్యన తాత్కాలికావేశంతో పడిన ముడి విడదీసి నిగమని స్వేచ్ఛావంతురాల్ని చేస్తున్నాను. నిన్ను కోరుకోవటానికి నిగమకి డైవోర్స్ యివ్వటానికి ఎటువంటి సంబంధమూ లేదు. నాకు నువ్వు కావాలి జహీరా! కాదనకు ప్లీజ్....!"

అతనేం చేస్తున్నాడో అర్థమయ్యేలోపే లలిత్ రెండుచేతులు ఆమెని దగ్గరికి తీసుకున్నాయి. అతని పెదవులు గాఢంగా ఆమె పెదవుల్ని నొక్కాయి!

ఒక క్షణం అతని స్పర్శ ఆమెలో సంకోచాలన్నింటినీ పటాపంచలు చేసింది! అతన్ని తానెంతగా కోరుకుంటుందో ఆ క్షణాన ఆమెకి అర్థమయింది. పూలతీవెలా అతన్ని అల్లుకుపోయింది జహీరా!

ఆ రాత్రి యిద్దరూ స్వర్గలోకపుటంచులు చవిచూశారు.

ఆ రోజు నుండి ప్రతి రాత్రి వారికి తొలిరాత్రిగా నెలరోజులు గడిచిపోయాయి!

లలిత్ యిండియా వెళ్ళిపోయాడు. ఆ తరువాతే అతను నిగమతో డైవోర్స్ విషయం మాట్లాడానని ఆమె దాదాపూ అంగీకరించిందని...

త్వరలో తామిద్దరూ విడాకులు తీసుకోబోతున్నామని కూడా ఫోన్ చే
చెప్పాడామెకి లలిత్!

జహీరా కలల్లో తేలిపోయింది! కోల్పోయిన అదృష్టం కోరకుండా
ముంగిటిలోకి వచ్చిన ఆనందం ఆమె పూర్తిగా అనుభవించకుండా పా
యింటెలిజెన్స్ ఏజెన్సీ అడ్డుపడింది

ఆమె ఒకరోజు సెంటర్‌లోనుండి తిరిగి యింటికి వచ్చేసరికి ఆ
కోసం యెదురు చూస్తున్నారు పాక్ యింటెలిజెన్స్ ఎజెన్సీ మను
వాళ్ళకి తనతో పనేమిటో ఆమెకి అర్థంకాలేదు!

వారిలో సీనియర్ స్టాటిటజిస్ట్‌గా పరిచయం చేసుకున్నారు హ
ఖాన్ తమ రాకకి కారణం చెప్పాడు.

జహీరా అదిరిపోయింది. ఆ పని తనవల్ల కాదంది

వారు ఆమెను బెదిరించారు తాముచెప్పినట్లు చెయ్యకపోతే లలి
బ్రతకనివ్వమని భయపెట్టారు. ఏం చేయాలో తెలియదు.. లలిత్ వ
తరువాత మళ్ళీ వస్తామని చెప్పి వారు వెళ్ళిపోయారు!

లలిత్ రాకకోసం ప్రాణం వుగ్గబట్టుకుని ఎదురుచూసిందామె!

లలిత్ వచ్చాడు. అతనితో పాకిస్తాన్ ఇంటిలిజెన్స్ వచ్చిన సం
చెప్పిందామె.

"లలిత్.. నువ్వు పాకిస్తాన్ తరఫున గూఢచారిగా భారతదేశం
పనిచేయాలట. మీ ప్రభుత్వంలోని ప్రముఖులతో నీకున్న పరిచయా
వుపయోగించి రహస్య సమాచారాలు సేకరించి యిక్కడికి పంపాలట.
లేదంటే నిన్ను బ్రతకనివ్వమని ఆ ఏజెంట్‌లు చెప్పారు..!" ఏడ
కంఠంతో చెప్పిందామె!

లలిత్ మెదడు మొద్దుబారిపోయింది! పాక్ ఏజెంట్‌లు తను, జహ
కలసి తిరగటం గమనించి తమమీద కన్నేశారని.. తన ద్వారా రాజ
లబ్ధి పొందాలని చూస్తున్నారని అర్థమయింది.

ఇండియన్ హైకమిషనర్ ఆఫీస్‌లో లలిత్‌కితెలిసిన ఒక ఆఫీస
కలుసుకున్నాడు లలిత్. ఏదీ దాచకుండా వివరంగా చెప్పాడు. ఆ ఆఫ
వెంటనే ఇండియన్ సి.బి.ఐ. ని కాంటాక్ట్ చేశాడు.



రెండురోజుల్లో ఒక సి.బి.ఐ ఆఫీసర్ రహస్యంగా లలిత్‌ను కలుసుకున్నాడు.

లలిత్ జహీరా కోసమైనా దేశద్రోహానికి పాల్పడతాడన్న వూహతో పాక్ యింటెలిజెన్స్ ఆ ప్లాన్ వేసిందనే నిర్ణయానికి వచ్చాడు అతను.

ఫలితంగా లలిత్ పాకిస్తాన్ నుండి శాశ్వతంగా వచ్చేయటం.. జహీరాను మరచిపోవటం మంచిదని సలహా యిచ్చాడతను!

కానీ జహీరాను పాక్ యింటెలిజెన్స్ వదిలిపెడుతుందా,... ఆమెను వారు అరెస్ట్‌చేసి హింసించి ఆమె ప్రాణానికి హాని తలపెడతారేమో....!" ఆందోళనగా అన్నాడు లలిత్!

"డోంట్ వర్రీ.. యింటెలిజెన్స్ శాఖ అంత తెలివి తక్కువగా తమ దేశపు ఒక సైంటిస్ట్‌ని ఈ రీజన్‌లో ఎగ్జిక్యూట్ చేయదు. ఎనీహౌ.... ఆమెకి ఏ హానీ కలగకుండా వుండాలంటే ఆమెను నువ్వు కలుసుకోకుండా వుంటే సరిపోతుంది.. నువ్వు మోసగించి వెళ్ళిపోయావని జహీరా తమ మనుషులతో చెపుతుంది....! ఆమె ప్రాణాపాయ స్థితిలో పడితే ఆమెకి సాధ్యమైనంత సాయం మన తరఫున చేసేందుకు నీకు ఒక పరికరం యిస్తున్నాను.. దాన్ని జహీరాకి యివ్వు.!" అంటూ తన దగ్గర వున్న బ్రీఫ్‌కేస్ తెరిచాడు ఆ ఆఫీసర్.

అందులో రకరకాల ఆభరణాలు.... ముస్లిమ్ స్త్రీలు వాడేవి కనిపించాయి.

"వీటిలో జహీరా ధరించేవి ఏమయినా వున్నాయా.?" అడిగాడతను.

ఒక లాకెట్ తీసి, "ఇటువంటిదే లాకెట్ ఒకటి జహీరా మెడలో వేసుకుంటుంది." చెప్పాడు లలిత్.

"వెరీగుడ్... ఈ సాయంత్రం ఆమెను కలుసుకో.. ఆమె లాకెట్ తీసివేసి దీన్ని మెడలో వేసుకొమ్మను దీనిద్వారా ఆమె ప్రమాద పరిస్థితిలో పడినపుడు మనల్ని కాంటాక్ట్ చేయవచ్చు—!"

"ఏం వుంది యిందులో—?" లాకెట్‌ను అటూ ఇటూ తిప్పిచూసి ఆశ్చర్యంగా అడిగాడు లలిత్.

“మైక్రోచిప్ రికార్డర్ ట్రాన్స్‌మీటర్.. తనకి ప్రాణహాని తప్పదన్న సందర్భంలో దీనిద్వారా ఆమె మనల్ని కాంటాక్ట్ చేయవచ్చు.. నువ్వు వెళ్ళిన తరువాత ఆమెను పాక్ యింటెలిజెన్స్ కలుసుకోవచ్చు. నీతో అన్ని విషయాలు చెప్పాననీ. నువ్వు అంగీకరించావని వాళ్ళకి చెప్పమను— తరువాత నువ్వు పాకిస్తాన్ తిరిగి రానవసరంలేదు.. నువ్వు తనను మోసగించావని పాక్ యింటెలిజెన్స్‌ను జహీరా తేలిగ్గా నమ్మించవచ్చు—!" వివరించాడు సి.బి.ఐ. ఆఫీసర్!

ఆమెతో లలిత్ ఆ విషయాలన్నీ యథాతథంగా చెప్పి లాకెట్ యిచ్చాడు.

అదే ఆఖరిసారి వారు కలుసుకోవటం. కారణాలు ఏమైతేనేం. చేతి కందిందనుకున్న జీవితం తిరిగి చేజారిపోయిందామెకి.

“సో.... మైడియర్ ఫ్రెండ్స్..!” ఖంగుమన్న అక్బర్ కంఠం ఆమెనీలోకంలోకి తీసుకువచ్చింది. “ఈ క్షణంనుండి మనలో ఏ ఒక్కరూ ఒక్క నిమిషంకూడా వేస్ట్ చేయకూడదు. అంటార్కిటికానుండి మనకి అందే సమాచారాన్నిబట్టి గ్లేసియర్ వల్ల మన దేశానికి ఏ మాత్రం ముప్పు సంభవిస్తుందో. ఏ యే ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రదేశాలకి చేరవేయాలో ప్రోగ్రామ్ తయారుచేయవలసి వుంటుంది. మీరందరూ ఆ కార్యక్రమంలో నిమగ్నమయి వుంటారని ఆశిస్తాను. షుక్రియా...!”

అందరూ లేచారు. జహీరాకూడా అక్కడినుండి లాబ్స్‌కి బయల్దేరింది

పార్కింగ్ లాట్‌లో తన కారును సమీపిస్తుండగా పరిగెత్తుకు వచ్చాడు దర్వాన్!

“మేమ్ సాబ్...మిమ్మల్ని డైరెక్టర్‌సాబ్ అర్జెంట్‌గా రమ్మన్నారు. జల్దీ...!” చెప్పాడతను!

జహీరా గబగబా వెనక్కి తిరిగి వచ్చింది.

డైరెక్టర్ అక్బర్ తన రూంలో హడావుడిగా వున్నాడు. జహీరాను చూడగానే, “జహీరా! గ్లేసియర్ క్రైసిస్ గురించి వివరంగా చెప్పటానికి రమ్మని ప్రెసిడెంట్ నుండి కబురు వచ్చింది. అక్కడ నాకు సాయపడ



టానికి నిన్నుకూడా తీసుకువెడదామనుకుంటున్నాను. ఇంతవరకూ మనం రిసీవ్ చేసుకున్న వివరాలు అన్నింటితోనూ, వెంటనే ప్రెసిడెంట్ దగ్గరికి వెళ్ళటానికి ప్రిపేర్ కావాలి. క్విక్. టైంలేదు. !” హడావుడిగా ఆజ్ఞాపించాడు అక్బర్ !!

* * * * *

న్యూజిలాండ్‌కి నాలుగువందల యాభై మైళ్ళ దూరంలోవుంది మయోరీ ద్వీపం!

పసిఫిక్ మహాసముద్రంలో నాగరిక ప్రపంచానికి చాలా దూరంగా విసిరేసినట్లు వున్న ఆ చిన్న ద్వీపంలో మయోరీ అనబడే ఒక తెగ ప్రజలు నివసిస్తున్నారు. ఆ దీవిలో అగ్నిపర్వతాలు తూర్పున వ్యాపించి వున్నాయి. గతంలో చాలాసార్లు అగ్నిపర్వతాలు బద్దలయి లావా ప్రవహించి ఏర్పడిన సారవంతమైన భూమి, సముద్ర జలాలలో దొరికే చేపలు, సీలు మృగాలు వీటిమీదే ఆధారపడి అక్కడి ప్రజలు బ్రతుకుతున్నారు.

ఉత్తరంవైపునవున్న అతివిశాలమైన యిసుక తీరంలో పద్మాసనం వేసుకొని కూర్చున్నాడు అర్క!

అతను ఆజానుబాహువు. బలమైన మనిషి.. నీలంరంగు శరీరం.. భుజాలుదాటిన తలవెంట్రుకలు తెల్లగా వెండితీగల్లా గాలికి కదులుతున్నాయి. బారెడు గెడ్డం. మొహాన్ని సగం కప్పేసిన గుబురు మీసాలు, ముడతలు పడిన నుదురు.. అతన్ని చూస్తుంటే హిమాలయాలలో తపస్సు చేసుకునే ఋషిలా వున్నాడు

అతని కనురెప్పలు అరమూతపడి దక్షిణ దిశగా సముద్రంకేసి చూపు సారించబడివుంది. అతను ధరించిన తెల్లటి వస్త్రాలమీద గాలికిలేచిన యిసుకరేణువులు అంటుకుని ఎండకి మెరుస్తున్నాయి.

అర్క వయసు 128 సంవత్సరాలు!

కానీ.. అతన్ని చూస్తే 70 సంవత్సరాల వ్యక్తిలా కనిపిస్తాడు

మయోరీ జాతి ప్రజల ఆరాధ్యదైవం అతను. ప్రాణంవున్న దైవం. అన్నింటినీ మించి ఆ జాతి కొలిచేవారి నాయకుడు!

ఆర్య మయోరీ జాతీయుడు కాదు.

తమ తాత తండ్రులు చెప్పినదాన్నిబట్టి సుమారు వంద సంవత్సరాల క్రితం తలకి బలమైన గాయంతో ఆర్య ఆ తీరానికి కొట్టుకు వచ్చాడట! అతడు మరణించాడనే అనుకున్నారట ఆ స్థితిలో చూసి మయోరీ ప్రజలు. కానీ... వడ్డుకి అతన్ని చేర్చిన తరువాత అతనింకా వూపిరి పీలుస్తుండటం చూసి ఆశ్చర్యపోయి తమకి తెలిసిన మూలికా వైద్యాలు చేశారట!

వారం రోజుల తరువాత కళ్ళు తెరిచాడు ఆర్య!

అతని కనులు చూసి మయోరీలు ఆశ్చర్యపోయారు. అవి నీలి రంగులోవున్నాయి. అంతేకాదు ఆ కళ్ళలో ఏదో విద్యుత్ వున్నట్లు, తమ అతని చూపులు అసాంతం అంతరంగాల్ని శోధించి తమ రహస్యాల తెలుసుకుంటున్నట్లు అనిపించిందట!

అతన్ని వారెన్నో ప్రశ్నలు వేశారు. కానీ అతను జవాబు చెప్పలేదు.

ఆకాశ దేవతల గురించి విపరీతమైన నమ్మిక వున్న మయోరీలు అతను ఆకాశంనుండి ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయిన దైవాం సంభూతుడని భావించి తామే అతనికి ఆర్యుడని నామకరణం చేసారు. అప్పటినుండి అతను మయోరీ దీవిలోనే వుండిపోయాడు.

మయోరీల నమ్మకాలు నిజమే అని రుజువుచేసేలా ఆర్య అద్భుతమైన శక్తిని ప్రదర్శించేవాడు.

అది భవిష్యత్ జ్ఞానం!

ఆ దీవి ప్రజలకి సంభవించబోయే అనేక ప్రమాదాల గురించి ముందుగానే హెచ్చరించి వారిని వాటినుండి ఎన్నోసార్లు కాపాడాడు ఆర్య.

2091 లో ఆ దీవిలోని అగ్నిపర్వతం బద్ధలవబోయే రెండురోజుల ముందుగానే ఆ విషయం చెప్పి నమీపంలోవున్న మయోరీలను లావాబారిన పడకుండా కాపాడాడు.

అతను ముందుగా చెప్పినట్లే ఆ అగ్నిపర్వతం బద్ధలయి లావా విరజిమ్మింది!



తుఫాన్‌లు, భూకంపాలు వీటిగురించి ముందుగా మయోరీలను హెచ్చరించి రక్షణలు ఏర్పాటు చేయించేవాడు ఆర్య! అతను చెప్పినమాట యింతవరకూ తప్పలేదు!

సముద్రంలో ఎక్కడ వేటాడితే ఎక్కువ చేపలు దొరుకుతాయో... సీలు మృగాలు ఏ దిశగా ఎక్కువ సంచరిస్తున్నాయో ఆర్య చెప్పేవాడు!

అతని అద్భుత శక్తిమీద మయోరీలకి అపార నమ్మకం!

నిజానికి ఆర్య వారు భావిస్తున్నట్లు దేవతా స్వరూపంకాదు.. కానీ అతనికి భగవంతుడు ప్రసాదించిన అపూర్వమైన వరం ప్రికాగ్నిషన్...! దివ్యదృష్టిలాంటి టెలిపతి అతనికి వుంది!

ఏ కారణాన అది అతనికి సంక్రమించిందో తెలియదు.

మయోరీలకి దొరకకముందు ఆర్య ఒక మామూలు మనిషి. సాధారణ నావికుడు.

భారతదేశంనుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకి తిరిగే ఒక వ్యాపార నౌకలో పనిచేసేవాడు. అతనిలో అప్పటికి ఎటువంటి ప్రికాగ్నిషన్ పవర్ వుండేదికాదు.

ఒకసారి న్యూజిలాండ్‌కి సుగంధ ద్రవ్యాలతో బయలుదేరిన ఓడ మీద సముద్రపు దొంగలు దాడిచేశారు! విపరీతమైన పోరాటంతో ఒకదొంగ బలంగా అతని తలమీద ఒక చెక్కతో కొట్టాడు!

ఆ దెబ్బ ఆర్య మెదడులో ఏ ప్రదేశాన్ని తాకిందో తెలియదు.... అతను తెలివితప్పి సముద్రంలో పడిపోయాడు!

తిరిగి అతనికి స్పృహ వచ్చేసరికి మయోరీలమధ్య వున్నాడు!

తను బ్రతకటంతోపాటు తనలో ఏదో విచిత్రమయిన మార్పు వచ్చినట్లు అతను గ్రహించాడు. అతని మెదడులో నిబిడీకృతమైన టెలిపతి పవర్.. తలకి తగిలిన దెబ్బతో పూర్తి స్థాయిలో పనిచేయటం ప్రారంభమయింది! అతనికి తెలియకుండానే జరగబోయే సంఘటనలు కలలో అతని కనుల ముందు కదిలేవి. అవే సంఘటనలు తరువాత నిజంగానే సంభవించటం చూసిన తరువాత తనకి అనుకోకుండా లభించిన ప్రికాగ్నిషన్ పవర్‌ను గుర్తించాడు ఆర్య!

తనకి లభించిన ఆ అపూర్వమైన శక్తిని అమాయకులైన మయోరీ
వుపయోగార్థం వినియోగించేవాడతను!

అతన్ని మయోరీలు దేవుడిలా ఆరాధించేవారు. అతను అక్క
స్థిరపడి ఒక మయోరీ కన్యను వివాహం చేసుకున్నాడు. వారికి ఒకే
పిల్లవాడు పుట్టాడు. అతనికి వివాహం చేసిన తరవాత కుమార్తె కలిగింది
ఆమెను మరో మయోరీ యువకుడు పెళ్ళి చేసుకున్నాడు. వారికి ఒకే
ఆడపిల్ల పుట్టింది! కాల క్రమేణా ఆర్య భార్య, కొడుకు మనవరాలు
ణించారు.

అతను మాత్రం జీవించే వున్నాడు. ముని మనవరాలు అత
సంరక్షణ చూసుకుంటుంది. ముని మనవరాలు వయసు యిప్పుడు యిర
సంవత్సరాలు.

ఆర్యకి మిగిలిన ఏకైక రక్తసంబంధం ఆ పిల్ల ఒక్కర్తే!

ఆర్య ఎవరితోనూ మాట్లాడడు. కేవలం తన ముని మనవరా
వర్షతో తప్ప! అదీ ఒకటి రెండు ముక్కలు మాత్రమే! ఆర్యతో మా
డటం ఒక మహాభాగ్యంగా భావిస్తారు మయోరీలు!

ఆ రోజు సూర్యోదయానంతరం అలా సముద్రపు ఒడ్డునే కూర్చు
దక్షిణ దిశనే చూస్తూ ఉండిపోయిన ఆర్యను మయోరీలు చాలామ
చూశారు. ఆర్య సాధారణంగా బయటికిరాడు. అటువంటిది అతను అ
ఉదయానే వచ్చి తీరంలో కూర్చోవటం వారికి చాలా ఆశ్చర్యమనిపించి
అతను తన సందేశాన్ని వర్షకి తప్ప మరెవరికీ చెప్పడని వారికి తెలుసు
అందుకే మౌనంగా నమస్కరించి వెళ్ళిపోయారు తప్ప అతన్ని కద
దెవరూ!

వర్షకూడా అతని విచిత్ర ప్రవర్తన అర్థంకాక పలుకరించేసాహ
చేయలేదు!

మధ్యాహ్నానికి కూడా ఆర్య లేచి రాకపోయేసరికి వర్ష తీరా
బయలుదేరింది!



ఆర్యను చేరుకున్న ఆమె అతని మొహంలో కనబడుతున్న గంభీరత చూసి జంకి పలకరించకుండా ఎదురుగా కూర్చుంది! అలా సాయంకాలం వరకూ ఉండిపోయారిద్దరూ!

సూర్యుడు సముద్రగర్భంలోకి దిగిపోవటానికి సిద్ధమవుతుండగా కనులు తెరిచాడు ఆర్య!

వడలిన మొహంతో కనబడిన వర్షను చూశాడతను! ఆర్య కనులలో ఏదో అలజడి, విచారం చూసి కలవరపడింది వర్ష!

"వర్ష... ఎంతసేపయింది నువ్వు వచ్చి?" అడిగాడు ఆర్య!

చెప్పింది వర్ష! ఆర్య దీర్ఘంగా విశ్వసించి దక్షిణదిశగా చూశాడు!

ఏమయింది తాతగారూ.... ఎందుకలా ఉన్నారు?" ధైర్యం చిక్కబట్టుకుని అడిగిందామె!

"ప్రమాదం వర్ష.... !" ఆర్య పెదవులు చిన్నగా కదిలాయ్ "దక్షిణంనుండి మంచుఖండం మహా ప్రమాదాన్ని సూచిస్తుంది...!"

వర్ష తలతిప్పి చూసింది. దక్షిణ దిశగా అంతులేని నీలి జలరాశి ప్రశాంతంగా కనబడింది ఆమె కనులకు. తన దృష్టి చూడలేనిదేదో ఆర్య కనులు చూస్తున్నాయని ఆమె గ్రహించింది. ఆమె మనసులో ఆందోళన ప్రారంభమయింది. ఆర్య నోటినుండి అసందర్భంగా ఒక్క వాక్యంకూడా రాదు... దక్షిణాన. . మంచుఖండంలో ఏం జరుగుతుంది?

"మన దీవికి హాని జరుగుతుందా తాతగారూ..?"

తలవూపాడు ఆర్య "చాలా పెద్దహాని వర్ష.. చాలా...!" గొణిగాడు ఆర్య." పద.. ఏర్పాట్లు చేయాలి.. ఈ జాతి నశించిపోకుండా రక్షించుకోవాలి.. పద...!" లేచి నిలబడ్డాడు ఆర్య!

వర్ష అప్రయత్నంగా అతనికి చెయ్యి అందించి లేచింది!

ఆర్య అలసటగా ఆమె భుజంమీద చెయ్యివేసి ఆధారంచేసుకుంటూ ముందుకు కదిలాడు! !

* * * * *

మద్రాస్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రన్ వే నెంబర్ ఫోర్ లో ఆగివుంది ఆ ప్రయివేట్ ప్లేన్ ఇంటర్నేషనల్ న్యూస్ నెట్‌వర్క్ కి చెందిన కమ్యూనికేషన్ ప్లేన్ అది! చూడటానికి చిన్నదిలావున్నా అద్భుతమైన సౌకర్యాలు వున్న విమానం అది! ఒక కుటుంబం హాయిగా వారం రోజులు నేలమీదికి దిగకుండా అందులోనే ప్రయాణించే యింత సౌకర్యం వుండటం దానిలో మొదటి స్పెషాలిటీ. యిక ఆ ప్లేన్‌లో మెయిన్ క్యాబిన్‌లో ఉన్న పరికరాలు అల్ట్రా మోడర్న్ టెక్నాలజీ ప్రతీకలు. ప్రపంచంలో ఏ ప్రదేశంలోనయినా, ఏ శాటిలైట్ ద్వారా అయినా కాంటాక్ట్ ఏర్పరచుకోగల నెట్‌వర్క్.... ప్లేన్‌లోనుండే ఏ ప్రదేశాని కయినా వార్తలు వీడియోతో సహా పంపటం చాలా తేలికయిన పని... అదికాక ఆన్‌బోర్డ్ మెయిన్ కంప్యూటర్ మెమరీ చాలా విస్తృతమయింది పైగా ఆ కంప్యూటర్‌లో ప్రపంచంలో ఏ యితర కంప్యూటర్‌లోనయినా సింథసైన్స్‌చేసి ఉపయోగించుకోవచ్చు!

అన్ని సౌకర్యాలు ఉన్న ఆ కమ్యూనికేషన్ ప్లేన్ వంటి INN కి కేవలం నాలుగే ఉన్నాయి. అందులో ఒకటి ప్రత్యేకమయిన ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు గంట క్రితమే మద్రాస్ ఎయిర్‌పోర్ట్‌లో లాండ్ అయింది.

ప్లేన్ క్రూ అంతా సౌత్ యిండియన్సే. పైలెట్ పాండ్యన్ ప్రీ ఫ్లయిట్ చెక్స్ ముగించుకొని ఫ్యూయల్‌ను ఫిల్ చేయించి టేకాఫ్ కి రెడీగా ఉన్నాడు!

లలిత్ యిద్దరి పిల్లలతోనూ ఎయిర్‌పోర్ట్‌కి వచ్చేసరికి వాళ్ళ కోసం ఎదురు చూస్తున్నారు క్రూ!

"హలో బాస్.. ప్లేన్ అర్జెంటుగా రెడీ చేయమని చెపితే ఏదో ఫ్లాష్‌న్యూస్ కవర్ చేయటానికనుకున్నాను. పిల్లలతోసహా వచ్చారు. ఏమిటి విశేషం..! !" బాగా పరిచయం వున్న పాండ్యన్ నవ్వుతూ అడిగాడు!



"న్యూస్ కవరేజ్‌కే మనం వెడుతున్నాం పాండ్యన్.. పిల్లల్ని ఒంటరిగా వదలటం యిష్టంలేక వెంటతీసుకు వస్తున్నాను. మన డెస్టినేషన్ ఏమిటో భరద్వాజ చెప్పేరా?" అడిగాడు లలిత్!

"నో.. చెప్పలేదు.. వివరాలు అన్నీ నువ్వే చెపుతావని మాత్రం చెప్పాడు. దట్ మీన్స్ యూ విల్ బి ద మాస్టర్.. చెప్పు మనం ఎక్కడికి వెళ్లాలి?" కుతూహలంగా అడిగాడు పాండ్యన్!

"అంటార్కిటికా!" సిగరెట్ వెలిగించుకుంటూ చెప్పాడు లలిత్!

"నిజమా!?" తెల్లబోయాడు పాండ్యన్." అక్కడికి ఎందుకు . ?"

"చెపుతాను.. ముందు మనం ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొని ప్రయాణం ప్రారంభించాలి.. న్యూజిలాండ్‌లో పిల్లల్ని వదిలిపెట్టి అక్కడి నుండి కోర్స్ ఆఫ్ యాక్షన్ ఆలోచిద్దాం.. పద!"

అరగంటలో ఎయిర్‌పోర్ట్‌లో ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొని ప్లేన్ ఎక్కేరువారు! టేకాఫ్ క్లియరెన్స్ అందగానే INN ప్లేన్ కదిలింది!

గాలిలో నార్మల్ హైట్ గెయిన్‌చేసి స్థిమితంగా ప్రయాణం ప్రారంభించిన తరువాత పాండ్యన్‌కి చెప్పాడు అసలు విషయం లలిత్!

పాండ్యన్ నమ్మలేకపోయాడు. అతనితోపాటు ఫ్లయిట్ క్రూ కూడా నిర్ఘాంతపోయారు.

"లలిత్.. నువ్వు చెపుతుంది నిజమేనా . ఆ గ్లేసియర్ కరిగిపోయి సముద్రాలు పొంగుతాయా?" తేరుకుంటూ అడిగాడు పాండ్యన్!

"అవును పాండ్యన్.. ఇప్పటివరకూ మనకందిన వివరాలను బట్టి ఆ ఐస్‌షీట్ యింకా అంటార్కిటికా రీజన్‌లోనేవుంది. అది ఇప్పుడు కదులు తున్న వేగం పెరగకుండా ఉంటే 52 గంటలలో అది పసిఫిక్‌లో పడి పోతుంది.. వాతావరణంలో మార్పురావటం మొదలవగానే ఆ షీట్ కరగటం ప్రారంభిస్తుంది .!"

"మన తీర సముద్రాలు .!" గొంతులో ఏదో అడ్డుపడ్డట్లు ఆగాడు పాండ్యన్!

"అవికూడా తీరందాటి ముందుకు వచ్చేస్తాయ్.. ఎన్నివేల
వరకూ అవి చొచ్చుకువచ్చి భూమిని ముంచేస్తాయో యింకా నిర్ధష
వివరాలు అందలేదు.. !"

"మన పోర్ట్ సిటీలు.. మన హార్బర్‌లు.....!!"

"వాటి ఆయుష్షు కేవలం మరో మూడురోజులు మాత్రమే
పాండ్యన్..!"

కాక్‌పిట్‌లో నుండి కాబిన్ మైక్‌ద్వారా మాట్లాడుతున్న పా
నుండి ఎటువంటి రిప్లయ్ రాలేదు

"పాండ్యన్ డోంట్ గెట్ వర్రీడ్.. ప్రపంచంలో చాలా దే
పోల్చుకుంటే మనకు జరిగే భూ నష్టం చాలా తక్కువ. ముఖ్యంగా
తీరాన వున్న దేశాలు, ది గ్రేట్ అమెరికా చాలా భారీగా నష్ట
అలాగే రష్యా, చైనా, జపాన్ యివి కూడా తేరుకోలేని నష్టా
అవుతాయి...!"

"లలిత్ .. యిదంతా విజమని నమ్మలేకపోతున్నాను పా
వుంది!" అస్పష్టంగా అన్నాడతను.

"దట్స్ వాట్ ఈజ్ గోయింగ్ హాపెన్ టు ది వరల్డ్ పాం
యిప్పుడు మన కర్తవ్యం ప్రపంచ ప్రజలు ఈ జల ప్రళయంలో ప్ర
కోల్పోకుండా నివారించటం. ముందుగా నీటిలో మునిగే ప్రాంతా
అప్ చేసి అక్కడి జనాన్ని తరలించేందుకు ఆ యా ప్రభుత్వాలన
రించటం.. అదీ.. ఎటువంటి భీతావహం ఏర్పడకుండా. నౌ..
యువర్ డ్యూటీ...!"

పింకీ, టిన్నూ కాబిన్‌లోని కంప్యూటర్‌లను, వర్డ్ ప్రా
వింతగా, కుతూహలంగా చూస్తున్నారు.

కమర్షియల్ ఫ్లయిట్‌లు తప్ప తమ తండ్రి తరచూ ప్ర
ఆ వింత విమానం వారు యింతవరకూ చూడలేదు. టిన్నూ కుతూ
లలిత్‌ను ఆ యిన్స్ట్రుమెంట్స్ గురించి అడుగుతున్నాడు. ఆ
బుర్రకి అర్థమయ్యేలా జవాబులు చెపుతూ కంప్యూటర్ మెమరీ కేస



ప్రపంచ దేశాల సముద్ర తీరాల వివరాలు, సముద్ర మట్టానికి ఏయే ప్రదేశాలు ఎంత ఎత్తున వున్నాయో వివరాలు చూస్తున్నాడు లలిత్!

"డాడీ... మనం యిక్కడినుండి మమ్మీని ఫోన్‌లో చూడవచ్చా?" హఠాత్తుగా అడిగింది పింకీ!

ఉలిక్కిపడి తల వూపాడు లలిత్. "చూడవచ్చు పింకీ.. కానీ కొందరేముంది.. న్యూజిలాండ్‌లో దిగిన తరువాత ఫోన్ చేద్దాం...!"

"లేదు డాడీ.. మేం వస్తున్నట్లు మమ్మీకి తెలీదుకదా.. సర్ప్రయిజ్ చేద్దాం. ప్లీజ్ డాడీ... మమ్మీని పిలువ్!"

లలిత్ వద్దనలేకపోయాడు. మౌనంగా వీడియోఫోన్ కీ బోర్డ్‌లో నెంబర్స్ పంచ్ చేశాడు అంటార్కిటికా సెంటర్‌లోని కమ్యూనికేషన్ డిప్యూటీ లైన్‌లోకి వచ్చాడు. లలిత్‌ను చూడగానే నవ్వుతూ పలకరించాడు!

"నిగమ సెంటర్‌లోనే వుందా?" అడిగాడు లలిత్.

"ఎనాలసిస్ రూంలో వుంది లలిత్.. యివ్వనా...!"

తల వూపాడు లలిత్. డిప్యూటీరూపం ఫేడ్ అయింది స్క్రీన్‌మీద చుక్కలు ప్రత్యక్షమయ్యాయి!

"కేర్ ఆన్ కిడ్స్.. మీ మమ్మీ రాగానే పలకరించండి...!" చెప్పి మళ్ళీ కంప్యూటర్ దగ్గరికి పోయాడతను.

పిల్లలిద్దరూ ఆత్రంగా వీడియోఫోన్ ముందు కూర్చుని ఆసక్తిగా తెరమీదకి చూడసాగారు.

రెండు నిమిషాల తరువాత చుక్కలు మాయమై నిగమ ఆకారం తెరమీద ప్రత్యక్షమయింది.

"హాయ్ మమ్మీ....!" ఆనందంగా అరిచింది పింకీ.

"అమ్మా....!" సంతోషంగా అన్నాడు టిన్నూ.

తన ఎనాలసిస్ రూమ్‌లో కూర్చుని డాటా మాప్ ప్రిపరేషన్‌లో వున్న నిగమ లలిత్ నుండి కాల్ వచ్చిందనగానే చాలా ఆత్రంగా వీడియో ఫోన్ దగ్గరికి వచ్చింది. లలిత్‌కి బదులు పిల్లలు కనబడగానే ఒక రకమైన ఆనందోద్వేగాలతో పొంగిపోయిందామె.

"పింకీ, టిన్నూ.. నిజంగా మీరేనా .. ఎక్కడినుండి మాట్లాడు

తున్నారు....? ఎలా వున్నారు....? పింకీ.. మీ డాడీ ఏరి...?" ఆత్రంగా
ఆప్యాయంగా చూస్తూ అడిగింది నిగమ!

"మేం బాగానే వున్నాం మమ్మీ. ఎక్కడినుండి మాట్లాడుతున్నామో
చెప్పుకో చూద్దాం..?" ఆరిందలా అంది పింకీ! నిగమ క్షణం ఆలోచించి
మీ వెనుక ఏదో డాటెడ్ బోర్డ్ కనబడుతుంది డాడీ ఆఫీస్‌రూంలోనుంచి
మాట్లాడుతున్నారా.?"

"ఉహూ కాదు... యింకో ఛాన్స్ చెప్పుకో..!" ముసిముసిగా
నవ్వుతూ అన్నాడు టిన్నూ

నిగమ ఈసారి తన ముందున్న వీడియో స్క్రీన్‌లో పిల్లలు
కూర్చున్న ప్రదేశాన్ని పరీక్షగా చూసి "ఏదైనా షిప్‌లో వున్నారా.. మీ
డాడీ తీసుకువెళ్ళి వుంటారు. అవునా...!"

"కాదు మమ్మీ నువ్వు చెప్పలేకపోయావ్.. మేం డాడీతోపాటు
ఆయన స్పెషల్ ప్లేన్‌లో వస్తున్నాం. యిది డాడీ క్యాబిన్.. మేము నీ
దగ్గరికి వస్తున్నాం....!" గర్వంగా అన్నాడు టిన్నూ!

"నిజంగానా...!" నిగమ కళ్ళలో అపురూపమైన మెరుపు
కనబడింది. "మిమ్మల్ని స్వయంగా చూసి ఎన్నిరోజులయింది. కాదు..
నెలలు. తొమ్మిది నెలలయింది...!"

"అవును మమ్మీ.. మాకు నీమీద ఎంత బెంగగావుందో తెలుసా...
నాకయితే నువ్వు ప్రతిరోజూ కలలోకి వస్తున్నావ్ కూడా.. నీ దగ్గర
వుండాలని వుంది మమ్మీ!" బిక్కమొగంతో చెప్పేడు టిన్నూ!

కన్నీటిని అతి కష్టంమీద నిగ్రహించుకుంది నిగమ. "టిన్నూ నా
బంగారుకొండా.. నిన్ను విడిచిపెట్టి నేనుకూడా వుండలేకపోతున్నానురా..!"
మాతృ హృదయం పొంగింది!

"మరి నువ్వు ఎప్పుడూ ఆ మంచులో ఎందుకుంటావ్ మమ్మీ..?"

నిగమ గొంతు పూడుకుపోయినట్లయింది.

"టిన్నూ! మమ్మీ పెద్ద సైంటిస్ట్.. ఆ మంచులో ఎన్నో విలువైన
వస్తువులు అడుగున వుంటాయి. అవి ఎక్కడెక్కడ వున్నాయో తెలుసుకోవ
టానికి ఎక్స్‌పెరిమెంట్‌లు చేయాలికదా.. అందుకే అక్కడ వుంటుందన్న



మాట, అంతేనా మమ్మీ..!" తమ్ముడికి తనకి తెలిసిన పద్ధతి చెప్పిన పింకీ
మాటలకి వారి సంభాషణ వింటున్న లలిత్ కూడా చలించాడు.

"సరే అయితే.... నీ ఎక్స్‌పెరిమెంట్‌లు పూర్తి అయిపోగానే
వచ్చేస్తావా మమ్మీ?"

"వచ్చేస్తాను బాబూ....తప్పకుండా వచ్చేసి మీ దగ్గరే వుంటాను!"

నిగమ సమాధానానికి వీడియో కెమెరాకి అందకుండా దూరంగా
వున్న లలిత్ వులిక్కిపడ్డాడు!

"నిజంగానా మమ్మీ నాకెంతో సంతోషంగా వుంది. అయితే మేం
యిప్పుడు న్యూజిలాండ్‌లో దిగుతాం... నువ్వు అక్కడికివచ్చి మమ్మల్ని
కలుసుకుంటావా?" మిలమిలా మెరుస్తున్న కళ్ళతో అడిగింది పింకీ.

నిగమ మొహం నల్లబడింది. "లేదు పింకీ, ప్రస్తుతం యిక్కడ ఒక
భయంకరమైన ప్రమాదం ఏర్పడింది. నేను యిక్కడ చేయాల్సిన పనులు
చాలా వున్నాయి. అవి పూర్తిచేసుకొని మీ దగ్గరికి వచ్చేస్తాను...!"

నిరాశగా మారింది పింకీ వదనం, "సరే మమ్మీ... డాడీ చెప్పేరు.
నువ్వు వున్న ఐస్ బెర్గ్ నీటిలో తేలుతూ ముందుకి కదులుతుందటగా....
నువ్వు జాగ్రత్తగా వుండు మమ్మీ!"

"నాకేంకాదు డార్లింగ్... మీ మమ్మీకి కిస్ యివ్వరూ...?"

"ష్యూర్...!!" పింకీ టిన్నూ యిద్దరూ స్క్రీన్‌మీది నిగమ
ఆకారానికి పెదాలు అన్చారు!

తన రూంలో ఆ దృశ్యం చూసిన నిగమ మనసు తృప్తితో నిండి
పోయింది

"మీ డాడీ ఏరి....?" అడిగింది నిగమ

అప్పుడు వచ్చాడు వీడియోఫోన్ ముందుకు లలిత్.

పిల్లల వెనుక అతను కనబడగానే నిగమ మనసు మూగ బోయి
నట్లయింది!

"హలో నిగమా... బావున్నావా....!" అక్షింతల్లా పలకరింపు!

"బాగానే వున్నాను... నువ్వు...!"

"చూస్తున్నావుగా....!" పల్చగా నవ్వాడు లలిత్!

వాళ్ళ పలకరింపులలో ఇద్దరు అపరిచితుల మధ్యనవుండే సంకోచం తప్ప భార్యాభర్తల మధ్యన ప్రవహించవలసిన అనురాగం ఏ మాత్రం లేదు!

"డాడీ చెప్పారు.... మీరు వస్తున్నారని.... పిల్లల్నికూడా తీసుకు వస్తారనుకోలేదు....!" తెరమీది లలిత్ మొహంలోకి పరీక్షగా చూడటానికి ప్రయత్నిస్తూ అంది నిగమ!

"వాళ్ళను ఒంటరిగా వదలటానికి నాకు మనసు ఒప్పలేదు...!"

లలిత్ మామూలుగా అన్నా, ఆమాట సూదిలా గుచ్చుకుంది నిగమ గుండెల్లో!

బలవంతాన నవ్వు తెచ్చుకుని, మంచిపని చేశారు....!" అంది!

"గ్లేసియర్ ఎగ్జాక్ట్ పొజిషన్ ఏమిటి?" సబ్జెక్ట్‌లోకి వచ్చాడు లలిత్.

నిగమ చేతిలోవున్న బుక్‌లో అంకెలు ఒకసారి చూసి అంటార్కి టికా కోస్ట్‌నుండి 70 నాటికల్ మైళ్ళ దూరం వచ్చేసింది మంచువలక... దీని ప్రయాణవేగంలో మార్పులేదు...!" చిన్నగా చెప్పింది!

లలిత్ తలతిప్పి కుతూహలంగా చూస్తున్న పింకీ, టిన్నూలకేసి చూసి "ఇందాక ప్లేన్ ఎలా ఎగురుతుందని పైలెట్ అంకుల్‌ని అడిగారు కదూ... గాలిలోకి ఎగిరిన తరువాత ఎలా ఎగురుతుందో యింజన్ల చూపించి చెపుతున్నాడు అంకుల్. సరదాగా వెళ్ళి పైలెటింగ్ అంటే ఎలా వుంటుందో చూసిరండి.... కాక్‌పిట్‌లో అంకుల్ మీకోసం ఎదురుచూస్తూ ఉండి వుంటాడు....!" అన్నాడు!

పింకీ కళ్ళు చక్రాల్లాతిప్పి "నువ్వెందుకు మమ్మల్ని పైలెట్ అంకుల్ దగ్గరికి వెళ్ళమంటున్నావో అర్థమయింది... మమ్మీతో ఒంటరి మాట్లాడాలని కదూ.. !? అంది.

"నాటీగాల్... నవ్వుతూ ఆమె తలమీద చిన్నగా మొట్టాడు లలిత్.

"ఆల్‌రైట్.. మేం వెడుతున్నాం.. గుడ్‌బై మమ్మీ.!" తెరకేసి నిగమకి చెయ్యూపి యిద్దరూ కాక్‌పిట్ కేసి వెళ్ళిపోయారు!

"నువ్వు బాగా చిక్కిపోయావు లలిత్..!!" చిన్నగా అంది నిగమ!



"నేనా..!" నవ్వేశాడు లలిత్.. "నేను బాగానే వున్నాను .!"

"పిల్లలు బాగా అల్లరిచేస్తూ నిన్ను యిబ్బంది పెడుతున్నా రనుకుం టాను..!"

"ఫరవాలేదు నిగమా.. నాకు అలవాటయిపోయింది!"

"పింకీ బాగా చదువుతుందా?"

"బ్రహ్మాండంగా చదువుతుంది.. మన లాంగ్వేజ్‌లతోపాటు ఫ్రెంచ్ కూడా నేర్చుకుంటుంది.. షి ఈజ్ ఎ స్మార్ట్‌గాల్..!" కూతుర్ని గురించి గర్వంగా తలచుకుంటూ అన్నాడు లలిత్!

"టిన్నూ.. ?"

"వాడింకా అకతాయి పనులు మానలేదు.. మొన్న మన ప్రక్క అపార్ట్‌మెంట్ ముసలావిడ ముచ్చటపడి ఒక పిల్లిని తెచ్చుకుని పెంచు కుంటుంటే, దానికి వేడివేడి పాలుపోసి పెట్టాడట.. అది పాలను త్రాగ బోయి మూతి కాల్చుకుంది.. అప్పటినుండి పాలను చూసినా, మన టిన్నూను చూసినా అది ఒకటే పరుగు.. ముసలావిడికి ఆ పిల్లి పాలుచూసి ఎందుకు భయపడుతుందో తల బద్దలు కొట్టుకున్నా అర్థంకావటంలేదు...!"

నిగమ ఫకాల్న నవ్వింది! లలిత్‌కూడా నవ్వాడు!

"వెరీ నాటీ బోయ్..!" నవ్వుతూనే అన్నాడు లలిత్!

"లలిత్..!" నవ్వటం ఆపి అంది నిగమ "నిజానికి పిల్లలుచేసే అల్లరి గురించి నేను చెప్పాలికదూ.. కానీ మన విషయంలో అది వ్యతిరేకం అయింది...!"

ఆమె కంఠంలోని జీర విని ఏం చెప్పాలో తోచక తికమక పడ్డాడు లలిత్. అదే సమయంలో స్క్రీన్‌మీద నిగమ బొమ్మ క్రింద అక్షరాలు పడ్డాయి!

"కాల్ ఫ్రం INN హెడ్ క్వార్టర్స్ అన్ లైన్..!"

"నిగమ.. INN నుండి నాకు కాల్ ఒకటి వస్తుంది.. మనం మళ్ళీ మాట్లాడుకుందాం.. ఉంటాను .!"

నిగమ బరువుగా నిట్టూర్చి "అలాగే లలిత్.. గుడ్‌లక్..!" అంది. క్షణం తరువాత ఆమె బొమ్మ తెరమీద అదృశ్యమయిపోయింది!

INN హెడ్ క్వార్టర్స్ కాల్ మెటీరియలైజ్ అవుతూనే హెడ్ క్వార్టర్స్ చీఫ్ డైరెక్టర్ రూపం ప్రత్యక్షమయింది తెరమీద!

"గుడ్మార్నింగ్ సర్..!" విష్ చేశాడు లలిత్!

"హలో మైబోయ్. యిప్పుడే భరద్వాజ నుండి నాకు మెసేజ్ అందింది.. నిన్ను అంటార్కిటికా పంపుతున్నట్లు చెప్పాడు.. గో ఫాస్ట్, అండ్ గెట్ న్యూస్ ఏజ్ క్విక్ యాజ్ పాజిబుల్ .!"

"అలాగే సర్..!"

"బైద బై.. గ్లోబ్‌లోని అదర్ నెట్‌వర్క్ ఏజెన్సీలను కూడా కాంటాక్ట్ చేస్తున్నాను.. ఈ క్రిసిస్‌లో మన బాధ్యతగా రూమర్లు ప్రచారం కాకుండా నిరోధించే ప్లాన్ ఒకటి ఎన్విసైజ్ చేయబోతున్నాం. మన రిపోర్టర్స్‌ను అతి కీలకమయిన దేశాధినేతల అభిప్రాయాలు వారు తీసుకోబోయే రక్షణ చర్యలు కవర్ చేసేందుకు పంపాను.. నీ ఫస్ట్ మెసేజ్ కోసు INN ఛానల్ ఒక ఓపెన్‌లో వుంచుతున్నాం.. నువ్వు న్యూస్ పంపటం ప్రారంభంకాగానే కేబుల్ నెట్‌వర్క్ ద్వారా దాన్ని ప్రపంచ మంతా ప్రసారంచేయించే ఏర్పాట్లు వేగంగా చేయిస్తున్నాను.. నీ తరపున ఏమైనా ఏజెన్సీ యిస్తావా..?"

"నో సర్.. మీరు తీసుకున్న స్టెప్స్ ప్రస్తుతానికి సరిపోతాయి.. ఏమైనా అంటార్కిటికా చేరుకున్న తరవాతే నా ఐడియాలు మీకు చెప్పగలను..

"ఓ.కె. ఓ.కె.. నిన్ను యిక అనవసరంగా డిస్టర్బ్ చేయను. సీ.. మనం ప్రసారంచేసే వార్తలు యిన్ఫర్మేటివ్‌గా వుంటేనే చాలదు.. ఎక్సైటింగ్‌గా వుండాలి.. మన INN మాత్రమే యింత క్విక్‌గా యిటువంటి వార్తా వివరాలు అందించగలదని మరోసారి రుజువు చేసుకోవాలి.. కీప్‌యిట్ యిన్ మైండ్. విష్ యు బెస్టాఫ్‌లక్!" చీఫ్ డైరెక్టర్ బొమ్మ కూడా ఫేడ్ అయిపోయింది!

లలిత్ నిరాసక్తంగా ఛెయిర్‌లో వెనక్కివాలాడు! ప్రక్కనే యాష్ ట్రేలో కాలుతున్న సిగరెట్ పొగ తెల్లని దారలా అతనిముందు పైకి పోతోంది. అతని మెదడులో తను పంపవలసిన మొదటి వార్తకి ముకుటం క్రమంగా ఆకారం దాల్చుకోసాగింది! !



*    *    *    *

పాకిస్తాన్ ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ ముందు ఆగాయ్ ఆ రెండు కార్లు!

ముందు కారులోనుండి క్రిందికి దిగారు అక్బర్, జహీరాలు!

పాలెస్ సెక్యూరిటీ కమాండెంట్ స్వయంగా వారిని రిసీవ్ చేసుకొని లోనికి తీసుకువెళ్ళాడు.

పాకిస్తాన్ చాలా సంవత్సరాలుగా సైనిక పాలనలో మగ్గిన తరువాత ప్రజలలో ఏర్పడిన విప్లవం సైనికాధికారులు పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయక తప్పని స్థితి తెచ్చింది!

అప్పుడే అధికారులు దేశాధ్యక్షుడి తరహా పాలన ఏర్పాటుచేసి ఎన్నికలు నిర్వహించారు.

సైన్యానికి అనుకూలమయిన అభ్యర్థిని గెలిపించటానికి సైన్యాధికారులు ఎంత కృషి చేసినా ప్రజలు అందుకు సహకరించ లేదు. ఫలితంగా ఒక సామాన్య రాజకీయనాయకుడికి ప్రెసిడెంట్ పట్టంకట్టబెట్టవలసివచ్చింది!

ఆర్మీ డామినేషన్ ఏ మాత్రం భరించనివ్యక్తి పాకిస్తాన్ ప్రెసిడెంట్ గులాం వలి. సైన్యం దేశ రక్షణకి మించి మరే విషయంలోనూ జోక్యం కలిగించుకోవటం ఆయనకి యిష్టంవుండదు!

ప్రెసిడెంట్‌గా అతను ఎన్నికయినా.. అతి కీలకమయిన స్థానాలలో సైనికాధికారులే వున్నారు. అందుకే గులాంవలి వేసే ప్రతి అడుగు చాలా జాగ్రత్తగా చూచి వేస్తుంటాడు! భారతదేశంతో నిజమయిన శాంతిని కాంక్షించి ఆదేశం స్నేహంకోసం చేసే ప్రయత్నాలకి పూర్తిగా తన సహకారాన్ని అందించే ప్రయత్నాలలో వున్న మొదటి పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయన !!

ఆ యిద్దరూ వెళ్ళేసరికి ప్రెసిడెంట్ గులాంవలితోపాటు అద
కౌన్సిల్ అఫ్ మినిస్టర్సు.. ఆర్మీ జనంల్స్, డిఫెన్స్ సెక్రటరీలు కలసి
సమావేశంలో వున్నారు.

జహీరా చాలాసార్లు డిప్లమోటిక్‌పార్టీలలో ప్రెసిడెంట్ గులాం
చూసింది. కాని చాలా దూరంనుండి కేవలం చూడటంతప్ప.. యిలా
ప్రత్యేక సమావేశంలో పాక్ ప్రభుత్వానికి కాళ్ళూ చేతులవంటి
ముఖ్యమైన అధికారులతో వుండగా ఎప్పుడూ ఎటెండ్ కాలేదు.

సెంట్రలైజ్‌డ్ ఎ. సి. చేయబడిన ఆ కాన్ఫరెన్స్ హా
ప్రెసిడెంట్ ప్రక్కనున్న పర్సనల్ అడ్వయిజర్ ముస్తఫా ప్రక్కన
ఛెయిర్స్ ఖాళీగా వున్నాయి.

లోనికి రాగానే అక్బర్ వినయంగా ప్రెసిడెంట్‌కి,
ప్రముఖులకి సలాంలు చేశాడు. అతనివెనుకే వున్న జహీరాకూడా సలా
చేసింది!

ఆమెను చూసి కొందరు సైనికాధికారులు, మినిస్టర్‌లు
చిట్లించారు. ముస్లిమ్‌స్త్రీలు రాజకీయాలలోనూ, ప్రభుత్వ యంత్రాంగంలో
చురుగ్గా పాలుపంచుకోవటం పదిహేను సంవత్సరాల క్రితమే ఆరంభ
యిప్పటికి చాలామార్పులతో ఎటువంటి పరదాలులేకుండా ముస్లిమ్ స్త్రీ
రకరకాల వుద్యోగాలను, పదవులను నిర్వహిస్తున్నా....పాత తరం
కొందరికి అది ఏ మాత్రం యిష్టంలేని చర్యగానే వుండిపోయింది.

"ఆవో అక్బర్....నీకోసమే చూస్తున్నాం. బైఠో...!" వి
అన్నాడు గులాంవలి! ఆయన చూపు క్షణంకంటే ఎక్కువసేపు
నిలబడటం గమనించింది జహీరా!

"సాహెబ్‌లోగ్..." కూర్చోబోతూ వినయంగా అందరినీ
ధించాడు అక్బర్. "ఈమె నా శిష్యురాలు.... అంటార్కిటికా స్పెష
ముఖ్యంగా గ్లేసియాలజీలో మంచి నాలెడ్జ్‌వున్న సైంటిస్ట్. ప్ర
అంటార్కిటికానుండి విడిపోయి రాస్ మంచు సముద్రంలో తేల
గ్లేసియర్‌మీద కొంతకాలం పరిశోధనలు కూడా చేసింది. ఈ స
ఆమె అనుభవాలనుండి మనకి వుపయోగపడే విషయాలు ఏమైనా



వచ్చునన్న వుద్దేశ్యంతో నేను వెంట తీసుకువచ్చాను....!" అతను చెప్పిన
విధానం తప్పుచేసి సంజాయిషీ యిస్తున్నట్లు వుంది.

కొందరు అర్థంచేసుకున్నట్లు తలలు పంకించేరు. కొందరు మాత్రం
అప్రసన్నతను వీడలేదు.

"అక్బర్ గంట క్రితం నాకు ఫోన్‌చేసి చెప్పిన విషయం యిప్పుడు
వివరంగా చెప్పు...!" ఆదేశించాడు గులాంవలి. అక్బర్ లేచి నిలబడ్డాడు.
అందరిదృష్టి అతనిమీద కేంద్రీకృతమైంది. మినిస్టర్‌ల సెక్రటరీలు,
స్టెనోలు అతను చెప్పబోయే విషయాల్ని నోట్ చేసుకోవటానికి
సిద్ధమయ్యారు.

"సాహెబ్ లోగ్...!" వినయంగా ప్రారంభించాడు అక్బర్.
"అంటార్కిటికా ఖండాన్ని మిలియన్‌ల సంవత్సరాలనుండి అంటిపెట్టుకుని
వుంది ప్రపంచంలోనే అతిపెద్ద మంచు పలక... దాని విస్తీర్ణం 2 లక్షల
చతురపు మైళ్ళు. ఆ మంచు పలక సుమారు 1800 అడుగుల మందం
వుంటుందని అంచనా. ఆ మంచుపలక క్రింద చాలాకాలంనుండి ఎటువంటి
ఏక్టివేషన్ లేకుండా వున్న సబ్‌మెరైన్ ఉల్కానిజం ఎరప్ట్ అవటంతో
అతి పెద్ద మొత్తంలో లావా విడుదల అయి మంచు పలక క్రింద మంచు
నేలను కరిగించివేశాయి.... ఖండానికి వున్న ఐస్ కనెక్షన్ కూడా బ్రేక్‌చేసి
గ్లేసియర్‌ను ఖండంనుండి లింక్ తెంచేశాయి. అది ఇప్పుడు స్వతంత్ర్యంగా
మంచు సముద్రంలో తేలుతూ వుంది...!"

"ఒన్‌మినిట్ ప్రొఫెసర్.... చాలా దేశాల విజ్ఞాన బృందాలు ఆ
గ్లేసియర్‌మీద పరిశోధనలు చేస్తున్నారని విన్నాను..!" ఇంటర్నల్ డిఫెన్స్
మినిస్టర్ మధ్యలో అడిగాడు.

"అవును సాబ్... వారు యింకా ఆ గ్లేసియర్‌మీదే వున్నారు..."

"మన రిసెర్చ్ టీమ్ ఏదీ దానిమీద లేదనుకుంటాను.!"

"లేదు సాబ్.... మన టీమ్‌లో ట్రాన్స్ అంటార్కిటిక్ పర్వతాల
ఆవల స్థావరాలు ఏర్పరచుకున్నారు..."

"అయితే ఈ గ్లేసియర్ మనకి తెచ్చిన సమస్య ఏమిటి?"

అక్బర్ కళ్ళద్దాలు తీసి చేత్తో కళ్ళను నులుముకొని తిరిగి తగిలించు

కున్నాడు. "సమస్య కేవలం మనకి మాత్రమే కాదు సాబ్... ప్రపంచా
గ్లేసియర్ ఒక భయంకరమైన సమస్యను సృష్టించబోతోంది!"

"ఓ క్యాహై...?" ఆర్మీ జనరల్ బేగ్ అడిగాడు.

"ఈ మంచుపలక మంచు సముద్రంలో స్థిరంగా లేదు సాబ్.. య
నీటిలో కదులుతూ ముందుకు ప్రయాణిస్తోంది. రాస్ మంచు సముద్రం
మేరీబర్డ్ లాండ్‌మీదుగా యిది పసిఫిక్‌సముద్రంలో ప్రవేశించబోతోంది..

"తుమ్‌హారా మతలబ్....!" నమ్మలేనట్లు చూశాడు నావీ అధి
జతోయి.

"యహీ సాబ్.... ఈ గ్లేసియర్ చల్లని అంటార్కిటికా ప్రాంత
దాటి వెచ్చని వాతావరణంలోకి ప్రవేశించబోతుంది.. వాతావరణంలో
పెరగగానే మంచుపలక కరగటం ప్రారంభిస్తుంది. దీనిలోని నీరు...
క్షణం ఆగి జహీరాను సన్నని కంఠంతో వివరాలు అడిగి కన్ఫర్మ్ చేసు
తలెత్తాడు అక్బర్. "మా అంచనాల ప్రకారం ఈ మంచు పలక పూ
కరిగిపోతే.... యిందులో వున్న నీరు విడుదలఅయి ప్రపంచ సము
మట్టాలు 16 నుండి ఇరవై అడుగుల వరకూ పెరుగుతాయి సాబ్....

ఒక క్షణం కాన్ఫరెన్స్ హాలులో ఎంత నిశ్శబ్దం అలుముకుంద
అందులో సుమారు ముప్పయ్‌మంది కూర్చుని వున్నారనిపించటంలే
శ్వాసిస్తున్న శబ్దం కూడా వినబడటంలేదు!

"మాషా అల్లా... నిజమా అక్బర్...!" ముందుగా తేరుకు
డిఫెన్స్ మినిస్టర్!

"ఏ సబ్‌హై సాబ్.... హమారా పాస్ ఓ డాటా హై, హమ
కాలుక్యులేషన్‌కి యే హై... !"అందరూ బిగబెట్టిన వూపిరి ఒకేసారి వ
టంతో హాలులో పంద పాములు ఒకేసారి బుసకొట్టిన శబ్దం వినబడింది

ప్రెసిడెంట్ గులాంవలీ నిర్వికారంగా వింటున్నాడు. యిద
అక్బర్ ఫోన్‌లోనే చెప్పేడాయన!

"మన దేశానికి ఈ నీటి ప్రళయం వల్ల ఎంత మేరకు న
ఉంటుంది?" జాగ్రత్తగా అడిగాడు మినిస్టర్ ఫర్ ఫుడ్ అండ్ సి
సప్లయిస్!



"ఖచ్చితంగా యింకా లెక్కలు కట్టలేదు సాబ్— కానీ— కొన్ని వేల మైళ్ళ తీర ప్రాంతం మునిగిపోతుందని ప్రాథమిక అంచనాలలో అనుకుంటున్నాం—!"

"అంటే.. మన ఓడరేవులు, తీర పట్టణాలు, పల్లెలు.. అన్నీ.. !" రవాణామంత్రి నిరుత్తరుడవుతూ గొణిగాడు!

"అవన్నీ నీట మునిగిపోతాయ్ సాబ్— మన హార్బర్‌లు. మిగలవు..!"

కాన్ఫరెన్స్ హాలంతా మరోసారి స్మశాన నిశ్శబ్దం అలుముకుంది.

ప్రెసిడెంట్ గులాంవలి చిన్నగా గొంతు సవరించుకున్నాడు! "ప్రొఫెసర్ అక్బర్ చెప్పిన వివరాలు విన్నాడు ఈ వివరాలు కరెక్ట్ అని మన అమెరికా మిత్రులు కూడా కన్ఫర్మ్ చేశారు. మనకంటే కూడా చాలా తీవ్రంగా వారు ఈ పసిఫిక్ ఉపద్రవం వల్ల నష్టపోతారు.. మన నష్టంకూడా మన దేశ పరిస్థితికి తక్కువ ఏం కాదు.. త్వరలో మునిగిపోబోయే తీర ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకి తరలించటం, వారి పునరావాసం.. ఆహారం, సరఫరాలు ముఖ్యంగా మంచినీరు.. వీటి గురించి అత్యవసర పథకం ఒకటి తయారుచేయాలి.. !"

జనరల్ బేగ్ కనులు అరమూసి తీవ్రమయిన ఆలోచనలలో మునిగాడు.

అక్బర్ కూర్చోగానే చర్చ మొదలయింది. రకరకాల వివరాలు. తీర ప్రాంతంలోవున్న ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకి చేర్చాలో, వారికి తాత్కాలికంగా ఎటువంటి నివాసాలను ఎలాట్ చేయాలో, వివిధ అంశాలకి చెందిన ఏర్పాట్లు గురించి విస్తృతంగా చర్చలు ప్రారంభమయ్యాయి టెక్నికల్ క్లారిఫికేషన్‌లు, కమర్షియల్ వివరణలు.. మధ్యలో అక్బర్, జహీరాల అభిప్రాయాలు..

గంటన్నర తరువాత ఆ కాబినెట్ మీటింగ్ ఒక నిర్ణయం తీసుకుంది

దాని ప్రకారం ఆ క్షణంనుండి పాకిస్తాన్‌లో అత్యవసర పరిస్థితి విధించబడటమే కాకుండా, ఒక ప్రత్యేకమయిన కమిటీని ప్రెసిడెంట్

అధ్యక్షతన వెంటనే ఏర్పాటుచేయాలని... ఆ కమిటి ఈ క్రిసిస్‌ను ఎదు ర్కొనేందుకు అవసరమయిన కార్యక్రమాలు త్వరితగతిని రూపొందించి వాటిని అమలుచేసే చర్యలు చేపట్టాలని కాబినెట్ ఆమోదించింది.

అక్బర్ నాయకత్వంలో ఒక సైంటిఫికల్ టీమ్ కూడా విడిగా సముద్రం పొంగి ముంచబోయే తీరప్రాంతాల వివరాలు తయారుచేసి ఆ కమీటికి వెంటనే సమర్పించాలనికూడా నిర్ణయించబడింది జహీరాను అక్బర్‌కి ప్రత్యేక అసిస్టెంట్‌గా నియమించాడు ప్రెసిడెంట్.

మరోగంట సాగిన సమావేశం పూర్తవుతుండగా జనరల్ బేగ్ మనసులో అంతవరకూ గజిబిజిగా కదులుతున్న పథకం మెల్లగా ఒక రూపం దిద్దుకుంది. ఒక రకమైన సంతృప్తితో అతని పెదవులు చిర్నవ్వును సృష్టించేయి మెల్లగా తలెత్తి కాబినెట్ సభ్యులందరినీ కలయచూశాడతను. పూర్వం కాబినెట్ మీటింగ్‌లలో కేవలం సైనోలు తప్ప వేరే సివిలియన్స్ ఉండేవారు కాదు.... కానీ యిప్పుడు... కాబినెట్ మీటింగ్‌లలో మూడు వంతులు సివిలియన్స్‌లతో నిండిపోయి లెక్కకి అన్నట్లు ఆర్మీ అధికారులు ఉంటున్నారు. దేశపు అధికార పగ్గాలు తమ చేతుల్లోంచి చాలా వరకూ జారి పోయాయి. అందుకు ప్రతి సైనికాధికారి, సైనికుడు ఎంతగా వర్రీ అవు తున్నారో తనకి తెలుసు.

సైన్యం క్రమంగా తన ప్రభని కోల్పోతుందనటానికి అదే నిదర్శనం —! ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే— సైన్యం, సైనికాధికారులు కొన్నేళ్ళ తరువాత స్వాతంత్ర్యదినం రోజున సివిలియన్ ప్రెసిడెంట్‌కి శాల్యూట్ చేయటానికి తప్ప ప్రభుత్వంలో వ్రేలు పెట్టడానికి కూడా అవ కాశం వుండదు.

అలా జరగకుండా ఉంటాలంటే.. యిదే తమకి మంచి సమయం!! జనరల్ బేగ్ పెదాలు మరోసారి ఆనందంగా చిరునవ్వు సృష్టిం చాయ్! !

* * * * *

మీటింగ్ పూర్తి అయిన తరువాత బయటికి రాబోతుండగా వచ్చాడొక కమాండో అక్బర్, జహీరాల దగ్గరికి. "ప్రొఫెసర్ సాబ్...



మీ యిద్దర్నీ ఆగమని జనరల్ బేగ్ ఆజ్ఞాపించారు. కొంచెంసేపు వెయిట్ చేయండి ఆ గదిలో...." చెయ్యి ఎత్తి కాన్ఫరెన్స్ హాలుకి ఎడంగావున్న గదిని చూపించాడు అతను.

అయోమయంగా జహీరా, అక్బర్ మొహమొహాలు చూసుకున్నారు. జనరల్ బేగ్ గురించి వారికి బాగా తెలిసు. ప్రెసిడెంట్‌కి ప్రజల మద్దతు వుంటే బేగ్‌కి సైన్యం మద్దతు పరిపూర్ణంగా వుంది. నావీ, ఎయిర్ ఫోర్స్ కూడా బేగ్ పూర్తి ఆధీనంలో వున్నాయి. అందుకే ఎందుకు అని కూడా అడగకుండా తల వూపి ఆ గదికేసి నడిచారు వారు!

ప్రెసిడెంట్ కోసం వచ్చే గెస్ట్‌లు వేచివుండే గది అది! యిద్దరూ కూర్చున్నారు అందులో.

పది నిమిషాల తరువాత మరో యిద్దరు కమాండోలు వచ్చారు. అక్బర్, జహీరాలను తమ వెంట తీసుకుపోయారు. కాన్ఫరెన్స్‌హాలు దాటి లోపలవున్న ప్రత్యేకమయిన మరో రూమ్‌లోకి తీసుకువెళ్ళారు.

ఆ గదిలో అప్పటికే జనరల్ బేగ్, డిఫెన్స్ మినిస్టర్, చీఫ్ ఆఫ్ నావీ, ప్రెసిడెంట్ పర్సనల్ ఎడ్వయిజర్, పాక్ యింటెలిజెన్స్ డైరెక్టర్ మాత్రం వున్నారు.

"కమాన్ అక్బర్...!" గంభీరంగా ఆహ్వానించాడు జనరల్ బేగ్!

సందిగ్ధంగా వచ్చి అతను చూపిన ఛెయిర్స్‌లో కూర్చున్నారు అక్బర్, జహీరా.

బేగ్ వారిని సూటిగాచూస్తూ "ప్రొఫెసర్.. గ్లేసియర్ అంటార్కిటికా నుండి విడిపోయిందన్నవార్త నాలో ఒక ఆలోచనరేపింది. దాని ఆధారంగా ఒక ప్లాన్ వేశాను. దాని గురించే యిప్పుడు వివరించబోతున్నాను— టెక్నికల్ కన్ఫర్మేషన్ కోసమే మిమ్మల్ని పిలిపించాను— మరో పది నిమిషాలలో ప్రెసిడెంట్ వస్తారు.. మనం చర్చించబోయే విషయాలు చాలా రహస్యమయినవి. యివి బయటికి ప్రొక్కితే ఎవరూ క్షమించబడరు—!" నిర్వికారంగా చెప్పేడు

అర్థంకాకపోయినా తలలూపారు అక్బర్, జహీరా! ఇద్దరి మనసుల్లో ఆలోచనలు తుఫాన్‌లా విజృంభించాయి. మాట్లాడుకునే అవకాశంలేక ఒకరి

కేసి ఒకరు చూసి వూరుకున్నారు వా..!

పది నిమిషాలలో ప్రెసిడెంట్ గులాం వలి అంగరక్షకుడు వెంట రాగా గదిలోకి వచ్చారు!

అందరూ గౌరవంగా లేచి నిలబడ్డారు. గులాంవలి తన ఆసనంలో ఆసీనుడయి కూర్చోమని చెయ్యి వూపారు! బేగ్ సంజ్ఞతో గది తలుపులు బంధించబడ్డాయి!

"జనరల్ బేగ్—ఏం జరిగింది .. కాబినెట్ మీటింగ్ అయిపోయిన తరువాత అత్యవసరంగా ఈ సీక్రెట్ మీటింగ్‌కి అనుమతి అడిగారు— ఎందుకు—?" ఆసక్తిగా అడిగాడు ప్రెసిడెంట్!

జనరల్ బేగ్ లేచి నిలబడి ప్రెసిడెంట్‌ని, మిగిలిన వారిని పరికించి చూశాడు. "ప్రెసిడెంట్ సాబ్ గ్లేసియర్ గమనం గురించి మన సైంటిస్టులు చెప్పగానే నాకో మంచి ఆలోచన వచ్చింది. దాన్ని మీకు చెప్పి— అది అమలు పరచటానికి మీ అనుమతికోసమే ఈ మీటింగ్ ఎరేంజ్ చేయమని అభ్యర్థించాను—!" అన్నాడు.

"ఏమిటా ఆలోచన .?" కుతూహలం అధికమయింది ప్రెసిడెంట్‌లో.

"చెపుతాను సాబ్.. నేను ప్లాన్ చేసిన ఆపరేషన్ మన దేశాన్ని ఈ ఆపదనుండి రక్షించటమే కాదు— మన శత్రు దేశాన్ని తేరుకోలేని దెబ్బ కొట్టడం ఖాయం అని నమ్ముతున్నాను—!" క్షణం ఆగి అందరిలో వుత్కంఠత పెరగటం గమనించి గర్వంగా తల ఎగరేశాడు బేగ్.

"ప్రపంచానికి ప్రమాదం తీసుకురాబోతున్న గ్లేసియర్‌నే నేను మన రక్షణకి— శత్రుదేశ శిక్షణకి వుపయోగించబోతున్నాను. ప్రొఫెసర్ చెప్పిన వివరాల ప్రకారం గ్లేసియర్ పసిఫిక్ సముద్రంలోకి ప్రవేశించగానే అది కరిగి ప్రపంచ సముద్రాల నీటిమట్టం పెరిగిపోతుంది. ఫలితంగా ప్రపంచ దేశాలలో ఓడ రేవులన్నీ మునిగిపోతాయి. మన ఓడరేవులు కూడా మునిగిపోతాయి. అంటే నౌకా సౌకర్యం అన్ని దేశాలలాగే మనం కూడా కోల్పోతాం—! అవునా అక్బర్—!"

"జీ సాబ్—!" వినయంగా అన్నాడు అక్బర్!

"అచ్ఛా.. నా ప్లాన్ ఏమిటంటే— మంచు సముద్రంలో తేలుతూ



ముందుకు జారుతున్న గ్లేసియర్ ఇంటర్నేషనల్ వాటర్స్‌లోకి ప్రవేశించగానే ఆ మంచు పలకను ముక్కలుగా చేయాలి. ఆ ముక్కల్ని హిందూమహా సముద్రంలోకి మళ్ళించి భారతదేశందిశగా తీసుకువెళ్ళి బేఆఫ్ బెంగాల్‌లోకి చేర్చాలి. అక్కడికి మంచు ముక్కలు చేరగానే వాటిని ఆటమిక్‌వార్ హెడ్స్‌తో ప్రేల్చివేయాలి. వార్ హెడ్ సృష్టించే ఉష్ణోగ్రతకి ఆ మంచు పలకలు వెంటనే కరిగిపోయి భారతదేశ తీరప్రాంతాలనే కాదు—సగంపైగా ఆ దేశాన్ని వరదలతో ముంచెత్తి వేస్తాయి. ఆ వరదలలో అల్లకల్లోలంగా భారతదేశం వున్న సమయం చూసుకొని మనం కాశ్మీర్‌ను ఆక్రమించుకోవచ్చు. ఒక మహా ప్రళయాన్ని తట్టుకోలేని భారతదేశంనుండి మనకు పెద్దగా ప్రతిఘటన వుండదు. కాశ్మీర్ తరువాత పంజాబ్‌నుకూడా మనం ఆక్రమించుకోవచ్చు. ఆ రకంగా వరదలో మనం కోల్పోబోయే భూభాగానికి రెట్టింపు మనదేశం సంపాదించుకోవటమే కాదు. మరో యాభై సంవత్సరాల వరకూ భారతదేశం తేరుకోలేని దెబ్బ కూడా కొట్టవచ్చు !!"

ఆ గదిలో నిశ్శబ్దం తాండవించింది ఒక నిమిషం. ప్రెసిడెంట్ గులాంవలి మెల్లగా తేరుకొని, "మీ వూహ వినటానికి చాలా బావుంది జనరల్. కానీ.. అది ఆచరణలో పెట్టడం అసాధ్యం అని నేను భావిస్తున్నాను—!" నిదానంగా అన్నాడు.

"నహీ ప్రెసిడెంట్ సాబ్— కొంచెం కష్టపడితే నా ప్లాన్ అమలు చేయవచ్చు.. నేనీ పథకాన్ని అన్ని రకాలుగా ఆలోచించిన తరువాతే మీ ముందు వుంచుతున్నాను—!" ప్రతి పదంలోనూ ఆత్మ విశ్వాసం ప్రతిఫలిస్తుండగా అన్నాడు బేగ్!

"జనరల్‌సాబ్— ఈ ప్లాన్ ఎలా ఆచరణలోపెట్టగలమో వివరంగా చెప్పగలరా?" ప్రెసిడెంట్ పర్సనల్ ఎడ్వయిజర్ ముస్తఫా అడిగాడు. ఆ ప్రశ్నలో వెటకారం లేదు. ఆసక్తి వుంది!

"చెపుతాను సాబ్— ఇందాక నేను చెప్పింది కేవలం నా ప్లాన్ అవుట్‌లైన్ మాత్రమే. వివరంగా యిప్పుడు చెపుతాను— ప్రొఫెసర్ అక్బర్— రాస్ మంచుపలక దక్షిణ ధృవం దాటి ప్రపంచ జలాలలో

ప్రవేశించటానికి ఎంత సమయం పడుతుంది—?" అక్బర్‌కేసి తిరి
బేగ్!

అక్బర్ హడావుడిగా జహీరాను సంప్రదించాడు. ఆమె కా
లేటర్‌తో లెక్కలుగట్టి అతనికి ఏదో చెప్పింది. అక్బర్ తలతిప్పి "
ఆ మంచుపలక ఇప్పుడు ప్రయాణిస్తున్న వేగాన్ని లెక్కగట్టితే—
నలభై ఎనిమిది గంటలలో అది ప్రపంచ జలాలలోకి ప్రవేశిస
అనుకుంటున్నాం—!" చెప్పేడు.

"అచ్ఛా. సంతృప్తిగా తల పంకించి గులాంవలి కేసి తిరి
బేగ్. "ప్రెసిడెంట్‌సాబ్. ప్రొఫెసర్ లెక్క ప్రకారం మనకి 48 గ
వ్యవధివుంది. ఈ వ్యవధిలో మన సైనిక పటాలాన్ని సిద్ధం చేయ
కష్టం కాదు. మనకి అమెరికా సప్లయ్ చేసిన ట్రూప్ కారియర్ వి
లున్నాయి.. వాటిని సిద్ధంచేయించి మన సైనిక బృందాల్ని కదుల
గ్లేసియర్‌మీద ప్యారాచ్యూట్‌లతో దింపటం కష్టంకాదు—!"

ఈలోగా హిందూమహాసముద్రంలో వున్న మన ఆటమిక్
మెరైన్ ముంతాజ్‌ను ముందుగానే పసిఫిక్‌లోకి మరలిస్తాం. ముంతా
అండర్ వాటర్ మిస్సయిల్స్‌తోపాటు అమెరికానుండి మనం తెప్పించు
లేసర్ బాంబర్ వుంది! యిది విడుదలచేసే లేసర్ కిరణాలు ఎ
వార్ షిప్‌నయినా కట్ చేసుకుపోగల శక్తివంతమయినవి. వీటి సాయం
నీటిలో తేలుతున్న మంచుపలక క్రిందుగా మన సబ్ మెరై
తీసుకుపోయి.. మనకి కావలసిన పరిమాణంలో మంచుపలకను
బీమ్‌తో కట్‌చేసి వేస్తాం.. 1800 అడుగుల మంచు పలకను కట్‌చే
మన లేసర్ బాంబర్‌కి సెకన్ల పని— నా వుద్దేశ్యం ప్రకారం రెండు
మీటర్‌ల వైశాల్యం వున్న మంచు పలకల్ని గ్లేసియర్‌తో కట్‌చేసి
గ్లేసియర్‌నుండి వేరుచేస్తాం—!"

"కానీ—అవి అప్పటికే కరగటం ప్రారంభిస్తాయి—!" క
అన్నాడు గులాంవలి.

"తెలుసు సాబ్. అందుకు కూడా ఒక రెమిడీ వుంది—!" గ
సవరించుకున్నాడు బేగ్.



డిఫెన్స్ మినిస్టర్, నావీ చీఫ్ ఆసక్తిగా వింటున్నారు. ముస్తఫా
చాలా జాగ్రత్తగా జనరల్ చేసే మొహ కవళికలు గమనిస్తున్నాడు.

అక్బర్ జనరల్ ప్లాన్‌ను నివ్వెరపోయి వింటుంటే, జహీరా నమ్మ
లేనట్లు చూస్తోంది!

"మన శాస్త్రవేత్తలు రీసెంట్‌గా డెవలప్‌చేసిన లిక్విడ్ ప్లాస్ట్ గురించి
వినే వుంటారు.. యిది ప్రస్తుతం మన అంటార్కిటికా ఎక్స్‌పెడిషన్‌లో
మన బృందాలు వాడుతున్న కెమికల్.. యిది ద్రవ రూపంలో వుండే ఒక
రకమైన ప్లాస్టిక్.. దీన్ని మంచు పలకమీద స్ప్రే చేయగానే గట్టి పడిపోయి
ప్లాస్టిక్‌లా మారిపోతుంది ప్రస్తుతం అంటార్కిటికాలో మంచు మైదానాలలో
మన టీమ్‌లు రోడ్ల నిర్మాణానికి, హెలిపాడ్‌లకి ఈ లిక్విడ్ ప్లాస్టిక్‌ను
వుపయోగిస్తోంది ! మనం కూడా ఈ లిక్విడ్ ప్లాస్టిక్‌నే కట్‌చేసిన మంచు
పలకలమీద స్ప్రే చేయిస్తాం.. మన హెలికాప్టర్‌ల సాయంతో! ఈ లిక్విడ్
మంచు పలక పైనా, అంచులమీదా ఒక పొరలా ఏర్పడి వాతావరణంనుండి
మంచు పలకను యిన్సులేట్ చేస్తుంది. సో.. మంచుపలక పైన, అంచులు
వాతావరణానికి కరగవ్..యిక నీటిలో మునిగివుండే భాగంమాత్రం కరుగు
తుంది కానీ నీటి వుష్ణోగ్రత సహజంగా తక్కువ వుంటుంది అందుకే ఐస్
బ్లాక్ వేగంగా కరగదు. బ్లాక్‌లో అయిదు శాతం కూడా కరగకముందే
ఆ బ్లాక్‌లను బే ఆఫ్ బెంగాల్‌కి చేర్చగలం...!"

"రెండు కిలోమీటర్ల వైశాల్యం వుండే ఐస్ బ్లాక్‌లను నీటిలో బే
వరకూ ఎలా తీసుకువెళ్ళగలం?" ముస్తఫా అడిగాడు! "అందుకు మనదగ్గర
వున్న వార్ షిప్‌లన్నింటినీ వుపయోగించినా ప్రయోజనం వుండదు...!"

"నీటిలో ఐస్ బ్లాక్‌లను తోసుకు వెళ్ళటానికి వార్ షిప్‌లను
వుపయోగించదలుచుకోలేదు నేను!" గంభీరంగా అన్నాడు బేగ్.

"మరి ?" నావీ చీఫ్ అయోమయంగా అడిగాడు. "బ్లాక్‌లను బే
ఆఫ్ బెంగాల్‌కి ఎలా చేర్చుతారు...?"

"ప్రియాన్ యింజెన్స్...!" తాపీగా అన్నాడు బేగ్.

ప్రెసిడెంట్‌తో సహా అందరూ వులిక్కిపడ్డారు!

జహీరా మనసులో భయం తుఫానులా విజృంభించింది. ప్రియాన్

యింజెన్‌ల గురించి ఆమెకి తెలుసు. ఫ్లూరో కార్బన్‌తో తయారుచేయబ... ఫ్రియాన్ గేస్ ఎయిర్ కండీషన్ ప్లాంట్‌లకి మాత్రమే వుపయోగించబ... 1992వ సంవత్సరంవరకూ. ఆ తరువాత అమెరికన్ సైంటిస్ట్‌లు ఫ్రి... గేస్‌ను వుపయోగించి అంటార్కిటికాలో తమ ప్రయోగాలకి అడ్డంగా... అతి పెద్ద ఐస్ బెర్గ్‌లను దూరంలో తోసుకుపోయేందుకు ఒక యిం... రూపకల్పన చేశారు!

దీని నిర్మాణం చాలా సులభం. ఏ మంచుపలకను నీటిలో తో... పోవాలనుకుంటారో—దాని వెనుక భాగంలో ఒక సొరంగంవంటిది ... స్తారు— అందులో బిగిస్తారు ఫ్రియాన్‌యింజెన్. దీనికి శక్తివంత... ట్రయిల్ షాఫ్ట్ ఉంటుంది. యిది సొరంగంలోనుండి నీటిలో ఉన్న ... రెండు మీటర్ల ప్రొఫెల్లర్‌లకి బిగించబడి వుంటుంది. ఐస్ పలక... సొరంగంలో ఫ్రియాన్ గేస్ సిలెండర్‌లు ఉంటాయి. మంచు సొరంగం... మైనస్ డిగ్రీల టెంపరేచర్‌లో ఈ గేస్ ద్రవరూపంలో వుంటుంది. ... సన్నని నాజిల్ ద్వారా అతి ఎక్కువ ప్రెషర్‌తో నీటిలోవుండే ... ఎక్ఛేంజర్‌లకి పంప్ చేస్తారు. అతి శీతలమైన మంచులోనుండి నీటి... హీట్ ఎక్ఛేంజర్‌లలోకి వెళ్ళగానే ద్రవరూపంలోవున్న ఫ్రియాన్ గేస్... మారిపోయి శక్తిని విడుదలచేస్తుంది..ఆ శక్తి ట్రయిల్ షాఫ్ట్‌ను—ఆ ... ప్రొఫెల్లర్స్‌ను తిప్పుతుంది. గేస్‌గా మారిన ఫ్రియాన్ తిరిగి ... సొరంగంలోకి వస్తుంది— తిరిగి అది ద్రవరూపంలోకి మారిపోతు... ఇదే ప్రాసెస్ కంటిన్యూ చేయబడుతుంది. ప్రొఫెల్లర్స్ ఆగకుండా వేగ... తిరగటం ప్రారంభించి మంచుపలకను తోసుకుంటూ పోతాయి. ప్రవా... హపుంటే ఎనిమిది నుండి పదినాట్ల వేగంతో యివి ఐస్ బ్లాక్‌లను తో... పోగలవ్.

అందుకే బేగ్ ఫ్రియాన్ యింజెన్స్ అనగానే జహీరా అంత కం... పడింది!

కానీ అదే పదం డిఫెన్స్ మినిష్టర్, ముస్తఫా, నావీ చీఫ్‌ల కళ్ళ... లలో మెరుపును సృష్టించింది! విపరీతమైన ఎక్సైట్‌మెంట్‌తో ... పోసాగాయి వారి వదనాలు!



"సుపర్బ్ జనరల్.. రియల్లీ సుపర్బ్.. మీరన్నట్లు కొంచెం కష్టపడితే ఈ ప్లాన్ అమలుచేయగలం..!" ఉద్వేగంగా అన్నాడు నావీ చీఫ్.

"అవును జనరల్— మనకి వరద ఎఫెక్ట్ తగ్గించుకోవటంతో పాటు మన ఆజన్మ శత్రువు— ఇండియాను మూడొంతులు ముంచేయగలం—!" అన్నాడు డిఫెన్స్ మినిష్టరు!

ముస్తఫా మెచ్చుకోలుగా తల ఎగరేశాడు!

ఏ విధమైన భావం వెలువరించకుండా ఉన్నది కేవలం ప్రెసిడెంట్ గులాంవలి ఒక్కడే!

జనరల్ బేగ్ ఆయన అభిప్రాయంకోసం అన్నట్లు ఆయనకేసి చూశాడు.

గులాంవలి టేబుల్‌మీద ఉన్న గ్లాసులోని మంచినీళ్ల ఒకగుక్క త్రాగి, "అంటే మనం భారతదేశం మీద యుద్ధం ప్రకటించాలని మీఉద్దేశ్యం కదూ జనరల్—?" గంభీరంగా అన్నాడు!

"అవును సాబ్— కానీ ఈ యుద్ధం సైన్యంతో చేయవలసింది కాదు— మంచుతో— మంచు వరదతో!" కించిత్ ఉద్వేగంగా అన్నాడు బేగ్!

"జనరల్ మీరు చెప్పింది వినటానికి చాలా బాగుంది— కానీ— యిదంత తేలిగ్గా ఆచరించలేమని నా ఉద్దేశ్యం— గత సంవత్సరమే మనం భారతదేశంతో శాంతి ఒప్పందం చేసుకున్నాం... దాన్ని వుల్లంఘించి....!"

"ప్రెసిడెంట్ సాబ్....!" అప్రయత్నంగా కరకుదనం వచ్చింది బేగ్ కంఠంలో. "మనం శాంతి ఒప్పందం చేసుకున్నది భారతదేశానికి భయపడి కాదు. యుద్ధం జరిగితే మనదేశం దారుణంగా ఓటమిపాలుకావచ్చన్న అనుమానంతో. కానీ. ఈ పరిస్థితిలో మనకి అపజయం అన్నది కలగదు. శాంతి ఒప్పందాన్ని గౌరవిస్తూ కూర్చోవలసిన అవసరం మనకి లేదు....!"

"అవును సాబ్.. ఆసియా ఖండంలో అతి పెద్ద దేశంగా.. సకల సౌభాగ్యాలతో తులతూగుతూ మనకంటే వేగంగా అభివృద్ధి పథంలోకి దూసుకుపోతున్న మన శత్రుదేశాన్ని దెబ్బకొట్టే ఈ అవకాశం మనం

చేజార్చుకోవటం మూర్ఖత్వం అవుతుంది!" ఆవేశంగా అన్నాడు డిఫెన్స్ మినిస్టర్!

చురుగ్గా అతనికేసి చూశాడు గులాంవలి. "మన స్వార్థం కోసం లక్షలాది అమాయక ప్రజలను వరద సృష్టించి ప్రాణాలు తీయటం తెలివైన చర్య అంటారా....?"

"ముమ్మాటికీ సాబ్.. మన దేశ సౌభాగ్యం కోసం, మన ప్రజల కోసం శత్రువులను ఎంతమందిని చంపినా తప్పులేదు..." బేగ్ అన్నాడు.

"ఆల్‌రైట్... ఆ సంగతి ప్రక్కన పెట్టండి... మీరు చెప్పిన పథకం నెరవేర్చటం సాధ్యమేనంటారా ?

అసలు ఆ గ్లేసియర్ ప్రపంచజలాలలోకి వచ్చేసరికి మనం ఆ గ్లేసియర్ ముక్కలుగా విడగొట్టడం.... ప్రియాన్ యింజెన్‌ల సాయంతో హిందూ మహాసముద్రంలోకి తీసుకురావటం... అది సాధ్యమేనా...?"

"ఎందుకుకాదు సాబ్.... నా ప్లాన్‌కి ఇంకా తుదిరూపు నేను ఇవ్వ లేదు... కానీ ఇది సాధ్యమే అని ఈ దశలో కూడా నేను నిక్కచ్చిగా చెప్పగలను...?"

"మనం సైన్యాన్ని అంటార్కిటికాకి తరలిస్తే ఇండియన్ గవర్న మెంట్ పసిగట్టదా... మన ప్లాన్‌ను వారు గ్రహిస్తే మనకంటే ముందే ఆత్మరక్షణకోసం వారు దాడి చేయారా..? ఐస్ బ్లాక్‌లను వారి దేశ తీరానికి తీసుకువెళ్ళేలోపే వారు ప్రతిఘటించరా?"

"వారికి అంత సమయం మనం ఇవ్వం. ?" తాపీగా అన్నాడు బేగ్. మన సబ్ మెరైన్ గ్లేసియర్ అడుగున చేరటం వారు గ్రహించలేరు. మన ట్రూప్ కారియర్‌లు గ్లేసియర్ మీదకి చేరుకోవటానికి కారణం వారు వూహించలేరు.... జరిగేదేమిటో వాళ్ళకి అర్థమయ్యేలోపే మన పథకం వారు ఆపలేని దశకి చేరుకుంటుంది నిస్సహాయంగా వుండిపోవటం తప్ప భారతదేశం మనల్ని ఏ విధంగానూ అడ్డుకోలేదు...!"

"అయినా సరే... మీ పథకంలో చాలా లూప్‌హోల్స్ వున్నాయని నేను భావిస్తున్నాను జనరల్.. యిప్పుడే శాంతి నెలకొంటున్న మన రెండు దేశాలు మన పథకంతో మళ్ళీ శత్రుత్వంలోకి దిగుతాయి! చాలా సంవత్స



రాలుగా ఈ శత్రుత్వం వల్లనే ఆయుధాలకి యిచ్చిన ప్రాముఖ్యత మనం ఆహారానికి యివ్వలేదు. ఫలితంగా కేవలం సైనికపరంగా తప్ప.... మరే విధంగానూ మన దేశం ఎదగలేకపోయింది.... నాకీ పథకం యిష్టం లేదు.. !" గులాంవలి అసహనంగా తలాడిస్తూ అన్నాడు.

"మాఫ్‌కర్నా ప్రెసిడెంట్ సాబ్.. నా పథకంమీద పార్లమెంట్ ఓటింగ్ జరిగితే.. బావుంటుందనుకుంటున్నాను....!" గంభీరంగా అన్నాడు బేగ్!

"జనరల్ బేగ్..!" అరిచినట్లు అన్నాడు ప్రెసిడెంట్ గులాంవలి!

"మీకు గుస్సా తెప్పిస్తే మన్నించాలి సాబ్.. నా దేశంకోసం, నా ప్రజలకోసం తప్ప మరి దేనికోసం ఆలోచించటం నాకు అలవాటు లేదు... నా దేశానికి మేలు జరగబోయే నా ప్లాన్‌ను పార్లమెంట్ కూడా తిరస్కరిస్తే నా పథకంలో లోపముందని ఒప్పుకుంటాను... లేదంటే...!" అర్థోక్తితో ఆగాడు బేగ్!

అతని వుద్దేశ్యం అర్థమయింది గులాంవలికి. పాకిస్తాన్ ప్రెసిడెంట్‌గా తను సర్వ సామ్రాజ్యాధిపతి. అయినా, తన అధికారానికి కూడా హద్దులు వున్నాయి పార్లమెంట్‌లో మూడొంతుల మంది ఆమోదించిన ఏ ప్రతిపాదన అయినా.. తను తిరస్కరించటం కుదరదు... పదవినుండి తప్పుకోవటం కంటే కాదని తనేం చేయలేడు.

పార్లమెంట్ సభ్యులలో సగం పైగా సైన్యానికి మద్దతు నిచ్చే వాళ్ళు... ఇండియా అంటే గిట్టనివాళ్ళు వున్నారు.... బేగ్ ప్రతిపాదన పార్లమెంట్‌లో పెడితే వారు తప్పకుండా బేగ్‌కి అనుకూలంగా ఓట్ చేస్తారు....మిగిలిన వారిలో చాలామంది బేగ్ ప్రతిపాదనను బలపరచవచ్చు, శాంతిని కోరుకునే అతికొద్ది తనలాంటి పార్లమెంట్ మెంబర్స్ వ్యతిరేకించినా... టోటల్‌గా బేగ్ పథకం అమలుపరచటానికి అంగీకరించక తప్పని స్థితి వస్తుంది.

బేగ్ తనను ఎక్కడ నొక్కాలో అక్కడ నొక్కాడు!

ఒక నిర్ణయానికి వచ్చాడు గులాంవలి! సరే.... మీ ప్రతిపాదన

పార్లమెంట్‌కి కూడా నివేదిస్తాను.... ఈ పథకం ఎంతవరకూ అమలు పరచదగిందో పార్లమెంట్ సభ్యులే కూడా నిర్ణయించుకోవాలి... దీనివల్ల మనకి లాభమే జరుగుతుందో... నష్టమే వస్తుందో పార్లమెంట్ తీసుకునే నిర్ణయానికే వదలివేస్తున్నాను...!" నిదానంగా అన్నాడాయన.

"షుక్రియా సాబ్.. వెంటనే పార్లమెంట్ అత్యవసర రహస్య సమావేశం ఏర్పాటు చేయించి నా ప్రతిపాదన వారికి నివేదిస్తే మంచిది... ఈలోగా నా బెటాలియన్‌లను రెడీ చేయించివేస్తాను... పార్లమెంట్ ప అంటే ఆ క్షణమే నా పథకం అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాను.... !"

తలపూపి లేచాడు గులాంపలి. అందరూ లేచి నిలబడ్డారు. ప్రె డెంట్ నిష్క్రమించాక బేగ్ అక్బర్‌కేసి చూచాడు. "ప్రొఫెసర్ పథకంలో మీ ఇద్దరితోనూ చాలా అవసరం ఉంటుంది. అందుకే యిద్దరూ ఈ క్షణంనుండి నాతోనే వుండాలి.. గ్లేసియర్ గురించి నా కావలసిన వివరాలు ఎప్పటికప్పుడు నాకు అందిస్తూ వుండాలి...!" అన్నాడు!

అక్బర్ తటపటాయించాడు! జనరల్ సాబ్. గ్లేసియర్ గురించి నాకంటే జహీరాకే బాగా తెలుసు... ప్రస్తుత పరిస్థితులలో మన దేశ సరిహద్దు లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకి చేర్చటానికి చేసే ప్రయత్నాలకి నే ఎటెండ్ కావటం అత్యవసరం... గ్లేసియర్‌కి చెందిన వివరాలు జహీరా కంటే ఎక్కువగా నేను యివ్వలేను. జహీరాను మీతో వుంచుకోండి... నేను నా విధులకి ఎటెండ్ అయ్యేందుకు అనుమతించండి..!" వినయంగా అన్నాడు.

బేగ్ క్షణం ఆలోచించాడు "సరే.. మీరు వెళ్ళండి.. కానీ ఒక్క విషయం.. నా పథకం వివరాలు ఏ ఒక్కటీ బయటికి రాకూడదు.. ఎక్కడా పొక్క కూడదు.. అలా జరిగిన మరుక్షణం ...!"

"ఈ పథకం గురించి ఒక్క ముక్క కూడా ఎక్కడా ఎవరితో అనను సాబ్....!"

"అచ్ఛా.. మీరు వెళ్ళవచ్చు..!" క్లుప్తంగా అన్నాడు బేగ్!



అక్బర్ సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

బేగ్ జహీరాకేసి తిరిగాడు. "జహీరా.. నీతో గ్లేసియర్ గురించి మాట్లాడాలి. మనం మేప్ రూమ్‌లోకి వెడదాం పద....!" అన్నాడు.

జహీరా పాలిపోయిన వదనంలోకి చిరునవ్వు బలవంతాన రప్పించుకొని "అలాగే సాబ్....!" అంది.

అందరూ అక్కడినుండి మేప్ రూంలోకి బయలుదేరారు

భారతదేశంలో కొన్ని లక్షలమంది ప్రాణాలు తీసే ఒక భయంకర వినాశనానికి ఆ క్షణంలో అక్కడ బీజం పడి వేగంగా మొలకెత్తటం ప్రారంభించింది !!

* * * * *

నిగమ ఆవులింతను అతి కష్టంమీద ఆపుకొని చేతికివున్న వాచ్‌లోకి చూసుకుంది. తెల్లవారుఝామున మూడుగంటలయింది! అంటార్కిటికాలోని గ్లేసియర్‌మీద సబ్‌జీరో టెంపరేచర్‌లో ఈదురుగాలులు వీస్తూనే వున్నాయి. కానీ ఆ డ్రిల్లింగ్ హట్ మాత్రం వెచ్చగావుంది!

గ్లేసియర్‌లోని మినరల్స్ వెలికితీసే ప్రయత్నాలలో శాంపిల్స్ సేకరించేందుకు వుపయోగించే ఆఫ్ షోర్ డ్రిల్లింగ్ రిగ్ వున్న ఆ ప్లాస్టిక్ హట్ పెద్ద వెడల్పు ఏం లేదు. లోపల ఎత్తయిన డ్రిల్ బ్రిడ్జ్.. దానిమీద గరగరా శబ్దం చేస్తూ తిరుగుతున్న రిగ్ కనబడుతున్నాయి రిగ్‌ను పని చేయిస్తున్న కంప్రెషర్‌ను తిప్పుతున్న డీజిల్ యింజెన్‌తోపాటే చిన్న జనరేటర్ కూడా తిరుగుతూ లైటింగ్‌ను, హీటింగ్‌ను యిచ్చే పరికరాలకి విద్యుత్ సరఫరా చేస్తోంది!

యిద్దరు రిగ్ ఆపరేటర్స్ నిశ్శబ్దంగా తిరుగుతున్న రోటర్‌ను చూస్తున్నారు!

నిగమతోపాటు మిత్రా కూడా అక్కడే వున్నాడు. ఫ్లాస్క్‌లో వేడి టీని రెండు కప్పుల్లో పోసి ఒక కప్పు ఆమెకి యిచ్చి రెండవది తను చేత్తో

పట్టుకుని సిప్‌చేస్తూ డయల్‌కేసి చూశాడతను! 1200 అడుగులు చూపిస్తుంది అది !

సాధారణంగా అంటార్కిటికాలో భూగర్భ సంపదకోసం జరిగే అన్వేషణలో 600 అడుగులకి మించి శాంపిల్ డ్రిల్ చేయవలసిన పనిలేదు. ఆ లోతులో వచ్చే శాంపిల్‌ను లాబ్ టెస్ట్‌చేసి చూస్తే ఆ ప్రదేశంలో ఏమయినా ఇంధన నిల్వలు వున్నదీ లేనిదీ తెలిసిపోతుంది.. ఆ తరువాత శాంపిల్ యిచ్చే వివరాలనుబట్టి యింకా డ్రిల్ చేస్తారు. కానీయిప్పుడు అంత లోతుకి నిగమ ఎందుకు డ్రిల్‌చేసి శాంపిల్ తీసుకోవాలనుకుంటుందో అతనికి అర్థంకాలేదు.

నిగమ తదేకంగా డ్రిల్‌ను చూస్తూ కూర్చునివుంది.

"యింకా ఎంత డెప్త్ వరకూ వెడదామనుకుంటున్నావ్ నిగమా..!" అడిగాడు మిత్రా!

"మరో ఆరువందలు—!"

"ఎర్త్. క్రస్ట్ శాంపిల్ తీస్తే మనం తెలుసుకోగలం—!" కుతూహలంగా అడిగాడతను.

నిగమ తల విదిలించింది. "నాకు ఒక చిన్న అనుమానం వుంది మిత్రా.. అది క్లియర్ చేసుకోవాలి. అందుకే ఈ డ్రిల్లింగ్..!" నిదానంగా అందామె!

ఫర్‌దర్‌గా మరింత ప్రెస్ చేయలేకపోయాడు మిత్రా. అకారణంగా ఆమె ఈ పనికి పూనుకోదు. అందుకు ఏదో కారణం వుండివుంటుంది. మరోగంట ఆగితే అదే తెలుస్తుంది! సిగరెట్ వెలిగించుకొని యిన్సులేటెడ్ విండో గ్లాస్‌లోనుండి బయటికి చూచాడు మిత్రా. బయట మంచు దుమారం రాను రానూ తీవ్రమవుతుంది తప్ప.. తగ్గే సూచనలు కనబడటంలేదు!

గంట గడచింది! రిగ్‌మీది బెల్ సున్నితంగా మ్రోగసాగింది! డ్రిల్ డయల్ 1800 అడుగుల లోతుకి వెళ్ళినట్లు రీడింగ్ చూపిస్తోంది.

నిగమ రిగ్ ఆపరేటర్‌కి సైగ చేసింది! డ్రిల్ శాంపిల్ కలెక్టర్ యూనిట్ ఆన్ చేశాడతను!

మళ్ళీ సమయం గడవసాగింది! డ్రిల్ ఎండ్‌లో వుండే ట్యూ



ట్యూబ్‌లు శాంపిల్‌ను కలెక్ట్ చేసుకున్న తరువాత డ్రిల్ పైకి రావటం ప్రారంభించింది!

నిగమ అసహనంగా వెయిట్ చేయసాగింది!

రెండు గంటల తరువాత డ్రిల్ శాంపిల్‌ను బయటికి తీసింది!

నిగమ ఆత్రంగా ఆ శాంపిల్‌ను చూసింది. చిక్కని మెత్తని బురద వంటిది వుంది శాంపిల్ ట్రేలో! నిగమ చేతితో దాన్ని ముట్టుకు చూసింది! శాంపిల్ వెచ్చగా వుంది! నిగమ భృకుటి ముడివడింది! చేతికి అంటుకున్న శాంపిల్‌ను వాసన చూసిందామె!

ఘాటు వాసన.. గంధకపు వాసన—!!

నిగమ వదనం పాలిపోయింది .!

మిత్రా కూడా శాంపిల్‌ను స్మెల్‌చేసి "మైగాడ్ సల్ఫర్—!?" అన్నాడు.

"మిత్రా.. ఈ శాంపిల్‌ను మన లాబ్‌కి వెంటనే పంపాలి.. దీన్ని ఎనలయిజ్ చేసి రిపోర్ట్‌ను వెంటనే పంపమని కెమికల్ ఎనలిస్ట్‌కి ఫోన్‌చేసి చెప్పు.. క్విక్... !!" అంది నిగమ.

మిత్రా హడావుడిగా శాంపిల్‌ను కిట్‌లోకి నింపి సీల్ చేయసాగాడు.

నిగమ పచ్చగావున్న ఆ బురదకేసే దీర్ఘంగా చూడసాగింది. తన అనుమానం నిజమే..గ్లేసియర్ అడుగునవున్న గంధకపు పొరలు యాక్టివేట్ అవుతున్నాయి.. ఆ శాంపిల్‌లో లావా సింప్టమ్స్ కూడా వుండవచ్చు...! అదే నిజమయితే.. గ్లేసియర్ పసిఫిక్‌లో చేరిన తరువాత కరగటానికి కనీసం రెండు నెలలు టైమ్ తీసుకుంటుందని అనుకున్న తన అంచనా తారుమారు అవుతుంది.. గంధకపు పొరలు కరిగి విపరీతమైన వుష్ణం గనుక విడుదల అయితే 1800 అడుగుల మందంవున్న గ్లేసియర్ కరిగిపోవటానికి రోజులు కూడా కావు.. గంటలు చాలు! అంటే సముద్రపు మట్టాలు నిదానంగా పెరగవ్.. ఒకేసారి.. హఠాత్తుగా పెరుగుతాయ్..! సముద్రం వరదకి గురవుతుంది చాలా వేగంగా...!! కొన్ని కోట్లమంది ప్రాణాలు హరించేందుకు గ్లేసియర్ వువ్విళ్ళూరుతోంది.. అది తథ్యం!!

* * * * *

సరిగ్గా అదే సమయంలో పాకిస్తాన్ ప్రెసిడెంట్ భవనంలో ము భాగాన వున్న విశాలమైన తోటలో ఒక గుల్ మొహర్ పొద దగ్గర నిలబ ఆకాశంలోకి చూస్తోంది జహీరా!

సుమారు గంట క్రితం జనరల్ బేగ్ మాప్ రూంలో ఆమె రక రకాల ప్రశ్నలకి సమాధానాలు యిచ్చిన తరువాత వదిలిపెట్టేశా బేగ్! ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏదో ఒక నిర్ణయం తీసుకు వరకూ ఆమె అక్కడే వుండవలసి వస్తుందని ముందే చెప్పాడతను!

ఆమె ఆ విషయాన్ని అంతక్రితమే అక్బర్ కి ఫోన్ చేసి చెప్పిం ఆమెకి తెలుసు.. తనను ఈ పథకంలో బేగ్ యిమిడ్చాడని.. గ్లేసి గురించి తనకి తెలిసిన టెక్నికల్ యిన్‌ఫర్మేషన్ అతనికి ఆపరేషన్ అత్యంతావశ్యకమనీ.. అంతేకాదు. తను ప్రస్తుతం ఒక గౌరవ బందీ కూడా తెలుసు!

తను ఎవరితో మాట్లాడినా, ఎవరికి ఫోన్ చేసినా అది రహస్యం మానిటర్ చేయబడుతుందనీ తెలుసు.. తను ఈ పథకం గురించి ఎవ వారితో యథాలాపంగా చెప్పటానికి ప్రయత్నించినా.. ఫలితం తీవ్ర వుంటుందనీ తెలుసు!

అయినా. జహీరా మనసులో ఆలోచనలు వేగంగా కదులు వున్నాయి!

బేగ్ పథకం నెరవేరేందుకు 90 శాతం అవకాశాలున్నాయని ఆ ముందే గ్రహించింది. ఒకవేళ ఆ భయంకరమైన ఆపరేషన్ను సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించగలిగితే లక్షలాది అమాయక ప్రజలు రక్కసి కోరల్లో నిహతులవుతారు! ఎంత దారుణమైన పథకం అది!

చూస్తూ చూస్తూ, తనకు తెలిసే యింత దారుణం జరగబోతుం మానవతావాదిగా యీ పథకాన్ని వ్యతిరేకించకుండా వుండలేదు జహీ

కానీ.... ఆమె ఆ అభిప్రాయం వెలిబుచ్చిన మరుక్షణం ప్రపంచం ఆమెను మరిచిపోయేలా చేయగలడు బేగ్..!" అందుకే తీవ్ర ఆలోచిస్తోంది జహీరా!



ఏం చేయాలి...? ఈ మారణహోమం అమలు జరగకుండా ఎలా అడ్డుకోవాలి ?

పాలెస్ ముందు తోటలో అక్కడక్కడ గార్డులు వున్నారు.. కానీ ఆమె ప్రత్యేక అతిథి కావటంతో ఆమె గురించి పెద్దగా పట్టించుకోవటం లేదు. బలమైన యినుప గేట్ దగ్గర గుర్రాలమీద రైఫిల్స్‌తో విగ్రహాల మాదిరి వున్నారు ప్రెసిడెన్షియల్ గార్డ్స్!

బేగ్ తన సహచరులతో మంతనాలకి వెళ్ళాడు. గదిలో ఒంటరిగా కూర్చోలేక తోటలోనికి వచ్చిందామె. తోటలో చల్లటి గాలులుగాని, కమ్మటి పూల వాసనలుగాని అనుభవించే మూడ్ లేదు.

ఏం చేయాలి..? ఎలా ఈ పథకం అమలు కాకుండా ఆపాలి.. ఎవరి సాయం తీసుకోవాలి.? తనకి ఎవరు సాయం చేయగలరు....?

జహీరా చెయ్యి అప్రయత్నంగా మెడమీద పడింది!

మెడలో అందంగా మెరుస్తున్న లాకెట్.! తననుండి తప్పనిసరి పరిస్థితులలో విడిపోతూ తన రక్షణకి లలిత్ యిచ్చిన కానుక... మైక్రోచిప్ ట్రాన్స్‌మిటర్ రహస్యంగా అమర్చబడిన లాకెట్.. తను అత్యవసర పరిస్థితిలో యాక్టివేట్ చేసి మెసేజ్ పంపితే సరిహద్దుల్లో రహస్యంగా వున్న ఒక మిలటరీ కమ్యూనికేషన్ యాంటెన్నా ద్వారా ఆ మెసేజ్ అందుతుందని లలిత్ చెప్పిన పరికరం....!

ఒక్కసారిగా జహీరా కనులు మెరిశాయి. లాకెట్‌ను మెడలోనుండి తీసి పరీక్షగా చూసింది. అది మైక్రో చిప్ ట్రాన్స్‌మిటర్ అని స్వయంగా లలిత్ చెప్పాడు గనుక నమ్మగలిగింది. లేదంటే అది ఒక సాధారణ ఆభరణమే అని తనూ నమ్మేది. తను మిలటరీ, యింటెలిజెన్స్ అధికారులలా!

దాని సాయంతో యిక్కడ జరుగుతున్న కుట్ర గురించి లలిత్‌కి చెప్పవచ్చు. ఎవరికీ అనుమానం కలగకుండా.. యిక్కడినుండి అతనితో కమ్యూనికేట్ చేయవచ్చు

జహీరా గుండె వేగంగా కొట్టుకోసాగింది. తన చేతిలోని లాకెట్‌ను

పరీక్షగా చూసిందామె. ముస్లీమ్‌ల పవిత్ర చిహ్నం అర్థ చంద్రుడు అంద చెక్కబడివుందా లాకెట్ మీద. అర్ధ చంద్రుడిలో ఒంటరి చుక్క!

ఆ చుక్కను నొక్కిన క్షణంనుండి దానిలోని ట్రాన్స్‌మిటర్ చేయటం ప్రారంభిస్తుందని లలిత్ చెప్పాడు. అది నిజంగా పనిచేస్తుం లేదో తనెప్పుడూ ఆలోచించలేదు. లలిత్ మీద తనకివున్న అపార కంతో అతను కోరిన విధంగా అది మెడలో వేసుకోవటంతప్ప— ిజినై నిటి గురించి తన కెప్పుడూ అనుమానం రాలేదు.

ఇంత చిన్న పరికరంలోవున్న అతి చిన్న ట్రాన్స్‌మిటర్ మెసేజ్‌ని లలిత్‌కి అందిస్తుందా?

వణకుతున్న చేతిని అదుపులో పెట్టుకుని వంటరి చుక్కను చూ వ్రేలుతో నొక్కిందామె!

లాకెట్‌లో ఎటువంటి మార్పు కనబడలేదు. కానీ దాని లోపల నికెల్ కాడ్మియా సెల్ పనిచేయటం ప్రారంభించి మైక్రో ట్రాన్స్‌మిట పని చేయించటం ప్రారంభించింది.

చిన్నగా గొంతు సవరించుకుంది జహీరా... "లలిత్.... జహీరాని.... ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ గార్డెన్‌లోనుండి మాట్లాడుతున్నా యిక్కడ గంట క్రితమే ఒక సమావేశం జరిగింది...!" సన్నని కంఠ ఆ లాకెట్‌ను నోటి దగ్గర పెట్టుకుని చెప్పసాగిందామె వివరంగా!

ఆమె శరీరం భయం, ఎక్సయిట్‌మెంట్‌ల వల్ల సన్నగా తుంది! చాలా వేగంగా క్లుప్తంగా బేగ్ ప్లాన్ వివరించింది ఆమె. పథకాన్ని ప్రెసిడెంట్ పార్లమెంట్ ముందు పెట్టబోతున్నాడని... ప్లాన్‌ను పార్లమెంట్ ఆమోదించిన పక్షంలో బేగ్ తన సైన్య అత్యంత సమర్థులయిన స్నోకేట్స్ దళాన్ని అంటార్కిటికా పంపే ఏ చాలా వేగంగా చేయించేందుకు రెడీ అవుతున్నాడని వివరించింది. లక్షలమంది ప్రాణాలు వరదనీటిలో పోకుండా రక్షించే ఏర్పాట్లు చే మని అతన్ని వేడుకుంది

సరిగ్గా అప్పుడే ప్యాలెస్ వరండాలోకి వచ్చాడొక గార్డ్!

"మేమ్ సాబ్... జహీరా మేమ్ సాబ్...!" తోటలోకి



పెద్దగా పిలిచాడు అతను. "ఎక్కడున్నారు— జనరల్ బేగ్ మిమ్మల్ని కేకేస్తున్నారు—!"

ఉలిక్కిపడి తల తిప్పిందామె. గుల్‌మొహర్ పొదచాటున వుండటంతో ఆమె గార్డ్ కంటపడలేదు, "వస్తున్నాను—!" పెద్దగా చెప్పి మళ్ళీ గొంతు తగ్గించి "లలిత్.. నాకు చేతనయిన సాయం చేస్తున్నాను— నువ్వు ఆలస్యం చేయవద్దు— ప్లీజ్—!" చెప్పి వంటరి నక్షత్రం మరోసారి నొక్కిందామె!

దానిలో ట్రాన్స్‌మిషన్ ఆగిపోతుందని ఆమెకి తెలుసు.

లాకెట్ మామూలుగా మెడలో వేసుకొని గబగబా వరండాకేసి వచ్చిందామె!

"మేమ్ సాబ్.. ఎక్కడికి వెళ్ళారు— జనరల్ బేగ్ మీకోసం రెండుసార్లు అడిగేరు అప్పుడే—!" అన్నాడు గార్డు!

"ఎక్కడికి లేదు— లోపల బాగా వుక్క బోస్తుంటే— తోటలో కాలక్షేపంగా తిరుగుతున్నాను— జనరల్ సాబ్ ఎక్కడున్నారు—?" మామూలుగా అంటూ లోనికి నడిచిందామె.

* * * *

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అధికారిక భవనంలో గెస్ట్ రూంలో కూర్చుని వున్నాడు అడ్మిరల్ జ్ఞానమూర్తి! ఆయన అక్కడికి చేరుకుని గంట అయింది. అక్కడికి బయలుదేరే ముందే అప్పాయింట్‌మెంట్ ఫిక్స్ చేసు కున్నాడతను. అక్కడికి చేరుకున్న తరువాత అందిందతనికి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ మానిపులేక్ చేస్తున్న కమ్యూనికేషన్ సెంటర్‌నుండి రహస్య సమాచారం! అది తెలిసిన దగ్గరనుండి మరింతగా ఆందోళన పెరుగుతుంది ఆయనలో!

ప్రెసిడెంట్ దేశ రక్షణకి సంబంధించిన అతి ముఖ్యమైన సమావేశంలో వుండటంతో అతనికి వెయిట్ చేయక తప్పటంలేదు. నిగమునుండి గంట క్రితమే ఫోన్ వచ్చింది. తను ఐస్ షెల్ఫ్ డ్రిల్ చేసి చూశానని

యాక్టివేటిక్ సల్ఫర్ డిపాజిట్ షెల్ఫ్ ఆరుగుభాగంలో అధిక మొత్తం
ఉష్ణం విడుదల చేస్తున్న ఆధారాలు కనిపించాయని చెప్పిందామె.

దాని ఆధారంగా జ్ఞానమూర్తి వూహాలు పూర్తి ఆకారాన్ని సం
రించుకున్నాయ్.

సల్ఫర్ డిపాజిట్ ఏక్టివేట్ అవుతుందంటే షెల్ఫ్ కరిగే వే
క్రమంగా పెరిగిపోయే అవకాశం వుంది. వాతావరణపు వేడివల్ల నె
మెల్లిగా కరుగుతుందన్న తన అభిప్రాయం అతను మార్చుకోక తప్ప

అ సల్ఫర్ హఠాత్తుగా ఉష్ణం విడుదల చేస్తే షెల్ఫ్ చాలా వేగ
కరిగిపోయి సముద్రాలు సడెన్ ఫ్లడ్‌కి గురికావచ్చు.. తీర ప్రాంతా
ప్రజలను రక్షించే అవకాశాలు కూడా తమ చేజారిపోవచ్చు!

గదిలోకి ప్రెసిడెంట్ సెక్రటరీ వచ్చేడు. "మరో అరగం
అడ్మిరల్.. సమావేశం పూర్తికాగానే ప్రెసిడెంట్ మిమ్మల్ని కలసుకుం
—!" చెప్పేడతను.

జ్ఞానమూర్తి తీవ్రంగా చూశాడు "రక్షణ సమావేశం నిర్వహ
ప్రెసిడెంట్‌కి నేను అతి ముఖ్యమైన విషయం చెప్పాలి మిస్టర్ సెక్రట
నేను ఖచ్చితంగా మరో అయిదు నిమిషాలలో ప్రెసిడెంట్‌ని కలుసుకో
అలా జరగకపోతే నేనే స్వయంగా కాన్ఫరెన్స్ రూంలోకి వెళ్ళట
నిర్ణయించుకున్నాను—!" ఖంగున అన్నాడతను.

అర్థంకానట్లు చూశాడు సెక్రటరీ, "మీరింతగా ఎందుకు తొందర
తున్నారో అర్థంకావటంలేదు అడ్మిరల్. పాలసీ మీటింగ్ మధ్యలో డిస్ట
చేస్తే ప్రెసిడెంట్ క్షమించరు...!"

"హెల్ విత్ హిస్ పాలసీ మీటింగ్....నేను చెప్పబోయే విష
వినటం ప్రెసిడెంట్ ఆలస్యం చేసేకొద్దీ.. దేశానికి ప్రమాదం అధిక
తూనే ఉంటుంది. అందుకు దేశం ప్రెసిడెంట్‌ను క్షమించదు— గో
సన్.... ప్రెసిడెంట్‌తో ఈ క్షణంలోనే నేను మాట్లాడాలి..నీకు చేతన
అనుమతి సంపాదించు.. లేదంటే నేనే ప్రయత్నిస్తాను... !" గం
అన్నాడు జ్ఞానమూర్తి.



సెక్రటరీ తటపటాయించాడు. జ్ఞానమూర్తికి ప్రభుత్వంలో వున్న పలుకుబడి తెలుసు అతనికి. కానీ క్రొత్త ప్రెసిడెంట్ అతని తొందర పాటును ఎలా రిసీవ్ చేసుకుంటాడో తెలియదు!

"ఆల్‌రైట్ అడ్మిరల్... ట్రయ్ చేస్తాను ప్లీజ్ వెయిట్....!" గదిలోనుండి హడావుడిగా వెళ్ళిపోయాడతను.

అసహనంగా ఛెయిర్‌లో కదులుతూ కూర్చున్నాడు జ్ఞానమూర్తి!

సరిగ్గా అయిదు నిమిషాల తరువాత తిరిగి వచ్చాడు సెక్రటరీ. "ప్రెసిడెంట్ మిమ్మల్ని కలుసుకోవటానికి అంగీకరించారు. కానీ మీ అప్పాయింట్‌మెంట్ టైం అరగంట నుండి అయిదు నిముషాలకి తగ్గించి వేశారు....!"

"డోంట్ బాదర్.... నాకు ఒక నిమిషం చాలు. ఆ తరువాత ప్రెసిడెంట్ ఆ టైమ్ పొడిగించుకుంటూ పోతాడు. కమాన్....!" లేచి గబగబా అడుగులు వేశాడతను!

కాన్ఫరెన్స్ హాలువరకూ తీసుకువెళ్ళి డోర్‌మీద ఓన్నగా తట్టి, వెళ్ళమన్నట్లు సైగచేశాడు సెక్రటరీ...! అడ్మిరల్ డోర్ నెట్టుకుని లోనికి అడుగుపెట్టాడు!

పొడుగాటి టేబిల్ చివర్న ఛెయిర్ కూర్చుని వున్నాడు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా.

టేబిల్‌కి యిరువైపులా కూర్చుని వున్నారు ప్రభుత్వంలో ముఖ్యులైన అధికారులు!

వారిలో హోమ్, డిఫెన్స్ మినిస్టర్‌లు మాత్రమేకాదు, ప్రెసిడెంట్ మిలిటరీ ఎడ్వయిజర్. RAW చీఫ్ డైరెక్టర్, సి.బి.ఐ డైరెక్టర్, త్రివిధ దళాధిపతులు కూడా వున్నారు. సెక్రటరీలు అసిస్ట్ చేయని అత్యంత రహస్య సమావేశం అది!

అడ్మిరల్‌ను అసహనంగా చూస్తూ "వాట్సద మేటర్ అడ్మిరల్... వై కేన్ట్ యు వెయిట్ ఫర్ ఏన్ అవర్, వై హావ్ యు ఆస్క్‌డ్ టు బ్రేక్

దిస్ యింపార్టెంట్ మీటింగ్...!" తెచ్చిపెట్టుకున్న శాంతంతో అడిగాడు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా!

* * * * *

హిందూమహాసముద్రంమీదుగా INN కమ్యూనికేషన్ ప్లేయిన్ దూసుకుపోతోంది.

క్యాబిన్‌లో లలిత్ ఒక్కడే కంప్యూటర్‌ముందు కూర్చుని ఎనాలిసిస్ తయారు చేస్తున్నాడు. సరిగ్గా అప్పుడే మ్రోగింది వీడియోఫోన్! కంప్యూటర్ లాక్ అవుట్ చేసి ఫోన్ ముందుకు వచ్చి కాల్ రిసీవ్ చేసుకున్నాడు లలిత్! స్క్రీన్‌మీద ఆర్మీ యూనిఫాంలో వున్న కల్నల్ ప్రత్యక్షమయ్యాడు!

"గుడ్మార్నింగ్ మిస్టర్ లలిత్... రెండు గంటల క్రితం పాకిస్తాన్ నుండి ఒక మైక్రో ట్రాన్స్‌మిటర్ మెసేజ్‌ని మేం రిసీవ్ చేసుకున్నాం.... అది మీ పేరిట వుంది....!"

"పాకిస్తాన్‌నుండి నాకు మెసేజా...!?" అప్రయత్నంగా అన్నాడు లలిత్. వెంటనే గుర్తువచ్చింది జహీరాకి తను యిచ్చిన మైక్రోట్రాన్స్‌మిటరు లాకెట్.

"కల్నల్.. ఏమిటా మెసేజ్....!?" ఆత్రంగా అడిగాడు లలిత్!

"మెసేజ్‌ని మేం రికార్డ్ చేశాం మిస్టర్ లలిత్.. యధాతధంగా ట్రాన్స్‌మిట్ చేస్తున్నాం... రిసీవ్ చేసుకోండి. గుడ్‌లక్....!" కల్నల్ రూపం మాయమైపోయింది. ఆడియోలైన్ మాత్రం లైన్‌గానే వుంది.

క్షణం గరగర శబ్దం తరువాత వినబడింది ఆ కంఠం. "లలిత్ నేను జహీరాని. ప్రెసిడెన్షియల్ పాలెస్ నుండి మాట్లాడుతున్నాను...!"

లలిత్ ఆమె కంఠం వినగానే అప్రయత్నంగా రికార్డ్ బటన్ నొక్కాడు. ఆమెమాటలు వీడియోఫోన్‌కి అనుసంధానించబడిన రికార్డర్‌లో రికార్డ్ అవసాగాయి

జహీరా చెపుతున్న వివరాలు వింటుంటే లలిత్ శరీరంమీద చీమలు ప్రాకుతున్న భావనతో శరీరం జలదరించసాగింది. పది నిమిషాల తరువాత జహీరా చెప్పటం ముగించింది!



"మిస్టర్ లలిత్. ఈ మెసేజ్‌ని మీతోపాటు అడ్మిరల్ జ్ఞానమూర్తికి కూడా పంపాము. ప్రస్తుత పరిస్థితులలో ఈ విషయం అడ్మిరల్‌కి తెలియ పరచటం మంచిదని మా వుద్దేశ్యం...!" కల్నల్ కంఠం వినబడింది.

లలిత్ మొహం అకస్మాత్తుగా ఎర్రబడింది. జహీరాతో తనకి స్నేహం వున్న సంగతి జ్ఞానమూర్తికి చూచాయగా తెలుసు... ఈ మెసేజ్ వింటే తమ మధ్య వట్టి స్నేహంమాత్రమే లేదని ఆ వృద్ధుడు సులభంగానే గ్రహించగలడు. అనీజీగా కదిలాడు లలిత్!

"గుడ్‌బై మిస్టర్ లలిత్....!"

"థేంక్యూ కల్నల్.. బైదబై.. పాకిస్తాన్‌నుండి మెసేజ్ రావచ్చు.. మీరు ఎలర్ట్‌గా...!"

"మేం ఎప్పుడూ ఎలర్ట్‌గానే వుంటాం మిస్టర్ లలిత్...!"

"థేంక్యూ ఒన్స్ ఎగైన్...."

కమ్యూనికేషన్ కట్ అయిపోయింది!

లలిత్ రికార్డర్ బటన్ ఆపి రీప్లేనొక్కాడు. టేప్ రివైండ్ అవుతుండగా సిగరెట్ వెలిగించుకున్నాడు. ముప్పయ్ సెకన్ల తరువాత మళ్ళీ జహీరా కంఠం స్పీకర్‌లోనుండి వినబడసాగింది

ఆమె చెపుతున్న ఒక్కోమాటా మెదడులో యింకుతుంటే లలిత్ వదనం గంభీరంగా తయారవసాగింది.

జనరల్ బేగ్ గురించి బాగా తెలుసు! విపరీతమైన తెలివితేటలు మాత్రమే కాదు రకరకాల నక్కజిత్తులు ప్రదర్శించటంలో ఘనాపాటి బేగ్! ఐస్ బెర్గ్‌ను ఆయుధంగా ఇండియామీద రహస్య యుద్ధానికి అతను వేసిన ప్లాన్ వింటుంటేనే మతిపోతోంది!

బేగ్ ప్లాన్ సాధ్యమేనా అని ఆలోచించి బుర్ర పాడుచేసుకో దలచుకోలేదు లలిత్.

బేగ్ పథకం నెరవేర్చటం కష్టమేకాని అసాధ్యంకాదు. ప్రియూన్ యింజెన్స్ ప్రయోగించి పెద్ద పెద్ద ఐస్ బెర్గ్‌లను ఇండియా తీరంవరకూ తీసుకుని వచ్చి వాటిని ప్రేల్చివేయటం అన్న ప్లాన్ బేగ్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించగలడు సందేహంలేదు. దాన్ని ఇండియా ,ఎలా అడ్డుకోగలదు .!

ఆలోచనలతో గజిబిజిగా తయారయింది లలిత్ అంతరంగం.

జహీరాకి ఈ ప్లాన్ గురించి వివరంగా తెలిసిందంటే ఆమెను బేగ్ చాలా జాగ్రత్తగా గమనిస్తూ వుంటాడు.. ఈ వార్త తమకి తెలిసిందని బేగ్‌కి తెలిస్తే. అతను ముందుగా జహీరానే అనుమానిస్తాడు.... ఆమె మెడలో వున్న మైక్రో ట్రాన్స్‌మిటర్‌ను వారు పసిగడితే. ఆ తరువాత ఏం జరుగుతుందో లలిత్‌కి బాగా తెలుసు! దారుణంగా చిత్రహింసలకి గురిచేసి జహీరాను చంపించి వేస్తాడు బేగ్!

అంటే.. ఈ క్షణంలో జహీరా చాలా భయంకరమైన పరిస్థితిలో చిక్కుకు వుంది!

లలిత్ చేతిలో సిగరెట్ వెచ్చగా పొగలు కక్కుతోంది అతని అంతరంగంకూడా ఆ సిగరెట్‌లాగే సెగలు కక్కుతోంది.

* * * * *

"మిస్టర్ ప్రెసిడెంట్.. నా రాకకి కారణం వివరిస్తూ మీకు లెటర్ పంపాను... !" ఉపోద్ఘాతంగా అన్నాడు జ్ఞానమూర్తి.

"యస్.. చదివాను. అంటార్కిటికాలో ఐస్ షెల్ఫ్ ఒకటి అగ్నిపర్వతపు ప్రేలుడువల్ల ఆ ఖండంనుండి విడిపడి నీటిపై తేలుతూ ప్రయాణిస్తుందని రాశారు వెల్.. నేను వెంటనే మన అంటార్కిటికా టీమ్ నుండి కన్ఫర్మేషన్ కోసం ఆదేశించాను.. అది నాకు అందిన తరువాత పరిస్థితి గురించి చర్చించాలనుకుంటున్నాను....!" అసహనంగా టైమ్ చూసుకుంటూ అన్నాడు ప్రెసిడెంట్.

"మిస్టర్ ప్రెసిడెంట్.. ఈ వార్త అంటార్కిటికాలో సాక్షిత్తు కదులుతున్న ఆ గ్లేసియర్ మీదనే ప్రయోగాలు చేస్తున్న మన టీమ్‌నుండి నేను రిసీవ్ చేసుకున్నాను. ఈ వార్త కన్ఫర్మేషన్ కోసం మళ్ళీ వాళ్ళని అడగటం అసందర్భం...!"

ప్రెసిడెంట్ కనులు ఎర్రబారాయి, అడ్మిరల్ మీరేం మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతుందా... యు వార్ టాకింగ్ ఎగైనెస్ట్ ప్రోటోకాల్....!!"



హెల్ విత్ ప్రోటోకాల్ అండ్ డిప్లమాటిక్ మానర్స్. నిబంధనలు మర్యాదలు పాటించేటంత సమయం మనకిలేదు ప్రెసిడెంట్.... కొన్ని లక్షలమంది అమాయక ప్రజల ప్రాణాలకి సంబంధించిన సమస్య యిది... దీన్ని చాలా తేలిగ్గా తీసివేయటం... క్షంతవ్యనీయం కాదు...!"

ఒకక్షణం అక్కడున్న డిప్లోమాట్స్ అందరూ అడ్మిరల్ జ్ఞానమూర్తి మాటలకి అదిరిపోయారు! ప్రెసిడెంట్‌కి ఆపుకోలేనంత కోపం వచ్చింది. వెంటనే బరస్ట్ అయిపోయేవాడే... కాని మిలటరీ ఎడ్వయిజర్ గంగూలీ చూపు ఆయనకోపాన్ని మింగేసింది.

క్రితం సంవత్సరం ఎన్నికలలో ఘన విజయం సాధించి ఇండియా ప్రెసిడెంట్ అయిన తరువాత జరిగిన పదవీ స్వీకార మహోత్సవంలో తిరుగుతున్న ప్రెసిడెంట్ పరిచయం చేసిన చాలామంది ప్రముఖులలో జ్ఞానమూర్తి ఒకరు. అతని గురించి చెబుతున్న ప్రెసిడెంట్ చాలా గొప్పగా చెప్పారు.

పదవులు, రాజకీయాలు, ప్రతిష్టలు వీటికి కట్టుబడకుండా నిజాయితీగా దేశంకోసం పనిచేసే వారిలో అడ్మిరల్ జ్ఞానమూర్తి ఒకరని.. అపారమైన దేశభక్తి కలిగిన అతను తన దేశంకోసం ప్రాణాన్ని సం[illegible] తృణప్రాయంగా త్యజించగలడని మరీ చెప్పాడాయన! అవన్నీ నిజాలని జ్ఞానమూర్తి గత జీవితపు విజయాలు స్పష్టంగా తెలియ చేస్తున్నాయి.

కోపాన్ని మెల్లగా అణచుకునేసరికి తనులోనికి వచ్చిన జ్ఞానమ్మూర్తికి కనీసం చెయిర్ కూడా ఆఫర్ చేయలేదని గుర్తువచ్చింది ప్రెసిడెంట్‌కి! ఆ ఒక్కక్షణం నిశ్శబ్దం తరువాత అడ్మిరల్‌ను 'గెటౌట్' అని ప్రెసిడెంట్ అంటాడని ఎదురు చూస్తున్న ప్రముఖులు ఆశ్చర్యపోయేలా, "సారీ అడ్మిరల్.... దయచేసి ముందు కూర్చోండి ...!" శాంతంగా అన్నాడు!

నిరీక్షణలో అంతవరకూ కలిగిన అసహనంతో తనుకూడా హద్దులు దాటి మాట్లాడానని గ్రహించిన జ్ఞానమూర్తి మెల్లగా కూర్చుని, "అయాం సారీ మిస్టర్ ప్రెసిడెంట్. ఒక భయంకరమైన ఆపద దేశం మీద విరుచుకు పడబోతుందన్న టెన్షన్‌లో నేను అమర్యాదగా మాట్లాడినందుకు నన్ను క్షమించండి...!" అన్నాడు మెల్లగా!

"నేను అర్థంచేసుకోగలను అడ్మిరల్ బట్.... నేను మీ అందిన వెంటనే నా సర్ ఫేస్ ట్రాన్స్‌పోర్టేషన్ మినిస్టర్‌ని, ఎడ్వయిజర్‌ని కాంటాక్ట్ చేశాను. మీరు చెపుతున్న గ్లేసియ మహాసముద్రంలోకి ప్రవేశించటానికి సుమారు పదిహేను రోజుల తుందని... ఆ తరువాత అది కరగటానికి మరో పదిహేను పడుతుందని వారు రఫ్‌గా కాలుక్యులేట్ చేసి చెప్పారు. దానికి ధించిన ఏయే ప్రాంతాలు ఎఫెక్ట్ అవుతాయో ఎంతమంది ప్రజల ప్రాంతాలనుండి మనం ఎత్తయిన ప్రదేశాలకి చేర్చాలో, వారి పున ఏర్పాట్లు చేయటానికి ఏ స్టెప్స్ తీసుకోవాలో చూసేందుకు అ సభ్యులున్న ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చేమ మీటింగ్ అయిన వెంటనే నేను ఆ కమిటీ ఏర్పాటు గురించి ఎవర్ని సభ్యులుగా నియమించాలో నిర్ణయించుకోవటానికి నా కా సమావేశ పరిచే ఏర్పాట్లు చేయించాను ..!"

జ్ఞానమూర్తి ఒక క్షణం తను పంపిన లెటర్ చదివి అతి వ్యవధిలో ప్రెసిడెంట్ అన్ని రకాల ఏర్పాట్లను చేసినందుకు షించాడు.

ఏ ఉపద్రవమయినా మనదేశం మీద వెంటనే పడటంలేదు జాగ్రత్తగా ఆలోచించి ఆ ఏర్పాట్లు చేయించాలనుకున్నాను... ప్రజలను నిర్దాక్షిణ్యంగా ఈ హిమ ప్రళయానికి బలి చేయటం మతం కాదు.... కనీసం నెలరోజులు టైం వుంది మనకు... యంలో...!"

"లేదు మిస్టర్ ప్రెసిడెంట్..మనకంత వ్యవధిలేదు...!" అన్నాడు జ్ఞానమూర్తి!

ఉలిక్కిపడ్డాడు ప్రెసిడెంట్. "అంటే.. మీవుద్దేశ్యం....?"

"నేను మిమ్మల్ని కలుసుకోవటానికి వచ్చినపుడే నాకో వచ్చింది మిస్టర్ ప్రెసిడెంట్— అక్కడ ఒక సున్నితమైన ప్ర వున్న నా సోర్స్‌నుండి వచ్చిందా మెసేజ్— !" అంటూ బేగ్ ప్లాన్ గురించి వివరించ సాగాడు జ్ఞానమూర్తి!



అతను బేగ్ పథకం గురించి చెప్పటం మొదలు పెట్టగానే ఒక్క అందరి మొహాలలోను ఆందోళన ప్రారంభమయింది! త్రివిధ దళాధి పతుల, RAW డైరెక్టర్, సిబిఐ అధిపతి ఆ వార్త వింటూనే అదిరిపడ్డారు ప్రెసిడెంట్ అతని యిద్దరు కాబినెట్ కొలీగ్స్ ఆశ్చర్యంగా వినసాగారు నమూర్తి మాటలు! మిలటరీ ఎడ్వయిజర్ గంగూలీ భృకుటి ముడిచి నమూర్తినే చూడసాగాడు!

"— అదీ సంగతి మిస్టర్ ప్రెసిడెంట్— జనరల్ పథకానికి పాకి స్తాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపిన నలభై ఎనిమిది గంటలలో ఈ ఆపరేషన్ స్టార్ట్ అవుతుంది! అంటార్కిటికాలో బాగా అనుభవం వున్న పాక్ ఆర్మీలో స్నోకేట్స్ అనబడే ఒక దళం ఈ పనిచేయటానికి ఎన్నుకో బడింది. అతి శక్తివంతమయిన న్యూక్లియర్ సబ్ మెరైన్ ముంతాజ్ హిందూ మహాసముద్రంలోనే వుంది— దాన్ని అప్పుడే దక్షిణ ధృవంకేసి పంపిస్తున్నారని కూడా ఈ మెసేజ్ ద్వారా తెలిసింది.. నౌ మిస్టర్ ప్రెసి డెంట్— మనకి మప్పయ్ రోజుల వ్యవధిలేదు— కేవలం కొద్దిరోజులు మహా అయితే ఒకవారం మాత్రమే అవకాశంవుంది— అదీ—ఐస్‌బెర్గ్‌లు మన తీర ప్రాంతాలలో వార్ హెడ్‌లతో పేల్చి వేయబడితే ఒక్కసారిగా కరిగి ఆ నీరు ఆ ప్రాంతంలోనే భయంకరమైన వరదను హఠాత్తుగా సృష్టిస్తుంది— సహజంగా మునుగుతుందనుకున్న తీరంకంటే— ఆ నీరు ఎంత వేగంతో ఎంత వరకూ చొచ్చుకువచ్చి దేశాన్ని ముంచేస్తుందో తెలియదు—!"

"ఒన్ మినిట్ అడ్మిరల్—!" అతని మాటలకి బ్రేక్ వేశాడు RAW డైరెక్టర్. "పాకిస్తాన్‌లో మీ కీ వార్త సోర్స్‌నుండి వచ్చింది..ఈ వార్త నిజమని నమ్మటానికి ఆధారాలేమిటి..? పాకిస్తాన్ నిజంగా ఇటువంటి నిర్ణయం తీసుకుని అందుకు ఏర్పాట్లు చేస్తూవుంటే పాక్ మిలటరీలో కీలక ప్రాంతాలలో వున్న నా గూఢచారుల నుండి ఈ సమయానికి నాకు తప్ప కుండా సూచన అంది వుండేది. మీ వార్త నిజమని నమ్మే ఆధారాలేమయినా చూపించగలరా. ఈ మెసేజ్ పంపిన వ్యక్తి ఎవరో చెప్పగలరా ?" సూటిగా అడిగాడు

"సారీ మిస్టర్ డైరెక్టర్. ఈ వార్త పంపిన వ్యక్తి.. బేగ్ పథకంలో ఒకరిగా చాలా క్లోజ్ ఎన్విరాన్‌మెంట్‌లో వున్నాడు— వివరాలు నేను వెల్లడిచేస్తే— అవి లీక్ అయి పాక్‌కి చేరవచ్చు. ప్రాణానికే ముప్పు ఏర్పడవచ్చు—!" గంభీరంగా అన్నాడు అ

"వాడ్డూయు మీన్— ఈ రహస్య సమావేశంలో మీరు రహస్యం పాకిస్తాన్‌కి లీక్ అవుతుందని అనుమానిస్తున్నారా— యిక్కడున్న వారిలో దేశద్రోహులు వున్నారని మీ వుద్దేశ్యమా— మొహం ఎర్రగా చేసుకున్నాడు సిబిఐ డైరెక్టర్!

"దేశద్రోహులు యిక్కడ వున్నారని కాదు నా వుద్దేశ్యం నేను యిక్కడ చెప్పిన వివరాలు మీ ద్వారా మీ స్టాఫ్‌కి— అక్కడ బయటికి— అలా.. అలా పాకిస్తాన్ వరకూ చొచ్చుకుపోతాయ్— ఈ మెసేజ్‌లో ఎటువంటి అనుమానానికి ఆధారానికి అవకాశం నేను ఫ్లాగ్ రేంక్ అడ్మిరల్‌ని— సరయిన ఆధారంలేకుండా య విషయాన్ని నిజం అని చెప్పను—!"

"అఫ్‌కోర్స్ ఎడ్మిరల్.. మీరు ఫ్లాగ్‌రేంక్ ఆఫీసరే.. కా ఆఫీసర్, మీ మాటలకి ఆధారాలు లేకుండా.. వాటిని నమ్మి పాకిస్తా వంటి దుస్సాహసం చేస్తుందని ఎలా భావించగలం ?" ప్రెసిడెంట్ ఎడ్వయిజర్ మృదువుగా అన్నాడు.

"మీ వుద్దేశ్యం ఏమిటి సర్...?"

"నేను చెపుతాను..!" RAW డైరెక్టర్ అందుకున్నాడు. " మీరు చెప్పిన వార్త నిజమో, పుకారో.. మనల్ని తప్పు పట్టించటాని బడిన పథకమో తెలుసుకోవాలి. ఈ వార్తలో నిజానిజాలు కన్ఫర్మ్ తరువాత ఏం చేయవలసిందీ ఆలోచించవచ్చు...!"

"బ్యూరోక్రసీ.... ది వే మోస్ట్ బ్యూరోక్రసీ..!" గ జ్ఞానమూర్తి. "మీరు కన్ఫర్మ్ చేసుకునే లోగా పరిస్థితి చే పోవచ్చు. అప్పుడు ఏం చేయాలో ఆలోచించే సమయం కూడా మిగలకపోవచ్చు మిస్టర్ డైరెక్టర్...!"



"అలా అని— గత సంవత్సరం మనతో శాంతి ఒప్పందం కుదుర్చుకున్న పాకిస్తాన్ యింత దారుణమైన ప్లాన్ వేస్తుందని నిరాధారంగా నమ్మి రంగంలోకి దిగడం సమంజసమా అడ్మిరల్...?"

"లేదు సర్.. సమంజసంకాదు. కానీ.. ఒకవేళ నా మెసేజ్ కరెక్ట్ అని మరో యిరవై నాలుగ్గంటల తరువాత తెలిసినపుడు... పాక్ పథకానికి మనం ఎలా సమాధానం చెప్పాలో ఆలోచించే టైమ్ కూడా మనకి వుండదు...!" కరుగ్గా అన్నాడు అడ్మిరల్.

ప్రెసిడెంట్ అప్పటికి నోరు విప్పారు. RAW డైరెక్టర్‌కేసి తిరిగి "మిస్టర్ జైన్.. మీ ఏజెంట్‌లు పాక్ ప్రెసిడెంట్ అంతరంగిక దళాలలో కూడా వున్నారు కదూ.. మీరు యిమ్మీడియెట్‌గా వారిని కాంటాక్ట్ చెయ్యండి. పాక్ పార్లమెంట్ బేగ్ పథకం గురించి సమావేశం కాబడితే ఆ వార్త మనకి చేరుతుంది. వివరాలు తెలియకపోయినా వాటి సింప్టమ్స్‌ను బట్టి బేగ్ పథకం నిజమో కాదో తేలిపోతుంది..! బైదబై.. ప్రస్తుతం పాకిస్తాన్ న్యూక్లియర్ సబ్ మెరైన్ ముంతాజ్ జాడలు వెంటనే తీయించాలి. అది అంటార్కిటికా కేసి వెడుతుందన్న సమాచారం లభిస్తే జనరల్ బేగ్ ప్లాన్ జెన్యైన్ అని తేలిపోతుంది.

నేవీ చీఫ్ తల వూపాడు.

"ఒకవేళ బేగ్ ప్లాన్‌ను పాకిస్తాన్ పార్లమెంట్ ఆమోదిస్తే... బేగ్ దాన్ని అమలు చేయటానికి తనదళాల్ని సిద్ధంచేసే మనం వారిని నిరోధించ గలమా...?" తన మిలటరీ ఎయిడీకేసి తిరిగి అడిగాడు ప్రెసిడెంట్.

"ఈ ప్రశ్నకి రెండు సమాధానాలు వున్నాయి మిస్టర్ ప్రెసిడెంట్.. అవి.. ఎస్.. నో..!"

"అంటే....?"

"స్నోకేట్స్ దళాల్ని ఎదుర్కొనే సమర్థవంతమయిన దళాలు మనకీ వున్నాయి ప్రెసిడెంట్.. స్నోకేట్స్‌ను సమూలంగా ఎదుర్కొని అణగల సత్తా వాటికి వుంది. బట్.. మన దళాల్ని గ్లేసియర్‌మీదకి తీసుకువెళ్ళగల ఆర్మీట్రూప్ కారియర్స్ మనదగ్గర లేవు...!"

"వాట్ ద హెల్...!"

"ఎస్ మిస్టర్ ప్రెసిడెంట్ ఎయిర్ ఫోర్స్‌కి సంబంధించినంతవరకూ పాకిస్తాన్ సమకూర్చుకున్న శక్తివంతమయిన ట్రాప్ కారియర్ ప్లెయిన్స్ మనకి లేవు. సైనికుల్ని అత్యంత వేగంగా.. ఎక్కువ సంఖ్యలో మనం గ్లేసియర్ మీదకి చేర్చలేం....!"

"అంటే.. బేగ్ పథకం నిజమే అని తెలిసినా.. అతన్ని నిరోధించే అవకాశం మనకి లేదా?" తెల్లబోయాడు ప్రెసిడెంట్!

"సైనిక చర్యద్వారా అతన్ని నిరోధించే అవకాశం లేకపోయినా.. మరోలా అతన్ని మనం ఆపేందుకు ప్రయత్నాలు చేయవచ్చు.?" మిలటరీ ఎయిడీ అన్నాడు.

"ఎలా...?"

"పాకిస్తాన్ తన పథకాన్ని అమలు చేయకముందే ఆ దేశంమీద యుద్ధం ప్రకటించటంద్వారా!" మిలటరీ ఎయిడీ మాటలు ఆ సౌండ్‌ప్రూఫ్ హాలులో పిడుగుల్లా మ్రోగాయి.

* * * * *

పొడుగాటి కాంటెస్సా కారు ఎయిర్‌పోర్ట్‌కేసి దూసుకుపోతోంది. బేక్ సీట్‌లో కూర్చుని పైప్ త్రాగుతూ ఆలోచనలో మునిగివున్నాడు అడ్మిరల్ జ్ఞానమూర్తి! ప్రెసిడెంట్‌కి చెప్పవలసింది చెప్పేక ఎయిర్‌పోర్ట్‌కి బయలుదేరాడతను. సివిలియన్ ఎయిర్‌పోర్ట్‌కి కాదు.. మిలటరీ బేస్‌కి!

అతని రిక్వెస్ట్‌మీద ఒక ఆర్మీప్లేయిన్ జ్ఞానమూర్తిని అంటార్కిటికా తీసుకువెళ్ళేందుకు రెడీగా వుందా బేస్‌లో! అంటార్కిటికాలో గ్లేసియర్ మీద లాండ్ కాగానే తను చేయవలసిన ముఖ్యమైన పరీక్షల గురించి ఆలోచిస్తున్నాడు జ్ఞానమూర్తి!

అదే సమయంలో కారులోవున్న వీడియోఫోన్ మ్రోగింది!

అప్రయత్నంగా కాల్ రిసీవింగ్ బటన్ నొక్కాడు జ్ఞానమూర్తి. సీట్‌కి ప్రక్కగా బిగించబడివున్న వీడియోఫోన్ స్క్రీన్‌మీద లలిత్ రూపం ప్రత్యక్షమయింది.

"హలో లలిత్..!" పలుకరించేడు అడ్మిరల్!



"హలో.. అంకుల్.. ప్రెసిడెంట్‌ను కలుసుకున్నారా?"

"ఆ.. అక్కడినుండే వస్తున్నాను. మనకి అక్కడినుండి వచ్చిన మెసేజ్‌ను గురించి ప్రెసిడెంట్‌తో చెప్పాను, ఆయన నమ్మలేకపోతున్నాడు లలిత్. తన ఏజెన్సీ నెట్‌వర్క్‌ల నుండి ఈ వార్త నిజమేనని ఆధారాలు అందేవరకూ ఆ యిష్యూ మీద ఏ నిర్ణయం తీసుకోలేనని చెప్పాడు....!"

"అఫ్‌కోర్స్. ఆయన స్థానంలో ఎవరున్నా అంతకంటే ఏమీ చేయలేరు.. సముద్ర తీరాల ప్రజల విషయం ఏం చేశారు....?"

"అంటార్కిటికా క్రైసిస్ కమిటి అనే పేరున ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ప్రముఖులయిన అధికారులు అందులో సభ్యులుగా వుంటారు.. మనం యిచ్చే వివరాల ఆధారంగా తీరంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకి చేర్చే ఏర్పాట్లు ఆ కమిటీ చూస్తుంది అవసరమైన ట్రాన్స్‌పోర్టేషన్ వగైరాల ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి!"

"వెరీ గుడ్ అంకుల్. మీరు అంటార్కిటికా చేరుకునేసరికి నేనూ అక్కడికి చేరుకుంటాను. అక్కడి పరిస్థితులు స్వయంగా చూసిన తరువాత ఐస్ షెల్ఫ్ గమనం, వేగం, మొదలయిన వివరాలతో మొదటి వార్త తయారుచేయాలనుకుంటున్నాను—!"

"అంతే. ఆలస్యం చేయటం మంచిది కాదనుకుంటాను లలిత్. నువ్వు లాండ్ అయ్యేలోపే ఫస్ట్ న్యూస్ ప్రపంచ ప్రజలకి అందాలి. పూర్తి వివరాలు యివ్వకపోయినా, వరద తాకిడికి ముందుగా గురి అయ్యే తీరాలను యిండికేట్ చేసే ఆ ప్రాంతాలలోని ప్రజలు వెంటనే వలస ప్రారంభిస్తారు. ప్రభుత్వ ఏర్పాట్లమీదనే భారం వేయకుండా... స్వయంగా సురక్షిత ప్రాంతాలకి కదులుతారు.!"

"ఆల్‌రైట్.. మన టీమ్‌ను కాంటాక్ట్ చేస్తాను.. బహుశా యిప్పటికే సీ లెవెల్ రైజ్ అయ్యే మాప్ మనవాళ్ళు తయారుచేసి వుండవచ్చు.. వుంటాను అంకుల్...!"

"గుడ్‌లక్ మై బోయ్.!" వీడియోఫోన్ కాల్ ఆఫ్ అయిపోయింది.

అడ్మిరల్ చిన్నగా నిట్టూర్చాడు ఆ క్షణంనుండి మరికొన్ని రోజులు

వరకూ తనకి లలిత్, నిగమలకి విశ్రాంతి వుండే అవకాశంలేదు. కానీ అతను ఆలోచిస్తోంది దాని గురించి కాదు జహీరా గురించి !!

*   *   *   *   *

మయోరీ దీవి చాలా హడావుడిగా వుంది! ప్రతివుదయం సముద్రంలో చేపలవేటకి వెళ్ళవలసిన మయోరీలు ఆ రోజు వెళ్ళలేదు. అర్య వెళ్ళనివ్వలేదు.

ఆ తెల్లవారుఝామున అర్య మయోరీలను సమావేశపరిచాడు. చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే అటువంటి సమావేశాన్ని అర్య నిర్వహించేవాడు! అందుకే దీవిలోవున్న మయోరీలు అందరూ దీవిమధ్యలో వున్న విశాలమైన మైదానంలో గుమిగూడారు వారిని వుద్దేశ్యించిమాట్లాడాడు అర్య!

"రేపటి మధ్యాహ్నం. దక్షిణ దిశగా సముద్రంలో నుండి ఒక మహా ఉప్పెన రాబోతుంది. యింతవరకూ మనం ఎవరం చూడనంత మహా జల ప్రవాహం ఈ దీవిని ముంచెత్తబోతుంది దీవిలోవున్న మనం ప్రాణాలు రక్షించుకోవాలంటే వుత్తరపు మయోరీ పర్వతంమీదకి వెళ్ళిపోవాలి. అందరూ ఏర్పాట్లు చేసుకోండి. మయోరీ పర్వత శిఖరంమీదకి బయలుదేరండి. పిల్లలు, పెద్దలు. మన దగ్గర నిలవవున్న ఆహార పదార్థాలు వస్తువులు పర్వత శిఖరంమీదకి చేర్చండి.... ఈ సాయంత్రానికి ఎవరూ క్రింద వుండటానికి వీలులేదు....!"

అర్య మాటలు మయోరీలలో ఆటంబాంబ్‌లా పేలాయి.

రానున్న ఎన్నో ప్రళయాలను ముందుగా పసిగట్టి మయోరీ జాతిని రక్షించిన అర్య నోటివెంట ఆ మాటలు వెలువడగానే ఆరంభమయింది సంరంభం!

మయోరీలు తమ యిళ్ళను ఖాళీచేసి పర్వతంమీదకి బయలుదేరారు. ముందుగా ఆడవాళ్ళు పిల్లలు మయోరీ పర్వతంమీదకి చేరుకున్నారు. మొగవాళ్ళు ఆహార పదార్థాలు, వంట పాత్రలు, విలువైన వస్తువులు పర్వతంమీదకి చేర్చే పనిలో పడ్డారు!



అర్య నిశ్శబ్దంగా ఆ కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్నాడు.

మిట్ట మధ్యాహ్నానికి అన్ని సామాన్లు పర్వతంమీదకి చేర్చివేశారు మయోరీలు.

తమ జీవనాధారాలైన మరపడవల్ని కూడా పర్వతంమీదకి మోసుకు రాసాగారు కొందరు.

మరి కొందరు పర్వతంమీద చదునైన ప్రదేశాలలో తాత్కాలిక నివాసాల ఏర్పాటు చేసుకోసాగారు. అందరిలోనూ ఒకటే ఆందోళన. సముద్రపు వుప్పెన వస్తే నీరు ఎన్నిరోజులు దీవిని ముంచి వుంచుతుంది.! తమ దగ్గర వున్న ఆహార పదార్థాలు అన్నిరోజులు సరిపోతాయా....?

అన్ని ఆందోళనల మధ్యన తమకి అండగా అర్య వున్నాడన్న ధైర్యం వాళ్ళలో వుత్సాహాన్ని కలిగిస్తోంది.

మయోరీ స్త్రీలకి వర్ష నాయకత్వం వహించి వంట పరికరాలు, సంసారాలు ఏర్పాటుచేసే పనులను పర్యవేక్షిస్తున్నది!

మయోరీ దీవి ప్రపంచానికి చాలా దూరంగా సముద్రంలో వున్న అతి చిన్న ముక్క అయినా అక్కడ లభించే సాగర సంపద కారణంగా ఆ దీవికి దగ్గరగావున్న క్రయిస్ట్ చెర్చ్ అనే టౌన్‌తో ఆ దీవికి చాలా కనెక్షన్‌లు వున్నాయి. ప్రతిరోజూ బోట్‌లమీద వ్యాపారులు మయోరీలు పట్టేదే సీర్ చేపల కోసం, మయోరీలకి అవసరమయ్యే వ్యాపార వస్తువుల కోసం వస్తూ పోతుంటారు

ఆరోజు అర్య చెప్పిన భవిష్యత్ పరిణామం గురించి ఆ వర్తకుల ద్వారా క్రయిస్ట్ చెర్చ్ టౌన్‌లో కూడా ప్రాకిపోయింది వార్త! అర్య భవిష్యత్ జ్ఞానంగురించి లోకల్‌గా కథలు ప్రచారంలో వున్నయ్. కేవలం అర్యను చూడటానికే కొంతమంది విదేశీ టూరిస్టులు మయోరీ దీవిని ఎన్నోసార్లు సందర్శించారు తమ దేశానికి చెందిన దీవిగా మయోరీలో చాలా ఏర్పాట్లు చేసింది న్యూజిలాండ్ ప్రభుత్వం. అయితే వారి స్వాతంత్ర్య జీవితాన్ని హరించే ప్రయత్నం ఏనాడూ అది చేయలేదు!

ఆ సాయంత్రానికి దీవిలో ఏ ఒక్కరూ మిగలలేదు. అన్ని యిళ్ళు

నిర్మానుష్యంగా, ఖాళీగా మారిపోయాయ్. మయోరీ పర్వతం జనం
కళ కళ లాడసాగింది!

పర్వత అగ్ర భాగంలో కొన్ని సహజమయిన గుహలు వున్నా
వాటినే మయోరీలు శుభ్రం చేసుకొని తాత్కాలిక నివాసాలుగా చేసుకున్నా
మగవాళ్ళు బయట వేసిన గుడారాలలో వుండేందుకు నిర్ణయం జరిగింది.

కిరోసిన్ దీపాలు, గేస్ దీపాలు వెలిగించబడ్డాయి.

ఆడవాళ్ళు రాళ్ళతో పొయ్యిలు ఏర్పాటుచేసి వంటల్లో పడ్డారు.

అర్య ఒక బండరాయిమీద పద్మాసనం వేసుకుని కూర్చున్నా
ధ్యానంలో.

ఒక గుహలో ఆహార పదార్థాలు సర్దుతుంది వర్ష

"అక్కా..!" ఆమె వెనుక వినబడిందా పిలుపు. వర్ష తల తిప్పి
పన్నెండేళ్ళ మోతా నిలబడి వుంది. "ఏమిటి మోతా?" తడి చేతు
నాప్‌కిన్‌తో తుడుచుకుంటూ అడిగింది వర్ష.

"ఉప్పెన అంటే ఏమిటక్కా?" అమాయకంగా అడిగిందా పిల్ల

క్షణం తటపటాయించి ఆ పిల్లను దగ్గరికి రమ్మని చెయ్యి
వర్ష. ఆ పిల్ల దగ్గరికి వచ్చింది.

"ఉప్పెన అంటే సముద్రంలో వచ్చే ఒక పెద్ద వరదలాంటి
ఒడ్డున వచ్చే అలలు చూశావ్‌గా.. అలా ఒక అలలా వస్తుంది ఆ వరద
చాలా ఎత్తుగా దూసుకువచ్చి దీవిని ముంచేస్తుంది..!"

"అయితే.. ఆ నీటిలో మనం మునిగిపోయి చచ్చిపోతామా!"

"లేదు జేబీ... మనం ఆ అలకంటే ఎత్తయిన పర్వతం
వున్నాంకదా.. మనకింక ఏమీ కాదు.. ఆ వుప్పెన వచ్చి వెళ్ళిపో
తరువాత నీరు సముద్రంలోకి వెళ్ళిపోతుంది. అప్పుడు మనం మామూ
క్రిందకి దిగి వెళ్ళిపోవచ్చు!"

"అంటే నేను నా స్నేహితురాళ్ళతో కలిసి సముద్రపు
ఎప్పటిలా పిచ్చిక గూళ్ళు కట్టుకోవచ్చా!"

"ఊ.. కట్టుకోవచ్చు!"

సంతోషంతో వెళ్ళిపోయింది ఆపిల్ల!



వర్ష బరువుగా నిట్టూర్చింది! తన తాతగారు చెప్పినట్లు ఆ ఉప్పెన
ఎంత ఎత్తున వస్తుందో, దీవిలో ఎన్ని భాగాల్ని ముంచెత్తుతుందో ఆమెకి
తెలియదు! బయట సముద్రం చాలా ప్రశాంతంగా వుంది కనీసం తుఫాన్
వచ్చే సూచనలుకూడా కనపడటంలేదు.. కానీ అర్య రేపటి మధ్యాహ్నం
వుప్పెన రావటం ఖాయమని చెపుతున్నాడు!

నిజంగా ఉప్పెన వస్తుందా.? ఎటునుండి.. ఎంత ఎత్తున. ఎంత
వేగంతో ఉప్పెన కెరటం వస్తుంది? ఈ పర్వతం తమను రక్షిస్తుందా?

వెనుక మళ్ళీ చప్పుడయింది, "మళ్ళీ వచ్చావేం మోతా.. భయం
వేసిందా?" కోడిగుడ్ల కార్టన్‌ను సర్దుతూ అడిగిందామె! జవాబులేదు.

అనుమానంగా వెనక్కి తిరిగింది ఆమె! గుహద్వారంలో నిలబడి
వున్నాడు ఆరడుగుల లైకా!

"నువ్వా.... ఎందుకొచ్చావ్ యిక్కడికి?" కటువుగా అడిగింది
వర్ష!

"వర్ష....!" బొంగురు గొంతుతో వికృతంగా అన్నాడు లైకా,
"ఆఖరిసారి అడుగుతున్నాను.. యిప్పటికయినా వొప్పుకో.. నన్ను పెళ్ళి
చేసుకో...!" ఆశగా ఆమెకేసి చూశాడు లైకా!

"నిన్నా—!" ఛీత్కరించింది వర్ష. "నీలాంటి సముద్రపు గుర్రాన్ని
చేసుకోవటంకన్నా— చావటంమేలు"

లైకా కనులు ఎర్రబారాయి. వర్షా.. మయోరీలు అందరికంటే ధన
వంతుణ్ని. నాలుగు మరబోట్లు వున్నాయి నాకు—నాకంటే గొప్ప మొగుడు
నీకు యిక్కడ దొరకడు—!"

"దొరక్కపోతే పెళ్ళే చేసుకోను.. యిక నువ్వు దయచేయ్—!"

వికృతంగా నవ్వాడు లైకా. "అవును నీకు నేనెందుకు నచ్చుతాను..
చదువు పేర టౌన్‌లలో తిరిగి వచ్చేవ్— అక్కడ ఎంతమంది తెల్ల దొర
లతో పరిచయం ఏర్పడిందో—ఎంతమంది పక్కల్లో దొర్లావో—!!"

"లైకా—!" ఆవేశంగా చెయ్యి ఎత్తిందామె!

లైకా చప్పున ఆమె చెయ్యి అందుకుని ఆమెను మీదకి లాక్కు
న్నాడు "ఈ దీవిలో నువ్వు ఒక్కదానివే చదువుకున్నావని గర్వంకదూ

నీకు.. నిన్ను వదిలిపెట్టను. ఈరోజు నా చేతుల్లో నువ్వు నలగవలసిందే.!" వెకిలిగా అంటూ ఆమెను మీదకి లాక్కొని కౌగిలిలో పొదువు కోబో యాడతను!

వర్ష చటుక్కున అతనిచేతిని కొరికింది! బాధగా అరిచి ఆమెను వదిలేశాడు లైకా! వర్ష బయటికి పరిగెత్తబోయింది! చప్పున చెయ్యి చాచి ఆమె ధరించిన స్వెట్టర్ అందుకున్నాడు లైకా!

ఆ విసురికి స్వెటర్ కుట్లు ఫట ఫటలాడుతూ వూడిపోయి తెల్లని ఆమె శరీరం మెరుస్తూ కనబడింది! లైకా పెదాలు తడుపుకున్నాడు. బొగ్గు ముక్కల్లావుండే మయోరీలలో తెల్లగా దంతం బొమ్మలావుండే వర్షని అర్ధ నగ్నంగా చూడగానే అతనిలో రాక్షసుడు నిద్రలేచాడు.

వర్షని బలవంతంగా వెనక్కిలాగి నేలమీదకి తోసి ఆమె లేచేలోపు ఆమెమీద పడ్డాడు లైకా.

వర్ష అరవబోయింది అతని మొరటు చెయ్యి ఆమెనోరు నొక్కేసింది! అతని శరీరంనుండి నీచు వాసన వర్ష నాసికను చుట్టేసింది! ఆమె అతని పట్టునుండి వదిలించుకోవటానికి గింజుకోసాగింది. లైకా ఆత్రంగా ఆమె స్వెటర్‌ను క్రిందకిలాగే ప్రయత్నం చేస్తున్నాడు. గుండ్రని భుజాలు, కంఠం క్రిందనుండి మొదలయిన యవ్వనపు ఒంపు అతనికి పిచ్చెక్కిస్తుంటే ఆమెను ముద్దు పెట్టుకోవటానికి తలవంచుకున్నాడతను!

బలమంతా తెచ్చుకొని అతని చేతులనుండి విడిపించుకోవటానికి గింజుకులాడుతోంది వర్ష!

పొగాకు త్రాగి త్రాగి నల్లగా మారిన అతని బండ పెదవులు ఆమె గుండెల దరిదాపులకి వచ్చేయి.

"లైకా—!!" ఉన్నట్లుండి ఆ గుహలో ఖంగుమంది ఆర్య కంఠం! కరెంట్‌షాక్ తగిలినట్లు వర్షను వదిలి గిర్రున వెనక్కి తిరిగేడు లైకా!

గుహ ద్వారంలో నిలబడివున్న ఆర్య చూపులు నిప్పులు కక్కుతున్నాయి.

"వర్షను వదిలిపెట్టు—!" గర్జించేడు ఆర్య!



లైకా చెయ్యి తొంటినవున్న పిడిబాకు మీదకి పోయింది! ఆర్య చూపులు తనలో శక్తిని లాగేసినట్లు ఆ పిడిబాకు బయటికి లాగలేక పోయాడు లైకా! వర్షను వదిలి లేచి నిలబడ్డాడు!

వర్ష ఏడుస్తూ వచ్చి ఆర్య చేతుల్లో కరిగిపోయింది.

"నువ్వు చేసిన ఈ చెడ్డపనికి ఫలితం అనుభవిస్తావ్ లైకా—!" నిశ్చలంగా అన్నాడు ఆర్య.

అప్పటికి తేరుకున్నాడు లైకా! ఆ నీలి కళ్ళలోకి చూస్తే జలదరింపు కలుగుతుంది. అందుకే అతనికేసి సూటిగా చూడకుండా గబగబా బయటికి వెళ్ళిపోతూ ద్వారం దగ్గర ఆగాడు. "ముసలాడా.. నేను నీ శక్తికి భయపడను. నువ్వు చెప్పినట్లు ఉప్పెన వస్తే అందరూ ఛస్తారు— త్వరలో చచ్చేవాడికి నువ్వు శిక్ష విధించేదేమిటి..?" వెళ్ళిపోయాడతను!

ఆర్య వర్షవీపుమీద చిన్నగా తట్టాడు!

మెల్లగా దుఃఖంనుండి తేరుకుని, "తాతగారూ.. లైకా చెపుతుంది నిజమేనా.. రేపటి ఉప్పెనలో అందరం మరణిస్తామా.. ?" అడిగిందామె మెల్లగా!

"మనం బ్రతికివుండవచ్చు వర్షా. కానీ.. వేలమంది.. లక్షలమంది చనిపోతారు.. నీ ప్రశ్నకి సమాధానం రేపటి మధ్యాహ్నం దొరుకుతుంది!" గంభీరంగా అన్నాడు ఆర్య ! !

* * * *

కొన్నికోట్ల సంవత్సరాలనుండి అంటార్కిటికా ఖండానికి అతుక్కుని వున్న ఐస్ షెల్ఫ్ యిప్పుడు నీటిలో తేలుతూ ముందుకు ప్రయాణిస్తోంది. రెండు లక్షల చదరపు మైళ్ళు ఉన్న ఆ అద్భుతమైన మంచు పలక నీటిలో ముందుకు కదులుతుంటే చూడగానే భయంకరమైన అద్భుతంలా కనబడుతోంది! కనుచూపు మేరలో ఎక్కడా ఐస్ తప్ప మరేం కనబడటంలేదు. ఆ మంచు పలకమీదే నివాసం ఏర్పరచుకొన్న స్కూవాగల్ పక్షులు ఆ పలక కదులుతూ ముందుకు వెళ్ళటంతో కన్ఫ్యూజ్ అయి దానిపైనే చక్కర్లు

డుతున్నాయి. తెల్లటి పక్షుల సమూహాలు వేలు లక్షలుగా కనబడు న్నాయి!

మంచుపలక ఏర్పడినపుడు భూమిమీది రాళ్లు, మట్టి టన్నులకొద్ది ు అడుగున అతుక్కుపోయి అందులో భాగంగా ఉండిపోయాయి. ఆ ంవాత ఆ మట్టిపొర మీద ఐస్ కవచంలా ఏర్పడి దాన్ని కప్పేసింది. ప్పుడా ఐస్ పొర కరగటంతో మళ్ళీ ఆ మట్టి, ఆ రాళ్ళు బయటపడు న్నాయి.

సముద్రంలో కొత్తగా ప్రత్యక్షమయిన ఆ మంచుపలక సముద్ర వులకి సయితం భయోత్పాన్ని సృష్టించినట్లు దానినుండి దూరంగా రిపోతున్నాయి నీటిలోని చేపలు!

జలచరాలన్నింటినీ భయపెడుతున్న ఆ ఐస్‌షెల్ఫ్‌ను వింతగా స్తూ దాన్ని సమీపించింది ఒక పిల్ల తిమింగలం. ఆ ప్రాంతంలో ప్పుడూ అటువంటి మంచుపలకను చూసి ఉండకపోవటంతో వింతగా ంది దానికి!

షెల్ఫ్ చుట్టూ తిరిగి నీటిలో బుడుంగున మునిగింది తిమింగలం! టిలో మునిగివున్న ఆ ఐస్ పలక క్రిందకిపోయింది. షెల్ఫ్ అడుగు గంలో టన్నులకొద్దీ అతుక్కునివున్న బండరాళ్ళు, మట్టి చిత్రంగా కని ంచాయి ఆ తిమింగలం కంటికి! సూదిగా మిస్సయిల్ మొనలావున్న ంక్కుతో పైకిలేచి ఆ షెల్ఫ్ అడుగుభాగాన్ని పొడిచింది అది.

ఆ తాకిడికి మంచుపలక అడుగుభాగంలోవున్న బండరాళ్ళు వూడి టిలోకి జారిపోయాయి.

సరదాగా అనిపించింది తిమింగలానికి. మరోసారి షెల్ఫ్ అడుగును ొడిచింది. ఏమీ రాలలేదు. పట్టు వదలకుండా రెండుసార్లు పొడిచింది.

ఒక టన్ను మట్టి అడుగునుండి జారిపోయి నీటిలో మునిగిపోయింది

అప్పటికే అడిచేస్తున్న శబ్దాలువిని అక్కడికి మైలు దూరంలో ఉన్న ంకో తిమింగలం దాని దగ్గరికి చేరింది! నీటిలో అనంతంగా కనబడుతున్న ంచుపలక క్రింది భాగాన్ని ముక్కుతో పొడుస్తూ కేరింతలు కొడుతున్న



పిల్ల తిమింగలాన్ని చూసిందది! దానికీ ఈ వింత ఆట నచ్చింది! అదీ సరదాగా మంచుపలకను అక్కడక్కడ ముక్కుతో పొడిచి బండరాళ్ళ నీటిలోకి జారిపోతుంటే తమాషాగా చూడసాగింది!

సరిగ్గా అరగంటలో ఆ ప్రదేశమంతా తిమింగలాలతో నిండిపోయింది. అన్నీ మంచు పలకను పొడుస్తూ ఆ సరదా ఆటలో పాలు పంచుకోసాగాయి. వందలటన్నుల మట్టి, రాళ్ళు నీటిలోకి నిశ్శబ్దంగా జారిపోతున్నాయి!

ఆ మంచుపలక నిదానంగా ముందుకు కదులుతూనే వుంది!

అది కదులుతున్న సముద్ర ప్రాంతంలో... అట్టడుగున వేల సంవత్సరాలనుండి నిశ్శబ్దంగా పడి వుండబడిన బడబానలం రగులుకోసాగింది! సీ బెడ్‌లో వందల అడుగుల లోతున్న అగ్నిపర్వతం ఒకటి సెగలు కక్కుతూ బద్దలవటానికి సిద్ధంకాసాగింది. ఆ వేడికి సముద్రం అట్టడుగు జలాలు వేడెక్కి మరుగుతున్నాయి బడబానలంలోని లావా సీబెడ్ బద్దలుగొట్టుకు పైకి చిమ్ముకురావటానికి కుతకుతలాడుతూ వుడుకుతోంది! ఆ అంతర్గత బడబానల పర్వతం బద్ధలయి లావాను విడుదలచేస్తే ఉద్భవించే వేడిమి.. విస్ఫోటనం ఆ ఐస్ పలకలో కొంత భాగాన్ని ఏ క్షణాన్నయినా తునాతునకలు చేసేస్తుంది!

సముద్ర గర్భంలో ప్రాణం పోసుకుంటున్న ఆ వుత్పాతం సూచనలు ఏ మాత్రం కనబడటంలేదు!

నీటిపై జారుతున్న మంచుపలక అడుగున తిమింగలాలు తమ సరదా ఆటను అత్యంత వుత్సాహంతో ఆడుతూనే వున్నాయ్!!

* * * * *

పారిస్‌లోని ఇంటర్నేషనల్ న్యూస్ నెట్‌వర్క్ హెడ్ క్వార్టర్స్‌లోని INN చీఫ్ డైరెక్టర్ రూమ్‌లో వీడియో ఫోన్ మృదువుగా శబ్దం చేసింది.

చీఫ్ డైరెక్టర్ హడావుడిగా బటన్ నొక్కాడు. తెరమీద భరద్వాజ రూపం ప్రత్యక్షమయింది

"వాటీజ్ ది న్యూస్ భరద్వాజా....!" సిగరెట్ పెదాలమధ్యనుంచి తీసి ఆత్రంగా అడిగాడతను.

"లలిత్‌నుండి ఫస్ట్‌న్యూస్ ఐటమ్ ఇంత క్రితమే అందింది సర్.. మీరు చూసి ఓ.కె. అంటే ఆ న్యూస్ రిలీజ్ చేసేస్తాను?" చెప్పాడు భరద్వాజ!

"రన్ యిట్...!" చెప్పాడు డైరెక్టర్.

భరద్వాజ అంతక్రితమే వర్డ్ ప్రొసెసర్‌లో ప్రింట్ అయిన షీట్‌ని చదవసాగాడు.

గంభీరంగా వింటున్నాడు డైరెక్టర్! చాలా పవర్‌ఫుల్ వాక్యాలతో నిండివుందా న్యూస్ రిపోర్ట్! పావుగంట పట్టింది లలిత్ పంపిన వార్తా సంకలనం చదవటానికి భరద్వాజకి.

"భరద్వాజ.... ఈజిట్ రియల్.. లలిత్ రాసిన ఆఖరి పేరాలు..."

"ఎస్ సర్....లలిత్ న్యూస్ పంపితే అందులో అనుమానించటానికి లేశమయినా అవకాశం వుండదు. ఐస్ షెల్ఫ్ ప్రయాణిస్తున్న సముద్ర గర్భంలో ఒక భయంకరమైన అగ్నిపర్వతం ప్రేలడానికి సిద్ధంగా వుందని చెప్పేడు లలిత్ అది ప్రేలితే ఏర్పడే లావా ప్రవాహం ఐస్ షెల్ఫ్‌ని చాలా వేగంగా కరిగించివేస్తుంది. షెల్ఫ్‌లో కొంత భాగం వెంటనే కరిగిపోయి సముద్రంలో హఠాత్తుగా వరద వస్తుంది. లలిత్ యిచ్చిన వివరాల ప్రకారం అమెరికాలో చాలా భాగాలు కొన్ని గంటలలో జలమయం అవుతాయి. న్యూయార్క్, లండన్, బ్యూనోస్ ఎయిర్స్, కేప్ టౌన్, హాంగ్ కాంగ్, టోక్యో.. లాస్ ఏంజిలిస్‌లలోకి సముద్రపునీరు చొచ్చుకు వచ్చి వేస్తుంది. ఇరవైఆరు అడుగులకంటే తక్కువ ఎత్తువున్న ప్రతి ప్రదేశాన్ని నీరు ముంచివేస్తుంది. అతి పెద్ద భవనాల పై భాగాలు తప్ప మరేమీ నీటిలో మునగకుండా తప్పించుకోలేవ్....!"

"హాలెండ్.. హాలెండ్ పరిస్థితి ఏమిటి?"

"సారీ సర్.. సముద్ర వుపరితలంకంటే 40 పర్సెంట్ లోలెవల్‌లో వున్న హాలెండ్ పూర్తిగా నీటిలో మునిగిపోతుంది ..ఆదేశాన్ని చూడలేం!"



"గుడ్ గాడ్.. యింత తక్కువ వ్యవధిలో... కొన్ని లక్షల మందిని అక్కడినుండి ఎలా తరలించగలరు. ఎంతమంది ఈ సముద్రపు వరదలో బలికాబోతున్నారు....?" మొహం వెల్లబడగా గొణిగాడతను!

"లెక్క కట్టలేం సర్... ఈ వార్తను స్పెషల్ యింటర్నేషనల్ ఎడిషన్‌గా రిలీజ్ చేయాలనుకుంటున్నాను...!"

"డూ యిట్... ప్రపంచానికి ఈ వార్త వెంటనే తెలియాలి.... భరద్వాజ.. యింత భయంకరమైన వార్తను మనం ప్రచురించటం యిదే మొదటిసారి కదూ...!"

"అఫ్‌కోర్స్ ఎస్ సర్...!"

"ఈ వార్తా సంకలనానికి లలిత్ ఏం పేరు పెట్టేడు ..!"

"హిమ ప్రళయంలో భూ మండలం. !!" నిర్లిప్తంగా చెప్పాడు భరద్వాజ !

అప్రయత్నంగా శరీరం జలదరించింది డైరెక్టర్‌కి. "ఎన్ని కాపీలు వేయిస్తున్నావు...!

"ట్వెంటీ మిలియన్...మన ఆసియన్ ప్రెస్‌లన్నీ ఈ ఎడిషన్‌తోనే నిండిపోతాయ్....!"

"రైట్.. అవి చాలకపోతే యూరోపియన్ ప్రెస్‌లను కూడా తాత్కాలికంగా ఈ న్యూస్‌కోసమే కేటాయించుకో. ప్రస్తుతం యింతకంటే గొప్ప వార్తలు మనం ఏ పేపర్‌కి అందించలేం....!" తేలపంగా చెప్పాడు INN డైరెక్టర్!!

* * * * *

INN కమ్యూనికేషన్ ప్లేయిన్ ఆస్ట్రేలియాను దాటుతుండగా తన సెకండ్ న్యూస్ ఐటమ్‌ను ప్రిపేర్ చేయసాగాడు లలిత్. తను అంతక్రితం పంపిన వార్త ప్రపంచంలో అన్నిటిని నెట్‌వర్క్‌లకి ఫీడ్ చేయబడి ప్రపంచంలో సామాన్య ప్రజలలో దుమారాన్ని లేపి గంట అయింది! వివరంగా వార్తలు ప్రచురించే పత్రికలకి ఆ ఐటమ్స్ రిలీజ్ చేశారు ప్రపంచ వార్తా పత్రికలు ఆ వార్తను విడుదల చేయటం కూడా ప్రారంభమయింది!

లలిత్ యిచ్చిన వివరాలతో జాగ్రఫికల్ మేప్‌లు తయారుచేసి ప్ర ప్రచురిస్తున్నాయి కొన్ని పత్రికలు.. ప్రపంచ ప్రజలలో బయలుదేరి కలవరం ఎన్ని దారుణాలు జరిగేందుకు తోడ్పడుతుందో తెలియదు!

ప్రజల తరలింపును అంతక్రితమే వివిధ దేశాలు ప్రారంభించేశా అవకాశమున్న ప్రతి వాహనం అందుకు వుపయోగపడుకోందని ఫీడ్‌బాక్ అందింది అతనికి!

ఎయిర్ పోర్ట్స్ జనంతో కిక్కిరిసి పోతున్నాయని వార్తలు అం తున్నాయి. ప్రజలు ఎక్కడికక్కడ సురక్షిత ప్రాంతాలు చేరుకోవా ఆత్రంతో పరుగులు తీస్తున్నారు!

ముంచుకు వస్తున్న వరదనుండి ప్రాణాలు దక్కించు ప్రయత్నాలు..ఎంతవరకూ నెరవేరతాయ్. ఎంతమంది ఈ వరద రక్క బలవుతారో తెలియదు!

లలిత్ రెండవ న్యూస్ ఐటమ్ తయారుచేస్తుండగా టిన్నూ పం కాబిన్‌లో టి.వి ముందు కూర్చున్నారు. టి.వి.లో లలిత్ పంపిన వా పూర్తి వివరాలతో చూపిస్తున్నారు. అవిగాక లోకల్ న్యూస్ ట్రాన్స్‌మిట్ అవుతోంది!

టిన్నూ టి.వి యింటర్నేషనల్ ఛానెల్‌ను న్యూజిలాండ్ లో ఛానెల్‌లో కలిపాడు!

ఆ టి.వి కి వున్న సౌకర్యాలలో ఒకటి కంప్యూటర్ సింథసైజ వచ్చే వివరాలు వచ్చినట్లు కంప్యూటర్‌లో నిక్షిప్తం అవుతాయి!

టి వి తెరమీద న్యూస్ ఐటమ్‌లు గిర్రున తిరుగుతున్నాయి. టి ఆసక్తిగా ఆ వార్తలను చూస్తున్నాడు. అయిదు నిమిషాల తరువాత "ఆ మయోరీ ఐలెండ్ ఎక్కడుంది?" అకస్మాత్తుగా అడిగాడు టిన్నూ!

లలిత్ తలెత్తిచూసి "ఎందుకు టిన్నూ?" అడిగాడు.

"మరేమో.... ఆ ఐలెండ్ రేపు మధ్యాహ్నానికి ఒక పెద్ద ఉప్పె వస్తుందని అనుకుంటున్నారట. అక్కడ ప్రజలందరూ ఒక పర్వతంపై వెళ్ళిపోయారట. ఎవరో ఆర్య అనే ముసలాయన ఆ విషయం చెప్పా



అతనికి ఫ్యూచర్ గురించి ముందుగానే తెలుసుకునే శక్తి వుందట... ఏమైనా దాదీ!"

చివ్వున తలెత్తాడు లలిత్. అప్పటికే టి.వి. తెరమీద పడుతున్న వార్తలు అయిపోతున్నాయ్. అది లోకల్ న్యూస్ రిపోర్టర్స్ రిలే చేస్తున్న వార్తలు! చటుక్కున్న టి.వి. మీది రిపీట్ బటన్ నొక్కాడు లలిత్.

అంత క్రితమే ముగిసిన వార్తా సంకలనం మొదటినుండి తిరిగి తెర మీద ప్రత్యక్షం కాసాగింది.

మయోరీ ఐలెండ్ : ఈ ఉదయం మయోరీ దీవిలోని ప్రజలు తమ నివాసాలను ఖాళీచేసి దీవిలోవున్న అతి ఎత్తయిన పర్వత శిఖరాల మీదకి వెళ్ళిపోయారు. వారు తమ సకల వస్తువుల్ని ఆఖరికి చేపల బోట్లుకూడా పర్వతం మీదకి తీసుకుపోయారు. అందుకు కారణం మయోరీలు దైవంగా భావించే ఆర్య అనబడే 128 సంవత్సరాల వృద్ధుడు. అతనికి టెలిపతిక్ పవర్ వుందని మయోరీల నమ్మకం. ఆర్య రేపటి మధ్యాహ్నం ఒక భయంకరమైన ఉప్పెన కెరటం దక్షిణం నుండి విరుచుకుపడి దీవిని తాకుతుందని జోస్యం చెపుతున్నాడు. దీవిలో ఉత్తరాన వున్న పర్వతాలు తప్ప మరేమీ ఆ నీటి ప్రవాహంలో మునగకుండా వుండవని ఆర్య ఉవాచ!

అందుకే తన జాతీయులను రక్షించుకునేందుకు ఆర్య పర్వతాలను ఆశ్రయించేడు.

గతంలో ఆర్య యిలాగే రాబోయే అనేక ప్రకృతి వైపరీత్యాల గురించి ముందుగానే చెప్పి మయోరీలను మృత్యు వాతపడకుండా తప్పించాడని రికార్డ్‌లు చెపుతున్నాయి.

రేపటి మధ్యాహ్నానికి భయంకరమైన
ఉప్పెన కెరటం నిజంగానే వస్తుందని మయో
రీలు నమ్ముతున్నారు! ఈ ఉప్పెన మంచు
ఖండం నుండి వస్తుందని ఆర్కా చెపుతున్నాడు
కాని INN ద్వారా అందిన వార్తలను బట్టి
రేపటి మధ్యాహ్నానికి ఎటువంటి ఉప్పెన వచ్చే
అవకాశం లేదు.

లలిత్ తెరమీద కదులుతున్న అక్షరాలనే విభ్రాంతిగా చూస్తుండి పోయాడు.

మంచుఖండం నుండి ఉప్పెన వస్తుందని ముందుగానే ఆ వృద్ధుడు ఎలా గ్రహించేడు. ఉప్పెన కెరటం తన లెక్కల ప్రకారం ఎట్టి పరిస్థితిలోనూ రాదు.... నీరు మెల్లగా మట్టం పెరుగుతూ నేలను ముంచవచ్చు. అదీ రేపటి మధ్యాహ్నానికి మయోరీ ఐలెండ్ వరకూ నీటిమట్టం పెరగదు.

ఎందుకో ఆర్కా అనబడే వృద్ధుడి మాటలలో ఏదో నిజం ఉందని అనిపించసాగింది లలిత్‌కి కాబిన్‌మైక్ రన్‌చేసి పాండ్యన్‌ని పిలిచేడతను.

"ఎస్ బాస్....!" పాండ్యన్ కంఠం వినబడింది.

"పాండ్యన్.... యిక్కడికి మయోరీ ఐలెండ్ ఎంతదూరంలో వుంది...?"

క్షణం నిశ్శబ్దం తరువాత "మనం ప్రస్తుతం ప్రయాణిస్తున్న చోటికి 2300 మైళ్ళదూరంలో ఉంది బాస్....!" చెప్పాడు పాండ్యన్!

"అక్కడ ఎయిర్‌పోర్ట్ వంటి సౌకర్యం వుందా ?" అడిగాడు లలిత్.

"ఒక్కక్షణం ఆగు...!" అన్నాడు పాండ్యన్. అతను కంప్యూటర్ డాటా చెక్ చేస్తున్నాడని అర్థమయింది లలిత్‌కి. ఒక నిముషం తరువాత వినబడింది పాండ్యన్ కంఠం.

"ఉంది బాస్... అది చాలా పాతకాలపు ఎయిర్‌ఫోర్స్ బేస్...



ఫస్ట్‌వరల్డ్ వార్‌లో న్యూజిలాండ్ కట్టింది— దాన్ని ప్రస్తుతం ఉపయోగించటంలేదు—!"

"మనం అక్కడ లాండ్ కాగలమా—?"

"వై నాట్ బాస్— లాండ్ కాగలం—!"

"దెన్— సాధ్యమైనంత త్వరగా మనం మయోరీలో లాండ్‌కావాలి పాండ్యన్—!" గంభీరంగా అన్నాడు లలిత్!

"అఫ్‌కోర్స్— అలాగే— కానీ ఎందుకు బాస్—!"

"పాండ్యన్— ఆ దీవిలో ఒక వయో వృద్ధుడు ఉన్నాడు— అతను ఒక విచిత్రమయిన విషయాన్ని చెపుతున్నాడు— నాకెందుకో అతనితో మాట్లాడాలనివుంది—!"

"రైట్ బాస్— గెట్ రెడీ ఫర్ లాండింగ్—!"

లలిత్ ఛెయిర్ వెనక్కి వాలి 'ఆర్కా' అనుకున్నాడు మెల్లగా !!

* * * * *

ప్రెసిడెంట్ గులాంవలి లోపలికి రావటంతో అందరూ లేచి నిల బడ్డారు!

తన సీట్ దగ్గరికివచ్చి కూర్చుంటూ అందరినీ కూర్చోమన్నట్లు సైగ చేశాడు ఆయన!

అందరూ కూర్చున్నారు.

గులాంవలి చూపు జనరల్ బేగ్ మీదకి తిరిగింది. "జనరల్— ఆ ప్రపోజల్‌ను పార్లమెంటు రహస్య సమావేశంలో పెట్టాను— మీ ప్లాను నాకు ఇష్టం లేకపోయినా పార్లమెంట్ ఆమోదించింది!"

జనరల్ బేగ్ మొహం వెలిగిపోయింది! "థ్యాంక్యూ మిస్టర్ ప్రెసిడెంట్—!" ఆనందం దాచుకునే ప్రయత్నం చేయలేదతను!

"కానీ— అందుకు కొన్ని షరతులు కూడా విధించింది పార్లమెంట్!" ఖంగుమంది గులాంవలి కంఠం.

బేగ్ ఏమిటి అన్నట్లు చూశాడు.

"మీ పథకం వల్ల పాకిస్తాన్‌కి మేలు జరుగుతుందన్న వుద్దేశ్యంతో పార్లమెంట్ మీ మిలటరీ యాక్షన్‌ని అనుమతించింది. కానీ— మీ ప్లాన్ వల్ల — పాకిస్తాన్ ప్రమాదంలో పడబోతుందన్న సూచనలు కనబడితే— ఏ స్టేజ్‌లో ఉన్నాసరే— మీ పథకాన్ని ఆపుచేసే అధికారం నా కిచ్చింది...!"

"డోన్ట్‌వర్రీ ప్రెసిడెంట్ సాబ్... నా ప్లాన్‌వల్ల పాకిస్తాన్ ఏ అటువంటి చిక్కుల్లోనూ పడదు....!" ధీమాగా అన్నాడు జనరల్ బేగ్.

"పడకుండా వుండాలనే నేనూ కోరుకుంటున్నాను. మీ సైనిక చర్య వల్ల దేశం యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తే మాత్రం వెంటనే మీ ప్లాన్ రద్దు చేసేస్తాను...!"

"అంటే.. ఇండియా మనమీద యుద్ధం ప్రకటిస్తుందని భయపడుతున్నారా.. నహీ ప్రెసిడెంట్ సాబ్... భారతదేశం అటువంటి పిచ్చి పని చేయదు. ఇంతవరకూ జరిగిన ఏ యుద్ధంలోనూ భారత్ ముందుగా యుద్ధం ప్రకటించలేదు మనమీద. మనం దాడిచేసిన తరువాతే వారు యుద్ధరంగంలోకి దిగారు.. ఇండియన్స్ సెంటిమెంటల్ ఫూల్స్. శాంతి... సహనం... సంప్రదింపుల ద్వారా సమస్య పరిష్కారం అన్న పూత పదాలతో కాలయాపన చేసే అసమర్థులు. మన పథకం గురించి వాళ్ళకి అనుమానం కలిగేలోపే... వాళ్ళు ఆ విషయం చర్చించి నిర్ణయం తీసుకునేలోపే నా ప్లాన్ అమలుజరిగిపోతుంది ఆ తరువాత యుద్ధం ప్రకటించేది మనమే... విజయం సాధించేదీ మనమే...!"

అసహనంగా ఛెయిర్‌లో కదిలాడు గులాంవలి. "ఆల్‌రైట్.... మీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ చెప్పండి....!"

"ప్రెసిడెంట్ సాబ్.... ఈ క్షణంలో కరాచీ ఎయిర్ ఫీల్డ్‌లో మన అనుమతి కోసం ఎదురుచూస్తూ ఎయిర్ లిఫ్ట్‌కి సిద్ధంగావున్నాయ్ స్పెషల్ దళాలు. నాలుగు ట్రూప్ కారియర్‌లలో బయలుదేరతారు. అందులో మన ఫ్రాగ్ మెన్ కూడా వుంటారు. బి-52 బాంబర్స్, ఏంటి ఎయిర్ క్రాఫ్ట్ గన్స్, టి-39 టేంక్స్ కూడా కారియర్‌లలో బయలుదేరతాయి. వీటన్నిటి కంటే ముందుగా ముంతాజ్ సబ్ మెరైన్‌ను ఐస్ షెల్ఫ్‌కేసి పంపుతాను.



ఫ్లోటింగ్ షెల్ఫ్ అడుగున ముంతాజ్ చేరుకోగానే అండర్ వాటర్ కెమెరా మానిప్యులేషన్‌తో షెల్ఫ్‌ను నేను ఆదేశించే విధానంలో లేసర్‌తో కట్ చేస్తారు. అవి యింటర్నేషనల్ వాటర్స్‌లో ప్రవేశించబోయేముందు మన కారియర్స్ ఎయిర్ లిఫ్ట్ తీసుకుంటాయ్. ఆస్ట్రేలియన్ గవర్నమెంట్‌ను ముందుగానే రీఫ్యూయలింగ్ ఫెసిలిటి రిక్వెస్ట్ చేస్తాం. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం వారు మన కారియర్‌లకి రీఫ్యూయలింగ్ పెర్త్‌లో ఎరేంజ్ చేస్తారు.... అక్కడ కాస్త ఆగిన తరువాత తిరిగి ఎయిర్ లిఫ్ట్ అవుతాయ్ మన కారియర్‌లు, అవి ఐస్ షెల్ఫ్‌ను సమీపించేసరికే ముంతాజ్ షెల్ఫ్‌లో మనకు కావలసినంత మేరా ముక్కలు కట్ చేస్తుంది. పారాట్రూపర్స్ వెంటనే ఐస్ బ్లాక్ మీదకి జంప్ చేసి వాటిని తమ అధీనంలోకి తీసుకుని ఫ్రెయాన్ యింజెన్స్ ఎరేంజ్ చేస్తారు...!"

"ఒన్ మినిట్.... ప్రస్తుతం ఐస్ షెల్ఫ్ మీద పరిస్థితి ఏమిటి.... షెల్ఫ్‌మీద పొగమంచు పల్చబడిందా?"

బేగ్ తలతిప్పి ప్రక్కనే వున్న జహీరాకేసి చూశాడు

"జహీరా గొంతు సవరించుకొని "లేదు ప్రెసిడెంట్ సాబ్... పొగమంచు రాను రాను దట్టమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయ్...!" అంది!

"ఆ పొగమంచులో మన పారాట్రూపర్స్ టార్గెట్ మీదకి జంప్ చేయగలరా....?"

"కొంచెం కష్టం .కానీ అందుకు మార్గం వుంది...అంటార్కిటికాలో వున్న మన టీమ్‌లో మిలటరీ హెలికాప్టర్‌లు వున్నాయ్. నా కమాండ్‌లో ఆఫీసర్స్ కూడా ప్రస్తుతం అక్కడ వున్నారు. వాళ్ళను ముందుగా పంపి ఫ్లేర్స్ ఎరేంజ్ చేయమని చెపుతాను. ఫ్లేర్స్ యిండికేషన్ తీసుకొని మన పారాట్రూపర్స్ సులభంగా జంప్ చేయగలరు....!"

"ఆల్‌రైట్.... ఈ ఆపరేషన్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది..?"

"ఈ క్షణంలోనే... మన కారియర్స్‌లో మిస్ జహీరాను కూడా సైన్స్ కోసం ఐస్ షెల్ఫ్‌మీదకి పంపుదామనుకుంటున్నాను.. షి విల్ గివ్ టెక్నికల్ రిఫరెన్స్...!"

"సరే.. మీ ఆపరేషన్ ప్రోగ్రెస్ ఎప్పటికప్పుడు నాకు తెలియచేస్తు వుండండి...!"

"అలాగే ప్రెసిడెంట్ సాబ్.. తప్పకుండా తెలియచేస్తాం..!"

గులాంవలి లేచి నిలబడ్డాడు.

*　　*　　*　　*　　*

పాకిస్తాన్ ప్రతిష్టాత్మకమయిన న్యూక్లియర్ సబ్‌మెరైన్ రావీ రెండు వందల అడుగుల లోతున మెల్లిగా ముందుకు సాగుతోంది! కెప్టెన్ సల్మాన్‌ఖాన్ సోనార్ స్క్రీన్‌ముందు కూర్చుని వున్నాడు. అతని ఫస్ట్ లెఫ్టినెంట్ వెనుకే నిలబడి స్క్రీన్‌ను అబ్‌జర్వ్ చేస్తున్నాడు.

సబ్ మెరైన్‌లో వున్న నూటఅరవై మంది క్రూ వివిధ ప్రదేశాల తమ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారు.

కాప్టెన్ తల విదిలించేడు. సుమారు నెల క్రితం అరేబియా సముద్రంలోనుండి హిందూమహాసముద్రంలోకి ప్రవేశించారు వాళ్ళు. ఇండియన్ ఓషన్‌లో సంచరిస్తున్న ఒక భారత్ జలాంతర్గామిని ట్రాక్ చేయటం వారికి అప్పగించబడింది. ఆ కార్యక్రమం సగంలో వుండగా దాన్ని అబార్ట్‌చేసి క్రొత్త కార్యక్రమం అప్పగించబడింది.

నావీ హై కమాండ్‌నుండి వచ్చిన ఆదేశాలను ఎందుకు అని అడగ కుండా పాటించే క్రమశిక్షణ వున్న కాప్టెన్ కోర్స్ ఛేంజ్ చేసి సౌత్ పోల్ కేసి బయలుదేరాడు! పోల్‌ను సమీపిస్తుండగా అంటార్కిటికా నుండి విడి పోయి పసిఫిక్‌కేసి ప్రయాణిస్తున్న ఐస్ షెల్ఫ్ గురించి తెలిసింది!

అప్పుడే మరో కమాండ్ రిసీవ్‌చేసుకున్నారు కాదు.

దాని ప్రకారం నీటిలో తేలుతున్న ఐస్ షెల్ఫ్ క్రిందుగా వెళ్ళి ఐస్ షెల్ఫ్‌ను రెండు మైళ్ళ చదరంలో లేసర్ గన్స్‌తో కట్ చేయమని ఆర్డర్స్!

షెల్ఫ్‌ను అలా ఎందుకు ముక్కలుగా కట్ చేయాలో తెలియదు. కానీ ఆ ఆజ్ఞను పాటించటం చాలా ముఖ్యమని కాప్టెన్‌కి తెలుసు.

అయిదు సంవత్సరాల క్రితం అమెరికానుండి కొన్న ఆ సబ్‌మెరైన్ చాలా శక్తివంతమయింది!



దానిలో పద్నాలుగు అండర్‌వాటర్‌టు సర్ఫేస్ గైడెడ్ మిస్సయిల్స్, ఇరవై టార్పిడోలు ఆరు లేసర్ గన్స్ వున్నాయి. మిస్సయిల్స్‌కివున్న వార్ హెడ్స్ చాలా శక్తివంతమైనవి!

అదీగాక ఒక న్యూక్లియర్ సబ్ మెరైన్‌కి వుండవలసిన అన్ని హంగులు వున్నాయ్ దానికి!

పవర్‌ఫుల్ సోనార్ సెన్సర్‌లు నీటిలో వందల మైళ్ళ దూరాన్ని సెన్స్ చేసి సిగ్నల్స్ పంపిస్తాయి శాటిలైట్ కనెక్టెడ్ కమ్యూనికేషన్ సిస్టంలో నావీ హైకమాండ్‌తో ప్రతి క్షణం కాంటాక్ట్ కలిగి వుంటారు వారు!

"షెల్ఫ్ ఎంత దూరంలో వుంది..?" అలసటగా అడిగాడు కాప్టెన్!

"రెండువందల మైళ్ళ దూరంలో వున్నాం కాప్టెన్ సాబ్.. షెల్ఫ్‌ను సమీపించటానికి మరో అయిదు గంటలు పడుతుంది...!" లెఫ్టినెంట్ జవాబిచ్చాడు!

"బీకేర్‌ఫుల్... నీటిలో మునిగివున్న షెల్ఫ్‌కి సాధ్యమైనంత ఎక్కువ దూరం మెయిన్‌టెయిన్ చేయాలి మనం... షెల్ఫ్ అడుగున ప్రవేశిస్తూనే ఫైరింగ్ పొజిషన్‌లోని లేసర్ గన్స్ వచ్చేలా కంప్యూటర్ ప్రోగ్రాం చేయాలి.... హై కమాండ్ ఆర్డర్స్ ప్రకారం ఇరవై ఐస్‌బ్లాక్‌లు కట్‌చేసిన తరువాత మనం యిక్కడినుండి రిటర్న్ కోర్స్ ప్రారంభించవచ్చు..!" నిదానంగా చెప్పాడు కాప్టెన్!

"జీ... కాప్టెన్‌సాబ్ ...!"

ప్రపంచంలో సగాన్ని నిర్దాక్షిణ్యంగా ముంచేయటానికి ప్రయాణమైన భయంకరమైన ఐస్ షెల్ఫ్‌ను అన్ని ముక్కలుగా ఎందుకు కట్ చేయమన్నారో వూహించటానికి ప్రయత్నిస్తూ ఛెయిర్‌లో వెనక్కి వాలాడు కాప్టెన్.

నల్లని అతి పెద్ద తిమింగలంలా సబ్‌మెరైన్ నీటి అడుగున షెల్ఫ్ కేసి కదులుతూ ముందుకు సాగుతోంది.

*　　*　　*　　*　　*

ఎటు చూసినా సముద్రం.... అనంతంగా విస్తరించుకుపోయి అంతూ దరీ కనబడకుండా... భీతి గొలుపుతున్న సముద్రం....! మైనస్ డిగ్రీల టెంపరేచర్.... షోలార్ సూట్స్ లేకపోతే రక్తం గడ్డకట్టి మరణించేటంత చలి..! దూరంగా భయంకరమైన పర్వతంలా తెల్లగా ఐస్ షెల్ఫ్..!

నిస్పృహగా తల విదిలించాడు వరుణ్! అతనువున్న లైఫ్‌బోట్‌లో మరో ముగ్గురు మాత్రం ఉన్నారు.! తమ ఫ్లీట్ ఐస్ షెల్ఫ్‌ను ఢీకొన్న తరువాత లైఫ్ బోట్‌లలో బయలుదేరి ఇరవై నాలుగుగంటలు గడిచిపోయాయి. తమను చుట్టుముట్టిన పొగమంచులోనుండి బయట పడేసరికి మిగిలిన లైఫ్‌బోట్‌లు ఏమయిపోయాయో జాడయినా దొరకలేదు. రెండు గంటలు కష్టపడి బైనాక్యులర్స్‌లో తమ సహచరుల బోట్‌లకోసం గాలించాడు వరుణ్. ఫలితం శూన్యం.

తమ వెనుక తాపీగా తెల్లని భూతంలా వస్తోంది ఐస్ షెల్ఫ్! దానికి దూరంగా వెళ్ళటానికి శక్తి సరిపోని లైఫ్‌బోట్.! ఎనర్జీ బిస్కట్స్ పాకెట్‌లు అరగంట క్రితమే అయిపోయాయి. మంచినీళ్ళు లేవు. నిద్రలేదు విశ్రాంతిలేదు.

వరుణ్ తప్ప మిగిలినవారు ఒక రకమైన భయంతో ప్రాణాలమీద ఆశ వదిలేసుకున్నారు. ఆ నడి సముద్రంలో తమను రక్షించేందుకు ఎవరూ రారని తెలుసు... ముందు తాము... వెనుక ఐస్ షెల్ఫ్... ఎన్నిరోజులు తాము ఈ బోట్‌లో బ్రతికి ఉండగలరు....?

వరుణ్ నాలుకతో పెదాలు తడుపుకున్నాడు. వుప్పగా తగిలింది నాలికకి ఉప్పుపొర!

తాము మరణించటం తథ్యం అని వరుణ్‌కి తెలుసు. కానీ.... చచ్చేలోగా బ్రతికేందుకు ఏదో ఒక ప్రయత్నం చేయాలనివుంది. మెదడు మొద్దుబారిపోయి ఎటువంటి ఆలోచన తట్టడంలేదు.

లైఫ్ బోట్‌లో నీరసంగా జాలిగిలబడిపోయిన తన సహచరుల్ని చూశాడు వరుణ్! అందరూ శూన్యంలోకి చూస్తున్నారు. గాజు గుడ్లలాంటి కళ్ళలో నిర్లిప్తత!



తలతిప్పి బైనాకులర్స్ ఫోకస్‌చేసి చూశాడు వరుణ్! నీటిలో ఒక వంతు మునిగి మూడువంతులు పైకి తేలి గంభీరంగా కదులుతుంది ఐస్ షెల్ఫ్! దానిముందు భాగం ఒక కోట గోడలా నీటిపై పన్నెండు వందల అడుగుల వరకూ విస్తరించుకుపోయివుంది.

"కోటగోడ....!" వరుణ్ మెదడులో తళుక్కున మెరిసిందో ఆలోచన!

బైనాకులర్స్ జాగ్రత్తగా ఫోకస్‌చేసి షెల్ఫ్ ముందు భాగాన్ని జాగ్రత్తగా పరిశీలించేడతను.

అది నిటారుగా లేదు... ముందు అక్కడక్కడ విరిగిపోయిన ఐస్ పెళ్ళలలో లోతయినా గుహలవంటి పగుళ్ళలో కనబడుతోంది!

వరుణ్ తనముందు లైఫ్‌బోట్‌లో పడివున్న రెస్క్యూ రేన్‌ను చూశాడు.

అరువందల పొడవున్న పైలాన్ రోప్ అది. దాని చివర్నే గేలం ముళ్ళవంటి ఒక హుక్‌వుంది. ఆ హుక్‌ను దూరంగా విసిరేందుకు ఉపయోగించే ఎయిర్ గాస్ కూడా వుంది.

లైఫ్‌బోట్‌లోకి ఎక్కుతూ ఆ రోప్ కిట్‌ను అనాలోచితంగానే తన వెంట తెచ్చాడు వరుణ్! ఇప్పుడా రోప్ సాయంతో ఈ సముద్రం బారినుండి తప్పించుకునే మార్గం తట్టిందతనికి!

"అహమద్...!" ప్రక్కనేవున్న తన జూనియర్ భుజం పట్టుకుని కుదిపేడు వరుణ్!

కోమాలో వున్నట్లున్న అహమద్ వరుణ్ కంఠంలో మార్పుకి ఈ లోకంలోకి వచ్చినట్లు చప్పున తెప్పరిల్లి "యస్ సర్..!" అన్నాడు!

"మన లైఫ్‌బోట్ యింజెన్ టేంక్‌లో అయిల్ అంతా అవలేదు కదూ...!"

"లేదు సర్.. అత్యవసర పరిస్థితికి వుపయోగపడుతుందని రిజర్వ్ టాంక్ అలాగే వుంచాను.!"

"వెరీగుడ్.. వెంటనే యింజెన్ స్టార్ట్‌చేసి బోట్‌ను వెనక్కి తిప్పు..!"

నిరాసక్తంగా వారి మాటలు వింటున్న మిగిలిన యిద్దరూ ఆ మాటలకి పులిక్కిపడి "ఎందుకు సర్?" అప్రయత్నంగా అడిగేరు.

వారికేసి సూటిగా చూశాడు వరుణ్. "ఈ లైఫ్‌బోట్‌లో తీసుకుని చచ్చేకంటే సాయం దొరికే చోటుకే సాహసంతో చేరుకోవటానికి అహమద్ నేను చెప్పింది చెయ్..!" గంభీరంగా అన్నాడు వరుణ్.

అతని మాటలలో వినబడిన స్థైర్యం కొత్త ఆశను రేపగా అహమద్ వెంటనే యింజన్ స్టార్ట్‌చేసి బోట్ వెనక్కి తిప్పాడు. యింజన్ ప్రొపెల్లర్స్ తిరగటం ప్రారంభించగానే బోట్ వేగంగా నీటిపై తేలుతూ ముందుకు కదులుతున్న ఐస్‌షెల్ఫ్‌కేసి బయలుదేరింది.

అతని మనసులో వుద్దేశ్యం తెలుసుకోవటానికి అన్నట్లు వరుణ్ మొహంలోకే చూడసాగారు వారు! వరుణ్ వారందర్నీ ఒకసారి కలయ చూసి "జాగ్రత్తగా వినండి.. మనం యిప్పుడు ప్రాణాలకి తెగించిసాహసం వంటి చెయ్యబోతున్నాం... షెల్ఫ్‌ను చేరుకోగానే ఈ రోప్ సాయంతో షెల్ఫ్‌పైకి ఎగబ్రాకి ఎక్కాలి మనం..:"

"ఇంపాజిబుల్..! ?" కంగారుగా అన్నారు ముగ్గురూ!

"కాదు . పాజిబుల్.. అయితే అందుకు గుండె ధైర్యం, మొండి సాహసం కావాలి.. షెల్ఫ్ అంచులో అక్కడక్కడ పగుళ్ళు, కేవిటీస్ వున్నాయి. మనం రోప్ సాయంతో ఒక్క కేవిటిని చేరుకొని షెల్ఫ్‌పైకి చేరుకోవటం అసాధ్యంకాదు...!"

"ఐస్‌షెల్ఫ్‌లో హుక్ సరిగ్గా లాండ్‌కాదు— అదివుండి పోతే..!"

"చచ్చిపోతాం....!" భయంగా అన్నాడు అహమద్.

"ఇలాగే కూర్చుని వుంటే బ్రతికివుంటామా..?" సూటిగా అడిగాడు వరుణ్!

ఎవరూ మాట్లాడలేదు. "నా మాట వినండి . ఈ పరిస్థితిలో మనకి ఎవరయినా సాయంచేయాలంటే ఈ సాహసం మనం చేయక తప్పదు... ముందుగా నేను పైకి వెడతాను . తరువాత మీరు రండి...!"

అందరూ మొహమొహాలు చూసుకున్నారు. ఒకరికొకరు తోడు వున్నామన్న నిజం ధైర్యాన్ని యిచ్చింది వారికి "సరే సర్.. మీ యిష్టం.." అన్నారు!



"వెరీగుడ్.... అహమద్.... ఎయిర్‌గన్ రెడీ చెయ్యి... హుక్‌ను గన్ నాజిల్‌కి తగిలించి రోప్ హుక్‌కి బలంగా నాట్ వెయ్యి. కమాన్ క్విక్....!"

ఇరవై నాలుగుగంటలు మంచులా ఘనీభవించిపోయిన స్తబ్దతలో నుండి చలనంలోకి వచ్చారు వారందరూ. అందరిలోనూ ఏవో ఆశ... బ్రతికే ప్రయత్నం చేస్తున్నామన్న తృప్తి!

వాళ్ళ లైఫ్‌బోట్ ఐస్‌షెల్ఫ్ అంచును చేరుకుంది.

వరుణ్ ఎయిర్ గన్ తీసుకున్నాడు చేతిలోకి. ఒక పగులును గురి చూసి ఎయిర్‌గన్ ఫైర్ చేశాడు. హుక్ బాణంలా దూసుకుపోయింది. దానికి కట్టబడి వున్న నైలాన్ రోప్ కూడా గాలిలోకి లేచింది. హుక్ సూటిగాపోయి ఆ పగులులో పడింది! సగం రోప్ షెల్ఫ్ అంచునుండి వ్రేలాడుతోంది. రోప్‌ని పట్టుకుని చిన్నగా లాగాడు వరుణ్. కొంచెం జారింది రోప్. మళ్ళీ గుంజాడు దాన్ని వరుణ్!

హుక్ పగులులో యిరుక్కుని తాడు నిలబడింది. రోప్‌ను పట్టుకుని బోట్‌లోనే వ్రేలాడాడు వరుణ్ నిలబడింది! ఎయిర్‌గన్ నడుముకి కట్టుకుని ముగ్గురికేసి చూసి చెయ్యి వూపి రోప్ పట్టుకుని షెల్ఫ్ అంచును కాళ్ళతో తన్నిపెట్టి పైకి ప్రాకటం ప్రారంభించేడతను.

ముగ్గురు తామున్నస్థితి సయితం మరిచి విభ్రాంతిగా పైకి ఎగబ్రాకు తున్న అతన్నే చూస్తూండిపోయేరు! అరగంటలో అతను పగులును చేరుకుని చెయ్యి వూపాడు.

మిగిలిన వారికి ధైర్యం వచ్చింది! అహమద్ త్రాడు అందుకున్నాడు

రెండు గంటల తరువాత వారు నలుగురు పగులులోకి చేరుకున్నారు.

హుక్‌ను పగులులోనుండి బయటికి లాగి మరోసారి ఎయిర్‌గన్‌కి తగిలించి పై అంచును గురి చూశాడు వరుణ్! రెండవ అంచెలో అది మరో లోతైన పగులులోకి వెళ్ళిపడి యిరుక్కుంది!

అక్కడినుండి మళ్ళీ రెండవ స్టెప్ వరకూ చేరుకోవటానికి రెండు గంటలు పట్టింది వారికి.

మూడవ అంచెలో అది షెల్ఫ్ ఉపరితలంమీదకి వెళ్ళిపడింది!

షెల్ఫ్ ఉపరితలం మీద ఏర్పడిన పగుళ్ళలో యిరుక్కుంది హాక్!

వరుణ్ ముందుగా పైకి ఎగబ్రాకసాగాడు. చాలా డేంజరస్ ఫీట్ అది. ఉపరితలం మీది పగులులోనుండి హాక్ ఏమాత్రం ప్రక్కకి తొలగినా.... పన్నెండు వందల అడుగుల ఎత్తునుండి జారి కంటికి కన బడని లోతుల్లోకి వెళ్ళిపోతాడు వరుణ్!

అంగుళం అంగుళం ప్రాకుతూ ఉపరితలానికి యాభై అడుగుల దూరానికి వచ్చేశాడతను!

అప్పుడు జరిగిందా సంఘటన... ఉపరితలం మీద పగులులో యిరుక్కున్న హాక్ అతని బరువుకి పగులులోని ఐస్‌ను పెళ్ళగించి బయటికి వచ్చేసింది!

అంతే... వరుణ్ అంత ఎత్తునుండి పిట్టలా జారిపోసాగాడు!!

* * * * *

RAW డైరెక్టర్ మెల్లిగా ప్రెసిడెంట్ రూమ్‌లోకి అడుగు పెట్టేడు!

ప్రెసిడెంట్ మిలటరీ ఎడ్వయిజర్ తలెత్తి చూశారు. "కమాన్ సర్... మీకోసమే ఎదురు చూస్తున్నారు ప్రెసిడెంట్....!" ఆహ్వానించేడు

గదిలోని రివాల్వింగ్ ఛెయిర్‌లో కూర్చుని కంప్యూటర్ ప్రింట్ అవుట్‌లు చూస్తున్న ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తలెత్తారు. "ఎస్ మిస్టర్ డైరెక్టర్... వాట్స్ యువర్ రిపోర్ట్....?" కళ్ళజోడు తీసి అలసటగా కనులు రుద్దుకుంటూ అడిగారాయన!

"సర్...!" తడబడ్డాడు RAW డైరెకర్. "అడ్మిరల్ జ్ఞానమూర్తి చెప్పిన విషయం నిజమే.... పాకిస్తాన్ మిలటరీ ట్రూపర్స్ కరాచీ నుండి అంటార్కిటికా కేసి బయలుదేరాయని నా కొంటాక్ట్ ద్వారా కన్ఫర్మేషన్ అందింది. దే ఆర్ గోయింగ్‌టు అక్యుపై దట్ షెల్ఫ్...!" ఖిన్నుడయినట్లు అన్నాడతను!



"అంటే అడ్మిరల్‌కి అందిన సమాచారం సరయిన ప్రదేశంనుండే వచ్చిందన్న మాట....! యిప్పుడు మనకి వున్న అవకాశాలేమిటి?" సాలోచనగా అడిగారు ప్రెసిడెంట్!

డిఫెన్స్ మినిస్టర్ మిలటరీ ఎయిడీకేసి చూశాడు. "పాకిస్తాన్ ఐస్ షెల్ఫ్‌లను మన తీరంలో బ్లాస్ట్‌చేసేలోపే ఆ దేశంమీద యుద్ధం ప్రకటించటం కంటే మరో మార్గంలేదు...!" చిన్నగా అన్నాడాయన!

"అందువల్ల పాకిస్తాన్ తన అంటార్కిటిక్ ఆపరేషన్ ఎబాండన్ చేస్తుందా?"

"చెయ్యదు....!" అంతవరకూ మౌనంగావున్న సి.బి.ఐ. డైరెక్టర్ అన్నాడు. "మనం ఈ సమయంలో యుద్ధం ప్రకటిస్తే అది తొందరపాటు చర్య అవుతుంది తప్ప....మరే విధంగానూ వారి ఆపరేషన్ ఆగదు....మన యుద్ధ ప్రకటనవల్ల వాళ్ళ ఆపరేషన్‌కి మరింత వూతం వస్తుంది...మనల్ని ఎదుర్కొంటూనే వారు తమ ఆపరేషన్ అమలుచేస్తారు...!"

పాక్ స్నో కేట్స్ దళాలు ఐస్‌షెల్ఫ్‌ను ఆక్రమించుకోకుండా మనం ఆపగలమా....?"

"అందుకూ అవకాశంలేదు.... ఈ క్షణంలో మనం ఆ ప్రయత్నం ప్రారంభించే లోపే వారు షెల్ఫ్‌లో కొంత భాగాన్ని ఆక్రమించుకొని మన దేశాన్ని ముంచెత్తడానికి ముందుకు వస్తారు...సైన్యాన్ని ఎదుర్కోవటం వేరు... సముద్రపు వరదనుండి దేశాన్ని రక్షించుకోవటం వేరు....!"

"ప్రస్తుతం మన తరలింపు కార్యక్రమాలు త్వరితంగా సాగుతున్నాయి యిప్పటికే ఐస్‌షెల్ఫ్ వల్ల వరద ముంచుకువస్తుందన్న ఆందోళనలో ప్రజలు భీతావహంగా రక్షిత ప్రదేశాలకి పరుగులు తీస్తున్నారు... యుద్ధం వార్తగాని... పాకిస్తాన్ పథకంగాని ప్రజలకి లీక్ అయిందంటే పరిస్థితి చాలా దారుణంగా మారుతుంది... భయంతో ప్రాణ రక్షణకి పరుగులు తీసే ప్రజలను మనం కంట్రోల్ చేయలేం.... యిప్పటికే ఆర్థికంగా మన దేశ పరిస్థితి తారుమారు అయింది... దీనిపై యుద్ధంకూడా జరిపేందుకు సిద్ధమైతే ముందుగా మనం నాశనమయిపోతాం—!"

"మరి పాకిస్తాన్ పథకంనుండి మనదేశాన్ని రక్షించుకునే మార్గం?"

"ఒకే ఒక మార్గం వుంది మిస్టర్ ప్రెసిడెంట్...!"

"ఏమిటది....?"

"సోవియట్ రష్యా!"

"రష్యా...?"

"అవును మిస్టర్ ప్రెసిడెంట్ ఈ సమయంలో రష్యా మాత్రమే మనకి సాయపడగలదు. మీరు స్వయంగా రష్యన్ ప్రెసిడెంట్‌కు మన పరిస్థితి చెప్పి రిక్వెస్ట్ చేస్తే...!"

"రష్యా మనకెలా సాయం చేయగలదు...!"

"రష్యా గతంలో తన దేశ రక్షణకోసం అంతరిక్షంలోకి లేసర్ శాటిల్ స్టేషన్‌ల పేరు భయంకరమైన వార్ శాటిలైట్స్‌ను ప్రవేశపెట్టింది! అవి భూమిచుట్టూ సెన్సిటివ్ ఏరియాలలో నిలకడగా వున్నాయ్... వాటిలో రెండు స్టేషన్‌లు సౌత్ పోల్‌ను మానిటర్ చేస్తున్నాయి. రష్యా మనకి సాయపడటానికి అంగీకరించే పక్షంలో.. ఆ లేసర్ స్టేషన్‌లను పాక్ స్నోకేవ్స్ బృందంమీదకి ప్రయోగించేలా వారిని మనం ఒప్పించాలి...!"

"నెవర్.... రష్యా మన రిక్వెస్ట్‌ను అంగీకరించదు..!" తల అడ్డంగా వూపాడు ప్రెసిడెంట్!

"మిస్టర్ ప్రెసిడెంట్.. వారు నిజంగా వాటిని పాక్ దళాలమీద ప్రయోగించనవసరంలేదు. కేవలం పాక్ దళాలను ముందుకు సాగకుండా అడ్డుకోవటానికి అలా బెదిరిస్తే చాలు. లేసర్ స్టేషన్స్ యాక్టివేట్ చేస్తానని రష్యా బెదిరిస్తే పాకిస్తాన్ వెంటనే అంటార్కిటికా ఆపరేషన్‌ను మధ్యలోనే నిలిపివేయక తప్పదు....!"

"కానీ... రష్యా ఈ ప్రకటన చేయగానే పాక్ ప్లాన్ గురించి ప్రపంచానికి తెలిసిపోతుంది. మన దేశంలో ఆ వార్త పొక్కితే. జనంలో ఏర్పడే భయాందోళనలను మనం కంట్రోల్ చేయగలమా?"

"నో. నో. ప్రెసిడెంట్.... రష్యా బహిరంగంగా ఈ ప్రకటన చేయకూడదు. కేవలం సూచన ప్రాయంగా పాకిస్తాన్‌ను.. అంతరంగికంగా హెచ్చరిస్తే చాలు...!"



ప్రెసిడెంట్ భృకుటి ముడిపడింది. అయిదు నిమిషాలు నిశ్శబ్దం తరువాత బరువుగా నిట్టూర్చాడు ప్రెసిడెంట్. "సరే.. ప్రయత్నిస్తాను. హాట్‌లైన్‌మీద రష్యన్ ప్రెసిడెంట్‌తో మాట్లాడతాను...!" చిన్నగా అన్నాడు.

* * * *

లలిత్ విండోలోనుండి క్రిందకి చూశాడు!

విశాలమైన జలరాసిలో అతి చిన్న భూభాగంలా కనబడింది మయోరీ ఐలెండ్. "బాస్....!" కాక్‌పిట్‌లోని పాండ్యన్ కంఠం కాబిన్ స్పీకర్‌లో వినబడింది. "మనం యిప్పుడు ఐలెండ్ మీద వున్నాం.. కానీ ఐలెండ్‌లో ఎవరూ వున్న జాడ కనబడటంలేదు. ఏం చేద్దాం...?"

"ఎయిర్‌ఫోర్స్ బేస్‌ను లొకేట్ చేశావా.మన ప్లేయిన్ లాండింగ్‌కి అది అనుకూలంగా వుందా?"

"ఐలెండ్ వెస్ట్ సైడ్‌న వుంది రన్‌వే.. మనం ఈజీగానే లాండ్ కావచ్చు.. కానీ ఎయిర్ బేస్‌లో పాడుబడ్డ బిల్డింగ్ తప్ప ఎవరూ లేరు బాస్...!"

"ఇట్స్ ఓ.కె.. లాండ్ అవుదాం....!"

"రైట్ బాస్.. దెన్ గెట్ రడీ....!"

లలిత్ తన ప్రక్కనే బుద్ధిగా కూర్చున్న పిల్లలిద్దర్నీ చూశాడు.

"టిన్నూ, పింకీ బెల్ట్‌లు స్ట్రాప్ చేసుకోండి.. మనం లాండ్ కాబోతున్నాం...!" వాళ్ళను హెచ్చరించాడు లలిత్! తలలూపి యిద్దరూ బెల్ట్ బకిల్స్ బిగించుకుని కుతూహలంగా ప్లేన్స్ గ్లాస్ విండోలోనుండి క్రిందకి చూడసాగారు!

ప్లేయిన్‌ను ఐలెండ్‌మీద చక్కర్లు కొట్టిస్తున్న పాండ్యన్ క్రిందకి దించసాగాడు దాన్ని. అంచెలంచెలుగా క్రిందకి దిగుతూ లాండ్ అయింది విమానం.

రన్‌వేమీద పరిగెత్తి శిథిలమైన ఎయిర్ ఫోర్స్‌చేసే బిల్డింగ్‌కి ఫర్లాంగ్ దూరంలో ఆగింది! ప్లేయిన్ ఆగగానే డోర్ వోపెన్‌చేసి సెల్ఫ్ లాకర్స్‌ను రిలీజ్‌చేసి పిల్లల్ని క్రిందకి దించి తనూ దిగాడు లలిత్!

అప్పుడే అతని చూపులు పాడుబడిన బిల్డింగ్ వరండామీద పడ్డాయి.

ఆ వరండాలో ఒక యువతి నిలబడి చూస్తోంది వారిని! లలిత్ ఆమెకేసి అడుగులు వేశాడు!

ఆమెను చూడగానే నాగరిక ప్రపంచానికి చెందిన ఎడ్యుకేటెడ్ ఉమెన్ అని అర్ధమయింది అతనికి. అంతేకాదు.. మయోరీ జాతీయులకి భిన్నంగా.. చాలా అందంగా.. దబ్బపండు ఛాయతో మిసమిసలాడి పోతోందామె.

"హలో...!" ఆమెను పలుకరించి, "యు నో యింగ్లీష్...?" అడిగాడు లలిత్.

ఆమె చిర్నవ్వునవ్వి "తెలుసు.. మీరెవరు.. యిక్కడ ఎందుకు దిగారు..?" అడిగింది.

"నా పేరు లలిత్. ఇంటర్నేషనల్ న్యూస్ నెట్‌వర్క్‌లో పని చేస్తున్నాను...!"

"ఓహ్.. లలిత్..మీరా..!? మిమ్మల్ని చూడగానే గతంలో ఎక్కడో చూసినట్లు అనిపించింది. న్యూస్ పేపర్లలో మీ ఫోటోను చాలా సార్లు చూశాను.. నా పేరు వర్ష!"

"హలో వర్షా...!" చెయ్యి చాపేడు కరచాలనం కోసం లలిత్.

ఆమె ఆనందంగా కరచాలనం చేసింది.

వీళ్ళు మా పిల్లలు,.. పింకీ, టిన్నూ,,!"

"హాయ్ ఆంటీ .. హవ్ డు యు డు...?" పిల్లలిద్దరూ కోరస్‌గా అన్నాడు.

"హలో స్వీట్ పెరల్స్....!" చెయ్యి చాచి వాళ్ళ తలలు నిమిరింది వర్ష!

"మీరు మయోరీ దీవికి చెందినవారేనా.. లేక...!"

"నేను మయోరీనే. చాలా కాలం విదేశాలలో చదువుకున్నాను....! మీరు యిలా మా దీవికి రావటానికి కారణం....?"

"ఈ దీవిలో ఒక భవిషత్ జ్ఞాని వున్నారని మీ లోకల్ న్యూస్‌పేపర్లు తెలిపింది. ఆయన రేపటి మధ్యాహ్నం ఒక ఉప్పెన కెరటం ఈ దీవిని ముంచెత్తబోతుందని చెప్పారట....!"



"అవును.. ఆయనెవరో కాదు. మా తాతగారు..!"

"తాతగారా....!"

"అవును.... ఆర్య మా తాతగారు.... నేను ఆయన మునిమనవరాలిని!"

"ఐసీ..! మీ తాతగారు చెప్పిన ఉప్పెన నిజంగా వస్తుందని నమ్ముతున్నారా మీరు....?"

"నమ్ముతున్నాను. యింతవరకూ మా తాతగారి నోటినుండి వెలువడిన ఒక్కమాట కూడా పొల్లుపోలేదు .! రేపటి మధ్యాహ్నానికి తప్పకుండా వుప్పెన వస్తుంది...!"

"మిస్ వర్షా! మీకు అంటార్కిటికాలో ఫ్లోట్ అవుతూ వస్తున్న ఐస్ బెర్గ్ గురించి పూర్తి వివరాలు తెలియపనుకుంటాను. అది అంటార్కిటిక్‌లోని రాస్ సముద్రంలో ఇండానికి 118 నాటికల్ మైళ్ళ దూరంలో వుంది. ఆ ఐస్ షెల్ఫ్ అడుగున ఒక అగ్నిపర్వతం మాగ్మాను రిలీజ్ చేస్తూవుంది. పర్వతంలో ప్రెషర్స్ పెరిగితే ఏదో ఒక సమయంలో ఆ అగ్నిపర్వతం ప్రేలిపోవచ్చు. దాని కారణంగా ఐస్ షెల్ఫ్ వేగంగా కరిగితే సముద్ర మట్టాలు పెరిగే అవకాశం వుంది. అంటే నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది తప్ప ఉప్పెన వచ్చే అవకాశాలు లేవు...!"

"ఏమో.. నాకావివరాలు తెలియవ్. కానీ.. మా తాతగారి మాట మాత్రం నిజం. రేపటి మధ్యాహ్నానికి మాత్రం ఉప్పెన కెరటం రావటం ఖాయం...!"

దృఢంగా అన్న ఆమెను సాలోచనగా చూశాడు లలిత్. "నేను మీ తాతగారిని కలుసుకొని మాట్లాడవచ్చా?" అడిగాడు.

"కలుసుకోవటం వరకూ నేను హామీ యివ్వగలను. ఆయన మీతో మాట్లాడతాడో లేదో.. నేను చెప్పలేను....!"

"అదేం....?!"

"ఆయన ఎవరితోనూ అనవసరంగా మాట్లాడడు. ఆయన జీవితంలో చాలా తక్కువ మాట్లాడారు యింతవరకూ....!"

"రైట్.. కనీసం ఆయన్ని కలుసుకుంటాను. ఆయనకి నాతో మాట్లాడాలనిపిస్తే సరే. లేదంటే" ఆ వాక్యం పూర్తిచేయకుండా వదిలేశాడు!

"సరే.. పదండి.. యిప్పుడాయన ఆ పర్వతంమీద మయోరీలతో పాటు వున్నారు..?"

లలిత్ తన దగ్గరికి అప్పటికి చేరుకున్న పాండ్యన్‌కేసి చూసి "నువ్వు కూడా వస్తావా?" అడిగాడు.

"లేదు బాస్.. ఎలాగూ నాకు యింటర్వెల్ యిచ్చావ్. లెట్ మి చెక్ దీస్ బర్డ్స్ యింజెన్.." ప్లేయిన్‌కేసి చూపిస్తూ అగాడు పాండ్యన్!

"ఓ.కె.!" అంటూ చీకట్లు కమ్ముకుంటున్న ఉత్తర దిశకేసి చూసి "ఈ రాత్రి మేముకూడా పర్వతంమీదే గడుపుదామనుకుంటున్నాము... నీకు మాతో జాయిన్ కావాలని వుంటే రా....!" చెప్పి వర్షవెంట బయలుదేరాడు లలిత్.

వారు పర్వతంమీదకి చేరుకునేలోగా చాలా విషయాలు అతనితో చెప్పింది వర్ష. అన్ని ఆర్య గురించి ఆమె తన తల్లి దండ్రులు చెప్పగా విన్నవి.. తనకి వూహ వచ్చిన తరువాత చూసినవే.

పర్వతం మీదకి చేరుకోగానే ఆర్య దగ్గరికి తీసుకువెళ్ళింది లలిత్‌ని ఆమె!

ఆర్యను చూసి ఆశ్చర్యపోయాడు లలిత్. 128 సంవత్సరాల వృద్ధుడిలాలేడు ఆర్య. ధృఢమైన పచ్చని శరీరం, వెండి తీగెలా భుజాలంతా ఆక్రమించుకున్న జుట్టు గుబురుగా పెరిగిన గెడ్డం, మీసాలు..!

"తాతగారూ...!" చిన్నగా పిలిచింది భయపడుతూ వర్ష!

ఆర్య కనులు విప్పాడు. అప్రయత్నంగా నమస్కరించాడు లలిత్!

"కూర్చో...!" అస్పష్టంగా అన్నాడు ఆర్య!

ఆయన ఎదురుగా రాతి బండమీద కూర్చున్నాడు లలిత్!

"వీరు లలిత్ అని ఒకగొప్ప జర్నలిస్ట్ తాతగారు..అంటార్కిటికలో



గ్లేసియర్ సిటిలో కరగటంవల్ల ఏర్పడే వుత్పాతపు వివరాలు సేకరించటం కోసం అంటార్కిటికా వెడుతూ మన దీవిలో దిగారు. !"

ఆర్య తల వూపాడు.

"మీకు అభ్యంతరంలేకపోతే మీతో చిన్న యింటర్వ్యూ కావాలి..!" అడిగాడు లలిత్.

ఆర్య చూపులు లలిత్ వెనుక నిలబడి వింతగా అతన్ని చూస్తున్న యిద్దరు పసివాళ్ళమీద ఒక క్షణం నిలిచాయి. "నువ్వు భారతీయుడివా నాయనా—!" మృదువుగా వుంది ఆర్య కంఠం.

"అవును—!"

"నీ ప్రశ్నలగురించి నేను వూహించగలను నాయనా— వాటికి నా దగ్గర ఖచ్చితమైన సమాధానాలు లేవు..!"

"అంటే.. రేపు రాబోయే వుప్పెనకి కారణం మీకు తెలియదా?"

ఆర్య కనులు మూసుకున్నాడు. "నా గురించి అమాయకులైన మా జాతి ప్రజలు చెప్పిన చాలా విషయాలు విని వుంటావ్ నాయనా.. కానీ అందులో నిజాలు యాభై శాతం మాత్రమే వుంటాయి. నేను భగవంతుణ్ని కాదు.. మామూలు మనిషినే.. కానీ..ఒక్కోసారి భవిష్యత్తులో జరగబోయే కొన్నింటికి చెందిన సూచనలు లీలగా నాకు తెలుస్తుంటాయి. అందుకు కారణమేమిటో నాకు తెలియదు.. కానీ అవి జరిగి తీరుతాయని మాత్రం నాకు తెలుసు—!"

"టెలిపతి—!!" చిన్నగా అన్నాడు లలిత్.

ఆర్య కనులు తెరిచి మందహాసం చేశాడు. "నాకు తెలియకుండా నాలో నిబిడీకృతంగా వున్న ఈ శక్తికి నువ్వు ఏం పేరు పెడతావో నాకు తెలియదు.. నాకు మాత్రం జరగబోయే కొన్ని విషయాలు కలలోలా నా కనులముందు కనబడుతుంటాయి. రెండు రోజుల క్రితం అలాగే నా కళ్ళ ముందు కనబడింది దక్షిణం నుండి దూసుకువస్తూ ఒక భయంకరమైన వుప్పెన కెరటం. రేపటి మధ్యాహ్నానికి ఆ కెరటం ఈ దీవిని తాకుతుందని ఎవరో నాకు వుపదేశిస్తున్న అనుభూతి కలిగింది. గతంలో కూడా నాకు

భవిషత్ సందేశాలు యిలాగే తెలిసేవి.. ఉప్పెన రావటం తప్పదు.. కానీ.. అందుకు కారణం నాకు తెలియదు—!"

"ఆర్యా మంచుఖండంలో ప్రస్తుతం ఏర్పడిన ఉత్పాతం గురించి మీకు తెలుసా..?"

"నిన్ననే నాకు వర్ష చెప్పింది.. ఒక పెద్ద మంచుపలక నీటిలో తేలుతూ వస్తుందటగా..!"

"అవును ఆర్యా—!" అంటూ రాస్ గ్లేసియర్ గురించి చెప్పటం ప్రారంభిచేడు లలిత్!

అతను చెప్పటం పూర్తి అయ్యేసరికి ఆర్య చూపులు శూన్యంలోకి చూస్తున్నాయి!

"ఆ ఐస్ షెల్ఫ్ క్రింద అగ్నిపర్వతం మరో నాలుగయిదు రోజుల వరకూ బద్దలయ్యే అవకాశంలేదని సైంటిఫికల్ మానిటర్స్ చెపుతున్నాయి. ఒకవేళ అది బద్దలయినా అక్కడి సముద్రపు లోతు నాలుగువేల మీటర్లు వుంది.. అగ్నిపర్వతం వెలువరించే లావా అంత లోతులో నీటిని మరిగించి ఆవిరి చేస్తుంది. ఆ ఆవిరి పైనున్న జలాలను వేడెక్కించి. తద్వారా... ఆ ప్రాంతంలోని సముద్రపు ఉష్ణోగ్రత పెంచి గ్లేసియర్ త్వరగా కరిగేందుకు దోహదం చేయటంతో సముద్రాల నీటిమట్టం పెరగటం చాలా త్వరితంగా జరుగుతుంది తప్ప ఉప్పెనను ఆ అగ్నిపర్వతపు ప్రేలుడు సృష్టించలేదు.!"

లలిత్ వివరణ విన్న తరువాత కూడా వృద్ధుడి చూపులో మార్పు రాలేదు. "ఈ సాంకేతిక వివరాలు నాకు తెలియవ్ నాయనా.. కానీ రేపటి మధ్యాహ్నం ఒక భయంకరమైన ఉప్పెన ఈ దీవి మీదుగా దూసుకు పోతుంది—! నిర్వికారంగా అన్నాడు ఆర్య.

"ఆ ఉప్పెన మంచుఖండం మీదినుండే వస్తుందా..?"

"అవును—!"

"ఆ ఉప్పెన ఎంత ఎత్తున వుంటుంది—?"

ఆర్య కనులు మూసుకున్నాడు. అతని పెదవులు కదల సాగాయి. "చాలా.. చాలా ఎత్తు వుంటుందా కెరటం నాయనా. రెండువందల అడుగుల కంటే ఎక్కువ ఎత్తున ఆ రాక్షసి కెరటం దూసుకు వస్తుంది. అత్యంత



వేగంగా.! దారిలో వుండే భూ భాగాలన్నింటినీ ముంచివేస్తూ ముందుకు సాగిపోతుంది!"

లలిత్ తలతిప్పి వర్షకేసి చూశాడు. ఆమె కళ్ళలో భయం కనబడు తోంది!"

లలిత్‌కి ఆర్య మాటలకి బలమైన ఆధారంలేక నమ్మకూడదని పిస్తోంది కానీ చిత్రంగా అతని మనసు ఉప్పెన తప్పకుండా వస్తుందని విశ్వసించసాగింది!

రెండువందల అడుగులకంటే ఎక్కువ ఎత్తున ఉప్పెన కెరటం దూసుకురావటం సంభవిస్తే.. అది ప్రయాణించే దారిలో వున్న ఎన్నిదేశాలు మునిగిపోతాయ్.. ఎంతమందిని సురక్షిత ప్రాంతాలకి రేపటి మధ్యాహ్నం లోగా తరలించగలరు.. ఆ కెరటం అలా ఎంతదూరం సాగుతుంది— న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తీరాలు.. కోరల్ సీలో వున్న న్యూగినియా, వీటిని కాక యింకా ఎన్నింటిని ఆ కెరటం ముంచివేస్తుంది—?"

"ఆర్యా.. ఉప్పెన ఏ దిశగా... ఎంతవరకూ అంత ఎత్తులో వెడుతుంది?"

"ఉత్తర దిశగా.. జపాన్ వరకూ—!"

"అంటే.. జపాన్ కూడా ఈ ఉప్పెన తాకిడికి లోనవుతుందా—!"

"ఆ., దానితోపాటు హాంగ్‌కాంగ్.. షాంఘయ్ కూడా మునిగి పోతాయి—!"

లలిత్ నోటివెంట మాట రాలేదు!

"ఒక మారుమూల దీవిలోవున్న.. ఒక వయోవృద్ధుడు చెపుతున్న జోస్యం నిజమేనా,. దాని ఆధారంగా తనీ వార్తను INN కి పంపటం సమంజసమేనా... రాబోయే ఉప్పెన దారిలో వున్న దేశాలు పట్టణాలలో ప్రజలను రేపటి మధ్యాహ్నం లోగా తరలించేలా ఆ యా ప్రభుత్వాల్ని హెచ్చరించకపోతే ఎన్ని మానవ మరణాలు జరుగుతాయో—!

లలిత్ ఒక నిర్ణయానికి వచ్చాడు.

వర్షకేసి తిరిగి "నేను క్రింద వున్న ప్లేయిన్ దగ్గరికి వెళ్ళి వస్తాను వర్ష.. అంతవరకూ నా ఫిల్లిల్ని"

"మీరు వెళ్ళిరండి.. వాళ్ళు నా దగ్గర వుంటారు—!" పిల్లల్ని దగ్గరికి తీసుకుంది వర్ష!!

* * * * *

తను మరణించాననే అనుకున్నాడు వరుణ్.. కానీ అంతటి పరిస్థితిలోనూ చేతిలో నైలాన్ త్రాడు కదలలేదు. వున్నట్లుండి పైపు ఉపరితలం నుండి జారుతున్న హుక్ ఏదో మరో పగులులో యిరుక్కున్నట్లు పెద్దగా జర్క్ యిచ్చింది!

గాలిలో విసురుగా దూసుకువచ్చి మంచు ఖండికను గుద్దుకోబోతూ, కాళ్ళతో మానీవర్ చేసి తల తాకకుండా ఆపుకున్నాడు వరుణ్.

ధభేల్న తగిలింది మంచుపలక .! శరీరం మొద్దుబారిన ఫీలింగ్. చేతి పట్టు సడలబోయింది! బ్రతుకుమీద ఆశ బలంగా వుడుంపట్టు పట్టించా త్రాడును

ఆయాసంగా వూపిరి పీలుస్తూ క్రిందకి చూచాడు వరుణ్. క్రింద పగులు దగ్గర బొమ్మల్లా చేష్టలుడిగి కనిపించారు సహచరులు!

చావును మిల్లీమీటర్ల దూరంలో నుండి తప్పించుకున్నానని అర్థం కాగానే క్రొత్త ధైర్యం వచ్చిందతనికి. తిరిగి పైకి ఎగబ్రాకటం ప్రారంభించాడు

అరగంటలో ఐస్ షెల్ఫ్ వుపరితలంమీద పాదం మోపాడతను.

పోయిన ప్రాణం తిరిగి వచ్చినంత వుత్సాహంతో అలసట, నీరసం మాయమయినయ్ అతనిలో. నైలాన్ త్రాటిని మరో లోతైన పగులులో యిరికించి గుంజి చూసి అంచునుండి క్రిందవున్న సహచరులకి సిగ్నల్స్ యిచ్చాడతను.

ఒకరొకరే పైకి రావటానికి రెండు గంటలు పట్టింది.

ఈలోగా అనంతంగా కనబడుతున్న ఆ మంచు పలకను పరిశీలించి చూశాడు వరుణ్.

ఆ మంచుపలక వుపరితలంమీద ఎటు చూసినా గోధుమరంగు బూడిద చెల్లాచెదురుగా పడి కనబడింది. అగ్నిపర్వతపు ప్రేలుడులో వెలువడే యాష్ అది.



కొన్నివేల స్కూవాగల్ పక్షుల నిర్జీవ శరీరాలు..యింకా బ్రతికివున్న స్కూవాగల్స్ అరుస్తూ పైన గిరికీలు కొట్టడాలు గమనించాడతను.

ఆ ఐస్ పలకమీద చాలా దేశాలు ఎక్స్‌పెడిషన్ టీమ్‌లు పరిశోధనల నిమిత్తం తమ కేంద్రాలు ఏర్పాటుచేశారని అతనికి తెలుసు. అటువంటి కేంద్రాలలో ఏదో ఒక కేంద్రం తమకి కనబడితే రక్షింపబడతారు.

తమ సహచరులు కూడా పైకి చేరిన తరువాత నైలాన్ త్రాడు పైకి లాగి చుట్టచుట్టి భుజానికి తగిలించుకున్నాడు వరుణ్.

అతని సహచరులు అబ్బురపడినట్లు ఎటు చూసినా అంతం లేనట్లు కనబడుతున్న ఆ హిమఖండికను చూస్తున్నారు!

వారికి తన పథకం వివరించాడు వరుణ్.

"ఈ వాతావరణంలో ఎంత దూరం మనం నడవగలం?" నీరసంగా అన్నాడొక నావికుడు.

"ప్రాణాలు దక్కించుకోవాలంటే నడవాలి... తప్పదు—!"

"సరే ఎటు వెళ్ళాలి..!"

ఒక క్షణం ఆ మంచు పలకనంతా కలయచూసి పాకెట్‌లో భద్రంగా వున్న మాగ్నెటిక్ కంపాస్ తీసి దానితో దిక్కులను పాయింట్ చేశాడు వరుణ్!

"నార్త్‌కి వెడదామా—?" అహమద్ సజెస్ట్ చేశాడు.

"వద్దు.. సౌత్‌కే వెడదాం..!" దృఢంగా అన్నాడు వరుణ్!

"అంటే.. మంచు పలక రెండవ అంచుకేసి వెడదామనా నీ వుద్దేశ్యం— ఈ గ్లేసియర్ ఖండం నుండి వేరుకాగానే ఎక్స్‌పెడిషన్ సెంటర్‌లు క్లోజ్‌చేసి అన్ని దేశాలవారు ఎప్పుడో దీన్ని ఎబాండన్ చేసి వుంటారు దానికంటే ఈ అంచునే ముందుకు వెడితే.. ఈ గ్లేసియర్ గమనాన్ని మానిటర్ చేసేందుకు ఏ దేశపు హెలికాప్టరో రావచ్చు.. మనం దానికంట పడితే తేలిగ్గా రక్షించబడవచ్చు—!" వాదించాడు అహమద్!

వద్దు అనబోయి ఆఖరిక్షణంలో "సరే—!" అంగీకరించాడు వరుణ్!

అలా అతను అహమద్ చెప్పిన దిశగా వెళ్ళకపోయి వుంటే ఒక భయంకర ప్రమాదంలో తమ ప్రాణాలుపోయి వుండేవని.. ఆరుగంటలు గడిచిన తరువాత వరుణ్‌కి అర్థమయింది!

* * * * *

ఆకాశంలో చంద్రుడు మబ్బుల చాటునుండి తొంగి చూస్తున్నాడు. చల్లటి గాలి లేతగా వీస్తోంది. ప్రకృతి అంతా ప్రశాంతంగా వుంది.

మయోరీ పర్వతంమీద ప్రత్యేకంగా వేసిన ఒక టెంట్‌లో దోమ తెరలు ఏర్పాటుచేసిన కాంప్ కాట్‌లమీద అమాయకంగా ప్రశాంతంగా నిదురిస్తున్నారు పింకీ, టిన్నూలు!

టెంట్‌లో మరో కాంప్ కాట్‌మీద కూర్చుని సిగరెట్ కాల్చుకుంటూ ప్లేయిన్ నుండి తను తెచ్చిన రిమోట్ కంట్రోలర్ యూనిట్ ద్వారా తన థర్డ్ న్యూస్ ఐటమ్‌ను INN హెడ్ క్వార్టర్స్‌కి పంపుతున్నాడు లలిత్.

టెంపరరీగా ఏర్పాటు చేసుకున్న వీడియోఫోన్ ఎక్స్‌టెన్షన్, టి.వి. ఎక్స్‌టెన్షన్‌లు మరో ప్రక్కన వున్నాయి. టి.వి.లో మరే యితర ప్రోగ్రామ్‌లు రావటంలేదు. కేవలం వివిధ ప్రాంతాలలో ప్రజల తరలింపుల గురించి వార్తలు, వివరాలు ప్రసారం చేయబడుతున్నాయి.

అప్పటికే కొన్ని లక్షలమంది తీర దేశాలను, తీర పట్టణాలను ఖాళీ చేసి ఎత్తయిన సురక్షిత ప్రాంతాలకి చేరుకుంటున్నారు. తరలించటానికి సాధ్యమయ్యే వస్తువులను కూడా చేరవేసే ప్రయత్నాలు చురుగా సాగిపోతున్నాయ్!

కొన్ని దేశాలలో అది రాత్రి సమయం అయినా.. ఎవరూ నిద్రా విశ్రాంతులు తీసుకోవటంలేదు. అందరిలోనూ వుత్కంఠత. అన్ని దేశాల టి.వి. నెట్‌వర్క్‌లు INN ఛానల్‌ను సింక్రనైజ్ చేసి ఆ వివరాలను నాన్ స్టాప్‌గా చూపిస్తున్నాయి. భూ మండలంలో కొన్ని కోట్లమంది ఆ వార్తలను చూస్తున్నారు!

లలిత్ డేరా బయటికి వచ్చాడు. దూరంగా వెన్నెలలో సముద్రం ప్రశాంతంగా, గంభీరంగా కనబడుతుంది. అక్కడినుండి చూస్తే దక్షిణ దిశగా అనంత జలరాసి తప్ప మరేం కనబడటంలేదు. కానీ ఆ దిశలోనే



అంటార్కిటిక్ వలయంలో గ్లేసియర్ కదులుతూ వస్తుందని లలిత్‌కి తెలుసు!

ఆ దిశలోనే అర్య చెప్పిన ఉప్పెన కెరటం కూడా వస్తుంది!

ఏదో అనుమానం వచ్చింది లలిత్‌కి. గబగబా డేరాలోకిపోయి కంప్యూటర్ ఎక్స్‌టెన్షన్ కీబోర్డ్‌ను గబగబా పంచ్ చేశాడు దానికి అటాచ్ చేయబడివున్న విజువల్ డిస్‌ప్లే బోర్డ్‌మీద ప్రత్యక్షమయింది మాప్! యింటీరియర్స్ పంచ్ చేస్తూ పోయాడు లలిత్!

మయోరీ ఐలెండ్‌ను సెంట్రలైజ్ చేస్తూ మాప్ ఆ తెరమీదకి వచ్చింది. ఒక క్షణం లలిత్ వదనం పాలిపోయింది. ఆ దీవి నార్త్ వెస్ట్‌లో ఆస్ట్రేలియావుంది. నార్త్‌లో న్యూజిలాండ్ వుంది. కానీ సౌత్‌లో ఎటువంటి భూభాగంలేదు— కనీసం ఎవరూ నివసించని చిన్న దీవి కూడా లేదు. మయోరీ దీవికి భూగోళపు అడుగున ప్రయాణిస్తున్న గ్లేసియర్‌కి మధ్యన కేవలం విశాలమైన సముద్రం మాత్రం వుంది.

డేరాలోకి ఎవరో గబగబా వచ్చారు. చటుక్కున తల తిప్పాడు లలిత్.

వర్ష వచ్చింది లోనికి ఆమె వదనం ఆందోళనాభరితంగా వుంది!

"ఏం జరిగింది—!" చటుక్కున అలెర్ట్ అయ్యాడు లలిత్.

"మా వాళ్ళలో నలుగురికి ఆరోగ్యం బాగాలేదు.. అందులో ఒక వృద్ధుడు కూడా వున్నాడు హార్ట్‌ఎటాక్ వచ్చిందని అనుమానంగా వుంది. ప్లీజ్ ఒకసారి రారూ—!"

టక్కున లేచి నిలబడ్డాడు లలిత్. "పద!" బెడ్‌దగ్గర వున్న యిన్ ఎయిర్ ఫస్ట్ ఎయిడ్ కాల్స్ అందుకుని ఆమె వెంట వేగంగా నడిచాడు లలిత్!

* * * * *

"కాప్టెన్ ...!"

తల తిప్పాడు ముంతాజ్ సబ్ మెరైన్ కాప్టెన్.

"మనం ఐస్ షెల్ఫ్‌ను సమీపిస్తున్నాం—!" చెప్పాడు ఫస్ట్ లెఫ్టినెంట్.

"టి కేర్‌ఫుల్—యిప్పుడు మనం షెల్ఫ్ క్రిందకి వెళ్ళబోతున్నాం. షెల్ఫ్‌కి మనకి వున్న క్లియరెన్స్ జాగ్రత్తగా మెయిన్‌టెయిన్ చెయ్యండి." చెపుతూ సోనార్‌ను ప్రోబ్ చేశాడు కాప్టెన్!

స్క్రీన్‌మీద సముద్ర వుపరితలం మీద ఐస్ షెల్ఫ్ అంచు కనబడింది. మెల్లగా స్కాన్ చేయసాగాడు కాప్టెన్! ముంతాజ్ షెల్ఫ్ క్రింద నూటయాభై అడుగుల క్లియరెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎంటరయింది.

కాప్టెన్ నీటిలో మునిగివున్న మంచు పలకను సుమారు యాభై కిలోమీటర్ల వరకూ స్కాన్‌చేసి చూశాడు. నీటిలో మునిగివున్న మంచు పలక సమాంతరంగానే వుంది. ఎక్కడా ఎత్తు పల్లాలు లేవు!

మంచు పలక అడుగు భాగం స్కాన్ చేస్తుండగా నల్లని చుక్కల వంటివి మంచుపలక అడుగున కదులుతూ కనిపించేయ్. కానీ కాప్టెన్ వాటి నంతగా పట్టించుకోలేదు. మంచు పలక కదులుతున్న వేగం వల్ల నీటిలో ఏర్పడుతున్న చిన్న చిన్న సుడిగుండాలు అలా చుక్కల్లా కదులుతున్నాయని భ్రమపడ్డాడు!

కానీ— అవి సుడిగుండాలు కావు.. తిమింగలాలు.

లేసర్ గన్స్ ఫైరింగ్ పొజిషన్‌లోకి తీసుకువచ్చారు అతని ఆజ్ఞ ప్రకారం స్టాఫ్!

"ఎటునుండి ఈ బ్లాక్‌ను కట్ చేద్దాం సర్— నార్త్ సైడ్‌గా వెడదామా—?"

"క్షణంలో ఆలోచించి.. వద్దు.. సౌత్‌గా వెడదాం.!" అన్నాడు కాప్టెన్.

సబ్‌మెరైన్ కోర్స్, స్పీడ్ మార్పులు చెందాయ్!

దాని పై భాగంలో వున్న లేసర్‌గన్ పోర్టులు ఓపెన్‌అయి లేసర్‌గన్ పోర్ట్‌లు బయటికి వచ్చాయి.

అంతక్రితమే కంప్యూటర్‌ను వాటితో లాక్‌చేసి ప్రోగ్రామ్ చేశాడు కాప్టెన్!



కంప్యూటర్ ఆజ్ఞల ప్రకారం లేసర్ పోర్ట్‌లు రెండుమైళ్ళ చదరంలో ఐస్‌ను కట్ చేస్తాయ్.

అదే సమయంలో... ఆ సబ్‌మెరైన్‌కి రెండువందల అడుగుల ఎత్తున ఐస్‌షెల్ఫ్ క్రింద తిమింగలాలు తమ వింత ఆటను ఉత్సాహంగా కొనసాగిస్తున్నాయి!

సుమారు రెండుటన్నుల బరువున్న ఒక తిమింగలం షెల్ఫ్ అడుగున లోతుగా కూరుకున్న అతి పెద్ద బండరాయిని సూదిగా మిస్సయిల్ మొనలావున్న ముక్కుతో పొడిచి పొడిచి అది ఎంతకీ ఐస్‌నుండి వూడి రాలకపోవటంతో కోపించినట్లు శరీరాన్ని మెలితిప్పి బలంగా తోకతో కొట్టింది!

ఆ దెబ్బ సుమారు అరవై కేజీల ప్రెజర్‌తో రాతిని తాకగానే అదీ మంచు పలకలోనుండి వూడి క్రిందకి నీటిలో జారిపోయింది!

తిమింగలం సంతోషంగా ఆ జారుతున్న బండ వెనుక క్రిందకి తనూ లోతుకి దిగింది!

ఆ బండ సుమారు అయిదు టన్నులు వుంటుంది.

అదే సమయంలో సోనార్‌తో స్కాన్ చేస్తున్న కాప్టెన్ కళ్ళకి తెరమీద నల్లనిమచ్చ తమ సబ్ మెరైన్‌కేసి వస్తూ కనబడింది.

అదేమిటో అతనికి అర్థం కాలేదు. స్కానింగ్ మిర్రర్‌ను సూన్నిపై చేశాడు.

అది గుండ్రంగా వుంది. అలా అని పూర్తి సర్కిల్‌కాదు.... అది నీటిలోకి దిగటాన్ని బట్టి అది ఐస్ పెళ్ళ కాదని తెలుస్తోంది!

"ఛేంజ్ ది కోర్స్.... క్విక్...!" వున్నట్లుండి అరిచాడు కాప్టెన్!

కానీ క్రిందకి జారుతున్న బండరాయి కంటే వేగంగా ఆ సబ్ మెరైన్ దిశ మార్చలేకపోయారు అతని సిబ్బంది! ఆ బండరాయి సూటిగా ఒక స్కానర్ సెన్సర్‌ను తాకింది.

సబ్ మెరైన్ ఒక్కసారిగా ఒక కుదుపుకు లోనయింది!

అదిరిపడ్డారు మెయిన్ కాబిన్ స్టాఫ్... "కమాన్... నార్త్‌కి తిప్పండి.... త్వరగా....!" కంగారుగా అన్నాడు కాప్టెన్! సెయిలర్స్ హడావిడిగా పరుగులు తీశారు.

కానీ అప్పటికే బండరాయితోపాటు క్రిందకి దిగిన తిమింగలం తనకంటే వందరెట్లు ఉన్న నల్లని సబ్ మెరైన్‌ను చూడనే చూసింది!

అది ఒక భయంకరమైన జంతువులా కనబడిందా తిమింగలానికి!

వెంటనే ఐస్ షెల్ఫ్ అడుగున ఆటలాడుతున్న తన పరివారానికి సిగ్నల్స్ పంపసాగిందది!

కాప్టెన్ క్రిపిల్ అయిన సోనార్‌ను వదలి మరో సోనార్ సెన్సర్‌లో స్కాన్ చేస్తూ... నీటిలో తమ సబ్ మెరైన్‌ను చుట్టుముడుతున్న తిమింగలాలను చూసి అదిరిపడ్డాడు!

నీటి అడుగున సబ్ మెరైన్‌లకి బద్ధ శత్రువు తిమింగలాలు.

సాధారణంగా వాటిని పసిగడితే... వాటి దిశగా కాకుండా మరో దిశగా వెడతారు సబ్ మెరైన్ లోని నావికులు. ఒకవేళ.... నీటి అడుగున ఏదైనా తిమింగలాన్ని ఎదుర్కోవలసి వస్తే అందుకు కొన్ని పరికరాలను కూడా వుపయోగించి వాటిని చంపివేస్తారు.

అయినా తిమింగలంవల్ల అవుటర్ హాల్‌కి డామేజ్ జరుగుతూనే వుంటుంది!

కాప్టెన్ తన సర్వీస్‌లో ఎప్పుడూ అలా ఒక మందలా తిమింగలాలను చూడలేదు. తను భయంతో వాటిని సబ్ మెరైన్‌నుండి దూరంగా తరమాలన్న ఆత్రంతో కిల్లింగ్ ఆర్డర్ యిచ్చేడు తను!

మరుక్షణం అవుటర్ హాల్‌లోని వాటర్‌గన్ పోర్ట్స్ ఓపెన్ కావటం బలమైన బల్లేల పంటిపి దూసుకుపోయి రెండు తిమింగలాలను తాకటం జరిగింది!

ఆ బల్లేలు తగలగానే ఆ తిమింగాలాలు నీటిలో దూరంగా తోసి వేయబడి రక్తం నీటిలో కలిసిపోసాగింది! తమతోటి తిమింగలాలను సబ్ మెరైన్‌చేసిన గాయాలను చూడగానే మిగిలిన తిమింగలాలు ఒక్కసారిగా సబ్ మెరైన్‌మీద దాడిచేశాయి.



"యా అల్లా...!" కీచుగా అరిచాడు కాప్టెన్.

అప్పటికే సుడిగుండంలో చిక్కుకున్నట్లు గజగజలాడ సాగింది సబ్‌మెరైన్!

సెయిలర్స్ కంగారుగా కంట్రోల్ రూమ్స్‌లో సబ్‌మెరైన్ తల క్రిందులు కాకుండా వుంచడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు!

క్రోధించిన తిమింగలాలు తమ తోకలతో ప్రెషర్ హాల్‌ను బాదుతున్నాయ్. బలమైన స్టీల్‌తో నిర్మించిన హాల్ కూడా ఆ దెబ్బలకి సొట్టలు పడి పోతున్నాయి.

బయట వైపువున్న ఎలక్ట్రిక్ కేబిల్స్‌ను ఒక తిమింగలం కొరికి పారేసింది!

ఒక్కసారిగా సబ్‌మెరైన్‌లో ఎలక్ట్రిసిటి ఆఫ్ అయి చీకటి అలుముకుపోయింది.

ఎమర్జెన్సీ అలారం చెవులు దిబ్బెళ్ళు పడేలా మ్రోగసాగింది!

బేటరీతో పనిచేసే స్టాండ్ బైలైట్స్ వెలిగాయి.

కాప్టెన్ కంగారుగా సోనార్ రూంలో నుండి కంట్రోల్ రూమ్‌లోకి పరిగెత్తాడు.

తిమింగలాల కోపానికి సబ్‌మెరైన్ అవుటర్ కంట్రోల్, సెన్సర్స్ ధ్వంసం అయిపోతున్నాయి!

అదే క్షణంలో కీచుగా అరిచిన ఒక ఆర్తనాదం వినబడింది.

"ఏం జరిగింది.?" భయాన్ని అణచుకోవటానికి విశ్వప్రయత్నం చేసాడు కాప్టెన్!

"రియర్ ఎండ్ హల్ బ్రేక్ అయింది నీరు సీప్‌యిన్ అవుతుంది కాప్టెన్ సాబ్...!" పరుగున వచ్చాడు ఒక సెయిలర్! అందరి వదనాలు పాలిపోయాయి!

అదే సమయంలో ఫైరింగ్ కాబిన్‌లోనుంచి పరిగెత్తుకు వచ్చాడు మరో సెయిలర్.

"కాప్టెన్ సాబ్... డేంజర్... మన మిస్సయిల్ కరెంట్ కనెక్షన్ షార్ట్ అయ్యాయి... అవి ఫైరింగ్ మోడ్‌లోకి వచ్చేశాయి....?" వస్తూనే ఆయాసంతో అరిచాడు అతను!

కాప్టెన్ అదిరిపడ్డాడు. ఆ సబ్ మెరైన్‌లో ఇరవై నాలుగు అండర్ వాటర్ టు సర్ఫేస్ మిస్సయిల్స్ వున్నాయి. నాలుగువందల కిలోమీటర్ల రేంజ్‌వున్న ఆ మిస్సయిల్స్‌కి వున్నవి మామూలు వార్ హెడ్స్‌కావు. అటమిక్ వార్ హెడ్స్! అవి ప్రేలితే చాలా ప్రమాదం! అవి పూర్తిగా ఆటోమాట్ చేయబడటంతో ఫైరింగ్ కమాండ్ కంప్యూటర్ నుండి అందుకుంటాయి. ఆ కమాండ్ యివ్వటానికి ఉపయోగించే కనెక్షన్స్ షార్ట్ అవటంలో కంప్యూటర్ వాటికి ఫైరింగ్ కమాండ్ అందజేసింది మరో రెండు నిమిషాలలో అవి సబ్ మెరైన్ వెనుక ఉన్న పోర్ట్‌లలోనుండి ఫైర్ అయి సముద్ర ఉపరితలంకేసి ప్రయాణిస్తాయి.

"మాన్యువల్ కంట్రోల్ ఆపరేట్ చెయ్యి "సిగ్నల్ న్యూట్రల్ చెయ్యి!" పానిక్‌గా అరిచాడు కాప్టెన్!

"ఆ పని వెంటనే చేశాను కాప్టెన్. ఒక్క మిస్సయిల్ తప్ప మిగిలిన వాటి ఫైరింగ్ సిగ్నల్ ఆఫ్ అయింది!"

కాప్టెన్ పరిగెత్తాడు!

కంప్యూటర్ ఆన్ బోర్డుమీద వరుసగా ఉన్న మిస్సయిల్స్ నెంబర్‌లో అన్నింటికి పచ్చని యిండికేషన్స్ వెలుగుతున్నాయి. అవి న్యూట్రల్ కాబడ్డాయి కానీ....ఒక స్లాట్‌లో రెడ్ యిండికేటర్ వెలుగుతూవుంది!

కాప్టెన్ మాన్యువల్ కమాండ్ యూనిట్‌లో ఆ సిగ్నల్ కాన్సిల్ చేయటానికి ట్రయ్ చేయసాగాడు. అతని వెనుక గుంపుగా స్టాఫ్. అందరి మొహాలలో భయం.... మృత్యుభీతి!

కాప్టెన్ చెమటతో తడిసి ముద్దయి పోతున్నాడు. యిండికేషన్ ఆఫ్ కావటంలేదు. దాని ప్రక్కనే ఫైరింగ్ మోడ్ స్టాప్ వాచ్ టిక్‌టిక్ మని తిరుగుతుంది. సెకన్లు గడిచిపోతున్నాయి.

నూట పదహారు సెకండ్లు గడిచిపోయాయ్!

హఠాత్తుగా తన ప్రయత్నాలు ఆపివేశాడు కాప్టెన్!

అతనికి అర్థమయిపోయింది. ఫైరింగ్‌కి రెడీ అయిన ఆ మిస్సయిల్‌ను ఫైర్ కాకుండా తను యిక ఆపలేడు. కేవలం మరో నాలుగు సెకండ్లలో మిస్సయిల్ ఫైర్‌అయిపోతుంది!



కాప్టెన్‌కి తన మీద తనకే జాలివేసింది అయిపోయింది. తమను, తమ సబ్ మెరైన్‌ను ప్రపంచంలో ఏ శక్తీ యిక రక్షించలేదు!

చిత్రం... అతనికి బాధగాని దుఃఖంగాని రావటంలేదు!

మిగిలిన సెయిలర్స్‌లో కొందరు అప్పటికే పరిస్థితి అర్థంచేసుకొని వెర్రిగా కేకలు పెడుతున్నారు.. కొందరు జుత్తు పీక్కుంటూ భోరుభోరున ఏడుస్తున్నారు.. కొందరు డీప్‌షాక్‌లోకి వెళ్ళిపోయారు....

రెండవ నిమిషం పూర్తికాగానే ఒక్కసారి ఆ సబ్‌మెరైన్ వెనుక నిశ్చలంగా వున్న మిస్సయిల్స్‌లో ఒక మిస్సయిల్ భయంకరంగా ఫైర్ అయింది. దాని లాంచర్ ముందున్న పోర్ట్ ఆటోమాటిక్‌గా తెరచుకుంది! చిన్న కుదుపుతో అది ఆ పోర్ట్‌లోనుండి నీటిలో దూసుకుపోయింది!

సబ్ మెరైన్ చిన్నగా కుదిపింది! కాప్టెన్ కళ్ళు మూసుకున్నాడు.

నీటిలోకి దూసుకు రాగానే ప్రోగ్రామ్ చేయబడిన ప్రకారం నిటారుగా నీటి పైభాగంకేసి ప్రయాణించసాగింది మిస్సయిల్. సరిగ్గా దాని పైభాగంలో వుంది గ్లేసియర్!

రెండున్నర నిమిషాలలో మిస్సయిల్ నీటిలో మునిగివున్న గ్లేసియర్‌ను ఢీ కొట్టింది.

మిస్సయిల్ ముందు భాగంలో బిగించివున్న సెన్సర్ క్రాష్ అయిపోయిందా తాకిడికి! సాధారణంగా నేలను తాకి అది క్రాష్ అవగానే మిస్సయిల్‌కి అమర్చిన వార్ హెడ్ ప్రేలిపోతుంది.

మంచు పలక అడుగు భాగం నేలలాగానే వుండటంతో అది రాంగ్ సిగ్నల్‌ను వార్ హెడ్ డిటోనేషన్ సిస్టంకి ఫీడ్ చేసింది!

మరుక్షణం ఆ అటమిక్ వార్ హెడ్ విస్ఫోటనం చెందింది!!

అది మామూలు విస్ఫోటనం కాదు. నీటి అడుగున ఆ అణుబాంబు బద్దలవుతూనే పుట్టిన వేడికి ఆ మంచు పలకలో 1/6వ శాతం మరుక్షణం కరిగిపోయింది! ఆ ప్రేలుడువల్ల ఏర్పడిన శక్తికి కొన్ని లక్షల టన్నుల నీరు ఆకాశంలోకి దూసుకుపోయింది! కొన్ని వేల టన్నుల నీరు ఆవిరి అయిపోయింది!

ఆకాశంలోకి లేచిన నీరు తిరిగి సముద్రాన్ని తాకటానికి అయిదు నిమిషాలు పట్టింది!

ఆ నీరు సముద్రాన్ని తాకినప్పుడు పుట్టిన ధ్వని పది కిలోమీటర్ల దూరంలో వున్నవారికి భయంకరమైన రెండవ ప్రేలుడులా వినబడింది!

కరిగిన మంచు ముక్కలో అరవభాగం ఒక్కసారిగా నీరుగా మారటంతో.... అది సముద్రపు ఉపరితలంమీద 263 అడుగుల ఎత్తులో ఒక నీటి కోటలా అత్యంత వేగంగా ముందుకు దూసుకుపోసాగింది! ఆ ఘోష ఎంత కర్ణ కఠోరంగా వుందంటే.. చుట్టుప్రక్కల ఎవరయినా వుంటే ఆ శబ్దానికి చెవిలోని కర్ణభేరి బద్దలయి పోతుంది!

ఆ నీటి ఉప్పెన కెరటం సముద్రంమీద పరు. తీసి దూసుకుపోసాగింది!!

* * * *

ఉదయం పదకొండు గంటలయింది!

రాత్రి మూడువందల అడుగులకంటే ఎక్కువ ఎత్తున్న పర్వతం మీద వాతావరణాన్ని వెంటనే తట్టుకోలేక అనారోగ్యం పాలయిన వారిలో ఆరుగురి పరిస్థితి ప్రమాదంగా వుంది!

వారు బాగా వయసుమళ్ళినవారు.... వారికి వెంటనే మెడికేషన్ అందించకపోతే కోమాలోకి.. ఆ తరువాత మృత్యు వడిలోకి వెళ్ళిపోతారు!

వాళ్ళను తన ప్లేయిన్‌లో క్రయిస్ట్ చర్చ్ టౌన్‌కి తీసుకువెళ్ళటానికి నిర్ణయించుకుని తమవెంట అర్యను, వర్షను కూడా రమ్మని యిన్వయిట్ చేశాడు లలిత్.

వారు అంగీకరించారు!

పేషెంట్లను మోసుకువచ్చి ప్లేయిన్‌లోకి చేర్చారు మయోరీలు!

వర్ష అందరికీ జాగ్రత్తలు చెప్పి అర్యను వెంటబెట్టుకు వచ్చింది!

అర్య విమానం ఎక్కబోతూ చప్పున ఆగి దక్షిణదిశగా చూసి "ఉప్పెన వస్తోంది!!" గొణిగాడు. అతనివెనుకే వున్న వర్ష వులిక్కిపడింది!

అర్య చూపులు దక్షిణ ఆకాశంలోకి సారించబడి వున్నాయ్!

"తాతగారూ.. ఏమిటి మీరంటున్నది?" కంగారుగా అందామె!



"ఉప్పెన కెరటం వస్తోంది వర్షా.. కేవలం రెండు గంటల్లో ఆ కెరటం దీవిని తాకుతుంది. క్రింద వున్నవాళ్ళని పర్వతంమీదకి వెళ్ళిపొమ్మని చెప్పు....!" గొణిగాడు అర్య!

వర్ష తమవెంట వచ్చిన మయోరీల దగ్గరికి పరుగున వెళ్ళి గబగబా ఏదోచెప్పింది. వారు తలలూపి పరుగువంటి నడకతో పర్వతంకేసి బయలు దేరారు!

లలిత్ డోర్ దగ్గరికి వచ్చి, "ఏమిటి?" అన్నాడు.

"తాతగారు ఉప్పెన బయలుదేరిందని చెపుతున్నారు..మనం వెంటనే బయలుదేరటం మంచిది...!" అంది వర్ష కంగారుగా!

లలిత్ ఉలిక్కిపడ్డాడు. అతని చూపులు కాబిన్‌లో కూర్చుని అర్ధ నిమీలిత నేత్రాలతో ఏదో ధ్యానంలో వున్నట్లు కూర్చున్న అర్య మీద పడ్డాయ్!

వర్ష లోనికి వచ్చేసింది! లాడర్స్ లాగేసి డోర్ క్లోజ్ చేసి, కాక్ పిట్‌లో పాండ్యన్‌కి టేకాఫ్ సిగ్నల్ యిచ్చేడు లలిత్. అతని మనసు అల్లకల్లోలంగా వుంది! అర్య మాటలు నిజమేనా....ఉప్పెన కెరటం నిజంగానే విరుచుకు పడుతుందా....?

టేకాఫ్ తీసుకునేవరకూ అతి కష్టంమీద నిగ్రహించుకుని విమానం గాలిలోకి ఎగరగానే వీడియోఫోన్ పంచ్‌చేసి గ్లేసియర్‌మీది ఇండోరష్యన్ టీమ్‌ను కాంటాక్ట్ చేయటానికి ప్రయత్నించాడతను. కానీ ఛానల్ ఆక్యుపైడ్ సిగ్నల్ రాసాగింది!

క్షణం ఆలోచించి అడ్మిరల్ జ్ఞానమూర్తిని కాంటాక్ట్ చేయటానికి ప్రయత్నించేలోపే జ్ఞానమూర్తి ఆకారం వీడియో స్క్రీన్‌మీద ప్రత్యక్ష మయింది!

"అంకుల్....!" ఆత్రంగా అన్నాడు లలిత్. "నేనే మిమ్మల్ని కాంటాక్ట్ చేద్దామనుకుంటున్నాను. గ్లేసియర్ నుండి ఒక ఉప్పెన కెరటం విరుచుకు వస్తుందని నాకు తెలిసింది. అది నిజమేనా...?"

జ్ఞానమూర్తి వదనంలో ఆశ్చర్యం ప్రత్యక్షమయింది. "నీకెలా తెలుసు లలిత్...? నువ్వు చెప్పింది నిజమే... గ్లేసియర్ ప్రమాతిస్తున్న

ప్రదేశంలో ఒక భయంకరమైన ప్రేలుడును మన శాటిలైట్స్ పసిగట్టాయి.. నాకు యిప్పుడే న్యూస్ అందింది. నిన్న సాయంత్రం నువ్వు రిలీజ్ చేసిన న్యూస్ కరెక్ట్‌గా నిజమయింది. గ్లేసియర్ అడుగున ఒక భయంకరమైన విస్ఫోటనం ఏర్పడి. ఆ షెల్ఫ్‌లో అరవవంతు కరిగిపోయింది... ఒక భయంకరమైన ఉప్పెనగా ఆ నీరు విరుచుకుపడి సముద్రంలో నూట అరవై కిలోమీటర్‌ల వేగంతో దూసుకువస్తోంది....!"

"మైగాడ్. అంకుల్.. ఆ ఉప్పెన ఏ దిశగా వస్తోంది...!"

"ఉత్తర దిశగా..అంటే నువ్వు వున్న మయోరీ దీవి మీదుగా మరో మూడు గంటలలో తీరాన్ని తాకుతుంది..నువ్వు ఎక్కడున్నావ్ లలిత్...!"

లలిత్ వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు. మెల్లగా తేరుకుని, "నేను యిప్పుడే మయోరీ నుండి టేకాఫ్ తీసుకున్నాను అంకుల్.... ఆ ఉప్పెన వివరాలు ఏమయినా తెలిశాయా?"

"ఇంకా వివరాలు క్లియర్‌గా తెలియలేదు. మన వెదర్ శాటిలైట్స్, ఆ ఏరియాను ప్రోబ్ చేస్తున్నాయి. నాకుతెలిసిన యిన్‌ఫర్‌మేషన్ ప్రకారం ఆ ఉప్పెన 26౦ అడుగుల ఎత్తున దూసుకు వస్తుందని అర్థమవుతోంది లలిత్. ఆ వేగంతో అంత ఎత్తున వచ్చిపడే ఉప్పెన ధాటికి బలమైన కట్టడాలు కూడా ఆగటం కష్టం. ఉప్పెన వేగం, ఎత్తు బహుశా జపాన్‌తీరం దాటేవరకూ ఏ మాత్రం తగ్గకపోవచ్చని ప్రయిమరీ న్యూస్ ప్రకారం మన సైంటిస్ట్‌లు అంచనా వేశారు....!"

"అంకుల్....ఈ ఉప్పెనతాకే తీరదేశాలలో ప్రజల తరలింపు...?"

చాలా వరకూ అది పూర్తి అయిందని యింతవరకూ నాకందిన వార్తలు చెపుతున్నాయ్ లలిత్. సిడ్ని సిటి చాలావరకూ ఎవాక్యుయేట్ చేయబడింది. ఆక్‌లాండ్ ఐలెండ్స్ ఖాళీ చేయబడ్డాయ్.. యింకా మిగిలివున్న ప్రజలను చాలా త్వరితంగా అక్కడ్నించి తరలిస్తున్నారు ..! అని ఒక క్షణం ఆగి, "ఓ.కె. లలిత్ నాకు ఇండియన్ స్పేస్ సెంటర్‌నుండి కాల్ వస్తుంది.. నువ్వు క్రయిస్ట్ చర్చికి రాగానే అక్కడ కలుసుకుందాం బై బై - నీ మయోరీ ఫ్రెండ్ ఆర్య జోస్యం నిజం అయినందుకు.......



దాని ఆధారంగా నువ్వు చాలాముందుగా ప్రజలను హెచ్చరించినందుకు అయాం ఫీలింగ్ హేపీ...!"

"గుడ్‌లక్ అంకుల్ ...!"

వీడియో స్క్రీన్ బ్లాంక్ అయిపోయింది!

లలిత్ వెనక్కి తిరిగి ఆర్యకేసి చూశాడు, ఆర్య కనులు ప్రశాంతంగా చూస్తున్నాయి.

"ఆర్యా నీ మాటలే నిజమయ్యాయ్.. ఉప్పెన నువ్వు చెప్పిన దిశగానే భయంకరమైన వేగంతో దూసుకు వస్తోంది. కానీ... ఎక్కడో అట్టడుగున వున్న అగ్నిపర్వతం ప్రేలటంవల్ల ఐస్ షెల్ఫ్‌లో అరవవంతు ఒక్కసారిగా ఎలా కరిగిపోయి నీరుగా మారిందో నాకర్థంకావటంలేదు..!" చిన్నగా అన్నాడు.

అతని ప్రక్కనేవున్న వర్ష వణుకుతున్న చేతితో అతని చేతిని పట్టుకుని "మనం ఆ ఉప్పెన కెరటాన్ని చూడగలమా లలిత్...?" అంది.

"తల వూపాడు లలిత్. మరో రెండు గంటలలో మన ప్లేయిన్ ఆ కెరటాన్ని పికప్ చేసుకుంటుంది వర్ష.. మన ఆన్ బోర్డ్ టి.వి కెమెరాతో దాన్ని మనం చూడగలం....!"

వర్ష కనులు మూసుకుంది.

* * * * *

సరిగ్గా అదే సమయానికి సుమారు 260 అడుగుల కంటే ఎత్తువున్న ఆ భయంకరమైన ఉప్పెన కెరటం పరవళ్ళు తొక్కుతూ రాక్షస వేగంతో సముద్రం మీద ఒక నీటి కోట గోడలా దూసుకువస్తోంది!

దానిముందు నీటితోకలసి గిరికీలు కొడుతోంది అటమిక్ మిస్ట్....! కొన్ని కోట్ల టన్నుల నీరు దూసుకువస్తున్న వేగానికి పుడుతున్న ధ్వని వికృతంగా వుంది!

సముద్రంలో ఆ కెరటం దూసుకువస్తున్న ప్రదేశంలో జలచరాలన్నీ నీటిలో అత్యంత లోతుకు ప్రాణభయంతో పారిపోయాయ్!

ఆ ఉప్పెన విరుచుకు పడటం గురించి తమ తమ శాటిలైట్స్ గుర్తించగానే ప్రపంచంలో వివిధ దేశాలు ఆ ఉప్పెన ముంచెత్తబోయే ప్రాంతాలలో మిగిలివున్న ప్రజలను చేరవేసే కార్యక్రమాలు ఉధృతం చేశారు. శాటిలైట్ మానిటర్‌లు ఆ ఉప్పెన గమనాన్ని అత్యంత వేగంగా తమ తమ సెంటర్‌లకి పంపించివేస్తున్నాయ్.

వార్తలు అత్యంత వేగంగా ప్రపంచంలోని అన్ని మూలలకి చేరిపోతున్నాయి.

ఒకప్పుడు ప్రపంచం ఈ వార్తలు చేరే విషయంలో చాలా ఆలస్యం జరిగేది! కానీ 2000 సంవత్సరపు ఆరంభంలో కమ్యూనికేషన్‌ల రంగంలో సాధించిన మార్పులు.. భూగోళంలో ఏ మూలనుండి అయినా ఏ వార్త అయినా ఏ ప్రదేశానికి చేరటానికయినా నిమిషాలకంటే ఎక్కువ పట్టడం లేదు!

టి.వి. శాటిలైట్స్ ఆ ఉప్పెనను హైస్పీడ్ కెమెరాలతో పైకి టెలికాస్ట్ చేస్తున్నాయ్!

ఉప్పెన తాకే ప్రదేశాల గురించి.. ఆ ఉప్పెన వివరాల గురించి ప్రపంచంలో ప్రజలు వింటూ చూస్తూ టి.వి. సెట్‌ల దగ్గరనుండి కదలటం లేదు!

ఉప్పెన బయలుదేరిన మూడవ గంటలో అది మొట్టమొదటి సారిగా మయోరీ దీవిని ఢీకొట్టింది.

* * * * *

పాకిస్తాన్ ట్రూప్ కారియర్స్ ఆస్ట్రేలియా కేసి దూసుకుపోతున్నాయి.

ట్రూప్ కమాండర్ సులేమాన్ అంతక్రితమే వచ్చిన రేడియో మెసేజ్‌ని నమ్మలేనట్లు చూస్తున్నాడు. ఆ కాబిన్‌లో అతనితోపాటు సెకండ్ యిన్ కమాండ్ రసూల్, గ్లేసియాలజిస్ట్ జహీరా మాత్రమే వున్నారు.

సులేమాన్ భారంగా తలెత్తి రసూల్‌కేసి చూశాడు. "వెరీ బ్యాడ్ న్యూస్ రసూల్ మియా.. గ్లేసియర్‌ను ఐస్ బ్లాక్‌లుగా కట్ చేయటానికి ప్రయత్నించిన మన న్యూక్లియర్ సబ్ మెరైన్‌లో ఏదో లోపంవచ్చి— అది బ్లాస్ట్ అయిపోయిందట. అందులోని మిస్సయిల్స్‌లో ఒకటో రెండో



ఫైర్ అవటంవల్ల గ్లేసియర్‌లో సిక్స్‌త్ పార్ట్ కరిగిపోయి ఒక భయంకరమైన ఉప్పెన కెరటంలా మారి ఉత్తర దిశగా దూసుకుపోతుందట—?"

"యా అల్లా!" హడలిపోయినట్లు మొహం పెట్టేడు రసూల్! "కమాండర్ సాబ్.. ముంతాజ్.. బ్లాస్ట్ అయిపోయిందా—!?" నమ్మలేనట్లు వణుకుతున్న కంఠంతో అన్నాడు.

"అవును రసూల్ మియా!"

జహీరా స్టక్ అయిపోయిందా వార్త విని!

రసూల్ కళ్ళు మూసుకున్నాడు. అతని కను కొలకుల్లో రెండు కన్నీటిబొట్లు ప్రత్యక్షమయ్యాయ్.

"రసూల్ మియా.. క్యాహువా..!"

రసూల్ కనులు తెరిచాడు. "కమాండర్ సాబ్.. ముంతాజ్‌లో నా చోటా భాయ్ సర్‌తాజ్ వున్నాడు. అందులో సోనార్ మేన్‌గా పని చేస్తున్నాడు—!" గద్గదంగా అన్నాడు రసూల్!

సులేమాన్ వదనంలో సానుభూతి కనబడింది. మౌనంగా అతని భుజం తట్టాడు.

జహీరా తేరుకుని కమాండర్ సాబ్.. అందులో ఎంతమంది వుంటారు—?" అడిగింది.

"నూట యాభైకంటే ఎక్కువ స్టాఫ్ వుండాలి—!" విషణ్ణ వదనంతో అన్నాడు సులేమాన్!

"యా ఖుదా!" గొణిగింది జహీరా. "వారంతా—!"

"బూడిద అయిపోయి వుంటారు మేమ్‌సాబ్.. ఒక్కరు కూడా మిగలరు—!"

సులేమాన్ వెంటనే తేరుకుని, "ఐస్ షెల్ఫ్‌ను కట్‌చేయవలసిన సబ్‌మెరైన్ ప్రేలిపోయింది మన ఆపరేషన్‌లో యిప్పుడు ఏం మార్పులు జరుగుతాయో.. జనరల్ బేగ్ ఏం చేయబోతున్నారో..!" స్వగతంలో అన్నాడు.

* * * * *

"క్యాహై బేగ్.. యిది నిజమా!?" నిర్ఘాంతపోయాడు గులాంవలి.

"నాకందిన వార్తలు నిజమే అని ధృవపరుస్తున్నాయ్ సాబ్.. మన ముంతాజ్ ప్రమాదవశాత్తు షెల్ఫ్ క్రింద బ్లాస్ట్ అయిపోయింది..!"

గులాంవలి కనులు ఎర్రగా మారాయి. "బేగ్.. నీ పథకంలో మొదటి బలిహారం ప్రారంభమయింది. ఎంతమంది స్టాఫ్ వున్నారు ముంతాజ్‌లో—?"

"160 కంటే ఎక్కువ—!"

గులాంవలి పిడికిళ్ళు బిగుసుకున్నాయ్. "బేగ్.. యికనైనా నీ పథకాన్ని అమలు చేసే విషయంలో నీ వుద్దేశ్యం మార్చుకో.. ఎంతమంది అమాయక పాకిస్తానీలు ఈ పథకంతో ప్రాణాలు వదులుతారో వూహించుకో—!"

"సాబ్.. నేను నా పథకం గురించి ప్లాన్ చేసినపుడే మనకి 20 శాతం ప్రాణనష్టం సంభవించవచ్చునని అంచనా వేశాను. ఆ అంచనా ప్రకారం .యిప్పుడు జరిగిన నష్టం 0.4 శాతం కూడా లేదు..ఈ మాత్రానికే నా ప్లాన్‌ను రద్దుచేసుకోవటం అవివేకం....!"

"బేగ్.. నీ దృష్టిలో మనుషుల మరణం కేవలం పర్సంటేజ్‌లలో తప్ప మరోలా కనబడదా—?"

సాబ్.. నేను సైనికుడ్ని. నా దృష్టిలో దేశంకోసం ప్రాణం వదలటం కంటే అత్యుత్తమ సేవ లేదు.. ముంతాజ్‌లోని సెయిలర్స్ తమ దేశంకోసం ప్రాణం అర్పించి షహీద్ అయేరు.. రేపు నా పథకం సక్సెస్ అయి ఆసియాలో పాకిస్తాన్ ఒక బలమైన దేశంగా ఏర్పడిన తరువాత— దేశం వారిని త్యాగమూర్తులుగా గుర్తుపెట్టుకుంటుంది..!"

"దేశం.. త్యాగం.. గొప్పతనం.. యివన్నీ పడికట్టు పదాలు బేగ్.. మన స్వార్థంకోసం ఈ పదాలకి గొప్పదనాన్ని అంటగట్టి ప్రజలను మభ్య పెడుతుంటామన్న సంగతి మీకూ తెలుసు!"

"సాబ్.. మీ వుద్దేశ్యం ఏమిటి??" సూటిగా అడిగాడు బేగ్.



గులాంవలి బేగ్ వదనంలోకి చూశాడు. ఆ వదనంలో ఏ కోశానా ఎటువంటి బాధా కనబడటంలేదు కేవలం తపన.. ఆలోచన మాత్రం వున్నాయి.

"ఏమీ లేదు— ముంతాజ్ పతనం తరువాత ఐస్ షెల్ఫ్‌ను లేసర్‌తో ముక్కలు చేసే అవకాశం చేజారిపోయినట్లేగా. ఐస్ షెల్ఫ్‌ను ఎలా ముక్కలు చేస్తారు యిప్పుడు—?" నిర్లిప్తంగా అడిగాడు గులాంవలి!

"అందుకే మీ దగ్గరికి వచ్చాను సాబ్. ముంతాజ్‌ను నష్టపోవటం మనకి నిజంగా తీరని లోటు కానీ అందువల్ల మన పథకానికి ఎటువంటి అడ్డంకీ ఏర్పడదు— మన దగ్గర లేసర్ వెపన్స్ వున్నాయి. వాటిని మన ట్రూప్ కారియర్స్ వెంట పంపాలనుకుంటున్నాను— ముందుగా మన స్నోకేట్స్ షెల్ఫ్ మీద లాండ్ అయితే— ఆ వెపన్స్‌కూడా షెల్ఫ్‌మీద లాండ్ చేయించి— పైనుండి లేసర్ టీమ్‌లో ఆ షెల్ఫ్‌ను ముక్కలు చేయవచ్చు...!"

"ముంతాజ్ పతనం గురించి.. గ్లేసియర్‌లో ప్రేలుడు గురించి యితర దేశాలు పసిగట్టేయా. ఉప్పెనకి కారణం మన దేశమని ఎవరయినా అనుమానిస్తున్నారా..?"

"లేదుసాబ్. కొన్ని దేశాలు గ్లేసియర్‌లో ప్రేలుడు థైర్మోన్యూక్లియర్ అని పసిగట్టేయి... కానీ. ఆ ఐస్‌షెల్ఫ్ క్రింద ఆ ప్రేలుడు ఎలా సంభవించి వుంటుందో వూహించలేక పోతున్నాయి.. మన దేశాన్ని ఎవరూ అనుమానించలేరు..!"

"అచ్ఛా. నీ మర్జీ ప్రకారం చెయ్ బేగ్.. అంతా అల్లా అజ్ఞ ప్రకారం జరుగుతుంది!" లేచి వడివడిగా తన పర్సనల్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు గులాంవలి!

బేగ్ పెదాలమీద వికృతమైన చిర్నవ్వు ప్రత్యక్షమయింద!

*     *     *     *

న్యూఢిల్లీ సెంటర్‌లోని INN ఆసియన్ హెడ్ క్వార్టర్స్‌లో తన అఫీషియల్ రూమ్‌లో కూర్చున్నాడు భరద్వాజ!

అతని కనులు గదిలోని టి.వి. స్క్రీన్‌కి అతుక్కుపోయి ఉన్నాయి.

ఆస్ట్రేలియన్ టి.వి. కేబుల్ నెట్‌వర్క్ లైవ్ టెలికాస్ట్ ప్రసారం చేస్తోంది! సిడ్నీలోని స్టూడియో తమ శాటిలైట్‌ను లింక్‌చేసి దూసుకు వస్తున్న టైడల్ వేవ్ వివరాలు ప్రపంచ ప్రజలకి అందిస్తుంది.

తెరమీద అనౌన్సర్ మొహంలో ఎక్సైట్‌మెంట్ ముద్ర గుద్దినట్లు కనబడుతుండగా రన్నింగ్ కామెంటరీ చెపుతున్నాడు.

"ఇంతవరకూ ప్రపంచంలో యింత భయంకరమైన ఉప్పెన ఎప్పుడూ విరుచుకుపడలేదు— ఈ మహా కెరటం— ఒక ప్రభంజనంలా దూసుకు వస్తోంది— మరో పది నిమిషాలలో అది మొట్ట మొదటిసారిగా మయోరీ దీవిని ఢీ కొనబోతుంది— ఆ దృశ్యాన్ని మా శాటిలైట్ ద్వారా ప్రత్యక్షంగా చూడండి—!"

తెరమీద అనౌన్సర్ మాయమైపోయాడు.

ముందుగా నీలిరంగు ఆకాశం కనబడింది ఆ తరువాత నల్లని సముద్రం— దూరంగా— ఉప్పెన కెరటం

భరద్వాజ గుండె ఝల్లుమంది!

ప్రకృతి విలయతాండవానికి పుపోద్ఘాతంలా వుందా ఉప్పెన కెరటం సముద్రంలో రెండువైపులా తనే ఆక్రమించుకున్నట్లు— మహోధృతంగా పురకలు వేస్తూ— పరుగులు తీస్తూ—!"

మెల్లగా హోరుమన్న శబ్దం వినబడింది టి.వి.లో!

ఆ ఉప్పెనతోపాటు కనబడింది మయోరీ దీవి!

చూస్తుండగానే ఆ ఉప్పెన మయోరీ దీవి ఢీకొని దూసుకుపోయింది ఆ దీవి కేవలం నిమిషాలలో మాయమైపోయి నీటిలో నిండిపోయింది— ఆ నీటిలో ఉత్తరానవున్న పర్వతాలు మాత్రం కనబడుతున్నాయి.

కెరటపు తాకిడికి యిల్లుపేకమేడల్లా కొట్టుకుపోయాయి.

అనౌన్సర్ ప్రత్యక్షమయ్యాడు తెరమీద "మైడియర్ యూవర్స్... మరో ఎనిమిది గంటలు... జస్ట్ ఎనిమిది గంటల్లో ఈ భయంకర కెరటం ఆస్ట్రేలియా తీరాన్ని, న్యూజిలాండ్ తీరాన్ని తాకుతుంది.... సిడ్నీలో మూడువంతులు ఈ ఉప్పెన తాకిడికి మునిగి పోతుందని అంచనా వేస్తున్నారు. ప్రజల తరలింపు యుద్ధ ప్రాతిపదిక మీద జరుగుతోంది! ఫిలి



ప్పైన్‌లో ఎమర్జెన్సీ విధించేరు.... కోరల్ సముద్రంలోని దీవులన్నీ ఖాళీ చేయబడుతున్నాయి. ప్రాణాలు దక్కించుకోవటానికి ప్రజావాహిని పరుగులు తీస్తోంది... ఆ వివరాలు యిప్పుడు చూడండి...!"

భరద్వాజ బరువుగా నిట్టూర్చి సిగరెట్ కేస్‌లో సిగరెట్ అందుకుని వెలిగించుకున్నాడు. అతని మనసంతా భారంగా తయారయింది!

హిమ ప్రళయపు మొదటి వినాశనం ప్రారంభమయింది. ఈ ఉప్పెన కెరటం ఎన్ని దేశాలను ముంచి వేస్తుందో.... యిది తమ దేశాలను తాకే లోగా అక్కడి ప్రజలందరూ తరలించబడతారో లేదో....!

ఛెయిర్‌లో వెనక్కి వాలి కనులు మూసుకున్నాడు భరద్వాజ!!

* * * * *

క్రయిస్ట్ చెర్చ్ ఎయిర్‌పోర్ట్‌లో లలిత్ ప్లేన్ లాండ్ అయ్యేసరికి అతన్ని రిసీవ్ చేసుకోవటానికి సిద్ధంగా వున్నాడు జ్ఞానమూర్తి!

పిల్లలు తాతగార్ని చూడగానే అల్లుకుపోయారు!

ఆర్యను, వర్షను జ్ఞానమూర్తికి పరిచయం చేశాడు లలిత్. ఆర్యను అబ్బురంగా చూశారు జ్ఞానమూర్తి. చరిత్రలో కంప్యూటర్ కంటే వేగంగా లెక్కలు కట్టే మేధావులతోపాటు వాతావరణాన్ని కూడా చాలా ముందుగా పసిగట్టగల మానవ వెదర్ శాటిలైట్‌లా కనిపించాడాయనకి ఆర్య!

అనారోగ్యంగావున్న మయోరీలను ఆ సిటీలోని హాస్పటల్‌కి తరలించే ఏర్పాట్లు చేయించి వారివెంట వర్ష, ఆర్య వెళ్ళేలా ఏర్పాట్లు చేయించిన తరువాత పిల్లల్ని అక్కడే వదిలి యిద్దరూ గ్లేసియర్ మీద తమ సెంటర్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నారు!

అప్పటికే వారికోసం హెలికాప్టర్ కూడా రెడీ అయింది!

"లలిత్... గ్లేసియర్‌లో ఏర్పడిన ప్రేలుడికి కారణం ఏమిటో తెలుసా...?" హెలికాప్టర్‌లో ఎక్కిన తరువాత అడిగాడు అడ్మిరల్!

"తెలియదంకుల్... ఏమిటి కారణం?" కుతూహలంగా అడిగాడు లలిత్!

"న్యూక్లియర్ బ్లాస్ట్....!"

"వాట్... గ్లేసియర్‌లో. న్యూక్లియర్ బ్లాస్ట్ ఎలా ఏర్పడింది....?"

"ఏమో తెలియదు... రష్యన్ శాటిలైట్స్ ఆ ప్రేలుడు సంభవించిన ప్రదేశంలో థెర్మో న్యూక్లియర్ రిలీజు సెన్స్ చేసింది....!"

"ఆ ప్రదేశం... అంటే....!" అనుమానంగా చూశాడు లలిత్!

"జహీరా మనకిచ్చిన మెసేజ్‌లో పాకిస్తాన్ న్యూక్లియర్ సబ్ మెరైన వున్న ప్రదేశం....!"

"గుడ్‌గాడ్... అంటే ఆ సబ్ మెరైన్ బ్లాస్ట అయిందా...?"

"అంతకంటే మరో కారణం కనబడటంలేదు లలిత్....!"

"పాకిస్తాన్ ఈ సంఘటనకి ఎలా రియాక్ట్ అయింది?"

"వివరాలు తెలియవ్... కానీ తమ పథకం అమలు చేయటం మాత్రం నిలుపు చేయలేదు!"

"మన ప్రెసిడెంట్ యాక్షన్ ఏమిటి?"

"దేర్ ఓంట్ బి ఎనీ ఏక్షన్స్ లలిత్.... పాకిస్తాన్‌ని మనం నిరోధించే అవకాశాలు చాలా తక్కువ. వారు షెల్ఫ్‌ను అక్కుపై చేసుకోకుండా మనం నిరోధించలేం...!"

హెలికాప్టర్ బయలుదేరింది. ఇద్దరూ ఎవరి ఆలోచనలలో వారున్నారు!

పది నిమిషాల తరువాత లలిత్ అన్నాడు. "ఇన్ గ్లేసియర్ మీద రీసెర్చ్ టీమ్‌లు వుండటం ప్రమాదకరం... వాళ్ళను అక్కడినుండి తరలించి వేయటం మంచిదేమో...!"

నవ్వాడు జ్ఞానమూర్తి. ఆ కార్యక్రమాలు అప్పుడే ప్రారంభమయిపోయాయి. చాలా దేశాలు తమ తమ టీమ్‌లను తరలించివేశాయి. కేవలం మన యిండో-రష్యన్ టీమ్ మాత్రమే వుంది— మనం వెళ్ళిన తరువాత వాళ్ళనుకూడా తరలించివేసే ఏర్పాట్లు చేయించాను—!"

"ఎక్స్క్యూజ్ మీ అంకుల్— ఈ పరిస్థితిలో మనం గ్లేసియర్ మీదకి వెళ్ళి ఏం చేద్దామని మీ వుద్దేశ్యం—!" అడిగాడు లలిత్!

"ఐ వాంట్ కన్ఫర్మేషన్ లలిత్— గ్లేసియర్ అడుగున వున్న సబ్ మెరైన్ ఓల్కానిజం కండీషన్‌ను స్వయంగా పరిశీలించితే దానివల్ల ఏర్పడబోయే అనర్థాలను అంచనా వేయగలను—!"



"యు మీన్— మీరు డీప్ టెస్ట్ చేయాలనుకుంటున్నారా—!"

"యస్—!" దృఢంగా అన్నాడు జ్ఞానమూర్తి!

"ఈ పరిస్థితిలో అది ప్రమాదకరమేమో—!" సందేహించాడు లలిత్!

పేలవంగా నవ్వాడు జ్ఞానమూర్తి. ప్రమాదమే— అయినా తప్పదు. రాబోయే ప్రళయం గురించి ఖచ్చితమైన వివరాలు మనం సేకరించాలంటే రిస్క్ తీసుకోక తప్పదు—!"

లలిత్ మౌనంగా వుండిపోయాడు!

ఆ హెలికాప్టర్ దక్షిణ ధృవంకేసి ప్రయాణిస్తూనే ఉంది!!

* * * * *

వరుణ్ చుట్టూ చూశాడు! ఎక్కడా ఏ మూలనా చలనం కనబడని ఆ మంచు హుంక్ నిర్వీర్యంగా కనబడుతోంది. వారు మంచుపలక మీదకి చేరుకుని ఎనిమిది గంటలయింది.

అదేమిటో అర్థంకాలేదు— కానీ— మంచుపలక మీద పొగమంచు వున్నట్లుండి తీవ్రం అయిపోయింది. కనీసం పదిగజాల దూరంలోని ఆకారం కూడా స్పష్టంగా కనబడటంలేదు!

అతని సహచరులు అలసిపోయారు. మెకానికల్‌గా కాళ్ళీడుస్తున్నారు తప్ప— ఒక క్షణం ఆగితే—అక్కడే కొలాప్స్ అయిపోయేలావున్నారు వారు!

వరుణ్ పళ్ళ బిగువున నడుస్తున్నాడు. గ్లేసియర్ అంచుకి కేవలం యిరవై అడుగుల దూరంలో వున్నారు వారు!

ఎనిమిది గంటలుగా ఆ మంచుపలక గమనాన్ని మానిటర్ చేసేందుకు ఏ దేశపు హెలికాప్టరూ ప్రయత్నిస్తునట్లు లేదు.

అందరిలోనూ అలసట, నిస్పృహా ఏర్పడుతున్నాయి. ఆ మంచు పలకమీద ఆహారం లేక ఫ్రీజ్ అయి చావమని రాసిపెట్టి వుందని అందరూ నిర్ణయించుకుంటుండగా వినబడిందా శబ్దం!

ముందెవరూ నమ్మలేదు.... కానీ చెవులు రిక్కించి విన్నారు వారు. క్రమంగా నీరసించిన వదనాలలో వెలుగు వచ్చింది! "హెలికాప్టర్...!!" ఆనందంగా అరిచేడు అహమద్!

వరుణ్ వదనం కూడా సంతోషంతో వెలిగిపోయింది!

ఆ పొగ మంచులోనుండి వినబడుతున్న శబ్దం ఆధారంగా ఆ దిశగా వస్తున్న హెలికాప్టర్‌ను చూడటానికి అందరూ కళ్ళు చికిలించేరు!

కానీ... శబ్దం దగ్గరవుతున్న హెలికాప్టర్ ఆ దట్టమయిన పొగ మంచులో కనబడలేదు!

అహమద్ ఆత్రంగా ఆ శబ్దం వస్తున్న దిశగా కేకలు పెడుతూ పరుగులు తీశాడు. వరుణ్ తప్ప మిగిలిన వాళ్ళు అతన్ని అనుసరించేరు!

అప్పుడు కనబడింది పొగమంచులో బెల్లీ లైట్స్‌కాంతి!

దూరంనుండే అది వార్ హెలికాప్టర్ అని గ్రహించేడు వరుణ్! ఏ దేశానిదో దానిమీద గుర్తులు కనబడటంలేదు! ఆశగా తను గబగబా పరుగుతీశాడు!

అది పాకిస్తాన్‌కి చెందిన హెలికాప్టర్. మరో ఆరుగంటలలో షెల్ఫ్ మీద లాండ్ కాబోయే పాకిస్తాన్ స్నోకేట్స్ దళానికి జంపింగ్ సిగ్నల్స్ యివ్వటానికి అంటార్కిటిక్ బేస్‌నుండి బయలుదేరి వచ్చిందది!

అందులో యిద్దరే వున్నారు. ఒకతను పైలెట్ సీట్‌లో, రెండవ వ్యక్తి గన్నర్ సీట్‌లో కూర్చుని వున్నారు!

"బి కేర్ ఫుల్ సయద్ భాయి... చాలా జాగ్రత్తగా క్రిందకి దించాలి.... లేదంటే క్రాష్ అయిపోతుంది మన హెలికాప్టర్...!" గన్నర్‌సీట్‌లోని వ్యక్తి హెచ్చరించాడు పైలెట్‌ని!

పైలెట్ సయద్ హెలికాప్టర్ ముందు భాగంలోని శక్తివంతమైన లైట్స్ కూడా పొగమంచును చీల్చుకుని ఎక్కువదూరం కాంతి ప్రసరించక పోవటాన్ని తిట్టుకుంటున్నాడు!

అంత దట్టమైన పొగమంచులో ఐస్‌మీద లాండ్ కావటం కత్తి మీద సాము అని అతనికి బాగా తెలుసు. అందుకే, కాన్‌సన్‌ట్రేషన్ పూర్తిగా కంట్రోల్స్‌మీదే కేంద్రీకరించేడతను.



గన్నర్ ముస్తాక్ తన ముందు వరుసగా పేర్చిన ఫ్లేర్స్‌ను ఒకసారి లెక్క పెట్టుకున్నాడు అవి చిన్న సైజు సిలెండర్‌లలా వున్నాయి. ఒక వైపు చిన్న నాజిల్, లివర్ ఉన్నాయ్. వాటిలో కొన్నిటిమీద ఆకుపచ్చ రంగు, కొన్నింటిమీద ఎర్రరంగు పూయబడివుంది!

తనకు అప్పగించబడిన బాధ్యతను మరోసారి మననం చేసుకుంటూ క్రిందకి చూశాడు ముస్తాక్! క్రింద మంచునేల సరిగ్గా కనబడటంలేదు. పొగమంచు దట్టంగా అలుముకుపోయి వుంది. కేవలం యిన్స్‌ట్రుమెంట్స్ మీద ఆధారపడి తాము లాండ్ కావాలి!

ఆ వాతావరణానికి తోడు వందలాది స్కువాగల్స్ అరుస్తూ ఎగురుతున్నయ్ హెలికాప్టర్ చుట్టూ! రోటర్ బ్లేడ్ సృష్టించే దుమారానికి బెదిరి దూరంగా పోతున్నా.... అవి గనుక రోటర్స్‌లో గుంపుగా వచ్చిపడితే ప్రమాదం...! సయద్ హెలికాప్టర్‌ను మరింత క్రిందకి దించాడు! బెల్లీ లైట్స్ కాంతి మంచుపొగను చీల్చుకుని క్రిందకి ప్రయాణిస్తోంది! ఆ కాంతిలో వున్నట్లుండి కనిపించాడతను!

అదిరిపడ్డాడు సయద్! ఆ వ్యక్తి పూర్తిగా ధృవపు దుస్తులు ధరించి చేతిలో ఏదో పట్టుకుని పరిగెత్తుకు వస్తున్నాడు. అదికాదు సయద్‌ను కలవరపరిచింది.... అతని డ్రస్ ఛెస్ట్ పాకెట్‌కివున్న ఫ్లాగ్! అది ఇండియన్ ఫ్లాగ్!

"ముస్తాక్ భాయ్.... మన గురించి యిండియన్స్‌కి తెలిసిపోయినట్లుంది... క్రింద కాపుకాశారు.....!" కీచుగా అరిచేడు సయద్!

ముస్తాక్ ఆ అరుపుకి... పరిగెత్తుకువస్తున్న ఆగంతకుడ్ని చూసి మరింత కంగారుపడ్డాడు! "లాండ్ కావద్దు.... పైకి తీసుకుపో.. హెలికాప్టర్ పైకి లేపు...!" అరుస్తూ మెరుపులా రివాల్వర్‌ను గురిపెట్టి ఫైర్ చేశాడు!

పొగమంచులో హఠాత్తుగా మెరిసిన మెరుపులు హెలికాప్టర్‌కేసి పరిగెత్తుకు వస్తున్న అహమద్ చూసేలోపే బుల్లెట్స్ దూసుకువచ్చి అతని శరీరాన్ని తాకాయి!

అతని ఆర్తనాదం ఆ ప్రదేశంలో వికృతంగా మ్రోగింది!

అహమద్‌కు దూరంగా యింకా బెల్లీ లైట్ వెలుగులోకి రాని వరుణ్ ఆ దృశ్యం చూడగానే మతిపోయినట్లు, "అహమద్. !" అంటూ పెద్దగా కేక పెట్టేడు!

కన్ఫ్యూజన్‌లో లాండింగ్‌కి రెడీ అవుతున్న హెలికాప్టర్‌ను సడ్రన ప్రక్కకి తిప్ప లిఫ్ట్ తీసుకోబోయాడు పైలెట్! అదే సమయంలో రివాల్వర్ ప్రేలుళ్ళకి చెదిరిపోయిన స్కువాగల్స్ కీచుగా అరుస్తూ ఒక్కసారిగా గాలిలోకి లేచాయ్! హెలికాప్టర్ కూడా అదే దిశలో తిరిగేసరికి.. దాని రోటర్ బ్లేడ్స్‌కేసి వచ్చేశాయి స్కువాగల్స్. కసకసమన్న వికృత శబ్దంతో నిశ్శబ్దంగా తెగిపోయాయి కొన్ని స్కువాగల్స్!

ఆ కంగారులో మరింత ప్రక్కకి తిప్పబోయాడు హెలికాప్టర్‌ను సయద్. కానీ.. ఆ క్షణంలో అతని వశం తప్పిపోయాయి కంట్రోల్స్!

ఉన్నట్లుండి ఏటవాలుగా మంచుపలకకేసి దూసుకువచ్చింది హెలికాప్టర్!

రోటర్స్ మీద వత్తిడి టెయిల్ రోటర్‌యాల్ ఫంక్షన్ ఒకేసారి ఎఫెక్ట్ కావటంతో సయద్ కంట్రోల్ రెస్యూమ్ చేసుకొనేలోపే ఆ హెలికాప్టర్ విసురుగా క్రిందకి దూసుకువచ్చి మంచుపలకను తాకింది!

ఘూన భోంతరాలు దద్దరిల్లేలా భయంకరమైన శబ్దం ఆ ప్రదేశాన్ని కుదిపివేసింది!

నేలను తాకిన హెలికాప్టర్, దెబ్బతిన్న రాబందులా పల్టీలు కొట్టింది! ఆ శబ్దాల మధ్యన సయ్యద్, ముస్తాఫ్‌ల ఆర్తనాదాలు కలిసిపోయాయి.... యిద్దరూ సీట్లలోనే క్రష్ అయిపోయేరు!

ఆరు పల్టీలు కొట్టిన తరువాత తలక్రిందులయి అస్తవ్యస్తంగా ఆగిపోయింది హెలికాప్టర్!

నిర్ఘాంతపోయి చూస్తూవుండిపోయిన వరుణ్ అప్పుడు కదిలేడు!

మంచు నేలమీద ముడుచుకు పడిపోయి వున్నాడు అహమద్. అతని కంఠం క్రింద నుండి పొత్తికడుపువరకూ దిగబడివున్న బుల్లెట్ గాయాలలో నుండి రక్తం మెల్లిగా స్రవిస్తూ తెల్లని మంచుమీద ఘుంతెన పువ్వులా



పరచుకుంటోంది. అహమద్ శరీరంలో చలనం లేదు.. అతని ప్రాణాలు ఎప్పుడో పోయాయ్!

వరుణ్ అహమద్ శరీరం ముందు కూర్చుని అతని శవాన్ని వెల్లికిలా తిప్పేడు.

హఠాత్ మరణపు షాక్‌తో కొద్దిగా తెరచుకున్న నోటితో హారర్‌గా కనబడింది అహమద్ మొహం! వరుణ్ కన్నుల్లో కన్నీళ్ళు చిప్పిల్లాయ్. ఎన్ని కష్టాలోపడి యింత సాహసం చేసి యిక్కడికి చేరుకున్నది ప్రాణాలు పోగొట్టుకోవటానికా.... !"

అప్పటికి అతని మిగిలిన సహచరులు అక్కడికి చేరుకున్నారు. వాళ్ళ కళ్ళలో నమ్మలేని షాక్. అహమద్ నిర్జీవమయిన వదనంలోకి డీప్‌గా చూస్తూ నిలబడిపోయారు!

వరుణ్ మెల్లగా తేరుకున్నాడు. దూరంగా రెక్కలు తెగిన పక్షిలా పడివుంది హెలికాప్టర్!

దానిలో ఎవరూ బ్రతికి వున్న సూచనలు కనబడటంలేదు! దానిమీద గుర్తులు పాకిస్తాన్ మిలటరీవి! ఆ హెలికాప్టర్ యిక్కడికి ఎందుకు వచ్చిందో... తమను చూచి వారెందుకు కాల్పులు జరిపారో వరుణ్‌కి అర్థంకాలేదు!

లేచి నిలబడి ఆ హెలికాప్టర్‌కేసి వెళ్ళాడు! తలక్రిందులయిన ఆ హెలికాప్టర్‌లో రెండు శరీరాలు నలిగి కనిపించాయి నేలమీద చిందర వందరగా పడివున్న సిలెండర్‌లు వరుణ్ దృష్టిని ఆకర్షించేయ్!

వంగి ఒక సిలెండర్ అందుకుని పరీక్షించి చూశాడు.. అదేమిటో అతనికి అర్థమయింది!

ఫ్లేర్.. పారా ట్రూపర్స్‌కి జంపింగ్ సిగ్నల్ యిచ్చేందుకు వుపయోగించే ఫ్లేర్. తాముకూడా అటువంటి ఫ్లేర్స్‌నే మంచు తుఫానుల్లో తమ తోటి షిప్‌లకి తమవునికి తెలియచేయటం కోసం వాడేవారు!

అవి ఆ పాకిస్తానీ సైనికులు అక్కడికి ఎందుకు తీసుకువచ్చారో అర్థం కాలేదు!!

ఆ సిలెండర్‌లతోపాటు ఫుడ్ స్లయిస్ పాకెట్స్ కూడా అక్కడక్కడ పడివున్నాయి.

తన సహచరులుకూడా అక్కడికి చేరుకోగానే ఒక నిర్ణయానికి వచ్చాడు వరుణ్!

అహమద్ దురదృష్టవశాత్తు మరణించేడు.. తాము అందుకు చేయగలిగింది ఏమీలేదు. తాము బ్రతికి బైటపడేందుకు ప్రయత్నించాలి!

ఫుడ్ పాకెట్స్‌ను, సిలెండర్‌లను ఒకచోటకి చేర్చారు వరుణ్ అతని సహచరులు.

అహమద్ శరీరాన్ని అక్కడే మంచు నేలలో గొయ్యి తీసి పాతిపెట్టారు.

"ఫ్రెండ్స్... అహమద్ మరణం మనం వూహించకుండా జరిగిపోయింది... మనం యిప్పుడు చేయగలిగేది ఏమీ లేదు.... తీరం వదిలి షెల్ఫ్ మధ్యకి బయలుదేరి వెడదాం. భగవంతుని దయవల్ల మనకి ఆహార నిల్వలు దొరికాయ్. వీటితో మనం ఆకలి దప్పులతో చావకుండా కొద్ది రోజులు బ్రతకవచ్చు....!"

"వరుణ్ సాబ్.... అవేమిటి?" ఆసక్తిగా అడిగాడొక అనుచరుడు! సిలెండర్స్‌ను చూపించి. "యివి ఫ్లేర్స్.... యిదిగో ఈ నాజిల్ ప్రక్కనున్న లివర్ లాగితే లోపలనుండి ఒక రకమైన గేస్ మండుతూ బయటికి వస్తుంది. ఆ జ్వాల సుమారు నాలుగు గంటలవరకూ మండుతూనే వుంటుంది... పొగ మంచులో కూడా ఈ మంట చాలా దూరం కనబడుతుంది. దీన్ని బట్టి మన వునికి ఆకాశంలో వెళ్ళే ఏ విమానమయినా పసిగడుతుంది!"

"అయితే మనం వీటిని వెలిగించి వెడదాం వరుణ్ సాబ్.. యిటుగాపోయే ఏ విమానమయినా ఈ కాంతిచూసి షెల్ఫ్‌మీది సెంటర్‌లలో ఎవరికయినా యిన్‌ఫార్మ్ చేస్తే. వారు వెదుకుతూ రావచ్చు...మనకి సాయపడవచ్చు...!" ఒకతను సజెస్ట్ చేశాడు.

వీటిని మంచుపలక అంచులదగ్గర పెట్టి వెలిగిద్దాం.... సముద్రంలో వచ్చే ఓడలకి కూడా సంకేతం అందుతుంది. తమ కమ్యూనికేషన్



రేడియోల ద్వారా వారు కూడా షెల్ఫ్‌మీది ఎక్స్‌పెడిషన్ గ్రూప్‌లకు ఈ ఫ్లేర్స్ గురించి యిన్‌ఫాం చేసే అవకాశం వుంది...!" రెండవ వ్యక్తి ఆశగా అన్నాడు.

వరుణ్ రెండు క్షణాలు ఆలోచించి, "ఆల్‌రైట్ ఫ్రెండ్స్ అలాగే చేద్దాం. సిలెండర్‌లను మంచుపలక అంచుకు చేరుద్దాం పదండి...!" అన్నాడు.

ముగ్గురూ ఆ సిలెండర్‌లన్నింటినీ మంచు పలక అంచు వరకూ మోసుకుపోయారు!

పది అడుగులకి ఒకటి చొప్పున ఆ ఫ్లేర్స్‌ను వరుసగా అమర్చాడు వరుణ్! వాటిలో ఆకుపచ్చవి మాత్రమే అమర్చాడు వరుణ్. పొగమంచులో ఎరుపుకంటే ఆకుపచ్చ ఫ్లేర్ ఎక్కువ దూరం కనబడుతుంది!

మొత్తం అరవై ఫ్లేర్స్ అంచుమీద వరుసగా పేర్చిన తరువాత ఒక ఫ్లేర్ లివర్‌ను లాక్ తీసి బలంగా లాగాడు!

బుస్ మన్న చప్పుడుతో గేస్ నాజిల్‌నుండి వస్తూ యిగ్నయిట్ అయి పచ్చని జ్వాలను వెదజల్లసాగింది! మిగిలిన ఫ్లేర్స్‌ను కూడా యిగ్నయిట్ చేశారు వరుణ్ అతని సహచరులు!

గ్లేసియర్ అంచు పొడుగునా ఆకుపచ్చని రంగులో విరజిమ్ముతున్న జ్వాలా తోరణంలా వున్నాయ్ ఫ్లేర్స్!

ఫుడ్ పాకెట్స్‌లోని రీ-హైడ్రేటెడ్ ఫుడ్‌ను తిని కేంటిన్ కెటిల్‌లోని మంచినీరు త్రాగి అక్కడినుండి బయలుదేరారు ఆ ముగ్గురూ!

గ్లేసియర్ అంచున ఆకుపచ్చ జ్వాలలు ఆకాశంకేసి రేగుతూ వున్నాయి!

తాము చేసిన ఆ పని కొన్ని వేలమందిని బలి తీసుకుంటుందని ఏమాత్రం అనుమానించినా ఆ పని వరుణ్ ఎన్నటికీ చేసి వుండేవాడుకాదు!

కానీ... ఆ సంగతి అతనికి ఊహామాత్రంగా కూడా తెలియదు!

రక్షణ దొరుకుతుందన్న ఆశతో షెల్ఫ్‌మధ్యకి వేగంగా ప్రయాణం ప్రారంభించేరు వారు!

* * * * *

అడ్మిరల్, లలిత్ వున్న హెలికాప్టర్ లాండ్ అయేసరికి వాళ్ళకి స్వాగతం చెప్పటానికి ఇండో-రష్యన్ అంటార్కిటికా ఎక్స్‌పెడిషన్ టీమ్‌లో ముఖ్యమైన సభ్యులందరూ అంటార్కిటికా బేస్‌లో ఎదురు చూస్తున్నారు! డోర్ తెరుచుకుని అడ్మిరల్ క్రిందకి దిగగానే టీమ్ కాప్టెన్ ఆంద్రోపోవ్ వడివడిగా ముందుకు వచ్చాడు!

"వెల్‌కం టు మూవింగ్ గ్లేసియర్ అడ్మిరల్...!" ఆదరంగా చెయ్యి చాచి ఆహ్వానించేడు ఆంద్రోపోవ్!

"హలో ఆంద్రీ...!" అతనితో కరచాలనం చేస్తూనే తమను సమీపించిన నిగమను ఆప్యాయంగా రెండవ చేత్తో దగ్గరికి తీసుకున్నాడు జ్ఞానమూర్తి!

"బావున్నారా డాడీ....!" అతన్ని ఆప్యాయంగా అడుగుతూనే చూపులతో హెలికాప్టర్‌ను తడిమింది నిగమ! ఒక నిముషం తరువాత బయటికి వచ్చాడు లలిత్! నిగమ కళ్ళు మెరిశాయి. అతన్ని ఎన్నో యుగాల తరువాత చూస్తున్నట్లు కనులు విప్పార్చుకొని చూస్తుండిపోయింది!

లలిత్ కూడా నిగమకేసి దీక్షగా చూశాడు. ఆమె అందమైన కళ్ళలో ఎప్పుడూ కనిపించే నిర్లక్ష్యం స్థానంలో గుర్తుతెలీని మరో భావం కనబడుతోంది.

లలిత్ క్రిందకి దిగగానే అతన్ని ఆంద్రోపోవ్‌కి పరిచయం చేశాడు అడ్మిరల్.

"హలో మిస్టర్ లలిత్. మేం ఇక్కడినుండే మీరు పంపిన న్యూస్ వింటున్నాం.. చాలా వైడ్‌గా కవర్ చేస్తున్నారు. కంగ్రాట్స్..!" షేక్ చేస్తూ అన్నాడు ఆంద్రోపోవ్!

థేంక్స్ చెప్పి నిగమకేసి తిరిగాడు లలిత్, "బావున్నావా నిగమా..!"

తలవూపింది నిగమ "పిల్లలు ఎలా వున్నారు..!" మామూలుగా వుండటానికి ప్రయత్నిస్తూ అడిగింది. లలిత్ భుజాలెగర వేశాడు. మిగిలిన వారితో ఫార్మల్‌గా పరిచయాలు పూర్తి అయిన తరువాత బేస్‌కి అనుబంధంగావున్న భవనంకేసి నడిచారు వారు!



ఆ బేస్‌లో అప్పటికే రెండు జట్ ప్లేన్స్ ఏ క్షణానయినా టేకాఫ్ తీసుకోవటానికి అన్ని ఛెక్స్ పూర్తిచేసుకొని సిద్ధంగా వుండటం గమనించేడు లలిత్. గ్లేసియర్ మీద పరిస్థితి ఏ మాత్రం వరస్ట్‌గా మారినా మిగిలిన టీమ్‌లలాగే వెంటనే పుల్ అవుట్ అయిపోయేందుకు ఆ యిండో-రష్యన్ టీమ్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుందని అర్థమయింది!

ముందు అడ్మిరల్, టీమ్ కాప్టెన్ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. వారి వెనుక టీమ్ సైంటిస్ట్‌లు, గ్లేసియాలజిస్ట్‌లు, జియాలజిస్టులు వున్నారు. వారి వెనుకగా చిన్నగా అడుగులు వేస్తూ ఆ వాతావరణాన్ని పరిశీలిస్తున్న లలిత్ ప్రక్కన అడుగులు వేస్తోంది నిగమ.

"నువ్వు యిక్కడికి వస్తావనుకోలేదు లలిత్.... థేంక్స్.... ఆఖరి సారి నిన్ను చూడగలిగాను...!" మెల్లగా అంది నిగమ.

"అదేం మాట... నేను రాకపోయినా మీరు ఇక్కడినుండి కొద్ది గంటల్లో వచ్చేసేవారు కదా.....!"

"అఫ్‌కోర్స్.. నిజమే. కానీ.. యిక్కడే నిన్ను చూడటం పడదు కదా.....!"

"నీకోసం పిల్లలిద్దరూ తపిస్తున్నారు నిగమా...!" అప్రయత్నంగా అన్నాడు లలిత్!

"పిచ్చి కన్నలు... వాళ్ళకోసం తల్లిగా నేనేం చేశానని....నా మీద ఎందుకంత ప్రేమ వాళ్ళకి...?" స్వరం కొంచెం గద్గదం కాగా అంది నిగమ! ఆమె కళ్ళలో నీరూరటం లలిత్ దృష్టిని దాటిపోలేదు!

"నిగమా... ఏమిటిది పసిదానిలా...!"

"నో... నో...పింకీ, టిన్నూల్ని తలచుకుంటే నా మనసు అదోలా అయిపోయింది. అంతే.. వాళ్ళంటే నాకు ద్వేషంలేదు లలిత్. ఎంతో ప్రేమవుంది.. కానీ...!" ఆమె మాట్లాడలేకపోయింది.

"కంట్రోల్ యువర్‌సెల్ఫ్ నిగమా.... మరో నాలుగయిదు గంటల్లో వాళ్ళను ఎలాగూ కలనుకోబోతున్నావ్..!" అనునయంగా అన్నాడు లలిత్!

కనులు తుడుచుకొని పేలవంగా నవ్వింది నిగమ. "నాకు చాలా ఆనందంగావుంది.... ఆ పసివాళ్ళు నామీద చూపిస్తున్న ప్రేమకి... వాళ్ళకి యింకా కావాలనిపిస్తున్నందుకు....!"

"బ్లడ్ ఈజ్ థిక్కర్ దేన్ వాటర్ నిగమా... నువ్వెంత దూరాన వున్నా.. వాళ్ళు అపురూపంగా భావించే కన్నతల్లివి నువ్వే....నీకు తెలుసా! అనుక్షణం దగ్గరఉండి వారితో గడిపే నాకంటే వాళ్ళకి నీమీదే అనుక్షణం ధ్యాసవుంది...!"

నిగమ తడి కన్నులలో మెరుపు. తను ఈ రీసెర్చిలో పడి ఎంత అమూల్యమైన ప్రేమాభిమానాలు పరిహారంగా చెల్లించుకుందో ఆమెకి తెలియటం ప్రారంభించింది. కానీ ఏం లాభం.... సమయం మించిపోయింది లలిత్ తనతో ఆదరంగా మాట్లాడుతున్నాడు. కానీ అతని మాటల్లో అంతర్లీనంగా ఒకప్పుడు ధ్వనించే ప్రేమ యిప్పుడులేదు. బహుశా కొద్దిపాటి జాలి ఉంటే వుండవచ్చుగాని... తనమీద అతనిలో ప్రేమ నిశ్చయంగా అడుగంటిపోయింది!

లలిత్.... నీకుగా అవసరంలేదా... నాదయిన ప్రేమ నీకక్కర లేదా...!" అని అడిగేయాలని అనుకొని అతి కష్టంమీద నిగ్రహించుకుందామె. దానికి అతనినుండి వచ్చే సమాధానం ఆమె మనసుకి తెలుసు... అడిగి ప్రయోజనం ఏమిటి?

ముందు నడుస్తున్న అడ్మిరల్, ఆంద్రోపోవ్‌లు గ్లేసియర్ గురించి సీరియస్‌గా చర్చించుకుంటున్నారు

"గ్లేసియర్ వేగంలో మార్పులేదు అడ్మిరల్. దీని గమనాన్ని నేను మన హెలికాప్టర్ సాయంతో మానిటర్ చేయిస్తున్నాను... సబ్‌మెరైన్ ఓల్కనీ సూత్రం అప్పుడప్పుడు చిన్నచిన్న ప్రేలుళ్ళు సృష్టిస్తూనేవుంది... మన థెర్మో రీడింగ్స్‌నుబట్టి సముద్రం అడుగున అది చాలా ఏక్టివ్‌గా ఉందని అర్థమవుతోంది...!" చెప్పాడు ఆంద్రోపోవ్!

అడ్మిరల్ తలవూపాడు "ఆంద్రీ— ఈ అగ్నిపర్వతం యింకా తన విశ్వరూపం చూపించలేదు— సముద్రపు అడుగున యింతవరకూ అది విడుదల చేసిన లావా, గంధకపు బూడిద దానిలోవుందని నేను భావిస్తున్న దానిలో పదో శాతం మాత్రమే— నా వుద్దేశ్యం ప్రకారం



గర్భ అగ్నిపర్వతంలో చాలా పగుళ్ళు— సొరంగాలుగా ఏర్పడి లావా విడుదలకి విస్తరించుకుపోయి వున్నాయ్ ఈ సొరంగాలకి అనుబంధంగా ఎన్నో లావా సొరంగాలు సీ బెడ్‌లో ఏర్పడుతున్నాయి. అవి తమలో ప్రెషర్ ఎక్కువ అవుతూనే ప్రేలిపోయి కొద్దిపాటి లావాను మాత్రమే విడుదల చేస్తున్నాయి ఆ లావా సొరంగాలు ఏవీ ఈ ఐస్ షెల్ఫ్‌ను అతి వేగంగా కరిగించేటంత లావా కలిగి లేవని తెలుస్తుంది— కానీ— అగ్ని పర్వతం లావా విడుదల చేసేకొద్దీ— స్లోయాక్షన్‌లో అది నీటిని వేడెక్కించి ఐస్‌షెల్ఫ్ కరగటానికి దోహదపడుతుంది!"

"బైదబై అడ్మిరల్— మీరు అల్విన్ సబ్‌మెరైన్ అడిగేరు— దానితో ఏం చేద్దామని మీ వుద్దేశ్యం?"

"అది రెడీగావుందా?" అడిగాడు జ్ఞానమూర్తి!

"అఫ్‌కోర్స్ అడ్మిరల్.. రెడీగానే ఉంది !"

"వెరీగుడ్!" తృప్తిగా తలాడించి "ఆ సబ్‌మెరైన్ సాయంతో నేను సముద్రం అడుగుకి వెళ్ళి అక్కడినుండి అగ్నిపర్వతపు ప్రస్తుత పరిస్థితిని, అది సముద్రపు అట్టడుగున విడుదల చేస్తున్న గేస్ శాంపిల్స్‌ను కలెక్ట్‌చేసి ఎనలయిజ్ చేద్దామనుకుంటున్నాను—!" అన్నాడు గంభీరంగా!

"అడ్మిరల్.. దటీజ్ టూ రిస్క్... సీ బెడ్‌మీద లావా సొరంగాలు ఏ క్షణంలో ప్రేలిపోతాయో తెలియదు.. ఈ పరిస్థితుల్లో ఆ బడబానలపు సమీపానికి వెళ్ళటం శ్రేయస్కరం కాదు. !"

"డోంట్ వర్రీ ఆంద్రీ.. అల్విన్ సముద్రపు అడుగు ఎటువంటి పరిస్థితినయినా తట్టుకోగలదు. పైగా నాకు అనుమానం కలిగిన మరుక్షణమే ప్రేలుడు ఏర్పడేలోగా సేఫ్‌జోన్‌లోకి వచ్చేస్తాను. !"

"అయినా సరే.. మీరు చేయబోయే దుస్సాహసం మీద ప్రపంచ ప్రజల ప్రాణాలు ఆధారపడి ఉన్నాయి. ఈ గ్లేసియర్ అడుగున రగులుకుంటున్న అగ్నిపర్వతం గనుక గ్లేసియర్‌ను అసాంతం కరిగించి వేసేటంత శక్తి కలిగివుందా.. లేదా అన్నది తెలుసుకొని.. ఈ గ్లేసియర్ ఎన్ని రోజుల్లో ఎంతరేట్‌లో కరుగుతుందో ఖచ్చితంగా లెక్కలుకట్టి ఆ వార్తలు పంపకపోతే. ఏం జరుగుతుందో తెలీని డోలాయమానస్థితిలో పడతారు

ప్రపంచ ప్రజలు.. మనం వాళ్ళకి హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్ యిన్ఫర్మేషన్ యివ్వాలి.. అది మన బాధ్యత..!"

అడ్మిరల్ గంభీరమైన వాదనకి మారు మాట్లాడలేకపోయాడతను!

"ఆల్‌రైట్ అడ్మిరల్. అర్విన్‌ను రెడీచేశాం.. కాని దాన్ని హెలికాప్టర్ వించ్‌తో.. క్రిందకి దించటం సాధ్యమయేలాలేదు...!"

"కారణం.. విండ్స్..?"

"అవును అడ్మిరల్.. గ్లేసియర్ ఎండ్‌లో గాలులు తీవ్రంగా ఉన్నాయి.. చాలా బలమైన వేగంతో గిరికీలు కొట్టే ఆ గాలిలో అర్విన్‌ను నీటిలోకి హెలికాప్టర్ ద్వారా దించటం, ఆ తరువాత హెలికాప్టర్‌లోనుండి దాన్ని మానిటర్ చేయటం కష్టం...! అందుకే నేను ఐస్ బెండర్‌నుకూడా రెడి చేయించాడు..!"

"థేంక్ గాడ్.. మంచిపని చేశావ్ ఆంద్రీ..!" సంతోషంగా అన్నాడు జ్ఞానమూర్తి!

ఐస్ బెండర్ ధృవపు మంచు నేలమీద ప్రయాణించే సామర్థ్యం వున్న ఓడలాంటిది.. ధృవంలో ఏ చోటుకయినా సమస్త పరికరాలతో ప్రయోగాలకి టీమ్ బయలు దేరటానికి అది ఒక ఓడలా వుపయోగపడుతుంది!

"మీ వెంట ఒక అసిస్టెంటు కూడా ఉండాలి కదూ...!"

"అవును ఆంద్రీ.. ఉత్సాహవంతుడయిన యంగ్ గ్లేసియాలజిస్ట్‌ని నాకు అసిస్టెంట్‌గా పంపు చాలు—!"

"రైట్.. మీతో కలిసి పనిచేస్తే చాలునని వువ్విళ్ళూరే సైంటిస్ట్‌లు మనలో చాలామంది ఉన్నారు..మీతో వెళ్ళటానికి పోటీలు పడతారు..!"

ఇద్దరూ నవ్వుకున్నారు!

బేస్‌కి చెందిన భవనంలోకి ప్రవేశించారు వారందరూ!

"ఆంద్రీ.. ఫార్మల్‌గా నువ్వు విందులు గట్రా ఎరేంజ్‌చేసి టైమ్ వృధా చేయవద్దు.. నేను సాధ్యమైనంత త్వరగా సీ బాటమ్‌ను పరీక్షించాలి..!" హెచ్చరించేడు జ్ఞానమూర్తి!



"అఫ్‌కోర్స్ అడ్మిరల్.. కానీ మిమ్మల్ని అక్కడికి చేర్చాలంటే కేవలం మరికోవ్ ఒక్కడికే సాధ్యం. ఆ ఈదురు గాలుల్లో మీ హెలికాప్టర్ పైలెట్ మిమ్మల్ని తీసుకువెళ్ళలేడు.. మరికోవ్ యిప్పుడు గ్లేసియర్ అంచుల్లోనే ఉన్నాడు.. మీరు రావటం అతనికి మెసేజ్ పంపాను.. అతను రాగానే మీరు బయలుదేరవచ్చు.. ఈలోగా చాలా సంవత్సరాల తరువాత అంటార్కిటికాలో మీరు అడుగు పెట్టినందుకు చిన్న గెట్ టు గెదర్.. అంతే..!"

జ్ఞానమూర్తి నిస్సహాయంగా భుజాలెగురవేశాడు!

భవనం ముందు హాలులోకి ప్రవేశించగానే శీతల వాతావరణం మాయమై గోరువెచ్చని భూ తాపరణంలోకి ప్రవేశించిన అనుభూతి కలిగింది!

ముందుగానే ఎరేంజ్ చేసినట్లు వేడి వేడి పానీయాలు సర్వ్ చేయబడ్డాయ్!

అందర్నీ వుద్దేశించి అడ్మిరల్ నిర్ణయం ఎనౌన్స్ చేశాడు ఆంద్రోపోవ్.

అందరిలోనూ కలకలం బయలుదేరింది. అడ్మిరల్ ఎంత రిస్క్ తీసుకోబోతున్నాడో అందరికీ తెలుసు!

"అడ్మిరల్ వెంట అసిస్టు చేయటానికి ఒకరు కావాలి— మీలో ఎవరయినా—"

"అక్కర్లేదు మిస్టర్ ఆంద్రోపోవ్. అంకుల్ వెనుక నేను వెడతాను—!" చప్పున అన్నాడు లలిత్.

"నువ్వా—!" వులిక్కిపడ్డాడు జ్ఞానమూర్తి. "నువ్వు నాకు అసిస్ట్ ఏం చేస్తావ్—!"

"మీరు చెప్పినవి చేయగల నాలెడ్జ్ నాకు వుందని నేను అనుకుంటున్నాను— పైగా మీరు చెప్పేదంతా నిజమే అని వార్తారంగానికి సాక్షిగా ఒక నమ్మకమయిన వ్యక్తి కూడా మీతోపాటు స్వయంగా అగ్నిపర్వతపు స్థితి గమనించటం చాలా ముఖ్యం—!" లలిత్ గంభీరంగా అన్నాడు.

"కానీ—!?"

"అంటే మీరు చేయబోయే పరీక్షలలో ప్రమాదం వుందని మీరు అనుకుంటుంటే.. మిమ్మల్ని నేను వెళ్ళనివ్వను—!" దృఢంగా అన్నాడు లలిత్!

జ్ఞానమూర్తి తల విదిలించేడు. "సరే—!" అతికష్టంమీద అన్నాడు.

"డాడీ— లలిత్ మీకు తోడు అవుతాడు తప్ప అసిస్టెంట్ కాడు.. నేను మీ అసిస్టెంట్‌గా అల్వీన్‌లో మీ వెంట వస్తాను—!" మౌనంగా వున్న నిగమ అంది!

"వాట్ ద హెల్—!"

"ఎస్ డాడీ— మీకు సాయంగా ఒక సీనియర్ గ్లేసియాలజిస్ట్ మీ వెంట వుండటం అవసరం—!"

"అఫ్‌కోర్స్ బేబీ— కానీ నా వెంట రావటానికి చాలామంది వున్నారు—!"

"ఆ చాలామందిలో నేనూ వున్నాను— నేనెందుకు రాకూడదు..?"

"ఎందుకంటే.. నువ్వు—!" తడబడ్డాడు జ్ఞానమూర్తి!

"ఎందుకని— నీ కూతుర్ని గనుకనా. లేక ఆడదాన్ని గనుకనా!" సూటిగా చూసింది నిగమ. నీ కూతుర్ని గనుక నాకు రిస్క్ కాకూడదని నువ్వు భావిస్తే నేను అంగీకరించను. యిక్కడవున్న గ్లేసియాలజిస్ట్ లందరిలో నేనే సీనియర్‌ని. అందుకే నీ వెంట వచ్చే హక్కు నాకు మాత్రమే వుంది అలా కాక ఆడదాన్ని గనుక నేను నీ వెంట రాకూడదని నీ వుద్దేశ్యం అయితే అందుకు నేను పూర్తిగా వ్యతిరేకిస్తాను. నేను సైంటిస్ట్‌ని. స్త్రీని కావటంవల్ల పురుషుడికంటే ఏ విధంగానూ నేను తక్కువ కాదు—!"

"నిగమా.. రిలాక్స్— అడ్మిరల్ వుద్దేశ్యం అర్థంచేసుకో—!"

"సారీ. మిస్టర్ అంద్రోపోవ్— నా నిర్ణయం తిరుగులేనిది!" నిక్కచ్చిగా చెప్పింది నిగమ.

"నాన్సెన్స్. నాకసలు అసిస్టెంట్ అవసరంలేదు—!" విసుగ్గా అన్నాడు జ్ఞానమూర్తి.



"జానీ— నాకు ఒక గైడ్ కావాలి.. గ్లేసియర్‌మీద నా పరిశోధనలకి యిది పరాకాష్ట. దీనిలో నేనుకూడా స్వయంగా పాల్గొని నిజానిజాలు తెలుసుకోవాలి. సీ బెడ్‌లో సియాస్మిక్ కండిషన్ నేనూ తెలుసుకోవాలి—!" ఖండితంగా అంది నిగమ.

విస్మయంగా చూశాడు జ్ఞానమూర్తి. అక్కడున్న అందరికంటే నిగమ పట్టుదల అతనికే బాగా తెలుసు! ఆమె ఒకనిర్ణయానికి వచ్చిందంటే బ్రహ్మదేవుడు కూడా దాన్ని మార్చలేడు.

"సరే.. నీ యిష్టం—!" బరువుగా అన్నాడాయన!

"థేంక్యూ డాడీ—!" ఆనందంగా అంది ఆమె. అయిదు నిమిషాలు టైం యివ్వండి. యిప్పటివరకూ నేను చేసిన పరీక్షల సారాంశాలు వున్న ఫైల్ తెచ్చుకుంటాను. దాని అవసరం మనకి వుండవచ్చు..!" హడావుడిగా వెళ్ళిపోయిందామె!

జ్ఞానమూర్తి మెల్లిగా తలతిప్పి లలిత్ మొహంలోకి చూశాడు. "సారీ లలిత్ నీ అనుమతి తీసుకోకుండా నిగమను మనతో వచ్చేందుకు ఓ.కె. అన్నాను—!" చిన్నగా అన్నాడు.

లలిత్ పల్చగా నవ్వాడు అంతే!

మరో అరగంట తరువాత మరికోవ్ హెలికాప్టర్‌లో ముగ్గురూ బయలుదేరారు!

బేస్ దాటి గ్లేసియర్ అంచుకేసి హెలికాప్టర్ బయలుదేరింది! అంచును చేరుకానేకొద్దీ గాలిలో పిశాచ వేగం పుంజుకుంటుండటం గమనించాడు అడ్మిరల్.

"మరికోవ్.. మమ్మల్ని హాయిస్ట్ చేయటంలో రిస్క్ లేదుకదా—?" అడిగాడాయన.

"నో సర్— రిస్క్ తీసుకుంటుంది మీరే.. మిమ్మల్ని టెండర్ డెక్ మీదకి పూర్తిగా దింపలేను నేను. డెక్‌కి ఇరవై అడుగుల ఎత్తునుండి డెక్ మీదకి జంప్ చేయవలసివస్తుంది అదే రిస్క్!" అన్నాడు మరికోవ్.

మౌనంగా తన కిరువైపులా కూర్చున్న నిగమ, లలిత్‌లకేసి చూశాడు జ్ఞానమూర్తి. ఇద్దరూ చెరో విండోలోనుండి బయటికి

చూస్తున్నారు. యిద్దరి మొహాలు మాస్కులు వేసుకున్నట్లు భావరహితంగా వున్నాయ్.

సైజు షిప్‌లావున్న ఐస్ టెండర్. దాని డెక్‌మీద జనం చీమల్లా కనబడుతున్నారు.

హెలికాప్టర్‌ను క్రిందకి దించసాగాడు మరికోవ్. క్రిందకి దిగేకొద్దీ గాలి తీవ్రత అధికం అవుతోంది. అది చేస్తున్న హుంకారం మనిషిమీద అలిగిన ప్రకృతి చేస్తున్న ప్రళయనాదంలా వుంది.

హెలికాప్టర్ ఐస్ టెండర్‌మీదకి తీసుకువచ్చేడు మరికోవ్. టెండర్‌కి యాభై అడుగుల ఎత్తున గాలిలో స్థిరంగా ఆపాడు దాన్నతను. "సర్— యింతకంటే క్రిందకి దిగితే హెలికాప్టర్ కంట్రోల్ కాదు— యిక్కడినుండి హాయిస్ట్‌లో మీరు డెక్ చేరుకోవలసిందే— ఆర్ యు రెడీ—!"

"రెడీ—!" లేవబోయాడు అడ్మిరల్!

"ముందు నేను డాడీ—!" లేచి నిలబడింది నిగమ.

మరికోవ్ మెచ్చుకోలుగా చూశాడు మగవాడికి ఏమాత్రం తీసిపోని ధైర్య సాహసాలుకల నిగమ అంటే అతనికి ప్రత్యేకాభిమానం. మరికోవ్ కంట్రోల్‌మీది లివర్‌లాగగానే వారి ముందు బెల్లీ డోర్ ఒకటి తెరచుకుని చల్లటి గాలి పాము బుసలా లోనికి దూసుకు వచ్చింది. ఆ బెల్లీ డోర్ క్రింద ఒక యినుప తొట్టివంటిది బలమైన స్టీల్ రోప్‌లకి బిగించబడి క్రెయిన్ వీల్స్‌వంటి చక్రాలమీద వుంది.

"గుడ్‌లక్ నిగమా—!"

"థేంక్స్—!" నిగమ హేండిల్ పట్టుకుని తొట్టిలోకి దిగింది!

"రెడీ—!" అరిచాడు మరికోవ్.

"రెడీ—!" పిడికిలి బిగించి బొటనవ్రేలు తెరిచి అందామె.

మరికోవ్ హాయిస్ ఆన్‌చేశాడు. వీల్స్ కర్రున శబ్దంచేస్తూ తిరగటం ప్రారంభించాయి. ఆ యినుప తొట్టి క్రిందకి దిగ సాగింది. విండోలోనుండి ఆత్రంగా చూస్తున్నారు జ్ఞానమూర్తి, లలిత్



ఇనుప తొట్టి గాలికి అటూ ఇటూ వూగుతోంది! నిగమ తొట్టికివున్న హేండిల్స్ పట్టుకొని నిలబడివుంది! ఆమెధరించిన ధృవపు దుస్తులతోపాటు తలకి పార్కా అనబడే వూలు టోపీ వంటిది బిగించుకొని కళ్ళకి క్లోజ్‌డ్ గాగుల్స్ ధరించటంవల్ల ఆ అతిశీతల పవన ఝరినుండి తట్టుకోగలుగుతోంది.

ఐస్ టెండర్ డెక్ మీద దాని కాప్టెన్, యితర సెయిలర్స్ డెక్ మీదకి దిగుతున్న ఆ తొట్టిని శ్రద్ధగా చూస్తున్నారు. ముప్ఫయ్ అడుగులు దిగిన తరువాత ఆగిపోయిందది.

ఆమెకి అర్థమయింది. అక్కడినుండి తాను క్రిందకి దూకాలి! నిగమ క్రిందకి చూసింది. విశాలమైన డెక్‌మీద నైలాన్‌వల బిగించి వూపిర్లు బిగబెట్టి చూస్తున్న టెండర్ స్టాఫ్ కనిపించారు. మరో ప్రక్క పరవళ్ళు తొక్కుతున్న నల్లటి సముద్రపునీరు... తెల్లటినీటి ఆవిరి వుండుండి ఆ అలల మధ్యలోనుండి పైకిలేస్తోంది!

గాలికి ఆ తొట్టె అటూ యిటూ వూగుతోంది. నిగమ తన రీసెర్చ్ ఫైల్స్ వున్న బేగ్‌ను బలంగా బిగించుకొని హెలికాప్టర్‌లోనుండి చూస్తున్న వారికి చెయ్యి వూపి క్రిందకి చూసింది.

క్రింద నెట్ ఉన్నా పర్‌ఫెక్ట్‌గా గాలి వెలాసిటీని బట్టి జంప్ చేయక పోతే.... ఆ ఈదురు గాలి తనను బొమ్మలాలేపి తీసుకువెళ్ళి సముద్రంలో పారేస్తుంది.

నిగమ పొజిషన్ చూసుకొని టక్కున క్రిందకి దూకేసింది!

ఒకక్షణం గాలి తనను బలంగా తోసివేస్తున్నట్లు అనిపించిందామెకి.

నీటిలో చేపలా ఆమె వీస్తున్న గాలికి అభిముఖంగా తన శరీరపు బరువు ఉండేలా ప్రయత్నిస్తూ వుండగానే బంతిలావచ్చి డెక్‌మీది వలలో పడింది.

అప్రయత్నంగా డెక్‌మీది స్టాఫ్ చప్పట్లు చరిచారు నెట్‌మీద ఆమె లేచి నించోగానే కాప్టెన్ స్వయంగా చెయ్యి అందించి క్రిందకి దిగేందుకు సాయం చేశాడు.

వెల్‌కం అవర్ డెన్ లేడి...! "ఆమె ధైర్యానికి ముగ్ధుడయినట్లు అభినందనగా అన్నాడు కాప్టెన్!

యినుపతొట్టి మళ్ళీ పైకి లాగబడింది ఈసారి లలిత్ క్రిందకివచ్చి జంప్ చేశాడు!

మూడవసారి అడ్మిరల్ వచ్చేరు!

"వెల్‌కం అడ్మిరల్ జ్ఞానమూర్తి... అయాం కాప్టెన్ అలెక్స్...!" నలభై సంవత్సరాల కాప్టెన్ పరిచయం చేసుకున్నాడు. ఆతనితో కరచాలనం చేశాడు అడ్మిరల్!

"ఆల్విన్ రెడీగావుందా...!" అడిగాడతను!

కాప్టెన్ చెయ్యిచాచి చూపించేడు. టెండర్ డెక్ మూలన వుంది బ్రహ్మాండమైన క్రేన్ వంటిది. దానినుండి వ్రేలాడుతున్న స్టీల్ రోప్‌లకి తగిలించబడి కనబడింది. చిన్న స్టీమర్‌లావున్న సబ్‌మెరైన్!

అది ఆకారంలో చిన్నది. కానీ... యితర సబ్‌మెరైన్‌లకి వుండే అన్నిపరికరాలు దానిలో ఉన్నాయి. అవిగాక వెలుపలి ఉష్ణోగ్రతను తట్టుకునే ప్రత్యేకమయిన లోహంతో అవుటర్ హాల్ నిర్మించబడింది. ఆ సబ్‌మెరైన్‌కి శాంపిల్స్ సేకరించేందుకు అరడజను రాబోటిక్ హేండ్స్ ఉన్నాయి. అందులో నాలుగు రిమోంట్‌గా పనిచేయగల సామర్థ్యంకలవి. టు వే రేడియో సౌకర్యంసిగ్నలింగ్ సౌకర్యం ఉన్న మినీ సబ్ అది!

సిద్ధంగావున్న ప్రత్యేకమయిన దుస్తులు ధరించి, తలకి హెల్మెట్స్ తగిలించుకొని ముగ్గురూ సబ్‌మెరైన్‌లోకి ప్రవేశించారు. అరడజను మంది సులభంగా ఎకామిడేట్ అయేంత విశాలంగావుంది కాని కాబిన్. లోపల రకరకాల కంట్రోల్స్ ఉన్న పానల్, కంప్యూటరైజడ్ మెకానిజంతో కనబడింది!

లోపల సీట్స్‌లో కూర్చుని అడ్మిరల్ సింకింగ్ సిగ్నల్ పంపగానే ఆ జెయింట్‌వించ్ ఆపరేట్ కాసాగింది. టెండర్ మీదినుండి వించ్ బ్రిడ్జి బొమ్మలా ఆల్విన్‌ను లేపి దాన్ని సూటిగా పరవళ్ళు తొక్కుతున్న నీటికేసి దించసాగింది!



సబ్‌మెరైన్‌లో ఆక్సిజనేటెడ్ సిస్టం మాత్రమేకాక, ఎమర్జెన్సీలో ఉపయోగించుకునేందుకు ఆక్సిజన్ సిలెండర్స్ కూడా ఉన్నాయి. ఆల్విన్ నీటిలోకి మునిగిన తరువాత రేడియోలో కాప్టెన్ కంఠం వినబడింది!

"అడ్మిరల్... వించ్‌ని వదిలిపెడుతున్నాము... మీ సబ్‌మెరైన్‌ను డెక్‌మీది రాడార్‌లో గమనిస్తూనే వుంటాం.... కానీ....మీరు పైకి రావాలనిపించగానే మాకు సిగ్నల్ యివ్వండి... వించ్ డౌన్‌చేసి హూక్ చేయటానికి రెడీగా వుంటాం—!"

"రైట్ కాప్టెన్—!" సబ్‌మెరైన్‌ను తన కంట్రోల్‌లోకి తీసుకుని "రిలీజ్—!" చెప్పాడు అడ్మిరల్!

ఆల్విన్ టాప్ హూక్స్‌కి తగిలివున్న వించ్ ఆల్విన్‌ను వదిలిపెట్టింది!

అడ్మిరల్ ఆల్విన్‌ను నీటి అడుగుకి తీసుకుపోసాగాడు!

ఆల్విన్‌కి నాలుగువైపులా మూవబుల్ అండర్ వాటర్ లాంగ్‌రేంజ్ కెమెరాలు ఉన్నాయి! అవి పంపే దృశ్యాలు యధాతధంగా చూపించే నాలుగు టి.వి. స్క్రీన్‌లు కాబిన్‌లో వున్నాయి.

లలిత్, విగమ ఎక్సైయిటింగ్‌గా ఆ స్క్రీన్‌లను చూస్తున్నారు. నీటిలోని ఆవిర్లను గమనిస్తున్నారు వారు. లోతుకి వెళ్ళేకొద్దీ వాటర్ టెంపరేచర్ పెరగసాగింది. వేగంగా నీటిలో కరిగిపోతున్న ఆల్విన్ ఫాథమ్ మీటర్‌లోకి చూస్తూ కెమెరాలను మానిపులేట్ చేస్తున్నాడు జ్ఞానమూర్తి. దాని సెన్సర్‌లు చాలా వేగంగా బయటి నీటి టెంపరేచర్‌లను సూచిస్తూపోతున్నాయి.

నాలుగువేల అడుగుల లోతుకి వెళ్ళేసరికి అరవై డిగ్రీల టెంపరేచర్‌ను సెన్సర్‌లు నోట్ చేశాయి. అప్పుడు కనిపించింది టి.వి. తెరమీద సముద్రపు అట్టడుగునేల.

భూకంపం వచ్చి పగిలిపోయిన భూమిలావుంది. నీటి అడుగున నేల మీద ఆ పగుళ్ళ మధ్యన ఎత్తుగా బూడిదదిబ్బల్లా సల్ఫర్ యాష్ కనబడుతోంది.

అవన్నీ లావా ప్రవహించి పగిలిపోయిన సొరంగాలని వివరిస్తూ ఆల్విన్‌ని ముందుకు పోనిచ్చాడు.

అడ్మిరల్! వేగంగా ఆల్విన్ ముందుకు నీటి అడుగున ప్రయాణించ సాగింది!

వారు ఐస్ షెల్ఫ్ క్రిందకి వెళ్ళిముందుకు సాగుతున్నారు.

అడ్మిరల్ బయటి నీటి టెంపరేచర్‌ను చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాడు!

షెల్ఫ్ అడుగున ఒకమైలు దూరం ప్రయాణించిన తరువాత కనబడింది మొదటి సొరంగం అది ప్రేలలేదు. సముద్రపు అడుగున పైకివచ్చి కొండ చిలువలా మెలికలు తిరిగి కదులుతోందది!

"ఆ సొరంగంలో లావా విడుదల అవుతోంది లలిత్. అది భూమి లోని సొరంగంనుండి తొలుచుకుపోతూ వుంటుంది—దాని పైపొర లోపలి ప్రెషర్‌కి తట్టుకోలేనప్పుడు అది ప్రేలిపోతుంది!" వివరించి ఒక రాబోటిక్ హేండ్‌ను దానికేసి పంపాడు అడ్మిరల్!

ఆ సొరంగం పై భాగంలో నీరు మరిగి ఆవిర్లుకక్కుతుంది!

ఆ నీటి ఆవిరిలో గంధకపు శాతం వుంటుంది. దాన్నిబట్టి సొరంగంలో ప్రవహిస్తున్న గంధకపు వాల్యూమ్, ప్రెషర్ లెక్కకట్టవచ్చు. ఈ సొరంగం ప్రేలటానికి ఎంత సమయం పడుతుందో అంచనా వేయవచ్చు! ఆ సొరంగం పైనుండి ముందుకుపోయింది ఆల్విన్! బయట టెంపరేచర్ వంద డిగ్రీలకి చేరుకుంది. లోపలమాత్రం ఆ వేడి ఏమాత్రం తెలియనంత కంఫర్ట్‌గా వుంది కాబిన్.

ఆ సొరంగం కొంతదూరం వెళ్ళిన తరువాత భూమిలో మాయమయింది. కొస్త దూరంలో మరో రెండు సొరంగాల గుర్తులు కనిపించాయి!

సముద్రపు అడుగున విడుదలవుతున్న లావా, భూమి పొరలలోకి చొచ్చుకు రావటంవల్ల—అది ప్రవహిస్తున్న ప్రదేశం నేలమీద ఉబ్బెత్తుగా కనబడుతుంది దాన్నిబట్టి ఆ సొరంగం ఎంత మేరకి ఆక్రమించుకుందో తెలుసుకోవచ్చు!

తమ కంటికి కనబడుతున్న సొరంగాలు చాలా చిన్నవని అడ్మిరల్‌కి



తెలుసు. ఆయన దృష్టి వాటిమీద పడలేదు. అశ్విని శాటిలైట్ ప్రాబ్‌చేసిన ప్రదేశంలో 65 మిల్లీగల్స్ రీడింగ్‌ను సూచించిన ప్రదేశం చేరుకుంటే ఆ బడబానలగ ప్రధాన సొరంగం వివరాలు తెలుస్తాయి. యివన్నీ ఆ ప్రధాన సొరంగానికి ఉపమార్గాలు మాత్రమే!

రాబోటిక్ హేండిల్స్ శాంపిల్స్‌ను స్టీల్ బాటిల్స్‌లోకి ఫిల్‌చేసి జాగ్రత్త చేస్తున్నాయి.

అశ్విని చూపించిన ప్రదేశానికి చేరుకోగానే వూపిరి బిగబెట్టాడు అడ్మిరల్!

సరిగ్గా ఐస్ షెల్ఫ్ అడుగున దాని మధ్య భాగంనుండి ప్రారంభమయింది మహోద్భుతమైన ఆ ప్రధాన సొరంగం. భూమి ప్రసవ వేదన పడుతున్నట్లు సుమారు వంద అడుగుల వెడల్పున అర్ధచంద్రాకారంలో వుబ్బి విచిత్రంగా కదులుతుంది! ఆ సొరంగం ఎంత మేరకు విస్తరించుకుందో కాని.... అంతం కనబడటంలేదు.

ఊపిర్లు బిగబెట్టి స్క్రీన్‌లమీద ఆ అద్భుత సబ్‌మెరైన్ కొండప్యాట్‌ను చూస్తున్నారు నిగమ, లలిత్‌లు.

అడ్మిరల్ సియాస్మిక్ సెన్సర్స్ యాక్టివేట్ చేశాడు. ఆన్ బోర్డ్ కంప్యూటర్ చకచకా ఆ సొరంగంలోకి విడుదల అవుతున్న లావాను లెక్కలు గట్టసాగింది!

ఆ సొరంగం ఎంతదూరం వరకూ విస్తరించుకువుందో లెక్కలు కట్టడానికి ప్రయత్నిస్తున్నాడు అడ్మిరల్ రఫ్‌గా వేసిన కాలుక్యులేషన్ ప్రకారం యిప్పుడు షెల్ఫ్‌వున్న ప్రదేశం వరకూ అది విస్తరించుకు వుండవచ్చు... అంటే సుమారు రెండు లక్షల మైళ్ళ మేరా అది సుంద్రని సొరంగంలా సముద్ర గర్భాన్ని తొలుచుకుంటూ పోతోంది. దానిలో ఓడనం పై పొర తట్టుకోలేనప్పుడు ... ఆ సొరంగం బద్దలయిపోతుంది.. దానిలోని లావా నీటిలోకి విడుదల అవుతూనే మొదటి వంద అడుగులలోని నీరు తక్షణం ఆవిరయి పోతుంది నీటిపై పొరలు అత్యంత వేగంగా వేడెక్కుతాయి, ఆ తరువాత ఆ వేడి పైన వున్న మంచు పలకను తాకు

తుంది. అదీ చాలా వేగంగా కరిగిపోవటం ప్రారంభిస్తుంది. పసిఫిక్‌లోకి ప్రవేశించేలోపే అది మొత్తం కరిగిపోయినా ఆశ్చర్యపడనవసరం లేదు. అంత వేగంగా షెల్ఫ్ కరిగిపోతే.. సముద్రాలలో దూకుడుగా నీరు ప్రవేశిస్తుంది!

ఆల్విన్‌లోని స్టాప్ వాచ్‌ని చూశాడు అడ్మిరల్. తాము లోనికి దిగి అరగంట అయింది. యిక ఎక్కువ సేపు లోపల వుండటం మంచిదికాదు!

ఆల్విన్‌ను వెనక్కి తిప్పి పైకి లేపాడు అడ్మిరల్.

నిగమ కంప్యూటర్ వివరాలను చూస్తూ కీ బోర్డ్‌మీద కొన్ని ఈక్వేషన్స్ పంచ్ చేసింది. రెండు నిమిషాల తరువాత, "మైగాడ్... డాడీ....!" అందామె!

అడ్మిరల్ తలవూపాడు గంభీరంగా!

"ఏం జరిగింది నిగమా...?" కుతూహలంగా అడిగాడు లలిత్.

నిగమ అతనికేసి చూసింది. "లలిత్....ఈ మాగ్మా కాండ్యూట్‌లో ప్రవహిస్తున్న లావా...విడుదల చాలా అధికంగా వుంది.. దాని ప్రెషర్‌ను భూమి పొరలు ఎన్నోరోజులు తట్టుకోలేవ్... నా లెక్కలలో పొరబాటు లేకపోతే, కేవలం నలభై ఎనిమిది గంటల్లో ఈ ప్రధానసొరంగం ప్రేలిపోతుంది. అది విడుదలచేసే లావా సముద్రపు నీటిని గంటలో మరిగించి వేస్తుంది, ఆ వేడికి ఐస్ షెల్ఫ్ మొత్తం పన్నెండు గంటలలో కరిగిపోయి నీరుగా మారిపోతుంది....!"

"నిజమా....!?" నిర్ఘాంతపోయాడు లలిత్.

"నిజం లలిత్..మనం గతంలో అనుకున్నట్లు ఈ షెల్ఫ్ కరగటానికి నెలలు పట్టదు....కేవలం రెండు రోజులలో అగ్నిపర్వతం దీన్ని కరిగించి వేస్తుంది. అలా జరగకుండా ఎవరూ నిరోధించలేరు....!"

లలిత్ దూరమైపోతున్న కొండచిలువలావున్న ప్రధాన సొరంగాన్ని టి.వి. తెరమీద నిశ్చేష్టుడై చూశాడు ప్రాణంవున్న జీవిలా కదులుతున్న ఆ పుట్టెత్తు సొరంగం నలభై ఎనిమిది గంటలలో బ్రద్దలయిపోతుందన్న చేదు నిజం మ్రింగలేని గరళంలా వుంది!

వారు వేగంగా తిరిగి వచ్చేస్తున్నారు తమ ఫైండిడ్స్‌ను ఆల్విన్‌లోని



రిమోట్ కంట్రోలర్ సాయంతో టెండర్‌లోవున్న కంప్యూటర్‌కి పంపుతోంది నిగమ!

ఆల్విన్‌లోని రేడియోలో టెండర్ కాప్టెన్ కంఠం ఖంగుమంది!

"అడ్మిరల్ .. ఎవ్విరిథింగ్ సేఫ్...?"

"సేఫ్ కాప్టెన్..మేము తిరిగి వచ్చేస్తున్నాం.. మరో పావుగంటలో నీటిపైన తేలుతాం. నీ వించ్‌ని రెడీచెయ్...!"

"ఓ కె అడ్మిరల్....!"

ఆల్విన్ చిన్న చిన్న లావా సొరంగాలను దాటుకుంటూ వస్తోంది!

సరిగ్గా అప్పుడు జరిగిందది.. మొదటిసారిగా తన జీవితంలో నిగమ భయపడేలా భయంకరంగా...! వారి ఆల్విన్‌కి పాతిక అడుగుల క్రింద వున్న చిన్న లావా సొరంగం వున్నట్లుండి గాలి వూదుతున్న బెలూన్‌లా పైకి పొంగసాగింది!

"డాడీ....!" భయంకరంగా అరిచింది నిగమ!

టి.వి. తెరమీద సొరంగం హఠాత్తుగా వుబ్బుతూ పైకి లేవటం చూస్తూనే జ్ఞానమూర్తికి అర్థమయిపోయింది. ఆల్విన్‌లోని పవర్‌నంతా వుపయోగించి దాన్ని నీటిపైకి పైపైకి తీసుకువెళ్ళే ప్రయత్నం చేయసాగాడతను!

కానీ మరో పది అడుగులు కూడా ఆల్విన్ లేవకముందే... ఆ సొరంగం ప్రేలిపోయింది!

అప్రయత్నంగా ఆర్తనాదాలు చేశారు ఆ ముగ్గురూ.

బద్దలయిన సొరంగంలోనుండి ఎర్రని లావా నీటిని ఆవిర్లుచేస్తూ మెలికలు తిరుగుతూ బయటికి దూసుకువచ్చింది!

ఆ లావా ప్రవాహానికి నీరు ఒక్కసారిగా ఆవిరి అయిపోయింది!

దాని కుదుపుకు ఆల్విన్ బాణందెబ్బ తిన్న చేపలా తలక్రిందులవుతుండగా నీటి కుదుపుతో దాన్ని ఎత్తి కుదిపివేశాయ్. క్షణంలో కాబిన్‌లోని లైట్‌లు ఆరిపోయాయ్ ఆల్విన్ ప్రొ ఫెల్లర్స్ ఆగిపోయాయ్.

కల్లోలమవుతున్న సముద్ర గర్భంలో దిక్కు తెలీకుండా.... ఆ వేగానికి ఎటో కొట్టుకుపోసాగింది ఆల్విన్. అది తలక్రిందులవగానే

కట్స్‌లో వున్న ముగ్గురికి బలంగా తలలకి తగిలాయ్ దెబ్బలు వెంటనే ముగ్గురికి తెలివి తప్పింది.

గర్జిస్తున్న సముద్ర గర్భంలో ఆ చిన్న సబ్ మెరైన్‌ను విసిరికొడుతోంది. అది ఎటు పోతుందో. ఏమై పోతుందో కూడా వారికి తెలియటం లేదు!"

*  *  *  *  *

అలసటగా తలెత్తాడు సిడ్నిసిటీలోని టి.వి స్టేషన్‌లోని అనౌన్సర్!

అతను దాదాపు పదహారు గంటలనుండి ఆ స్టేషన్‌లోనే వుండిపోయాడు. ఉప్పెన సౌత్ పోల్‌నుండి రావటం ప్రారంభమయిన క్షణం నుండి అతనే న్యూస్‌ను కవర్ చేస్తున్నాడు!

పూర్తిగా ఆటోమాట్ చేయబడిన టి.వి స్టేషన్ అది అందుకే కెమారామెన్ లేకపోయినా, టెక్నీషియన్‌లు ప్రాణాలకోసం పరుగులుతీసి వెళ్ళిపోయినా తను ఒక్కడూ ఎయిర్‌లో వుండగలిగేడు!

నాలుగు గంటల క్రితమే న్యూజిలాండ్ తీరాన్ని తాకింది ఉప్పెన. అక్కడ సమస్త తీరప్రాంతాన్ని ముంచెత్తి మహా వేగంతో ఆస్ట్రేలియా తీరంకేసి దూసుకు వస్తోంది!

సిడ్నివంటి పట్టణం కూడా ఉప్పెన తమ సిటీని తాకుతుందని తెలిసిన మరుక్షణం ఎనిమిది గంటంలో ఖాళీ అయిపోయింది! ప్రాణభయంతో పరుగులు తీస్తున్న జనం.... తమ సమస్త వస్తువుల్ని సంపదల్ని వదిలి బ్రతికితే చాలునని సేఫ్ జోన్‌లకి చేరుకున్నారు!

దేశంలో కార్లు, విమానాలు, రైళ్ళు.... ఒకటని కాదు.. నేలమీద, ఆకాశంలోనూ ప్రయాణించగల ప్రతి వాహనం అందుకు వుపయోగింపబడింది!

మూడుగంటల క్రితమే టి.వి. స్టేషన్ స్టాఫ్‌కూడా సేఫ్టీ ప్లేస్‌లకి వెళ్ళిపోయారు. ఆ ఒక్క అనౌన్సర్ తప్ప! స్టేషన్ క్లోజ్‌చేసి వారివెంట రావటానికి అతను అంగీకరించలేదు. తను చివరి క్షణం వరకూ ఆ స్టేషన్‌లోనే వుండి ఉప్పెన వివరాలు ప్రపంచానికి అప్పగిస్తానని పట్టుబట్టాడు!

కావాలని ప్రాణాలు తీసుకుంటానన్న ఆ మూర్ఖుడని ఏం చేయాలో



స్టేషన్ డైరెక్టర్‌కు అర్థంకాలేదు. బలవంతాన తీసికెడితే సూయిసైడ్ చేసుకుంటానని బెదిరించాడతను!

దానితో విసిగిపోయి అతని ఖర్మానికి అతన్ని, ఆ టి.వి. స్టేషన్‌ని వదిలి మొత్తం వెళ్ళిపోయారు.

సిడ్నిలో ఆ క్షణాన ఒక్క పురుగుకూడా లేదు. కేవలం అనౌన్సర్ తప్ప !

మరో అరగంటలో ఉప్పెన కెరటం సిడ్నిని తాకుతుందని... ఆ కెరటంతోపాటు సిడ్నిలో సమస్తమూ మునిగిపోతుందని.... దానిలో తమ స్టూడియో ఒకటని అనౌన్సర్‌కి తెలుసు!

అతను కావాలని చావును కోరుకుంటున్న మూర్ఖుడు మాత్రం కాదు!

చావు సంవత్సరంగా అతని ఆలోచనల్లో బ్రతుకుతూ వుంది!

ప్రాణం కోసం అందరిలా పరిగెత్తినా... అతి త్వరలో చావు అంతకంటే వేగంగా పరిగెత్తుకు వచ్చి అతన్ని కబళించి వేస్తుంది! అతను ల్యుకేమియా పేషెంట్!

సంవత్సరంక్రితం ఆ విషయం తెలిసినపుడు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందామనుకున్నాడతను. కానీ తనులేకపోతే జీవచ్ఛవంలా మారిపోయే తన ప్రియమైన భార్య, తనతోఅదే ఆనందం అన్నట్లుగా తన చుట్టూ తిరిగే తన యిద్దరు పిల్లలు అతను ఆత్మహత్య చేసుకోకుండా ఆపాయ్.

2000 సంవత్సరంలో కూడా ల్యుకేమియాకి ఎటువంటి చికిత్సా కనిపెట్టబడలేదు!

డాక్టర్‌లతో రహస్యంగా చెక్ చేయించుకుంటూ ల్యుకేమియా కలిగించే బాధకి తాత్కాలిక ఉపశమనంగా మందులు మ్రింగుతూ

సంవత్సరంగా ఆ రహస్యాన్ని తన గుండెల్లో దాచుకొని పైకి నవ్వుతూ గడుపుతున్నాడు వారం క్రితం టెస్ట్‌లలో తన ఆయుష్షు కేవలం వారాలకి వచ్చేసిందని చెప్పారు డాక్టర్‌లు!

ఆ రిపోర్ట్‌లు చాలా భద్రంగా దాచాడతను కానీ.. అవి అతని భార్య కంటపడ్డాయ్!

అంతే... ఆ కుటుంబంలో ఆనందం ఆవిరి అయిపోయింది!

అతనికంటే ముందుగా తనే మరణించినట్లుగా మారిపోయిందతని భార్య!

అందుకే ఆ అనౌన్సర్ బ్రతుకు కోసం పరిగెత్తలేదు. ముందుకు వచ్చే లుకేమియా మరణం కోసం ఎదురు చూసి చూసి అలసిపోయాడు.... దానికంటే కంటికి కనబడే ఉప్పెన చాలా చిన్నదిలా వుందతనికి!

గొంతు సవరించుకొని కెమెరాకేసి తిరిగాడు అతను. అది పూర్తిగా ఆటోమాటిక్ స్టూడియో కావటంతో టెక్నీషియన్‌లు లేకపోయినా అతను రన్ చేయగలుగుతున్నాడు.

"జెంటిల్‌మన్...!" గంభీరంగా వుండటానికి విశ్వప్రయత్నంచేశాడతను. "ఇప్పటివరకూ అందిన రీసెంట్ న్యూస్ ప్రకారం... భయంకరమైన ఉప్పెన కెరటం సిడ్నీకి యాభై మైళ్ళ దూరంలోకి వచ్చేసింది.... యిప్పుడు ఆ కెరటపు భయంకరమైన విశ్వరూపం చూసేందుకు శాటిలైట్‌కి లింక్ చేస్తున్నాను... చూడండి....!" కెమెరా ప్రక్కనేవున్న బోర్డ్ దగ్గరకి నడిచి లాబ్ చేశాడు

కొన్ని కోట్ల మంది....వివిధదేశాలలో శాటిలైట్ రిలేల సాయంతో బిగుసుకుపోయి చూస్తూన్నారు దృశ్యాలను.

శాటిలైట్ కెమెరా టైడల్ వేవ్‌ను పికప్ చేసుకోగానే దాన్ని క్లోజ్‌లోకి తీసుకు వచ్చాడు అనౌన్సర్. స్టూడియోలో టి.వి.ని చూస్తుంటే అతనికే గుండె దిగజారిపోయింది!



"ఆ మహా ఉప్పెన అలా టి.వి. తెరంతా నిండిపోయివుంది... రెండువందల అరవై అడుగుల భయంకర నీటి కెరటం— దాని మొగదలలో పైకి క్రిందకి గిరికీలు కొడుతూ ట్రాప్ అయివున్న కళేబరాలు—వేల కొద్దీ మనుషులు, పశువులు— చెట్లు, కార్లు, రకరకాల వాహనాలు—బొమ్మల్లా కదులుతూ వున్నాయి.

ఆ కెరటం ప్రకృతి కోర చూపులావుంది. అలిగిన సముద్ర ఆగ్రహ గర్జనలా వుంది.

తెరనే చూస్తూ రన్నింగ్ కామెంటరీ చెప్పటం ప్రారంభించేడు అనౌన్సర్— "ఇటువంటి ఉప్పెన యింతవేగంగా గతంలో ఎప్పుడూ విరుచుకు పడలేదు ఫ్రెండ్స్— దీని ఆవేశానికి, వేగానికి ఎన్నో జనావాసాలు ధ్వంసం అయిపోయాయ్. సమయానికి దీని బారినుండి తప్పించుకోలేక పోయిన ఎన్నో దేశాలను మ్రింగివేసింది—యిది— సిడ్నీ తీరాన్ని చేరుకుంది ఫ్రెండ్స్.. అదిగో.. తీరాన్ని తాకింది.. పరవళ్లు తొక్కుతూ ఎన్నో భవనాలను బొమ్మలా లేపి తనలో కలుపుకుంటూ దూసుకు వచ్చేస్తుంది....!"

ఒక్కసారిగా అనౌన్సర్ వదనంమీద విషాదం కమ్ముకుంది. శాటిలైట్ లింక్ కట్‌చేసి కెమెరా ముందుకు వచ్చాడతను!

యిప్పుడు టి.వి తెరమీద తన రూపం కనబడుతూ వుంటుంది చూసేవారికి చూసే వారిలో తన భార్య, పిల్లలుకూడా వుంటారని తెలుసు అతనికి.

"యింకెంతో సమయంలేదు.. రెండు మూడు నిమిషాలలో ఉప్పెన ఈ స్టూడియోను తాకుతుంది. . ఫ్రెండ్స్ యిక సెలవు...!" అని కెమెరాకేసి చూశాడు. తన భార్య తన కళ్ళలోకి చూస్తూ ధారాపాతంగా ఏడుస్తూ వుండి వుంటుంది.

"జెన్నీ!" తన భార్యను వుద్దేశించి అన్నాడతను. "నేను స్టూడియో

వదిలిపెట్టి ఎందుకు రాలేదో నీకు తెలుసు...నేను అలసిపోయాను జెన్ని... పిల్లలు జాగ్రత్త...!" అతని కంఠం గద్గదం అయింది అదే సమయంలో ప్రపంచ ప్రజల టి.వి. లలో హోరు వినబడసాగింది!

ఉప్పెన దగ్గరికి వచ్చేసింది!

"గుడ్‌బై జెన్ని... కిడ్స్ ఐ లవ్ యు.. జెన్ని ఐ లవ్..!"

హోరుతోపాటు నీరు క్షణం కనబడింది. మరుక్షణం ఆ ప్రసారం అర్ధాంతరంగా ఆగిపోయి టి వి. తెరమీది దృశ్యాలు మాయమైపోయాయ్!

* * * * *

మెల్లగా స్పృహలోకి వచ్చింది నిగమ! ముందుగా ఆమెకి తెలిసిన విషయం యింకా తను బ్రతికే వున్నానని! చటుక్కున లేచి కూర్చుంది. కాబిన్‌లో ఒక మూలన ఎమర్జెన్సీ లైట్ వెలుగుతోంది. ఆ గుడ్డి కాంతిలో ముందుగా ఆమెకి తన తండ్రి కనిపించాడు. వెల్లకిలా పడివున్న ఆయన మీద ఛెయిర్ పడివుంది ఆయన ప్రక్కనే కాబిన్ ఫ్లోర్‌మీద అడ్డదిడ్డంగా పడి వున్నాడు లలిత్.

భయంతో నాలుక పిడచకట్టుకుపోగా యిద్దరి పల్స్ చూసింది నిగమ యిద్దరికి పల్స్ బాగానేవుంది! కాస్త స్థిమితపడి కాబిన్ నలుమూలలా పరికించి చూసిందామె. ఒక మూల తలక్రిందులయిన ప్లాస్టిక్ జార్ కనబడింది. సగం ఒలికిపోగా మిగిలిన నీరు అలాగే వుంది. ఆ నీటిని యిద్దరి కళ్ళమీదా చిలుకరించింది ఆమె. నిమిషం తరువాత ముందుగా లలిత్ కనులు తెరిచాడు!

ఒక క్షణం అతనికేమయిందో అర్థంకాలేదు. లేచి నిగమకేసి తదేకంగా చూశాడు. "ఏం జరిగింది నిగమా....?" బాధగా నొసలు చిట్లించి అడిగాడు.

"మన సబ్ క్రిందుగా లావా సొరంగం ఒకటి ప్రేలిపోయింది లలిత్, మన అదృష్టం... యింకా బ్రతికేవున్నాం."



"థేంక్ గాడ్...! అంకుల్‌కి ఏమయింది..?" కంగారుగా అడ్మిరల్ ముందుకువంగి గుండెలమీద చెయ్యి పెట్టి చూశాడు లలిత్. చాలా బలహీనంగా కొట్టుకుంటోంది అతని గుండె!

ఇద్దరూ సాయంపట్టి అడ్మిరల్‌ను ఛెయిర్‌లో సరిగ్గా కూర్చోబెట్టారు.

"ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఈ కాబిన్‌లో దొరుకుతుందేమో చూడు నిగమా...!" అడ్మిరల్ చేతులు సరిగ్గా సర్దుతూ అన్నాడు లలిత్!

తలపూపి కాబిన్ గాలించింది నిగమ. గుట్టగా పడివున్న సామాన్ల క్రింద కనబడింది ఫస్ట్ ఎయిడ్ బాక్స్.

అందులోని స్మెల్లింగ్ సాల్ట్ తీసి అడ్మిరల్ ముక్కుదగ్గర పెట్టాడు లలిత్!

రెండు నిమిషాల తరువాత చిన్నగా కదిలి, మూలిగాడు జ్ఞానమూర్తి!

"అంకుల్... అంకుల్....!"

"డాడీ... కళ్ళు తెరువ్ డాడీ...!"

ఇద్దరూ పిలిచేసరికి జ్ఞానమూర్తి కనురెప్పలు మెల్లగా తెరిచాడు.

మసక చీకటిలో ఆ యిద్దరూ తన మీదకి ఒంగి ఆత్రంగా చూడటం కనబడింది! అడ్మిరల్‌కి జరిగిందంతా మెల్లగా గుర్తువచ్చింది.

"డాడీ.. మీకేం కాలేదుకదా.....!" ఆనందంతో కన్నీరు వుబికిరాగా అంది నిగమ.

"అయాం ఆల్‌రైట్ బేబీ.... క్వయిట్ ఆల్‌రైట్.....!" మెల్లగా తేరుకుని కాబిన్‌ను పరీక్షగా చూశాడు అడ్మిరల్! కాబిన్ యుద్ధరంగంలా కనబడింది.

"మనం ఎంతదూరం కొట్టుకుపోయి వుంటాం....?" కంట్రోల్

బోర్డుమీద మిణుకు మిణుకుమంటూ వెలుగుతున్న లైట్లను, బద్దలయిన టి.వి. స్క్రీన్లను చూస్తూ అడిగాడతను.

"ఏమో డాడీ... కాబిన్లో పవర్ ఫెయిలయింది. సిస్టమ్స్ పని చేయటంలేదు" దిగాలుగా చెప్పింది నిగమ!

అడ్మిరల్ తలవూపి కంట్రోల్ బోర్డును చెక్ చేయటం ప్రారంభించాడు!

పది నిమిషాల తరువాత బరువుగా వూపిరి వదిలి "ఇన్స్ట్రుమెంటేషన్ అంతా దెబ్బతింది. మెయిన్ సిస్టంకూడా పనిచేయటంలేదు. కేవలం సపోర్టింగ్ సిస్టమ్ మాత్రమే పని చేస్తోంది సోనార్ ఆపరేట్ కాకపోతే మనం ఎటు వెళ్ళాలో నిర్ణయించుకోవటం కష్టం....!" అన్నాడతను.

అదే సమయంలో కాబిన్లోని రేడియో గరగర మంది!

ఉలిక్కిపడి దానికేసి తిరిగాడు అడ్మిరల్.

"అడ్మిరల్.... నేను ఐస్ టెండర్ కాప్టెన్ని మాట్లాడుతున్నాను. ఆల్విన్కి ఏమయింది. మీరెలా వున్నారు... ప్లీజ్ ఆన్సర్...!" ఉంగున వినబడిన ఆ కంఠానికి కాబిన్లో ముగ్గురూ ప్రాణం లేచివచ్చినట్లు ఫీలయ్యారు!

ట్రాన్స్మిట్ స్విచ్ నొక్కి, "కాప్టెన్... అయాం అడ్మిరల్ స్పీకింగ్....యీ సబ్ ఒక సొరంగం పైనుండి వస్తుండగా ఆ సొరంగం పేలిపోయింది. ఆల్విన్ బాగా డామేజ్ అయింది. మెయిన్ సిస్టం పని చేయటంలేదు.. సపోర్టింగ్ సిస్టం ఫంక్షన్ చేస్తుంది. సోనార్లు పని చేయటంలేదు...!"

"ఓ గాడ్ .. మీరు క్షేమమేకదా!" ఆందోళనగా వినబడింది కాప్టెన్ కంఠం,



"మేం క్షేమంగానే వున్నాం. కానీ... ఆల్విన్ యిప్పుడు ఎక్కడ వుందో లొకేట్ చేసే మీటరింగ్ లేక కన్ఫ్యూజన్లో వున్నాం...!" చెప్పాడు అడ్మిరల్!

"డోన్ట్ వర్రీ అడ్మిరల్.. సపోర్టింగ్ సిస్టమ్ను మీరు పనిచేయించ గలిగితే చాలు. నా రాడార్లో మీ ఆల్విన్ కనబడుతుంది.. నేను డైరెక్షన్ యిస్తాను. మీరు వాటి ఆధారంగా రావచ్చు. మీరిప్పుడు ఐస్ షెల్ఫ్ అడుగున టెండర్కి ఆరు కిలోమీటర్ల దూరంలో వున్నారు.. రాడార్లో మీ ఆల్విన్ బయట డామేజ్ జరిగినట్లు కనబడటంలేదు. లింక్ హుక్స్ మాత్రం బెండ్ అయిపోయాయ్..!"

"రైట్ కాప్టెన్.. నేను సపోర్టింగ్ సిస్టమ్స్ స్టార్ట్ చేసి నువ్వు చెప్పే దిశగా వస్తాను...!"

"డూ దట్ అడ్మిరల్....!"

జ్ఞానమూర్తి సపోర్టింగ్ సిస్టమ్స్ పనిచేయించటానికి పావుగంట పట్టింది.

ఆల్విన్ మెయిన్ ప్రొపెల్లర్ కాక.. ప్రెషర్ హల్లో ముడుచుకు వుండే ఆక్సిలరీ ప్రొపెల్లర్ బయటికి వచ్చి తిరగటం ప్రారంభించాయి. ఆల్విన్ పూర్తి శక్తితో పని చేయలేకపోయినా.. ఆ కాస్త దూరం ప్రయాణించి నీటిపైకి తేలటం పెద్ద కష్టంకాదు!

కాప్టెన్ చెపుతున్న డైరెక్షన్స్ పాటిస్తూ అరగంటలో నీటిపైకి తేలారు ఆల్విన్తో వారు!

"అడ్మిరల్.. ఆల్విన్తో పైకి లాగటం కుదరదు. నేను హాయిస్ట్ను డ్రాప్ చేస్తాను అందులో మీరు పైకి వచ్చేయండి....! కాప్టెన్ చెప్పాడు.

నీటిపైకి తేలిన ఆల్విన్ కెరటాల ఉధృతానికి ఉయ్యాలలూగుతోంది!

"త్వరగా పంపించు కాప్టెన్....!" కంగారుగా అన్నాడు అడ్మిరల్!

స్టాండ్ బైగా వుపయోగపడే బేటరీ పవర్ ఖర్చు అయిపోయింది. అందులోంచి ఎంత త్వరగా తప్పుకుంటే అంత మంచిది.

టెండర్‌మీది కాప్టెన్ హడావుడిగా క్రేన్‌మీది వించ్‌కి లండర్స్ తగిలించి క్రిందకి డ్రాప్ చేయించాడు! ఆల్విన్ టాప్ డోర్ ఓపెన్‌చేసి ఆత్రంగా చూడసాగారు క్రిందకి దిగుతున్న లాడర్‌ను వారు!

లాడర్ చేతికి అందగానే నిగమను పైకి ఎక్కమని ఆదేశించాడు జ్ఞానమూర్తి!

నిగమ లాడర్ వెంబడి ఎక్కి టెండర్‌ను దాటి వెళ్ళిపోయింది. ఆమె వెనుక జ్ఞానమూర్తి వెళ్ళాడు. చివరిగా లలిత్ కూడా టెండర్ మీదకి వచ్చేశాడు.

అతను టెండర్ డెక్‌మీద కాలు పెట్టిన మరుక్షణం "మైగాడ్..." అరిచింది నిగమ!

డెక్ మీది వారందరూ అదిరి పడ్డారు. "ఏం జరిగింది....?" కంగారుగా అన్నాడు అడ్మిరల్!

"నా పేపర్స్... నేను అంటార్కిటికాలో చేసిన పరిశోధనలున్న ఫైల్ పేపర్స్ ఆల్విన్‌లో వదిలేశాను...అవిపోతే నా శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది!" ఆందోళనగా అంటూ ఆమె ఏం చేయబోతుందో వారు గ్రహించేలోగా చటుక్కున నిచ్చెనమీది నుండి గబగబా క్రిందకి దిగిపోసాగింది నిగమ!

"నిగమా.. వద్దు.. క్రిందకి దిగకు.. ఆగు.. నామాట విను....!" కంగారుగా డెక్ అంచుకు వచ్చి అరిచాడు అడ్మిరల్.

"నాకేంకాదు.. భయపడకండి... !" క్రిందకి దిగుతూనే అరిచింది నిగమ!



"నిగమా.. వద్దు.. క్రిందకి దిగకు.. వద్దు....!" ఆందోళనగా అరిచాడు లలిత్!

కానీ అప్పటికే నిగమ నీటిపై అల్లల్లాడుతున్న ఆల్విన్ డోర్‌లో నుండి లోనికి దిగింది!

"ఒహ్! నో...!" తల విదిలించాడు అడ్మిరల్.

నిగమ కాబిన్‌లోకి పోయి మాయామయింది.

సరిగ్గా అదే సమయంలో తన గర్భంలోని వత్తిడిలు తట్టుకోలేనట్లు సముద్రజలం ఒక్కసారిగా కల్లోలమయింది! అప్పటికే సపోర్టింగ్ సిస్టమ్ పనిచేయటం ఆగిపోవటంతో ఆల్విన్ అటూ యిటూ వూగింది.

"నిగమా.. త్వరగా బయటికి వచ్చేయ్.. ప్రమాదం...!" గొంతు చించుకు అరిచాడు అడ్మిరల్.

కానీ అంత క్రింద వున్న ఆల్విన్ వరకూ ఆ మాటలు ప్రయాణించలేదు.

సముద్రం మరోసారి గర్జించింది! నిలువెత్తు కెరటం పడగెత్తిన పాములా ఆల్విన్ ఫెటేల్‌మని చరిచింది! మరుక్షణం ఆల్విన్ తలక్రిందులయిపోయింది!

"నిగమా....!" ఆకాశం దద్దరిల్లేలా అరిచాడు అడ్మిరల్!

తెరిచివున్న డోర్‌లోకి నీరు ప్రవేశిస్తూనే ఆల్విన్ ఏదో బలమైన శక్తి తనను గుంజేసినట్లు ఒక్కసారిగా మునిగిపోయి మాయమైపోయింది.

"నిగమా....!" గావుకేక పెట్టాడు లలిత్!

అడ్మిరల్ మతిపోయినట్లు చూస్తున్నాడు. డెక్‌మీద వారంతా బొమ్మల్లా చూస్తుండిపోయారు! మునిగిన అల్విన్ పదిగజాల దూరంలో తేలి మరోసారి బుడుంగిన మునిగిపోయింది.

'నిగమా... నిగమా...!' అడ్మిరల్ గొంతు పూడుకుపోగా పిచ్చి వాడిలా అరుస్తూనే వున్నాడు. కానీ....ఆ పిలుపులు భయంకరంగా గర్జిస్తున్న సముద్ర ఘోషలో కలసిపోతున్నాయి. ఆట బొమ్మలా అల్విన్ మరో రెండుసార్లు తేలి కనబడి ఆ తరువాత ఆ నీటి లోతులకి లాగివేయబడింది!

*    *    *    *    *

పాకిస్తాన్ ప్రెసిడెంట్ గులాంవలి అంగరక్షకులు వెంటరాగా ఆ గదిలోకి ప్రవేశించారు.

గదిలో అంతక్రితమే ఆసీనులయి వున్నవారు లేచి నిలబడ్డారు! గులాంవలి గబగబా వచ్చి కూర్చొంటూ, "అనుకోని విధంగా బేగ్ ప్లాన్‌కి రష్యానుండి బెదిరింపు వచ్చింది — యింతక్రితమే రష్యన్ ఫారిన్ మినిష్టర్ ఫోన్‌లో నాతో మాట్లాడారు—!" చెమటలు తుడుచుకుంటూ అన్నారు.

బేగ్ మొహంలో రంగులు మారాయ్. "ఏమిటా బెదిరింపు ప్రెసిడెంట్ సాబ్—?" అడిగాడు.

"మన ట్రూప్ కారియర్స్ ఐస్ షెల్ఫ్‌మీద లాండ్ అయే ప్రయత్నం చేస్తే— స్పేస్‌లోవున్న తమ లేసర్ శాటిలైట్స్ ఏక్టివేట్ చేసి మన సైనికుల్ని బూడిద చేస్తానని— షెల్ఫ్‌ను ఆక్రమించుకునే ప్రయత్నం విరమించుకొమ్మని చెప్పారాయన—!"

"ఇది ఆ హిందుస్తానీ జావాద్‌ల పన్నాగమే—!" పళ్ళు కొరికాడు డిఫెన్స్ మినిస్టర్.



"ఈ పరిస్థితులలో మనం షెల్ఫ్ మీదకి మన సైనికుల్ని లాండ్ చేస్తే. రష్యా వాళ్ళను లేసర్స్‌తో మసిచేసేస్తుంది— !" గంభీరంగా అన్నాడు గులాంవలి.

"చేయదు.." తాపీగా అన్నాడు బేగ్. "ప్రెసిడెంట్ సాబ్.. రష్యా అంత తెలివితక్కువ పని చేయదు. యిది చిన్న ట్రిక్. ఏక్ ధోకా— మనల్ని బెదిరించి మన ప్లాన్ ఫలించకుండా అడ్డుపడటానికి తన మిత్రదేశం రష్యాను హిందూస్తాన్ ప్రెజర్ చేసి వుంటుంది. నిజంగా రష్యా లేసర్ స్టేషన్స్ వుపయోగిస్తే మన సైనికులతోపాటు కోట్ల టన్నుల ఐస్ కరిగి పోతుంది.. ఒక భయంకరమైన ఉప్పెన సృష్టించిన ఉపద్రవం చూసి కూడా రష్యా మరో ఉప్పెన సృష్టించే ప్రయత్నం చేయదు .!"

"బేగ్.. నువ్వు పొరబడుతున్నావ్. ఒకవేళ రష్యా ఆకాశంలోనే మన ట్రూప్స్‌ను లేసర్స్‌తో ఎటాక్ చేస్తే..!" తీవ్రంగా అడిగారు గులాంవలి.

"అలా జరగదనే అనుకుంటున్నాను ప్రెసిడెంట్ సాబ్.. లేసర్‌లను చూపెట్టి మనల్ని భయభ్రాంతుల్ని చేయాలన్న ప్రయత్నం తప్ప.. రష్యా నిజంగా వాటిని ప్రయోగించదనే నమ్ముతున్నాను. దురదృష్టవశాత్తు ఒకవేళ లేసర్‌లు ప్రయోగించబడితే.. అప్పుడే మనం ఆపరేషన్ రద్దు చేద్దాం—!"

"ఎప్పుడు.. మూడువేలమంది సైనికులు లేసర్‌లకి బూడిద అయిన తరువాతా—?"

"పదికోట్ల యిరవై లక్షల పాకిస్తానీల క్షేమంకోసం మూడువేల మంది మరణించటం మనం పెద్దగా తీసుకోనవసరంలేదు. ఈ ఆపరేషన్‌లో విజయం సాధిస్తే.. ఆ మూడువేలమందినీ పాకిస్తాన్ సువర్ణాక్షరాలతో తన చరిత్రలో లిఖించుకుంటుంది. అందులో విఫలమయి మరణించినా ఆ వీర జవాన్‌లను ఈ దేశం కన్నీటి తర్పణంతో సాగనంపుతుంది—!"

"బేగ్.. తుమ్ పాగల్ హోగయా హో.. వీరజవాన్లు, కన్నీటి తర్పణాలు.. నీ స్వార్థానికి వేసుకుంటున్న ముసుగులు.. నిరర్థకంగా అమాయకులైన మూడువేలమందిని ఈ మారణహోమంలో సమిధల్ని చేయలేను—!" ఆవేశంగా అంటున్నాడు గులాంవలి.

"ప్రెసిడెంట్ సాబ్..!" గంభీరంగా అన్నాడు డిఫెన్స్ మినిస్టర్. "జనరల్ చెప్పిన మాటలలో యదార్థం వుంది.. మన సోల్జర్స్ షెల్ఫ్‌ను సమీపించిన ఈ తరుణంలో వారిని వెనక్కి రప్పించటం అనవసరం..మనం రిస్క్ తీసుకోవటమే మంచిది—!"

"అవును సాబ్.. అదే మంచిది—!"

"నేనూ బేగ్‌నే సమర్థిస్తున్నాను—!"

"యిదే మనం అనుసరించవలసిన మార్గం—!"

గులాంవలీ తన ముందువున్న ఆ ప్రభుత్వ ప్రముఖుల్ని వెర్రిగా చూశాడు. కాంక్ష.. రాజ్య కాంక్ష, కీర్తి కాంక్ష.. వాళ్ళ కళ్ళలో వికృతంగా నాట్యం చేస్తోంది!

వారందరూ బేగ్‌కి సపోర్ట్ చేస్తుండగా తను వ్యతిరేకించినా ప్రయోజనం లేదు. ప్రెసిడెంట్‌గా రాజీనామా చేయటంకంటే ఈ పరిస్థితిలో తను చేయగలిగేది ఏమీలేదు!

గులాంవలి ఓడిపోయినట్లు తల దించుకున్నాడు.

బేగ్ పెదాలమీద గర్వంతో కూడిన మందహాసం ప్రత్యక్షమయింది!

"నేను ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నాను...!" గులాంవలి గంభీరంగా అన్నాడు!

అందరి వదనాలు తెల్ల కాగితాల్లా మారాయ్!!

* * * * *



ఆ చిన్న గదిలో ఒంటరిగా కూర్చుని వున్నాడు లలిత్. అతని మనసంతా బరువుగా వుంది. నిగమ హఠాన్మరణం అతన్నెంతగా కుదిపేసిం దంటే.. క్రయిస్ట్ చర్చ్‌కి తిరిగి వచ్చినా యంత్రంలా బాధ్యతలు నిర్వహి స్తున్నాడు తప్ప పెదవి విప్పి ఒక్క మాటకూడా మాట్లాడలేదు ఎవరితో!

జ్ఞానమూర్తి పూర్తిగా కృంగిపోయాడు. తన కళ్ళముందే నిగమ సముద్రంలో మునిగిపోవటం ఆయన కళ్ళముందు వచ్చిగా మెదులుతూనే వుంది పైకి గంభీరంగా వున్నా ఆయన మనసు రోదిస్తూనేవుంది!

తన గదిలో నిగమ ఫోటో ముందు పెట్టుకుని అలాగే కూర్చుని వున్నారాయన!

లలిత్ నిగమ తనతో మాట్లాడిన చివరి మాటలనే మరీ మరీ గుర్తు తెచ్చుకుంటున్నాడు. అతనికి తెలుసు.. నిగమ మరణానికి కారణం యాక్సిడెంట్ కాదని! కావాలని తనే మృత్యువును ఆమె కౌగలించుకుంది!

అందుకు కారణం . తను—!

నిగమ రిసెర్చ్ కాగితాలకోసం ఆల్విన్‌లోకి వెళ్ళలేదు. అది కేవలం ఒక వంక మాత్రమే. ఆమె రిసెర్చ్‌కి సంబంధించిన అన్ని అంశాలు ఆమె లాబ్‌లోని కంప్యూటర్‌లలో భద్రంగా వుంటాయి. ఆ కాగితాలు పోవటం వల్ల ఆమెకి ఏటువంటి నష్టమూ లేదు.. కానీ.. ఆమె డెలిబరేట్‌గా ఆల్విన్ లోకి వెళ్ళటానికి కారణం మాత్రం తనే!

గుండెను ఎవరో పిడికిలిలో బిగించి నున్నితంగా నొక్కుతున్నట్లుగా వుందతనికి!

తను విడాకులు యిస్తానన్నందుకే నిగమ మరణించింది.

తను ఆమెతో బంధాన్ని తెంచేసుకోవటం అన్న వూహ భరించలేక ఆఘె చావును వరించింది.

'నిగమా!' బాధగా గొణుక్కున్నాడు అతను!

ఆ భవనంలోనే మరో గదిలో పద్మాసనం వేసుకుకూర్చున్నాడు ఆర్య! అతనికళ్ళు మూతలుపడి వున్నాయి. వర్ష గిజాటుగా గదిలో పచార్లు చేస్తుంది!

గ్లేసియర్‌మీద జరిగిన ప్రమాదంలో లలిత్ భార్య మరణించిందన్న వార్త తెలిసిన క్షణంనుండి లలిత్‌ను ఓదార్చాలని రెండు మూడుసార్లు అతని గదివరకూ వెళ్ళింది.

కాని శిలలా కూర్చుని శూన్యంలోకి చూస్తున్న లలిత్‌ను పలుకరించే ధైర్యం లేక వెనక్కి తిరిగి వచ్చేసిందామె! పిల్లలు "మా మమ్మీ రాలేదేం వర్షా!" అని అమాయకంగా అడుగుతుంటే వాళ్ళను గుండెలకద్దుకొని బావురుమంది వర్ష!

తమ తల్లి గురించి అక్కడున్న ఒక్కరోజులో ఎన్ని విశేషాలు చెప్పారని ఆ పసివాళ్ళు. ప్రపంచంలో మరే సంపదా తమ తల్లికంటే గొప్పది కాదన్నంతగా వారు చెపుతుంటే అపురూపమైన ఆమెను చూడాలని తనెంతగా ఎదురుచూసింది!

తల్లి రాకకోసం కిటికీ దగ్గరే కూర్చుని ఎదురుచూస్తూ కూర్చున్న ఆ పసివాళ్ళకి వాళ్ళ తల్లి యిక ఎన్నటికీ వారి దగ్గరికి రాదని ఎలా చెప్పగలదు—! ఏమని ఆ పసిమనసుల్ని సముదాయించగలదు!

ఆ మధ్యాహ్నానికి కాస్త తేరుకున్నాడు లలిత్! తన వ్యక్తిగత దుఃఖంకంటే మించిన బరువైన బాధ్యత తన భుజస్కంధాలమీద వుంది.. కేవలం ముప్ఫయ్ఆరుగంటల సమయం మిగిలివుంది.. గ్లేసియర్ కరిగి నీరై.. కొన్ని కోట్లమందిని బలి తీసుకునేలోగా సాధ్యమైనంత మందిని



రక్షించాలంటే.. గ్లేసియర్ అడుగున బద్దలవబోయే అగ్నిపర్వతం గురించి ప్రపంచానికి అందించాలి!

గుండె దిటవు చేసుకొని వర్డ్ ప్రాసెసర్ ముందు కూర్చున్నాడు ఆ న్యూస్ ఐటమ్ INN హెడ్ క్వార్టర్స్‌కి పంపటానికి లలిత్!

* * * * *

పాకిస్తాన్‌కిచెందిన పదిహేను ట్రూప్ కారియర్‌లు అంటార్కిటికాను చేరుకుంటున్నాయి. రాస్ మంచు సముద్రంమీదకి రాగానే ముందు కారియర్‌లో వున్న కమాండర్ సులేమాన్ రేడియోలో మిగిలిన ట్రూప్ కారియర్‌లలో పారాట్రూపర్స్‌ను రెడీకమ్మని కమాండ్ చేశాడు.

ప్రతి విమానంలోనూ ఆ ట్రూప్‌కి యిన్‌ఛార్జ్‌గా వ్యవహరించే సీనియర్ కల్నల్‌కి ముందుగానే తమ ప్లాన్ విపులంగా రేడియోలో చెప్పాడతను.

నీటిపై తేలుతున్న గ్లేసియర్ సమీపించగానే విమానాలు సాధ్యమైనంతగా క్రిందికి దిగుతాయ్. గ్లేసియర్‌మీది పొగమంచులో సరయిన ప్రదేశంలో లాండ్ అవటంకోసం ముందుగానే తమ సైనికులు ఏర్పాటు చేసిన ఫ్లేర్స్‌ను డిటెక్ట్ చేయగానే పొజిషన్ చూసుకొని బెయిల్ అవుట్ కావాలి.

రెండు రకాల ఫ్లేర్స్‌ను తమ సైనికులు వుపయోగిస్తున్నారు. ఆకుపచ్చరంగు విరజిమ్మే ఫ్లేర్స్ సేఫ్టీ జోన్‌ను యిండికేట్ చేస్తాయ్. ఆ ఫ్లేర్స్ దిశగానే పారాట్రూపర్స్ దూకాలి!

ఎర్ర ఫ్లేర్స్ ! గ్లేసియర్ అంచులదగ్గర ఎరేంజ్ చేయమని చెప్పాడతను. వాటి ఆధారంగా గ్లేసియర్ అంచు ఎక్కడుందో తెలుస్తుంది గనుక.. అటుగా ఎవరూ బెయిల్ అవుట్ కారు!

తన సూచనలను అన్ని విమానాలలోని కల్నల్స్‌కి మరోసారి వివరించిన తరువాత రసూల్‌కేసి తిరిగాడు సులేమాన్, "మనం ఆఖర్న క్రిందకి దూకుదాం రసూల్.. జహీరా.. నీకు పారాట్రూపింగ్‌లో ఎక్స్‌పీరియన్స్ వుంది కదూ—!"

"ఉంది—!" చెప్పింది జహీరా.

"రైట్—!" అంటుండగానే ప్లెయిన్ పైలెట్ కంఠం కాబిన్ స్పీకర్‌లో మోగింది.

"కమాండర్ సాబ్.. ఫ్లేర్స్ కనబడ్డాయ్ ఒకటి రెండూ కాదు—మన వాళ్ళు చాలా వెలిగించారు.. మీరూ చూస్తారా—!"

కమాండర్ యిన్స్‌పెక్షన్ విండోలోనుండి క్రిందకి చూశాడు క్రింద అఘాతంలా కనబడుతున్న చీకటిని చీల్చుకుంటూ పచ్చగా వెలుగులు చిమ్ముతున్న ఫ్లేర్స్ కనిపించాయి జ్వాలా తోరణంలా!

"అచ్ఛా. !" తల పంకించాడు సంతృప్తిగా కమాండర్!

వెంటనే మిగిలిన ప్లేన్స్‌లో కల్నల్స్‌ను కాంటాక్ట్ చేశాడు. అందరూ ఫ్లేర్స్‌ను డిటెక్ట్ చేశారు! బెయిల్ అవుట్ అవటానికి అతని ఆజ్ఞలకోసం వెయిట్ చేస్తున్నారు!

కమాండర్ గ్రీన్ సిగ్నల్ యిచ్చాడు..! ముందుగా పొజిషన్ తీసుకున్న ప్లెయిన్‌లోనుండి క్రిందకి ఒక్క పారాట్రూపర్ ఫ్లేర్స్ దిశగా దూకటం ప్రారంభించాడు!

వందలాది పారాఘూట్‌లు గగన తలంలో గాలి గుమ్మటాల్లా నయ్యాటలాడుతూ గ్లేసియర్‌మీద వెలుగుతున్న ఆకుపచ్చని ఫ్లేర్స్ దిశగా జారిపోయి నిమిషాలలో చీకట్లలో కలసిపోయాయి.



రెండవ ప్లెయిన్ కూడా పారాట్రూపర్స్‌ను డంప్ చేసింది. మూడవ ప్లెయిన్.. నాలుగవది.. వరుసగా ఒక్కో ప్లెయిన్ పొజిషన్‌లోకి రావటం పారాట్రూపర్స్ క్రిందకి దూకేయటం కంప్యూటరైజ్ కాబడిన ప్రోగ్రాంలా చకచకా జరిగిపోతోంది.

సులేమాన్ గర్వంగా గెడ్డం నిమురుకున్నాడు. కేవలం కొన్ని గంటలలో ఐస్ షెల్ఫ్‌లో కొంత భాగం తమ వశమవుతుంది!

సులేమాన్ వాచ్‌లోనికి చూసుకున్నాడు. మొదటి ట్రూప్ గ్లేసియర్ మీద లాండ్ అయిపోయి వుండాలి. ఒకసారి ఆ మంచు పలకమీద పాదం మోపగానే తనను రేడియోలో కాంటాక్ట్ చేయమని కల్నల్స్‌కి చెప్పాడు ముందుగానే అతను. కానీ.. ఒక్క కల్నల్ అతన్ని కాంటాక్ట్ చేయలేదు అంతవరకూ!

అసహనంగా వుంది అతనికి. అన్ని ప్లెయిన్స్ జంప్ చేసిన పది నిమిషాల తరువాత కూడా క్రిందనుండి కాంటాక్ట్ రాకపోవటంతో సులేమాన్‌లో అసహనం రెట్టింపయింది.

ఏం జరుగుతోంది.. ఐస్ మీద లాండ్ అయిన తన సోల్జెర్స్ ఎందుకు తనను కాంటాక్ట్ చేయటంలేదు. రసూల్‌కేసి చూశాడు సులేమాన్!

ఏదో పొరబాటు జరిగిందని అతని అంతరంగం వినిపిస్తుంది. గ్లేసియర్ మీది వెదర్‌లో రేడియోలు పనిచేయటం లేదా?

ఒక నిర్ణయానికి వచ్చాడు సులేమాన్. "రసూల్.... నేను జంప్ చేస్తాను.. క్రిందకి దిగుతూ నీతో రేడియోలో కాంటాక్ట్ చేస్తాను... నేను ఓ.కె. చెప్పిన తరువాత అమ్యూనిషన్ కూడా వెండిబిపస్‌కి డ్రాప్ చెయ్యి..

ఆఖరుగా జహీరా, నువ్వు దూకేయండి....!" పారాచ్యూట్ గేర్ అందుకున్నాడు సులేమాన్!

రసూల్ టువే రేడియోను రెడీగా పట్టుకున్నాడు.

పారాచ్యూట్ తగిలించుకొని రేడియోను స్ట్రాప్‌కి బిగించుకొని గాగుల్స్ తగిలించుకున్నాడు సులేమాన్. "రెడీ....రసూల్....!" గంభీరంగా అన్నాడు.

రసూల్ పైలెట్‌కి సిగ్నల్ యివ్వగానే డ్రాప్ జోన్‌కి పొజిషన్‌లోకి తీసుకువచ్చాడతను ప్లేన్‌ను!

సులేమాన్ డక్ట్ ఓపెన్ కాగానే క్రిందకి ఒకసారిచూసి దూకేశాడు!

డక్ట్ క్లోజ్ అయిపోయింది. నిమిషం తరువాత సులేమాన్ కంఠం వినబడింది!

"రసూల్...!"

"ఎస్ కమాండర్...!"

"జంప్ చాలా సులభంగానే వుంది. ఎయిర్ స్పీడ్ పెద్దగా లేదు.... పదిహేను వందల అడుగుల ఎత్తులో చాలా వేగంగా గ్రీన్ ఫ్లేర్స్‌కేసి దిగుతోంది నా పారాచ్యూట్...!"

సులేమాన్ కంఠాన్ని శ్రద్ధగా వింటున్నారు రసూల్, జహీరా!

"వెయ్యి అడుగులు.. యిక్కడ మంచుతెర చాలా దట్టంగావుంది... ఫ్లేర్స్ స్పష్టంగా కనబడుతున్నాయ్.... నో ట్రబుల్.. వెయిట్.. రసూల్.. గ్లేసియర్ మీద ఏవో భయంకరమైన శబ్దాలు వినబడుతున్నాయి. బాంబ్‌ల మోతలా వుంది. లాండ్ అయిన మన సోల్జెర్స్‌తో ఎవరో పోరాటానికి.. నో... కాదు...!" హఠాత్తుగా వణికింది సులేమాన్ కంఠం!



"రసూల్... అది గన్ ఫైరింగ్‌కాదు... సముద్రపు అలలు ఏదో ఒడ్డును ఢీకొాడుతున్న శబ్దం....!"

రసూల్ మొహంలో పజిల్ ప్రత్యక్షమయింది!

"అయిదువందల అడుగులు....యిప్పుడు మంచుతెర పల్చబడింది .. యా అల్లా.... ఏమిటి.. ఏమిటది?"

"కమాండర్ సాబ్...!" అరిచాడు ప్లెయిన్‌లో నుండి రసూల్. "ఏం జరిగింది కమాండర్ సాబ్...!"

"రసూల్...!" షాక్ తిన్నట్లుగా వుంది సులేమాన్ కంఠం. "మోసం రసూల్.. మనల్ని ఫ్లేర్స్ మోసగించేయ్.. అని గ్లేసియర్ మధ్య భాగంలో లేవు....అంచులలో వున్నాయి. నా మనుషులు.. మూడువేలమంది స్నోకేట్స్‌ను ఈ ఫ్లేర్స్ మోసం చేశాయ్... వాటి దిశగా లాండ్ అయ్యే ప్రయత్నంలో అందరూ సముద్రంలో కూలిపోయారు. అవిగో వారి శవాలు గ్లేసియర్ అంచుల్లో గుట్టలు గుట్టలుగా కనబడుతున్నాయి ..యా అల్లా...!"

"కమాండర్ సాబ్...!" వణుకుతున్న గొంతుతో అరిచాడు రసూల్!

"రసూల్...!" హఠాత్తుగా సులేమాన్ కంఠం గంభీరమైపోయింది! "ఆ బేగ్‌గాడితో చెప్పు.. ఆ సువర్కె జాలాద్‌తో చెప్పు....వాడి బాడ్‌గాత్ పథకంలో నా డివిజన్ అంతా మంచునీటిలో సమాధి అయిపోయారని చెప్పు.. నేనూ వాళ్ళను కలుసుకోబోతున్నాను రసూల్..ఖుదాహాఫీజ్...."

"కమాండర్ సాబ్... కమాండర్ సాబ్...!"

పెద్దగా అలల శబ్దం.. ధబ్‌న ఏదో వెన్నుతాకిన శబ్దం ... తరువాత

రేడియోలో కాంటాక్ట్ పోయింది! మంచుప్రతిమల్లా నిలబడి వుండిపోయారు జహీరా, రసూల్!

మూడువేలమందిని మృత్యువు ఒడిలోకి లాగిన ఆకుపచ్చ ఫ్లేర్స్ యింకా వెలుగుతూనే వున్నాయి. వాటిని వెలిగించి తమ వునికి తెలుపటం కోసం గ్లేసియర్ అంచుల్లో పెట్టిన వరుణ్ బృందం బ్రతుకుమీద ఆశతో ఆ మంచుపలకమీద నడుస్తూనే వున్నారు!

మూడువేలమందిని ముప్ఫయ్ నిమిషాలలో మ్రింగేసిన మంచు సముద్రం బ్రేవ్‌మని త్రేన్పుతున్నట్లు శబ్దాలు చేస్తున్నాయి అలలు!!

* * * * *

చీకటి పడింది! అడ్మిరల్ తేరుకున్నాడు. దుఃఖం అతన్ని ఎంతగా వివశుడ్ని చేసిందంటే ప్రపంచంలో కొన్ని కోట్లమంది మృత్యువుకి ఎర కాబోతున్నారన్న సంగతి కూడా ఆయన ఆ సమయంలో విస్మరించేడు!

ఒకవేళ గుర్తు వుంచుకున్నా చేయగలిగేది ఏముందని?

మనిషి ఎంత ఎదిగినా ప్రకృతిముందు వామనుడే అని మరోసారి నిరూపించబడేందుకు కేవలం మరో యిరవై నాలుగు గంటల డెడ్‌లైన్ మాత్రమే మిగిలివుంది!

తనేం చేయగలడని...?

గుమ్మందగ్గర చప్పుడయింది. జ్ఞానమూర్తి నిర్లిప్తంగా తలతిప్పాడు.

ద్వారంలో ఆర్య నిలబడి వున్నాడు!

జ్ఞానమూర్తి కళ్ళలో ఆశ్చర్యం మెరిసింది! అక్కడికి వచ్చిన దగ్గర నుండి తనకిచ్చిన గదిలోనుండి క్షణంకూడా బయటికి రాలేదు అంతవరకూ



"అడ్మిరల్...!" మెరుస్తున్న కళ్ళతో అన్నాడు ఆర్య. "నేనొక దృశ్యం చూశాను అడ్మిరల్..!"

జ్ఞానమూర్తికి అర్థంకాలేదు. "ఏ దృశ్యం....?" అయోమయంగా అడిగాడు.

"చల్లారిన ఒక అగ్నిపర్వతం నా కళ్ళకి కనబడింది అడ్మిరల్.... గ్లేసియర్‌కి చాలా దూరంగా వుందా అగ్నిపర్వతం....!"

జ్ఞానమూర్తి మెమరీలో మెరిసింది క్రాక్‌టోవా అగ్నిపర్వతం! అది పది సంవత్సరాల క్రితం ప్రేలిపోయింది సముద్ర గర్భంలో దాని లావా పొరలు నిస్తేజంగా వున్నాయ్ యిప్పుడు!

"అవును ఆర్య...క్రాక్‌టోవా అనే అగ్నిపర్వతం పది సంవత్సరాల క్రితం ప్రేలిపోయింది. కానీ...?"

"అడ్మిరల్.. ఆ అగ్నిపర్వతం నాకెందుకు కనబడిందో తెలియదు.. కానీ దాని లావా పొరలలో నిస్తేజంగా వున్న మాగ్మా నేను చూశాను... దానినుండి ఒక అతిపెద్ద సొరంగం గ్లేసియర్ క్రింద భాగంలోకి వ్యాపించి వుండటం నేను చూశాను...!"

"అదీ నిజమే..క్రాక్‌టోవా ప్రేలినప్పుడు వెలుపడిన లావా సముద్ర గర్భంలో సొరంగాలు ఏర్పరచింది..అవి రాస్ సముద్రం వరకూ విస్తరించి వున్నాయని....!" చప్పున మాట మధ్యలో ఆపి లేచాడు అడ్మిరల్.

"మైగాడ్.... ఈ సంగతి నాకెందుకు తట్టలేదు.... నిజమే.. క్రాక్‌టోవా సొరంగం గ్లేసియర్ అడుగున విస్తరించి వుంది గ్లేసియర్ అడుగున యిప్పుడు రగులుకుంటున్న అగ్నిపర్వతంలోని లావా ఆ సొరంగంగుండానే క్రాక్‌టోవాలోకి ప్రవేశిస్తోంది.. మైగాడ్. మైగాడ్...!" గొణుగుతూ గబగబా ఆర్య దగ్గరికివచ్చి అతని భుజాలు పట్టుకుని కుదిపేశాడు అడ్మిరల్.

"థేంక్యూ ఆర్యా.... థేంక్యూ...!" అంటూ వేగంగా లలిత్ గదికేసి పరిగెత్తాడతను!

ఆర్య పెదవులమీద పల్చని మందహాసం ప్రత్యక్షమయింది!

సుడిగాలిలా తన గదిలోకి దూసుకువచ్చిన అడ్మిరల్‌ను తెల్లబోయి చూశాడు లలిత్!

"లలిత్.... దొరికింది. ఆ బ్లడీ గ్లేసియర్‌నుండి ప్రపంచాన్ని రక్షించేందుకు మార్గం దొరికింది పద.. మనం వెంటనే ప్రెసిడెంట్‌తో మాట్లాడాలి....!" అతని చెయ్యి పట్టుకుని లాక్కుపోయాడు జ్ఞానమూర్తి.

గంటలో యిద్దరూ ఎయిర్‌పోర్ట్‌లో లాండ్ అయివున్న కమ్యూనికేషన్ ప్లెయిన్‌లో వున్నారు!

అడ్మిరల్ అక్కడినుండే ప్రెసిడెంట్‌తో కాంటాక్ట్ కావాలని.. గ్లేసియర్ పసిఫిక్‌లోకి రాకుండా నిరోధించేమార్గం దొరికిందని ప్రెసిడెంట్ పి.ఏ. కి చెప్పిన అయిదు నిమిషాలలో వీడియోఫోన్ లైన్‌లోకి వచ్చాడు ప్రెసిడెంట్!

"మిస్టర్ ప్రెసిడెంట్...!" ఉద్వేగంగా అన్నాడు జ్ఞానమూర్తి. "గ్లేసియర్ కరిగిపోకముందే దాన్ని అంటార్కిటికాలోని దాని యథాస్థానానికి పంపించే మార్గం దొరికింది. నాకు చాలా అర్జెంట్‌గా కొన్ని పరికరాలు కావాలి!"

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మొహంలో ఆశ్చర్యం, అపనమ్మకం కనిపించేయి. "నిజమా అడ్మిరల్.. ఏమిటామార్గం...?" అడిగాడాయన!

"వివరించేందుకు నాకు సమయంలేదు మిస్టర్ ప్రెసిడెంట్....



గ్లేసియర్‌లో ఆఖరి పోరాటానికి బయలుదేరుతున్నాను. నాకు సాయం కావాలి!"

"ఆల్‌రైట్.. చెప్పండి అడ్మిరల్.. ఏంకావాలి మీకు...?"

"రష్యన్ లేసర్ శాటిలైట్స్...!"

"వాట్!? అవెందుకు—?"

"చెపుతాను ప్రెసిడెంట్— అవి సౌత్ పోల్‌లో క్రాక్‌టోవా అగ్నిపర్వతాన్ని ఎయిమ్‌చేసి రెడీగా వుండాలి. నేను చెప్పే వివరాల ప్రకారం.. చల్లారిన క్రాక్‌టోవా అగ్నిపర్వతపు సొరంగాన్ని లేసర్ బీమ్‌తో క్రాక్ చేయాలి—!"

"బట్—!"

"ప్లీజ్ ప్రెసిడెంట్ మనకి సమయంలేదు.. ప్లీజ్ ఎరేంజ్ యిట్... అవసరం అయితే రష్యన్ సైంటిస్ట్‌లకి నా థియరీ చెప్పి వారు శాటిస్ఫై అయిన తరువాతే లేసర్ ఫైర్ చేయమనండి!" బ్రతిమిలాడాడు అడ్మిరల్!

బరువుగా నిట్టూర్చాడు ప్రెసిడెంట్. "ఆల్‌రైట్ అడ్మిరల్.. మీ థియరీ ఏమయినా.. అది ప్రపంచానికి మేలు చేస్తుందన్న నమ్మకంతో రెండవసారి రష్యా అధినేతను రిక్వెస్ట్ చేస్తాను.. గుడ్‌లక్—!"

తేలిగ్గా నిట్టూర్చాడు జ్ఞానమూర్తి! "లలిత్ గ్లేసియర్‌మీద మన టీం యింకా ఖాళీ చేసి వుండదు.. మనకి మరికోవ్ కావాలి.. అతను మాత్రమే నేను చెప్పినట్లు హెలికాప్టర్‌లో మనల్ని తీసుకువెళ్ళగలడు...ఆండ్రోపోవ్‌ను కాంటాక్ట్ చెయ్యి.. హెలికాప్టర్‌తో సహా మరికోవ్‌ని యిక్కడికి రమ్మను.. క్విక్—!" చెప్పి కాబిన్‌లోని కంప్యూటర్ ముందుకుపోయి కూర్చొని తెల్ల కాగితాలు పుస్తకం ముందుకు లాక్కున్నాడు అడ్మిరల్!

లలిత్ అంద్రోపోవ్‌ను కాంటాక్ట్ చేశాడు. వారు అక్కడినుండి పుల్ అవుట్ కావటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారని మరో అర గంటలో అంటార్కిటికా బేస్ ఖాళీ చేయబోతున్నారని తెలిసింది! అడ్మిరల్ కోరిక చెప్పాడు అతనితో లలిత్.

"వాట్.. గ్లేసియర్‌ను వెనక్కి పంపుతాడా.. అడ్మిరల్ ఆరోగ్యం బావుందా?"

"అఫ్‌కోర్స్ మిస్టర్ అంద్రోపోవ్.. కూతురి మరణం తన తెలివి తేటల్ని సతింపచేసేటంత బలహీన మనస్కుడు కాదు అడ్మిరల్—!" కటువుగా అన్నాడు లలిత్.

"సారీ లలిత్.. నేను సర్కాస్టిక్‌గా అనలేదు.. అసలది ఎలా సంభవమూ అన్న అనుమానంతో అడిగేను.. ఓ.కె. మరికోవ్‌ను పంపుతున్నాను—!"

"థేంక్యూ!" ఫోన్ కట్‌చేసి తల తిప్పాడు లలిత్. కాగితాలమీద రకరకాల గీతలు గీసి కంప్యూటర్‌లో ప్రోగ్రాం చేస్తూ ఏవో లెక్కలతో సీరియస్‌గా కనిపించాడు అడ్మిరల్!

ఆ సమయంలో ఆయనను డిస్టర్బ్ చేయబుద్ధికాలేదు లలిత్‌కి. కానీ.. అతని మనసులో నిజంగానే ఒక సందేహం పీడిస్తోంది!

గ్లేసియర్‌ను ముందుకు రాకుండా ఆపటం కాకుండా.. దాన్ని యథాస్థానానికి పంపించటం అయ్యే పనేనా.. లేక... అడ్మిరల్ మానసికంగా దెబ్బతిన్నాడా—?

* * * * *



మధ్యాహ్నం పన్నెండు గంటలకి మరికోవ్ సారధ్యంలో రష్యన్ హెలికాప్టర్‌లో బయలుదేరారు లలిత్, జ్ఞానమూర్తి.

అంతర్జాతీయ కోర్టు(?) అంతక్రితమే తమ లేసర్ బేటిల్ స్టేషన్‌ను వుపయోగించుకునేందుకు రష్యా అంగీకారం తెలియచేసిన వార్త అందింది. అయితే అందుకు ఒక కండిషన్ పెట్టారు వారు!

లేసర్ స్టేషన్‌నుండి లేసర్ బీమ్ ఫైర్ చేసేలోగా దాన్ని వుపయోగించి గ్లేసియర్‌ను ఎలా వెనక్కి పంపాలని అడ్మిరల్ భావిస్తున్నాడో సోవియట్ సైంటిస్ట్‌ల బృందానికి వివరణ యివ్వాలి అడ్మిరల్. ఆ వివరణ తమకి సంతృప్తి కలిగించిన పక్షంలోనే రష్యా తమ బేటిల్ స్టేషన్‌ను వారు వుపయోగించుకోనిస్తుంది!

మరికోవ్‌కి ముందుగా చెప్పిన సూచనలనుబట్టి హెలికాప్టర్ అంటార్కిటికాకేసి తీసుకుపోయాడతను!

రష్యన్ శాటిలైట్ ద్వారా రేడియో కనెక్షన్ మాస్కోలో ఏర్ప[...] గానే తన థియరీ వినేందుకు మాస్కోలో సమావేశమైన సైంటిస్ట్[...] బృందానికి తన ప్లాన్ వివరించేడు అడ్మిరల్!

ఆ పథకం మాస్కోలోని సైంటిస్ట్‌లలో ఎంతటి కలవరం రే[...] దంటే వారు వెంటనే ఆ ప్రయోగానికి అడ్మిరల్‌ను అనుమతించవచ్చున[...] పొలిట్‌బ్యూరోకి నివేదించటం, రష్యన్ ప్రిమియర్ 'మిర్' అంత[...] కేంద్రంలో లేసర్ బేటిల్ స్టేషన్ కంట్రోల్ బేస్‌కి ఆర్డర్ జారీచేయ[...] జరిగిపోయింది!

"అంకుల్...మీరు చెప్పండి.. సాధ్యమేనా—?" అయిదు నిమి[...]

తరువాత మెల్లగా అడిగాడు లలిత్! అడ్మిరల్ ఆలోచనలనుండి తేరుకుని పల్చగా నవ్వాడు!

"సాధ్యమనే అనుకుంటున్నాను లలిత్. యిది రివర్సబుల్ థియరీ.. గ్లేసియర్ ప్రయాణిస్తున్న దిశగా.. నాలుగు వందల మైళ్ళ ముందువుంది చల్లారిన క్రాక్‌టోవా అగ్నిపర్వతం యిది సముద్రగర్భంలో రెండువందల అడుగుల లోతున నిర్జీవంగా పడివుంది! దీనిలో యిప్పటికీ నిర్జీవమైన అతి పెద్ద లావా ఛాంబర్ వుంది.. దీనినుండి లావా సొరంగాలు సముద్ర గర్భంలో రాస్ సముద్రంవరకూ వ్యాపించి వున్నాయి. రాస్ సముద్రంలో రగులుతున్న సముద్ర గర్భ అగ్ని మండలంనుండి క్రాక్‌టోవా వరకూ ఈ సొరంగాలు వ్యాపించి వున్నాయి.. రాస్‌సీలో ప్రేలటానికి సిద్ధమవుతున్న అగ్నిపర్వతపు లావాను ఈ సొరంగాలలోకి మళ్ళించాలంటే.. క్రాక్‌టోవా అగ్నిపర్వతాన్ని కృత్రిమంగా పేల్చివేయాలి. దాన్ని ప్రేల్చివేస్తే పుట్టే లావా మూసుకుపోయిన సొరంగాలను చీల్చుకుంటూ రాస్ సముద్రపు లావా సొరంగాలను తెరుస్తుంది. రాస్ సముద్రపు అగ్నిపర్వతపు లావా అంతా క్రాక్‌టోవాలోకి దూసుకువచ్చి ప్రేలిపోతుంది!

ఆ విస్ఫోటనంవల్ల గ్లేసియర్‌కి ముందు నాలుగువందల మైళ్ళ దూరంలోని సముద్ర గర్భపు నీరు ఆవిరై పోయి..వాక్యూమ్‌ను సృష్టిస్తుంది. ఈ వాక్యూమ్‌వల్ల అతిపెద్ద సుడిగుండం నీటిలో ఏర్పడి— అంటార్కిటి కాకి, గ్లేసియర్‌కి మధ్యన చొచ్చుకుపోయిన నీటిని పీల్చేయటం ప్రారంభిస్తుంది!

ఒక్కసారి వాక్యూమ్ సృష్టించబడగానే గ్లేసియర్‌ను ఆ వాక్యూమ్ వెనక్కి లాగేసుకుంటుంది. అంటార్కిటికాకి గ్లేసియర్‌కి మధ్య ఏర్పడిన పగులులోని నీరంతా అమిత వేగంతో సుడిగుండంలోకి ప్రవేశించటంవల్ల



పుట్టే శక్తి నుండి వెనక్కి వెళ్ళకుండా గ్లేసియర్ ఆగలేదు. ఒకసారి వాక్యూమ్ సృష్టించబడితే.. గ్లేసియర్ వెనక్కి ప్రయాణించటం చాలా వేగంగా జరుగుతుంది— అది తన యథాస్థానానికి వెళ్ళి ఖండానికి గుద్దుకోగానే ఆ రెండింటి మధ్య వాక్యూమ్ ఏర్పడిపోతుంది. గ్లేసియర్ తిరిగి మంచు నేలమీద స్థిరపడిపోతుంది!

ఊపిరి బిగబెట్టి అడ్మిరల్ థియరీ విన్న లలిత్ దాన్ని జీర్ణం చేసుకోవటానికి అయిదు నిమిషాలు పట్టింది. "అంకుల్, యిది సంభవ మేనా—?" నమ్మలేనట్లు అడిగాడు లలిత్.

"ప్రకృతిని ఎదిరించటానికి ప్రకృతినే సాధనంగా వాడబోతున్నాను లలిత్.. యిది సంభవమనే ఆశపడుతున్నాను—?" గంభీరంగా అన్నాడు అడ్మిరల్.

"అడ్మిరల్.. మీరు చెప్పిన ప్రదేశానికి వచ్చేశాం—!" మరికోవ్ అన్నాడు పైలెట్ సీట్‌లోనుండి.

"వెరీగుడ్.. లెట్స్ కాంటాక్ట్ మిర్ కంట్రోల్—!"

అయిదు నిమిషాలలో సోవియట్ రష్యాలోని 'మిర్' కేంద్రంతో రేడియో సంబంధాలు ఏర్పరచుకున్నారు వారు!

"అడ్మిరల్.. అవ లేసర్ స్టేషన్ ఈజ్ రెడీ— మీరు టార్గెట్ చెపితే లేసర్ ఫైర్‌చేసేందుకు సిద్ధంగా వున్నాం—!" కంట్రోలర్ కంఠం వినబడింది రేడియోలో!

"గెట్ రెడీ.!" చేతిలోని పేపర్స్‌మీద దృష్టి కేంద్రీకరించి ఏంగిల్స్ వివరించసాగాడు అడ్మిరల్! అతను చెప్పిన టార్గెట్‌ను ఫీడ్ చేసుకొన్నాడు మిర్ కేంద్రకంలో కంట్రోలర్!

"అడ్మిరల్... స్ట్రయిక్ కంటిన్యూగా యివ్వాలా... పల్స్ సెట్ చేయాలా...?"

"కంటిన్యువస్.. మాగ్మా ఛాంబర్ ఓపెన్ అయ్యేంతవరకూ....!"

"దెన్.. టైమ్ లాక్ చేసుకోండి. గ్రీన్‌విచ్....!" టైమ్ చెప్పాడు కంట్రోలర్!

చేతికివున్న వాచ్‌లో గ్రీన్‌విచ్ టైం సెట్ చేసుకున్నాడు అడ్మిరల్.

"రెండు నిమిషాలు. ఎగ్జాక్ట్‌గా రెండు నిమిషాల తరువాత లేసర్ రిలీజ్ చేస్తాం అడ్మిరల్.. స్టార్ట్ కౌంటింగ్...!"

లలిత్ ఆకాశంలోకి చూశాడు. ఎక్కడో సుదూర తీరాన రోదసిలో ఒక లేసర్ శాటిలైట్‌లోని లేసర్ గన్ ఎయిమ్ తీసుకొని టార్గెట్‌ను లాక్ చేసుకుంటూ వుండి వుంటుంది.

సెకన్లు టిక్.. టిక్ మంటూ కరిగిపోతున్నాయ్!

"మరికోవ్.. క్రాక్‌టోవా బ్లాస్ట్ అయితే చాలా వేగంగా విండ్స్ సర్కిల్ కావచ్చు. ప్రిపేర్ ఫర్ దట్....!" హెచ్చరించేడు అడ్మిరల్! తల వూపాడు మరికోవ్.

సరిగ్గా అరవై సెకండ్‌లు గడిచిపోయాయ్. ఆసక్తిగా చూస్తున్నాడు లలిత్!

కంటికి కనబడని లేసర్ కిరణం అంతరిక్షంలోని లేసర్ శాటిలైట్ నుండి క్రాక్‌టోవా అగ్నిపర్వతాన్ని రెచ్చగొడుతూ వుందని తెలుసు! లేసర్ పుట్టించే వేడికి చలనంపొంది. క్రాక్‌టోవాలోని లావా విస్ఫోటనం చెందితే.. రాస్ అగ్నిపర్వతపు లావా క్రాక్‌టోవా ఛాంబర్‌లోకి ఒక్కసారిగా ప్రవహించి వత్తిడి తట్టుకోలేక ప్రేలిపోతుందని తెలుసు—!



అయిదు నిమిషాలు.. పది నిమిషాలు.. పదకొండో నిమిషంలో వినబడిందో ధ్వని!

అడ్మిరల్ కనులు మెరిశాయ్—

మరుక్షణం.. వారికి వెయ్యి అడుగుల క్రింద పసిఫిక్ సముద్రంలో ఏర్పడింది భయంకరమైన విస్ఫోటనం—! అల్లకల్లోలమయిన నీరును చీల్చుకుంటూ అగ్నిజ్వాలలు ఒక్కసారిగా పైకి ఎగిశాయ్!

వెయ్యి అడుగుల ఎత్తున వున్న హెలికాప్టర్ సయితం ఆ క్షణంలో పుట్టిన వేగపు వేడిగాలులకి పక్షిలా అల్లాడింది.

"ఇట్ హేజ్ డన్—!" చిన్నపిల్లాడిలా అరిచాడు అడ్మిరల్.

ఉన్నట్లుండి సముద్రంలో హఠాత్తుగా ప్రత్యక్షమయిందో సుడిగుండం. మామూలు సుడిగుండంకాదది. పదిమైళ్ళ వృత్తంలో చుట్టు ప్రక్కల వున్న నీటినంతా లాగేసుకుంటూ విపరీతమైన వేగంతో చలిస్తున్న విర్ల్‌పూల్!

అదే సమయంలో గ్లేసియర్‌కి అంటార్కిటికా ఖండానికి మధ్యన 120 నాటికల్ మైళ్ళ వగులులో చొరబడిన సముద్రపు నీరు కనబడని రాక్షసుడు పీల్చేస్తున్నట్లు వెనక్కి వేగంగా లాగేయసాగింది! దానితోపాటు పుట్టిన వేగానికి గ్లేసియర్ పెద్ద కుదుపుతో వెనక్కి ప్రయాణించసాగింది!

అరగంట కంటే ఎక్కువ సేపు పట్టలేదు ఆ నీరంతా మాయమవటానికి.. గ్లేసియర్ అమిత వేగంతో వెనక్కి పోయి మంచుఖండానికి అతుక్కుపోయింది! ఆ రెండింటి మధ్యా ఏర్పడిన వాక్యూమ్ అంతమయ్యేలోగా తిరిగి ఐస్ ఖండాన్ని, గ్లేసియర్‌ని కలుపుతూ గడ్డకట్టుకు పోతుంది.. తిరిగి యథాప్రకారం రాస్ గ్లేసియర్ అంటార్కిటికాలో ఒక భాగంగా వుండిపోతుంది!

"కంగ్రాట్స్ అంకుల్.. కంగ్రాట్యులేషన్స్—!!" సంతోషంతో అతని చెయ్యి పట్టుకుని వూపేశాడు లలిత్?

అడ్మిరల్ కళ్ళనుండి ఆనందం వల్లనో, అలసటవల్లనో కన్నీళ్ళు రాలుతున్నాయ్!

* * * * *

వారంరోజుల తరువాత అంటార్కిటికా ఖండపు లోపలి భాగాలకి తల దాచుకోవటానికి పోయిన పెంగ్విన్ పక్షులు తిరిగి గ్లేసియర్‌మీద కాలు మోపాయి.

వాటి ముందు వాటిని నడిపిస్తోంది వాటి నాయకుడు రారాజు!

సరిగ్గా నెలరోజుల క్రితం మొదలయిన భయోత్పాతం అంతమయి పోయినట్లు ప్రశాంతంగా వుంది గ్లేసియర్!

ఆ పెంగ్విన్‌లు తమ స్థావరాలను చేరుకున్నాయి. వాటి రాతి గూళ్ళు అస్తవ్యస్తమయిపోయాయి, పొదగబడని గుడ్లు నిర్జీవంగా వున్నాయి.. చిన్న పిల్లలు మరణించి వున్నాయి!

కానీ పెంగ్విన్‌లలో నిరాశ ఏర్పడలేదు.

కాలం అనంతమైంది. యింకా భవిష్యత్తు చాలా మిగిల్చింది... మళ్ళీ మరో శీతాకాలం వస్తుంది. సముద్రంలో విచ్చలవిడిగా గులకరాళ్ళు దొరుకుతాయి. పడిపోయిన గూళ్ళు తిరిగి కట్టుకోవచ్చు— తిరిగి తమ సంతతిని వృద్ధి చేసుకోవచ్చు!

ఒక ప్రళయాన్ని తట్టుకొని తమ జాతి బ్రతికింది! తమకి యింకా భవిష్యత్తు వుంది!



బలమైన ఆ పెంగ్విన్ రారాజు రేపటి ఆశను పెంచుకున్న ఎన్నో జీవులకి ప్రతినిధిలా గ్లేసియర్‌మీద సముద్రంకేసి తన గుంపుతో నడవ సాగింది!!

9866390792